ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
9-1-2026 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 339 పేజీలు: 16 వెల: 6.50

డ్వాక్రాతో మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు 3లో

చిత్తూరు కోర్టుకు బాంబు బెదిరింపు




# లాజిస్టిక్స్‌లో మనమే పోటీ





గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

- కృష్ణా తీరంలో మెరీనా ప్రాజెక్ట్ గేమ్ ఛేంజర్
- పర్యాటకం అభివృద్ధి చెందితే ఆర్థికంగా బలపడతాం
- జలరవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ రూపకల్పన
- కేబినెట్ భేటీలో సిఎం చంద్రబాబు
- లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు ఓకే
- ఎపి క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంకు గ్రీన్‌సిగ్నల్
- రూ.19,391 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు మంత్రి వర్గం ఆమోదం
- జల్‌జీవన్‌కు రూ.5 వేల కోట్ల రుణానికి గ్యారెంటీ

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ రూపొందించాలని సీఎం చంద్రబాబు సూచించారు. కేబినెట్ భేటీలో అజెండా అంశాలు ముగిశాక రాజకీయ, తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చర్చించారు. లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయిలోపోటీ పడాలని చెప్పారు. జల రవాణా మెరుగు పరుచుకుంటే మనం అభివృద్ధి పథంలో ముందుంటామని వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా ప్రతీ తీరప్రాంత జిల్లాలో ఓ పోర్టు ఏర్పాటు కావాలని స్పష్టం చేశారు. జగన్ హయాంలో విధించిన రూ.4490 కోట్లు ట్రూ అప్ చార్జీలు ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరిస్తోందని సీఎం తెలిపారు. యూనిట్ విద్యుత్ చార్జీ రూ.5.19 నుంచి రూ.4.90కి తగ్గించామని గుర్తు చేశారు. దీనిని మార్చి నాటికి రూ.4.80కి తగ్గించాలని సీఎం మంత్రులకు సూచించారు. 2029 నాటికి యూనిట్ విద్యుత్ ఛార్జి రూ.1.19 తగ్గేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్పత్తి పెంచుకుని, ట్రాన్సిమిషన్ లాస్ తగ్గించాలని అలానే ధాన్యం సేకరణ ఈసారి రికార్డు స్థాయిలో చేశామని అన్ని రకాల పంటలు కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. రైతులను కూడా ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలని తెలిపారు. పర్యాటకరంగం ఓ గేమ్ ఛేంజర్ అని ఈ రంగంలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సముద్రంలో కలిసే జలాలు 2 తెలుగు రాష్ట్రాలు ఉపయోగించుకుంటే మేలు కదా అని సీఎం చంద్రబాబు మంత్రులతో అన్నారు. నీరు ఊరికే సముద్రం పాలవుతే ఎవరికీ ఉపయోగం ఉండదని, నీటి లభ్యత ఉంటే రైతులు కొత్త పంటలు వేసుకోవచ్చని తెలిపారు. పోలవరం పూర్తయితే కృష్ణా జలాల్ని విశాఖకు తీసుకెళ్లవచ్చని స్పష్టం చేశారు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోతే మనపై నిందలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల సమన్వయంతో ప్రతీ ప్రాజెక్టు గ్రౌండ్ అవ్వాలని తేల్చిచెప్పారు. ఫెర్రో ఎల్లాయిస్ యూనిట్లు 70వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఫెర్రో ఎల్లాయిస్ యూనిట్లకు ఏడాది పాటు విద్యుత్ రాయితీలు కల్పిస్తే, తర్వాత అవేవిద్యుత్ ఉత్పత్తి చేసుకుంటాయని తెలిపారు. చీరాల టూరిజం హబ్‌గా మారుతోందని పర్యాటక రంగాన్ని అక్కడ మరింత ప్రోత్సహించాలని సూచించారు. ఇక దాదాపు 35కు పైగా అజెండా అంశాలను ఆమోదించేందుకు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కీలకం చర్చించింది. ఏపీలాజిస్టిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది. ఎంఎస్‌ఎంఈ పరిధిలో ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ఆమోదించినట్లు సమాచారం. దాదాపు రూ. 200కోట్లతో 45 ఎంఎస్‌ఎంఈ కామన్ ఫెసిలిటీ కేంద్రాల ద్వారా వచ్చే 5 ఏళ్లలో 500 మందికి ఉపాధి కల్పనే లక్ష్యంగా క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ >>2



# వైసిపి కుట్రలను తిప్పికొట్టండి

- సుపరిపాలన మన విధానం
- అందరూ సమన్వయంతో ముందుకెళ్లండి
- ప్రజా ఫిర్యాదులను పరిష్కరించండి
- పార్టీ బలోపేతం కోసం కృషి చేయండి
- సిఎం నివాసంలో అల్పాహార భేటీలో టిడిపి మంత్రులతో నారా లోకేష్

**విజయవాడ, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ప్రభుత్వం తమది కాదని విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో తమకు అప్పగించిన బాధ్యతను నిర్వహిస్తామన్నారు. గత ప్రభుత్వ దుర్మార్గపు చర్యల గుణపాఠం చెప్పి సుపరిపాలన అందిస్తామనే ప్రజలు తమకు అధికారం ఇచ్చారన్నారు. వైఎస్సార్‌సిపి మాదిరి రప్పా రప్పా మన విధానం కాదన్నారు. జగన్ లా ప్రజల్ని భయపెట్టడం, బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడటం వంటివి తెలుగుదేశం సంస్కృతి కాదన్నారు. ఉండవల్లి సిఎం క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం మంత్రులతో నారా లోకేశ్ అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయన వారితో వివిధ అంశాలపై చర్చించారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఎంత మేర సేవ చేశామన్నదే తమ అజెండా కావాలని మంత్రులకు నారా లోకేశ్ సూచించారు. అభివృద్ధి- సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజలకు ఎంత ప్రయోజనం చేకూర్చామన్నదే కూటమి విధానమని స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ కుట్రలను పార్లమెంటు వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలని మంత్రి లోకేశ్ పునరుద్ఘాటించారు. పార్లమెంట్ కేంద్రాల్లో నేతలు ఏకతాటిపై నడుస్తూ వైఎస్సార్సీపీ అసత్య ప్రచారాలకు దీటుగా బదులివ్వాలన్నారు. ప్రజావేదికలో తమకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారమయ్యేలా మంత్రులు బాధ్యత తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలని వివరించారు. పార్టీ మరింత బలోపేతమే లక్ష్యంగా క్యాడర్‌ని >>2

## పరకామణి కేసులో బాధ్యులపై చర్యలు తీసుకోండి

- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ముందుకెళ్లండి
- ఎసిబి డిజి, సిఐడి అధికారులకు హైకోర్టు ఆదేశం
- సతీష్‌కుమార్ మృతి దర్యాప్తును పర్యవేక్షిస్తాం
- సిఐడి అధికారులకు ధర్మాసనం స్పష్టీకరణ

**విజయవాడ, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** పరకామణి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని చట్టప్రకారం ముందుకెళ్లాలని ఎసిబి డిజి, సిఐడి అధికారులకు ఏపీ హైకోర్టు ఆదేశించింది. అలాగే బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టిటిడి, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. టిటిడి పరకామణి కేసు విచారణ సందర్భంగా గురువారం ఈ మేరకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితుడు రవికుమార్‌తో కుమ్మక్కై పరకామణి కేసును.. టిటిడి, పోలీసులు బలహీన పరిచారని పేర్కొంది. నిందితుడు రవికుమార్‌తోపాటు అతడి >>2

## టైమ్ స్లాట్ టోకెన్ల జారీ షురూ! 3లో

## పిఠాపురానికి సంక్రాంతి శోభ

- నేడు ప్రారంభించనున్న డిప్యూటీ సిఎం పవన్
- రూ.212కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం



**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, జనవరి8 ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా పిఠాపురం వేదికగా ఈనెల 9 నుంచి 11వతేదీ వరకు నిర్వహించనున్న పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుక్రవారం ఉదయం పీఠికాపుర సంక్రాంతి మహోత్సవం పేరిట నిర్వహించనున్న ముందస్తు సంక్రాంతి సంబరాలను ఆర్ఆర్‌బీహెచ్ఆర్ కళాశాల మైదానంలో ప్రారంభిస్తారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న రూ.186 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, రూ.26 కోట్లతో పూర్తి చేసిన పలు పనులకు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అనంతరం సంక్రాంతి మహోత్సవంలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాళ్లను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తిలకిస్తారు. సాయంత్రం పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల ముంపునకు గురైన ఇందిరానగర్ కాలనీ, రైల్వే స్టేషన్ సమీపంలోని మోహన్‌నగర్‌లను సందర్శిస్తారు. శనివారం ఉదయం గొల్లప్రోలు ప్రాంతంలోని ఇళ్ల స్థలాలను పరిశీలించిన అనంతరం కాకినాడలోని జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకుని శాంతి భద్రతలపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. కాకినాడలోని రంగరాయ మెడికల్ కళాశాలకు చేరుకుని రూ.10.11 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు.

## అట్లాంటిక్‌లో చమురు యుద్ధం

- వెనిజులా నౌకలకు రక్షణగా రష్యా నౌక
- క్రెమ్లిన్ నౌకను బందీగా తీసుకున్న అమెరికా
- రష్యా ఆగ్రహం... అమెరికా పడవలను ముంచేస్తాం
- తేడాలొస్తే టార్పిడోలతో దాడులు చేస్తామని హెచ్చరిక
- రక్షణ బడ్జెట్‌ను పెంచేసిన ట్రంప్ సర్కార్
- వెనిజులా ఆయిల్‌ను మేమే నియంత్రిస్తాం
- ట్రంప్ పునరుద్ఘాటన
- కొలంబియా అధ్యక్షుడికి ఆహ్వానం

5లో




## భారత్‌పై 500శాతం సుంకాలు విధింపు

- రష్యా చమురుపైనా ఆంక్షలు
- చైనా, భారత్‌పై యుఎస్ అక్కసు
- మోడీని కించపరుస్తూ వ్యాఖ్యలు
- భారత్ తీవ్ర అభ్యంతరం
- ఫ్రాన్స్ అధ్యక్షుడు మండిపాటు

## సీమకు మళ్లీ అన్యాయం

- రేవంత్‌రెడ్డితో చంద్రబాబు కుమ్మక్కు
- రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు
- మండిపడ్డ వైసిపి అధినేత జగన్



**విజయవాడ, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డితో కుమ్మక్కై ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యంగా రాయలసీమకు తీరని అన్యాయం చేస్తున్నారని వైఎస్సార్‌సిపి అధినేత జగన్ మండిపడ్డారు. తన స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. అనుమతులు లేకుండా తెలంగాణలో ప్రాజెక్టులు కడుతున్నా, ఎపికి నీళ్లు లేకుండా చేస్తున్నా పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. తాడేపల్లిలో గురు వారం మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి, ప్రధానంగా రాయలసీమకు జరుగుతున్న అన్యాయం గురించి ప్రజలంతా ఆలోచించాలని జగన్ పిలుపునిచ్చారు. రాయలసీమ లిఫ్ట్ ఆపించామని రేవంత్ రెడ్డి సభలో చెబితే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో జగన్ ఇంకా ఏమన్నారంటే 'రాయలసీమ ప్రజల పాలిట సిఎం చంద్రబాబు విలన్‌లా మారాడు. రాయలసీమ ఎత్తిపోతలను చంపేయడం అంటే సీమకు తీరని ద్రోహంచేయడమే. చంద్రబాబు తెలంగాణ సిఎంరేవంత్‌తో చీకటి ఒప్పందం >>2

## ఐప్యాక్‌లో ఇడి సోదాలు

- ప్రతీక్‌జైన్ ఇంట్లో ఇడి అధికారులతో మమతా బెనర్జీ వాగ్వాదం
- కీలక దస్త్రాలు తీసుకెళ్లారని ఇడి ఆరోపణ
- అమిత్‌షాపై మమత ఆగ్రహం, టిఎంసి, బిజెపిల మధ్య మాటల యుద్ధం

**కోల్‌కత్తా, జనవరి 8:** పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ వేడి మరోసారి భగ్గుమంది. ప్రముఖ ఎన్నికల వ్యూహరచన సంస్థ ఇండియా పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఐప్యాక్) కార్యాలయాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు నిర్వహించడంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా పన్నిన కుట్రేనని, దేశ చరిత్రలోనే ఇంతటి దుర్మార్గపు, నీచమైన హోంమంత్రిని చూడలేదని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఉదయం నుంచి కోల్‌కతాలోని సాల్ట్ లేక్‌లో ఉన్న ఐప్యాక్ ప్రధానకార్యాలయంతో పాటు,సంస్థ సహ >>2





గుర్‌గామ్‌లో ఫుడ్‌ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్

# లాజిస్టిక్స్‌లో మనమే పోటీ

>> అమలు కానుంది. రాష్ట్రంలో వివిధ పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో తీసుకున్న నిర్ణయాలను క్యాబినెట్ లో ఆమోదించారు. బార్లలో అదనపు రీటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ఉపసంహారణపై మంత్రివర్గ ఉపసంఘం నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో మైక్రో బ్రువరీలు ఏర్పాటుకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం నివేదికపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జల్‌జీవన్ ద్వారా నీటి సరఫరాకు రూ.5 వేల కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారెంటీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు పాఠశాల కిట్లు పంపిణీకి 944.53 కోట్ల రూపాయల పరిపాలన అనుమతులకు ఆమోదించనున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సంప్రదాయేతర ఇంధన, విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటుకు ఆమోదించింది. సీఆర్డీయే అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదం తెలపనుంది. వివిధ సంస్థల భూకేటాయింపులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో మరో రూ.19,391 కోట్ల పెట్టుబడుల ద్వారా 11,753 ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో వివిధ పెట్టుబడులకు సంబంధించి మొత్తంగా 14 సంస్థల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది అమరావతిలో కృష్ణా తీరంలో మెరీనా ప్రాజెక్టు ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం లభించింది. – ఆర్య కోస్టల్ రిసార్ట్స్ బాపట్ల జిల్లారూ. 187.58 కోట్లు250 ఉద్యోగాలు సైవెన్, యూనిపై కన్సార్షియం, బాపట్ల జిల్లారూ. 183.87 కోట్లు196 ఉద్యోగాల కల్పన శుభం ఇంద్రనీర్ కన్సార్షియం, బాపట్ల జిల్లారూ. 64.44 కోట్లు100 ఉద్యోగాలు కల్పన.ఇస్కాన్, సత్యసాయి జిల్లా రూ. 425.20 కోట్లు1035 ఉద్యోగాలు,సంఘం మిల్క్ ప్రొడ్యూసర్స్ ,అనంత జిల్లా రూ. 200.82 కోట్లు245 ఉద్యోగాలు కల్పన,నవ ఫుడ్ సెంటర్‌తిరుపతి జిల్లా రూ. 44.42 కోట్లు500 ఉద్యోగాలు కల్పనకు వెబ్ సోల్ రెన్యూవబుల్, నాయుడుపేటరూ. 3538 కోట్లు1980 ఉద్యోగాలు టాటా పవర్‌నెల్లూరు జిల్లారూ. 6675 కోట్లు1000 ఉద్యోగాలు కల్పన,.రామ్ కో సిమెంట్స్ నంద్యాల జిల్లా రూ. 1500 కోట్లు300 ఉద్యోగాలు కల్పన షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ కడప జిల్లారూ. 5571 కోట్లు5000 ఉద్యోగాల కల్పన,ఎథిరియల్ ఎక్స్ ప్లోరేషన్ గిల్డ్, తిరుపతి జిల్లారూ. 578 కోట్లు382 ఉద్యోగాలు పయనీర్ క్లీన్ యాంప్స్, చిత్తూరు జిల్లారూ. 159 కోట్లు600 ఉద్యోగాలు రాధికా వెజిటబుల్స్ ఆయిల్స్, విజయనగరం జిల్లారూ. 234 కోట్లు165 ఉద్యోగాలురిలయెన్స్ కన్స్యూమర్స్, అనకాపల్లి జిల్లా రూ. 30కోట్లు పెట్టుబడులకు మంత్రివర్గం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. సీఆర్డీఏ(క్రడా) 2015లో జీవో నెంబర్ 81 ద్వారా మంజూరు చేసిన 754 పోస్టుల ర్యాటిఫికేషన్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. వాటిలో కొన్ని పోస్టుల్ని డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా, కొన్ని పోస్టుల్ని డిప్యుటేషన్, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానంలో నియమించుకునేందుకు ప్రభుత్వం అప్పుడే వెసులుబాటు కల్పించింది. రాజధానికి భూములిచ్చిన రైతులకు కేటాయించిన వాణిజ్య స్థలాల్లో వీధిశూల ఉన్నవాటికి బదులు వేరే స్థలాల్ని కేటాయించే ప్రతిపాదనలకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. పలు సంస్థలకు భూకేటాయింపులతో పాటు ఇతర కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం లభించింది. సూర్యలంకలో కొత్తగా 3 హోటళ్ల ఏర్పాటుకు ఎపి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గురువారం అమరావతిలో నిర్వహించిన మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ పోలవరం పూర్తయితే గోదావరి జలాలను విశాఖకు తీసుకెళ్లవచ్చని అన్నారు. వైసిపి అధినేత జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోతే తమపై నిందలు వేస్తున్నారని విమర్శించారు. అధికారుల సమన్వయంతో ప్రతీ ప్రాజెక్టు గ్రౌండ్ కావాలని చెప్పారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

### విచారణకు హాజరైన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జనవరి 8:** తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తు మరింత ఊపందుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేసిన ఆరోపణలపై సిట్ దూకుడుగా విచారణ చేపడుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసిన సిట్.. వారిని విచారిస్తోంది. ఇందులో భాగంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గురువారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. గతేడాది నవంబర్ 17న కూడా ఆయన సిట్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి నోటీసు అందడంతో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విచారణకు రాగా.. సిట్ అధికారులు ఈ కేసుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఈ కేసులో నిందితుడైన అడిషనల్ ఎస్పీ తిరుపతన్న, జైపాల్ యాదవ్ మధ్య ఫోన్ సంభాషణలు జరిగినట్లు సిట్ గుర్తించింది. దర్యాప్తులో భాగంగా.. ఒక కేసులో భార్యాభర్తల మధ్య తలెత్తిన సమస్యపై తిరుపతన్నతో మాట్లాడినట్లు జైపాల్ యాదవ్ వాంగ్మూలం ఇచ్చారు. అయితే సిట్ అధికారులు ఎన్నికల సమయంలో జరిగిన ఈ కాల్స్, సంభాషణలపై లోతుగా విచారించారు. జైపాల్ యాదవ్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసినట్లు సమాచారం. అలాగే ఈ కేసులో మరో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యనూ సిట్ విచారించనుంది. ఇటీవల సిట్ జారీ చేసిన నోటీసుల్లో భాగంగా ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలతోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి కూడా విచారణకు హాజరు కానున్నారు. బీఆర్ఎస్ హయాంలో కొండల్ రెడ్డి ఫోన్ ట్యాప్ అయినట్లు దర్యాప్తులో తేలడంతో ఆయనను సాక్షి గా పిలిచినట్లు తెలుస్తోంది.

## ఎసిబి వలలో జిల్లా పౌరసరఫరాల అధికారి

### రూ. 50 వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన డిఎం జగన్మోహన్

**వనపర్తి క్రైమ్, జనవరి 8, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో పనిచేస్తున్న డీఎం జగన్మోహన్ గురువారం సాయంత్రం తన కార్యాలయం నుంచి ఇంటికి వెళుతూ ఐడిఓసి కార్యాలయ ఆవరణలో రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఓ మిల్లుకు సీఎంఆర్ పర్మిషన్ ఇవ్వడానికి రూ. 1,70,000 ఒక లక్ష డెబ్బై వేల రూపాయలు డిమాండ్ చేశాడు. బాధితుడుతో రూ. 50 వేలకు బేరం కుదరడంతో ఒప్పందంలో భాగంగా గురువారం వనపర్తి లోని తన కార్యాలయం నుంచి ఇంటికి వెళ్తూ ఐడిఓసి కార్యాలయ ఆవరణలో తన కారులో రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా పక్కా సమాచారం మేరకు ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ తెలిపారు. నిందితుడిని శుక్రవారం నాంపల్లి ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు ఏసీబీ డిఎస్పి తెలిపారు. పౌర సరఫరాల అధికారి జగన్మోహన్ ఏసీబీకి పట్టుబడ్డ తర్వాత ఐడిఓసి భవనం ముందు గుర్తుతెలియని వ్యక్తులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకోవడం కొసమెరుపు.


తెలంగాణ సిఎం రేవంత్‌తో భేటీ అయిన హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ ఠాగూర్ బృందం

## నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ తరహాలో తెలంగాణ విద్యావిధానం

### మినీవర్సిటీ తరహాలో రూ.200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నాం

### సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన హిమాచల్‌ప్రదేశ్ విద్యామంత్రి రోహిత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 8:** నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ తరహాలో త్వరలో తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకు రానున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక కమిటీని నియమించామని, త్వరలోనే పాలసీని తీసుకువస్తామని పేర్కొన్నారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హిమాచల్ ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ ఠాగూర్ బృందం మర్యాదపూర్వకంగా కలిసింది.ఈసమావేశంలో పాల్గొన్న విద్యా శాఖ కమిషనర్ యోగితా రాణా, పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో తీసుకు వస్తున్న సంస్కరణలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వివరాలను హిమాచల్ ప్రదేశ్ మంత్రికి సిఎం వివరించారు. 25 ఎకరాల సువిశాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఒకే చోట మినీ యూనివర్సిటీ తరహాలో రూ.200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు సిఎం చెప్పారు.ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేసేందుకు వీలుగా ప్రీ ప్రైమరీ విద్య అందించే విధానం అమలు చేయనున్నట్లు మంత్రికి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రీ ప్రైమరీ చిన్నారులను పాఠశాలలకు తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాన్ని కల్పించే యోచన చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఐటిఐలను ఏటీసీలు గా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏటీసీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం తెలిపారు.మల్లెపల్లి ఐటీసీని సందర్శించాలని హిమాచల్ ప్రదేశ్ మంత్రికి సిఎం సూచించారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం పైన ఆసక్తి చూపించిన హిమాచల్ ప్రదేశ్ మంత్రి...ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు సంబంధించిన సమగ్ర నివేదికను తమకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విద్యావ్యవస్థను పటిష్టతకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజన్‌ను హిమాచల్‌ప్రదేశ్ విద్యా శాఖ మంత్రి రోహిత్‌ఠాగూర్ అభినందించారు.


గురువారం ఢిల్లీలో రిపబ్లిక్ డే వేడుకలకు సంబంధించి రిహార్సల్ చేస్తున్న ఢిల్లీ పోలీసులు

## ప్రధాని మోడీ ఆస్తులెన్నంటే!

**న్యూఢిల్లీ, జనవరి 8:** దేశంలో ఎంపీల ఆస్తులు భారీగా పెరిగాయి. అదే సమయంలో గడచిన పదేండ్లలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆస్తులు కూడా దాదాపు 80 శాతం పెరిగింది. ఈ మేరకు ఏడీఆర్ నివేదిక వెల్లడించింది. సదరు నివేదిక ప్రకారం 2014లో ఎంపీగా పోటీ చేసిన సమయంలో దాఖలు చేసిన అఫిడవిట్ ప్రకారం ప్రధానితన ఆస్తుల విలువ రూ.1.65 కోట్లుగా ప్రకటించారు. ఈ పదేండ్లలో మోదీ ఆస్తుల విలువ భారీగా పెరిగింది. దాదాపు 80 శాతం వృద్ధి కనిపించింది. ప్రస్తుతం ప్రధాని ఆస్తుల విలువ రూ.3,02,06889కు చేరింది. ప్రధానంగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బ్యాంక్ నిల్వల రూపంలోనే ఈ ఆస్తులు ఉన్నాయి. ఇక ప్రధానికి సొంతంగా కారు గానీ, ఇతర స్థిరాస్తులు గానీ లేవు. ఈ పదేండ్లలో మోదీ ఆస్తుల్లో వృద్ధి నమోదైనప్పటికీ దేశంలోని ఎంపీలతో పోలిస్తే పూరెస్ట్ పర్సన్ కావడం గమనార్హం. అదే సమయంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆస్తుల్లో కూడా భారీ మార్పులు కనిపిస్తున్నాయి. 2014 ఎన్నికల సమయంలో రాహుల్ ఆస్తుల విలువ రూ.9.4 కోట్లుగా ఉంది. 2024 నాటికి అది రూ.20.39 కోట్లకు పెరిగింది. ఈ పదేండ్లకాలంలో ఆయన సంపద దాదాపు 117శాతం వృద్ధిచెందింది. రాహుల్ గాంధీ పెట్టుబడులు ప్రధానం గా షేర్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ మరియు స్థిరాస్తుల రూపంలో ఉన్నట్లు ఏడీఆర్ నివేదికవెల్లడించింది. ఇక దేశంలో పదేండ్ల పాటు ఎంపీలుగా కొనసాగుతన్న వారి ఆస్తులు సుమారు 110 శాతం మేర పెరిగినట్లు సదరు నివేదిక పేర్కొంది. ఎంపీల సంపద వృద్ధిపై ఏడీఆర్‌నివేదిక ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది.

## సీమకు మళ్లీ అన్యాయం

>> చేసుకున్నారు. తాను చెబితేనే చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల ఆపేశారని రేవంత్ చెప్పడమే అందుకు నిదర్శనం. నాకు పేరొస్తుందనే చంద్రబాబు రాయలసీమ ప్రాజెక్టును అడ్డుకుంటున్నారు. తెలంగాణ రోజూ 78 టిఎంసిల నీటిని ప్రతిరోజూ తీసుకుంటుంది. మనకు మాత్రం 0.6 టిఎంసిలు కూడా తీసుకునే పరిస్థితి లేదు. శ్రీశైలం పవర్ హౌస్ నుంచి 777 అడుగుల నుంచి కూడా నీటిని తీసుకుంటున్నారు. పోతిరెడ్డిపాడులో ఇప్పుడున్న రెగ్యులేటర్ ద్వారా 880 అడుగులు ఉంటే కానీ.. పూర్తిస్థాయిలో నీటిని తీసుకోలేము. 770 అడుగుల నుంచే నీటిని తోడేస్తుంటే.. ఇక పోతిరెడ్డిపాడుకు నీళ్లు ఎప్పుడొస్తాయి..? శ్రీశైలం ఎప్పుడు నిండుతుంది. అందుకే... రాయలసీమ ఎత్తిపోతల పథకం ప్రారంభించాం. రాయలసీమకు అనుమతులు లేవంటున్నారు.... కానీ కల్వకుర్తి విస్తరణ, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి వీటిలో వేటికీ అనుమతులు లేవు.. వాళ్లు బాగానే చేసుకుంటున్నారు కదా. 800 అడుగుల్లో రాయలసీమ లిఫ్ట్ ద్వారా రోజుకు 3 టిఎంసిలు తరలించేందుకు దానిని రూపకల్పన చేశాం. చంద్రబాబు దానిని అడ్డుకోవడానికి తెలంగాణలో తన కార్యకర్తల ద్వారా ఎన్జీటిలో కేసు వేయించారు. అయినా మేం పనులు కొనసాగించాం. అసలు రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు వృథా అన్నట్టుగా చంద్రబాబు ప్రచారం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. టిడిపి నేతలతో ఇదే ప్రచారం చేయిస్తున్నారు" అని మండిపడ్డాన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కొత్త ప్రాజెక్టు కాదని జగన్ అన్నారు. దీనిపై ఎవరికీ అభ్యంతరం ఉండక్కర్లేదని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టుల విషయంలో అధికారంలో ఉన్న వాళ్లు భావోద్వేగానికి గురి చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. అలాగని చెప్పి విడిపోయి ఒకటిగా ఉన్న తెలంగాణకు అన్యాయం చేయాలని కూడా చూడటం లేదని చెప్పారు. అదే టైంలో తమ ప్రాంతానికి నష్టం లేకుండా చూసుకోవడం తన ధర్మమని అన్నారు.

## కుట్రలను తిప్పికొట్టండి

>>ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జి మంత్రులు పని చేయాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. సామాజిక మాధ్యమాల్లో జవాబుదారీతనం, పౌరుల రక్షణను బలోపేతం చేయడం అనే అంశంపై సచివాలయంలో నిర్వహించిన మంత్రుల బృంద సమావేశంలో లోకేశ్ వ్యాఖ్యానించారు. ఐటీ చట్టంలో ఇందుకు ఉన్న నిబంధనలపై చర్చించారు.

## బాధ్యులపై చర్యలు తీసుకోండి

>> కుటుంబ సభ్యులకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని.. సిఐడి, ఎసిబి నివేదికలు పరిశీలిస్తే స్పష్టమవుతుందని తెలిపింది. నిందితుడు రవికుమార్ ఆస్తులు స్వీకరించే క్రమంలో టిటిడి అధికారులు, బోర్డు సభ్యులు, పోలీసులు చట్ట ప్రకారం నిబంధనలను అనుసరించలేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఇక మాజీ ఎవిఎస్‌ఓ సతీష్ కుమార్ మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలని సిఐడి అధికారులను ఆదేశించింది.కేసు తీవ్రత దృష్ట్యా చార్జ్‌షీట్ దాఖలువరకూ దర్యాప్తును పర్యవేక్షి స్తామని స్పష్టం చేసింది. పరకామణిలో సంస్కరణలపై టిటిడి సమర్పించిన నివేదికపై హైకోర్టు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసింది.అత్యుత్తమ ఆలోచనలతో రావాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌కు హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది. తిరుమల శ్రీవారి పరకామణిలో చేపట్టాల్సిన సంస్కరణలపై నివేదికను ఇటీవల హైకోర్టుకు టిటిడి సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన హైకోర్టు గురువారంపై విధంగా స్పందించింది.

## అంతరిక్షంలో డేటా సెంటర్లు

**బెంగళూరు, జనవరి 8:** భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అంతరిక్షంలో డేటా సెంటర్లను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఆ ప్రణాళికను అమలు చేసేందుకు ఇస్రో ఓ కార్యాచరణ చేపట్టినట్లు తెలుస్తోంది. భూ కక్ష్యలో ఫిజికల్‌గా డేటా సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఇస్రో ఛైర్మెన్ వీ నారాయణన్ వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అంతరిక్ష శాఖ కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసింది. లో ఎర్త్ ఆర్బిట్‌లో డేటా సెంటర్లను నిర్మించేందుకు ప్లాన్ చేస్తున్నారు. భూమి నుంచి సుమారు 200 నుంచి 2000 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న కక్ష్యలో లేదా 36 వేల కిలోమీటర్ల ఎత్తు వరకు ఉన్న జియోస్టేషనరీ కక్ష్యలో ఆ డేటా సెంటర్లను ఏర్పాటు చేసే యోచనలో ఇస్రో ఉన్నది. స్పేస్ డేటా సెంటర్లలో కంప్యూటింగ్ హార్డ్‌వేర్, స్టోరేజ్ సిస్టమ్స్, కమ్యూనికేషన్ ఎక్విప్మెంట్‌ను ఫిక్స్ చేయనున్నారు. భవిష్యత్తుకు కావాల్సిన టెక్నాలజీ కేంద్రాలను నిర్మించాలన్న ఉద్దేశంతో అంతరిక్షంలో డేటా ప్రాసెసింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఇస్రో చీఫ్ వీ నారాయణన్ తెలిపారు. అయితే ప్రస్తుతం ప్రాథమిక పనులు మాత్రమే జరిగినట్లు చెప్పారు. ప్రస్తుతం శాటిలైట్లు కేవలం డేటా సేకరణకు మాత్రమే పనిచేస్తున్నాయి. ఇమేజ్‌లు, సిగ్నల్స్ అందుకున్న ఆ ఉపగ్రహాలు ఆ తర్వాత గ్రౌండ్ స్టేషన్‌లో డౌన్‌లింక్ అవుతున్నాయి. అక్కడ వాటికి ప్రాసెసింగ్ జరుగుతుంది. అయితే స్పేస్‌లో డేటా సెంటర్ల ఏర్పాటుతో కొత్త ఒరవడికి ఇస్రో శ్రీకారం చుట్టనున్నది. ఆన్ బోర్డ్ ప్రాసెసింగ్ తో పాటు శాటిలైట్ కమ్యూనికేషన్ డేటా స్టోరేజ్ చేయనున్నారు. కక్ష్యలోనే శాటిలైట్ డేటాను రీకాన్ఫిగరేషన్ చేసే ప్రక్రియపై ఇస్రో దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. మీడియాకు ఇంటర్వ్యూలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ కూడా ఈ విషయాన్ని వెల్లడించారు. అపరిమితమైన సౌరశక్తిని వినియోగించే ఉద్దేశంతో డేటా సెంటర్లనుఅంతరిక్షంలో ఏర్పాటు చేయాలని టెకీ కంపెనీలు, అంతరిక్ష సంస్థలు భావిస్తున్నాయి. స్పేస్ డేటా సెంటర్ల ద్వారా ట్రాన్స్‌మిషన్ జాప్యాలను కూడా తగ్గించవచ్చు అని అంచనా వేస్తున్నారు. స్పేస్‌లోనే డేటా ప్రాసెసింగ్ జరగడం వల్ల బ్యాండ్‌విడ్త్ సేవ్ అవుతుందని, దీంతో భూమిపై ఖర్చుల భారం తగ్గుతుందనిఅంతరిక్ష విశ్లేషకుడు గిరీశ్ లింగన్న తెలిపారు. ప్రకృతి విపత్తులు, సైబర్ దాడులు, రాజకీయ ఉద్రిక్తతల నుంచి అంతరిక్ష డేటా సెంటర్లకు ఎటువంటి ప్రమాదం ఉండదని భావిస్తున్నారు.

## ఐప్యాక్‌లో ఇడి సోదాలు

>> వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్ నివాసంలోనూ ఈడీ అధికారులు ఏకకాలంలో సోదాలు ప్రారంభించారు. కేంద్ర సాయుధ బల గాల (సీఏపీఎఫ్)పటిష్ట భద్రత నడుమ ఈ దాడులు జరిగాయి. విషయం తెలుసుకున్న వెంటనే మమతా బెనర్జీ, కోల్‌కతా పోలీస్ కమిషనర్ మనోజ్ కుమార్ వర్మతో కలిసి నేరుగా ప్రతీక్ జైన్ నివాసానికి చేరుకున్నారు. ఇంట్లోకి వెళ్లి ఈడీ అధికారులతో మాట్లాడి, కొద్దిసేపటి తర్వాత బయటకు వచ్చిన ఆమె, మీడియాతోమాట్లాడుతూ కేంద్రంపై నిప్పులు చెరిగారు. నా పార్టీతృణమూల్ కాంగ్రెస్‌కు సంబంధించిన పత్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. నేను వాటిని తిరిగి తీసుకువచ్చాను. ఈ పనికిమాలిన కేంద్ర హోంమంత్రి దేశాన్ని రక్షించలేరు, కానీ ఈడీ ద్వారా నా పార్టీ పత్రాలను లాక్కోవాలని చూస్తున్నారు. నేను ప్రతీక్‌కు ఫోన్ చేశాను. అతని ఫోన్, హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకోవాలని అధికారులు చూశారని మమత ఆరోపించారు. అనంతరం సాల్ట్ లేక్‌లోని ఐప్యాక్ కార్యాలయానికి కూడా వెళతానని ఆమె తెలిపారు. 2021 అసెంబ్లీ ఎన్నికలకు ముందు, అంటే 2020 నుంచి ఐప్యాక్ సంస్థ తృణమూల్ కాంగ్రెస్‌కు ఎన్నికల వ్యూహకర్తగా పనిచేస్తున్న విషయం తెలిసిందే. మమత చర్యలపై పశ్చిమ బెంగాల్ శాసనసభలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగబద్ధమైన సంస్థ విధుల్లో మమతా బెనర్జీ నేరుగా జోక్యం చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. గతంలో కోల్‌కతా మాజీ పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఇంటికి సీబీఐ అధికారులు వెళ్లినప్పుడు కూడా ఆమె ఇదే విధంగా అడ్డుకున్నారు. సీబీఐకి వ్యతిరేకంగా నగరంలో ధర్నాకు దిగారు. ఇప్పుడు కూడా అదే పునరావృతం చేస్తున్నారు. ముఖ్యమంత్రిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఒక ప్రైవేట్ కార్పొరేట్ సంస్థ కార్యాలయంపై ఈడీ దాడి చేస్తే ఆమెకెందుకు అంత ఆందోళనా అని సువేందు అధికారి ప్రశ్నించారు. ఈ ఘటనతో బెంగాల్‌లో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది.

## టెట్‌పై సుప్రీం తీర్పుతో నష్టపోయే టీచర్ల వివరాలు ఇవ్వండి

**16లోగా ఇవ్వాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం లేఖ**

**సమస్య పరిష్కారానికి న్యాయసలహా కోరిన కేంద్రం**

**రాష్ట్రం నుంచి 40వేల మందికిపైగా ఉపాధ్యాయులు**

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మూలంగా ఎంత మంది ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు నష్టపోతున్నారో వివరాలు ఇవ్వా లని కేంద్ర విద్యా శాఖ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరింది. ఈ మేరకు రాష్ట్రాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శులకు కేంద్ర పాఠశాల విద్య శాఖ జాయింట్ సెక్రటరీ లేఖలు రాశారు. నష్టపోయే ఉపాధ్యాయుల వివరాలను ఈ నెల 16లోగా కేంద్రానికి సమర్పించాలని లేఖలో పేర్కొన్నారు. అలాగే సమస్య పరిష్కారానికి గల న్యాయపరమైన అవకాశాలను కూడా తెలియజేయాలని లేఖలో కోరారు. టెట్‌పై సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్రంలో రాష్ట్రంలో సుమారు 40వేల మందికి పైగా ఇన్ సర్వీస్ టీచర్లు ఇబ్బంది పడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సుప్రీం కోర్టు టెట్ తప్పనిసరి అని చెప్పడంతో ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న టెట్-2026 పరీక్షలకు ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల నుంచి 71వేలకి పైగా దరఖాస్తులు వచ్చాయి. వారు ప్రస్తుతం పరీక్షలకు హాజరవుతున్నారు. టెట్‌పై సుప్రీం కోర్టు తీర్పు కారణంగా రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎంతమంది ఉపాధ్యాయులు ప్రభావితం అవుతున్నారో వివరాలు ఇవ్వాలని, పరిష్కారానికి గల న్యాయపరమైన అవకాశాలను జనవరి 16 లోపు తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ లేఖ రాసింది. టెట్‌పై సుప్రీం కోర్టు ఏమిటంటే.. గత ఏడాది సెప్టెంబరు 1న సుప్రీంకోర్టు వెల్లడించిన తీర్పు ప్రకారం.. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు ఉద్యోగంలో కొనసాగాలంటే టెట్ పాస్ కావాలని తీర్పును వెలువరించింది. తీర్పు ఇచ్చిన తర్వాత రెండేళ్లలో అంటే 2027 నాటికి టెట్ ఉత్తీర్ణులు కావాలని పేర్కొంది. టెట్ ఉత్తీర్ణత కాని పక్షంలో ఉద్యోగం వదులుకోవల్సి ఉంటుందని తెలిపింది.

అయితే ఐదేళ్లలో పదవీ విరమణ చేయబోయే వారికి మాత్రం టెట్ అవసరం లేదని చెబుతూనే.. వారు పదోన్నతి పొందాలంటే మాత్రం టెట్ పాసవ్వాలని స్పష్టం చేసింది. విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం మార్చి 31, 2010 కంటే ముందు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారికి టెట్ అవసరం లేదని ఎన్‌సిటిఈ గతంలో జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్నప్పటికీ.. దానిని పరిగణనలోకి తీసుకోకుండా సుప్రీంకోర్టు గత ఏడాది(2025) సెప్టెంబర్ 1న టెట్ తప్పనిసరి అంటూ తీర్పు వెలువరించిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

2010 కంటే ముందు ఉన్న వారికి టెట్ అవసరం లేకపోవడంతో.. వారు ఉపాధ్యాయ వృత్తిలో చేరి ఇప్పటికే 15 సంవత్సరాలు దాటిపోయింది. అంతకంటే ముందు టీచర్లుగా నియమితులైన వారు అయితే సుమారు 20 నుంచి 25 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా కొనసాగుతున్నారు. వారిలో సర్వీస్ మరో 10 నుంచి 12 ఏళ్ల వరకు ఉన్న వారు సైతం ఉన్నవారు ఉన్నారు. ఇప్పటికే 25 సంవత్సరాలకుపైగా టీచింగ్ వృత్తిలో ఉన్నవారు సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఇపుడు టెట్ పరీక్షలకు హాజరవుతున్నారు. ఈ నెల 3 నుంచి జరుగుతున్న టెట్ పరీక్షలకు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల నుంచి 71670 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే పాఠాలు బోధిస్తున్న వారి నుంచి పేపర్-1 పరీక్షకి 15,672 మంది, పేపర్-2 పరీక్షకి 33,564 మంది దరఖాస్తు చేసుకున్నారు. రెండు పేపర్లకి కలిపి 11,719 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా ప్రభుత్వం టీచర్ల నుంచి 60,955 దరఖాస్తులు టెట్-2026కి వచ్చాయి. టెట్-2026కి దరఖాస్తు గడువు లోపు పేపర్-1కి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల నుంచి 27,389 దరఖాస్తులు రాగా.. పేపర్-2కి 44,281 దరఖాస్తులు వచ్చాయి.

### వారం - వర్జ్యం

09-01-2026, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం,పూర్వాషాఢ కార్తె
షష్ఠి ఉ.7.06
ఉత్తరఫల్గుణి మ.1.44
వర్జ్యం : రా.10.49-12.33
దు.ఉ.8.53-9.38
2) మ.12.37-1.22
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

మేషం: సాంకేతిక పరమైన కారణాల వలన అభిప్రాయ భేదాలు చోటుచేసుకుంటాయి. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు.

వృషభం: స్వయం ఉపాధి పథకాలు లభిస్తాయి. వివాదాస్పద వ్యవహారముల పరిష్కారమునకు మీరు చేసే కృషి ఫలిస్తుంది.

మిథునం: మీలో తాత్సారం లోపించనంతవరకూ ఈ రోజు చెప్పుకోదగిన ఇబ్బందులేవీ చోటుచేసుకోవు.

కర్కాటకం : ఉపయుక్తమైన పరిచయాలు చోటుచేసుకుంటాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు.

సింహం: గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో ముందుకు సాగుతారు.

కన్య : పెద్దవారలను, వెయుటివారిని ఒప్పించడానికి మీరు చేసే యత్నాలు సఫలం మీద సదకలా సాగుతాయి.

తుల: ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి. అనుకూలమైన వస్తువులు సేకరిస్తారు.

వృశ్చికం: పెట్టుబడులకు తగిన సహాయం అందుకుంటారు. ముఖ్యమైన విషయాలు తెలుసుకుంటారు.

ధనుస్సు: వ్యవహారాలలో పురోగతి ఉంటుంది. ప్రముఖుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

మకరం: కారణం లేకపోయినా మనస్సు మారుమూలలలో అప్రశాంతత చోటు చేసుకుంటుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

కుంభం: ప్రచార మాధ్యమాలకు విస్తృత ప్రాముఖ్యతనిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి.

మీనం : వివాదాలతో కన్నా సామరస్యంగా వ్యవహరించడం వల్లనే పనులు సానుకూలపడతాయి. మిత్రులు కలుస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# డ్వాక్రాతో మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు వేశాం

**- సొంత కాళ్లపై ఆడబిడ్డలు నిలబడాలనే డ్వాక్రా స్థాపన**
**- మహిళలతో టిడిపికి ప్రత్యేక అనుబంధం - దీపం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం - సంజీవనితో ఐదు కోట్ల ప్రజల ఆరోగ్యానికి భరోసా - గుంటూరులో సరస్ మేళాలో సిఎం చంద్రబాబు**



సెర్ప్ నుంచి రూ.2171 కోట్లను స్వయం సహాయక సంఘాలకు రుణంగా చెక్కు రూపంలో అందిస్తున్న సిఎం చంద్రబాబు

గుంటూరు, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళల ఆర్థిక ప్రగతి కోసం తాను స్థాపించిన డ్వాక్రా సంఘాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని సిఎం చంద్రబాబు అన్నారు. పొదుపు సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి నందుకు సంతోషంగా ఉందన్నారు. గుంటూరులో సరస్ మేళా 2026ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం సందర్శించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... "డ్వాక్రా సంఘాలను చూస్తే ఎంతో గర్వంగా ఉంటుంది. మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై సొంతగా నిలబడాలనే ఉద్దేశంతో తాను 30 ఏళ్ల క్రితం డ్వాక్రా వ్యవస్థను తీసుకొచ్చాను. ఆనాడు డ్వాక్రా మహిళలు మీటింగుల కోసం బయటకు వస్తే ఎంతోమంది ఎగతాళి చేశారు. కానీ నేడు డ్వాక్రా సంఘాలు తిరుగులేని వ్యవస్థగా దేశంలోనే రికార్డు సృష్టించాయి. డ్వాక్రా, మెప్మా సంఘాలు నాకు ఎప్పుడూ ప్రత్యేకమే. రాష్ట్రంలో కోటీ 13 లక్షలమంది డ్వాక్రా మహిళలు రూ.26 వేల కోట్ల నిధిని, రూ.5,200 కోట్ల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం. 2024-25లో డ్వాక్రా సంఘాలు రూ.46,590 కోట్ల బ్యాంకు రుణాలు తీసుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలోనూ ఏర్పాటు చేసిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను అభినందిస్తున్నాను. ఈ ఎక్స్‌పోను చూస్తుంటే మినీ ఇండియాను తలపిస్తోంది. అంతటా పండుగ వాతావరణం నెలకొంది. సరస్ మేళా సంప్రదాయ హస్తకళలు, హ్యాండ్లూమ్స్, స్థానిక ఆహార ఉత్పత్తులకు బ్రాండింగ్ తీసుకురావడంతో పాటు మార్కెట్ లింకేజీ సదుపాయాన్ని కల్పిస్తుంది' అని ముఖ్యమంత్రి అన్నారు.



సతీమణి భువనేశ్వరికి చీర కొనుగోలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**ఆడబిడ్డలతో ప్రత్యేక అనుబంధం:**

ఆడబిడ్డలతో తెలుగుదేశం పార్టీ అనుబంధం ఈ నాటికి కాదు. ఆనాడు ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిహక్కు కల్పించారు. మహిళల కోసం తిరుపతిలో పద్మావతీ యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. నేను ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా సంఘాల ద్వారా మహిళకు ఆర్థిక భరోసా కల్పించాను. రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల్లో 89 లక్షలమంది, మెప్మా సంఘాల్లో 24 లక్షల మంది సభ్యులున్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే బ్యాంకులు మరిన్ని రుణాలు ఇస్తాయని నేను చెప్పిన మాటను పొదుపు మహిళలు తూచా తప్పకుండా పాటించి ఆర్థిక ప్రగతి సాధించారు. 202425లో రూ.46,590 కోట్లు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నారు. నేనిచ్చిన ఐటీ పిలుపుతో ఎంతోమంది దేశ విదేశాల్లో ఆర్థికంగా ఉన్నతంగా స్థిరపడ్డారు. ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 93 వేలమంది మైక్రో, ఎంఎస్ఎంఈ ఎంట్రప్రెన్యూర్లు అయ్యారు. డ్వాక్రా మహిళలు విదేశాలు కూడా వెళ్లి ఎంతోమందికి ట్రైనింగ్ ఇచ్చారు. డ్వాక్రా సంఘాలను సమర్థవంతంగా తయారుచేసే బాధ్యత నాది అన్నారు సిఎం చంద్రబాబు.

## పెద్దపులుల సంరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

**మహాశివరాత్రి శ్రీశైలం వెళ్లే భక్తులకు ఫిబ్రవరి 8 నుంచి 16 వరకు అనుమతులు**

**శ్రీశైలం, నాగులూటి, ఆత్మకూరు రేంజ్లలో కెమెరాల ఏర్పాటు , ఆత్మకూరు వన్యప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అపావో**

ఆత్మకూరు జనవరి 8 ప్రభాతవార్త : దేశంలోనే పెద్దపులుల లెక్కింపు ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒక్కసారి వస్తుందని నంద్యాల జిల్లా ఆత్మకూరు వన్య ప్రాణి డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అపావో అన్నారు గురువారం పట్టణంలోని అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగను పురస్కరించుకునేందుకు శ్రీశైలం పాదయాత్రగా అడవి మార్గంలో వెళ్లే భక్తులకు ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అటవీశాఖ అనుమతి ఇస్తుందని శివ భక్తాదులకు తెలిపారు పెద్దపులుల సంరక్షణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని వివరించారు ముఖ్యంగా శ్రీశైలం, నాగులూటి, ఆత్మకూరు, రేంజ్ లలో పెద్ద పులుల లెక్కింపు కోసం ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఆల్ ఇండియా జాతీయ పులుల లెక్కింపు సందర్భంగా ఎన్ ఎస్ టి ఆర్ పరిధిలోని ఆత్మకూరు డివిజన్లో విడతలవారీగా పులుల గణంకాలు లెక్కింపు కొనసాగుతుందని వివరించారు అడవి మార్గంలో శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం పాదయాత్రగా తరలి వెళ్లే భక్తాదులు అడవి నిబంధనలు పాటించాలన్నారు ప్లాస్టిక్ నివారణ చేపట్టే విధంగా శివ భక్తులు అవగాహన కల్పించుకోవాలని అటవీ శాఖ అధికారులు మీడియా సమక్షంలో తెలియజేశారు అడవికి నిప్పు పెట్టకుండా అగ్గిపెట్టెలు మత్తు పదార్థాలైన వస్తువులను వెంట తీసుకొని వెళ్లే అటవీ హక్కుల చట్టం కింద కేసులు నమోదు చేయక తప్పదని హెచ్చరించారు పాదయాత్రీకులకు అడవి మార్గంలో అన్నదాన శిబిరాలు. మంచినీటి వసతులు.. పర్యావరణం. వన్య ప్రాణుల సంరక్షణపై అటవీ శాఖ అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని ఉందని తెలిపారు నల్లమల్ల అటవీ ప్రాంతంలో పెద్దపులుల గణంకాలను దృష్టిలో ఉంచుకొని శివ భక్తులు పాదయాత్రేకులు, ప్రజలు, నిశబ్దంతో అడవిలో పాదయాత్రగా తరలి వెళ్లి పాదయాత్రికులు అటవీశాఖ అధికారులకు సహకరించే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు అడవిలో పాదయాత్రగా వెళ్లే సమయంలో ప్రజలు పెద్దపులుల సంరక్షణలో భాగస్వామ్యం కావాలని మీడియా సమక్షంలో తెలియజేశారు.

## ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఇ పార్కును అందుబాటులోకి తేవాలి : సిఎస్

సచివాలయం,జనవరి 8,ప్రభాతవార్త రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం లో ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో మూడు దశల్లో 175ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తుండగా మొదటి దశలో 55ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటికే 16ప్రారంభం కాగా మరో 39పార్కులకు శంఖుస్థాపన చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు.ఎంఎస్ఎంఈ పార్కుల గ్రేడింగ్ ప్రగతి,2025పార్టనర్‌షిప్ సమిట్‌లో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాలకు సంబంధించిన కంపెనీల గ్రౌండింగ్ ప్రగతి,జిల్లా పరిశ్రమల మరియు ఎక్స్‌పోర్టు ప్రమోషన్ కమిటీ సమావేశాల నిర్వహణ,కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలకు సంబంధించిన అంశాలు, పాజిటివ్ పబ్లిక్ పెరసెప్సన్, డాక్యూమెంట్ అప్లోడ్ ఏజెంట్ స్పేస్ అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు ప్రక్రియను వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్లను ఆదేశించారు.రెండోదశ కింద 45అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటికే 3ప్రారంభించగా 42పార్కులకు శంకుస్థాపన జరిగిందన్నారు. మూడవ దశకింద ఈనెలాఖరు లోగా 75ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాల్సి ఉండగా 6పార్కులకు అవసరమైన భూమి ఎపిఐఐసికి అప్పగించగా మిగతా వాటికి సంబంధించి భూమి గుర్తింపు ప్రక్రియ జరుగుతోందని ఆప్రక్రియను వేగవంతంగా పూర్తిచేసి 175నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను అందుబాటులోనికి తెచ్చేలా కలక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని సీఎస్ విజయానంద్ ఆదేశించారు.రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ మాట్లాడుతూ జిల్లాల వారీ ఎంఎస్ఎంఈ పార్కుల ప్రగతిని వివరించారు.ఈపార్కులు ఏర్పాటుకు సంబంధించి భూమి గుర్తింపు వేగవంతంగా పనులు జరిగేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు.అన్ని జిల్లాలోను జిల్లా పరిశ్రమలు మరియు ఎక్స్‌పోర్టు ప్రమోషన్ కమిటీలను ఏర్పాటు చేసి ఆ సమావేశాలను నిర్వహించాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్టీజీఎస్ సిఈఓ ప్రఖర్ జైన్,డ్రోన్ కార్పొరేషన్ సిఈఓ సూర్యమన్ పటేల్ పాల్గొన్నారు. వర్చువల్‌గా ఎపిఐఐసి విసి అండ్ ఎండి అభిషిక్త్ కిషోర్, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం, స్మృతివనం ఏర్పాటు : మంత్రి నారాయణ


సచివాలయం,జనవరి 8,ప్రభాతవార్త : రాజధాని అమరావతిలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు స్మృతివనం నిర్మించ డానికి మంత్రుల కమిటి గురువారం సమావేశమైంది. పురపాలక శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ రాజధాని అమరావతి గుర్తింపుతో పాటు ఆత్మగౌరవ నినాదంతో తెలుగు ప్రజలు రాజకీయ చప్పుడు వినిపించిన ఎన్టీ రామారావు విగ్రహం ఏర్పాటు చేసుకోవడం హర్షదాయకమని తెలిపారు. మంత్రుల కమిటీ సమావేశంలో ఎన్టీ రామరావు నమూనా విగ్రహాలను మంత్రుల కమిటీ పరిశీలించారు. రాజధాని పరిధిలోని నీరు కొండ గ్రామం కొండపైన భారీ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. 3500టన్నులతో భారీ కంచు విగ్రహం నిర్మాణానికి శ్రీకారం చుడతామని తెలిపారు. విగ్రహంతోపాటు ఇతర డిజైన్లు ఫైనల్ చేసేందుకు సబ్‌కమిటీ నిర్ణయం తీసకుంటుందని తెలిపారు. విగ్రహం ఏర్పాటు బాధ్యతలను ఏజిఐసి ఎల్ సంస్థ పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఈ సమావేశానికి మంత్రులు నారాయణతోపాటు పయ్యావుల,కందుల దుర్గేష్ తదితరులు ఉన్నారు.



## ఆర్‌డిఎస్ఎస్ పనులు వేగవంతం

**- ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి**

తిరుపతి, జనవరి 8ప్రభాతవార్త ప్రతినిధి: ఎస్‌పిడిసిఎల్ పరిధిలో పునర్వ్యవస్థీకరణ విద్యుత్ పంపిణీ పథకం (ఆర్‌డిఎస్ఎస్) పనులను త్వరి తగతిన పూర్తి చేయాలని సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి ఆదేశించారు. సంస్థ పరిధిలో ఆర్డిఎస్ఎస్ పనుల పురోగతిపై గురువారం తిరుపతిలోని కార్పొరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సంస్థ కన్‌స్ట్రక్షన్ విభాగపు అధికారులు, కాంట్రాక్టర్లతో సిఎండి శివశంకర్ లోతేటి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలతో పాటు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడమే ధ్యేయంగా ఆర్‌డిఎస్ఎస్ పనులను చేపడుతున్నామని తెలిపారు. ఈ పథకంలో భాగంగా వ్యవసాయ విద్యుత్ ఫీడర్లను, 11కెవి ఫీడర్లను వేరు చేయడం, ఓవర్ లోడ్ సమస్యను అధిగమించేందుకు వీలుగా అదనంగా 33 కెవి ఫీడర్ల ఏర్పాటు, గ్రామీణ ప్రాంతాలకు నిరంతరాయ, నాణ్యమైన త్రీ ఫేజ్ విద్యుత్తును సరఫరా చేసేం దుకు అవసరమైన పనులను చేపడుతున్నామని వివరించారు. అలాగే వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు వీలుగా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకానికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా రైతులకు మరింత మెరుగ్గా పగటిపూట 9 గంటల విద్యుత్తును సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుం దన్నారు. ఈ పనుల నిర్వహణలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పనుల్లో జాప్యాన్ని సహించబోమని తెలిపారు. సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్,ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్,హెచ్ఆర్డి) కే. గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్ జె. రమణాదేవి, జనరల్ మేనేజర్లు రామచంద్రరావు, శ్రీనివాసులు, తొమ్మిదిజిల్లాల కన్‌స్ట్రక్షన్ విభాగపు అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



అనంతపురం మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ హర్షదుల్లాను సన్మానిస్తున్న కెఎం.షకిల్ షఫి, తదితర ముస్లిం పెద్దలు

## మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ హర్షతుల్లాకు ఘన సత్కారం

అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో అనంతపురం వ్యవసాయ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కెఎం హర్షదుల్లాను గురువారం రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కెఎం.షకిల్ షఫి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కెఎం.షకిల్ షఫితోపాటు టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి తాజుద్దీన్, కె.ఎం.డి.జునైద్‌తోపాటు అనంతపురంలోని అనేక మంది ముతవల్లిలు, ఇమాంలు, మౌజాంలు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. అనంతపురం మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్‌గా కెఎం హర్షదుల్లాను నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రి నారాలోకేష్‌కు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు మార్కెట్‌యార్డు చైర్మన్‌బల్లా పల్లవికి కెఎం షకిల్ షఫి, తాజుద్దీన్, కెఎండి జునైద్ తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తిరుమల సమాచారం

## గురువుగా మంచి విద్యార్థులను తయారుచేయాలి

**- వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ శివసుబ్రమణ్యఅవధాని**



తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి: పట్టాలు పొందిన స్నాతకులు విద్యార్థిగా నేర్చుకున్న జ్ఞానంతో గురువుగా మారిన తరువాత మంచి విద్యార్థులను తయారుచేయాలని తిరుమల వేద విజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రమణ్య అవధాని ఆకాంక్షించారు. దేనికైనా అంతం ఉంటుంది కానీ విద్యకు అంతం ఉండదని తెలిపారు. 141ఏళ్ళ చరిత్ర కలిగిన తిరుమల ధర్మగిరి వేద విజ్ఞానపీఠం 129వ స్నాతకోత్సవం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శివ సుబ్రమణ్యఅవధాని మాట్లాడుతూ వేదవిజ్ఞానపీఠంలోని 146 మంది విద్యార్థులను వేద,ఆగమ, స్మార్త పండితులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పట్టాలు పొందిన విద్యార్థులు మంచి విద్యార్థులను తయారుచేయాలన్నారు. వేదవిద్యపూర్తిచేసుకున్న 146మంది స్నాతకులకు పట్టాలతో పాటు శ్రీవారి వెండి డాలర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పండితులు, విజ్ఞానపీఠం సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టైమ్‌స్లాట్ టోకెన్ల జారీ ప్రారంభం

**- సామాన్యభక్తులతో కౌంటర్లు కిటకిట**



తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని సామాన్యభక్తులు సమయం ప్రకారం దర్శనం చేసుకునేందుకు వీలుగా జారీచేస్తున్న ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు పునంప్రారంభమైంది. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల కారణంగా డిసెంబర్ 28వతేదీ నుండి నిలుపుదలచేసిన ఈ ఉచిత టోకెన్లు జారీ గురువారం మధ్యాహ్నం నుండి ప్రారంభించారు. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో ఈ టోకెన్లు జారీచేస్తున్న విషయం విదితమే. ఈ టోకెన్లకు భక్తులు ఉదయం నుండి బారులుతీరుతున్నారు. గురువారం 10వేల టైమ్‌స్లాట్ టోకెన్లు, 2వేల దివ్యదర్శనం టోకెన్లు జారీచేశారు.

## తిరుమలేశుని ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి

**- వైకుంఠద్వార దర్శనంలో సినీప్రముఖులు**




తిరుమల,జనవరి 8ప్రభాత వార్తప్రతి నిధి: అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని వైకుంఠ ద్వారంలో దర్శించుకోవడం శుభమని పలువురు సినీప్రముఖులు విశ్వాసం వ్యక్తం చేశారు.తెలుగుప్రజలకు శుభాలు కలగాలని వేడుకున్నారు. ధనుర్మాసంలో వైకుంఠ ద్వారంలో గురువారం ఉదయం హాస్యనటుడు బ్రహ్మానందం, తమిళనటుడు శ్రీకాంత్, సినీగాయకురాలు మంగ్లీ, సినీనటి వాసుకి తదితరులు సాంప్రదాయదుస్తులు ధరించి నుదుటిన తిరునామంతో గోవింద నామస్మరణతో శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రథసప్తమికి సమష్టిగా సేవలందించాలి

**- టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి: మాఘమాసం సప్తమితిథి ఆదివారం ఉదయం 25వతేదీ సూర్య జయంతి(రథసప్తమి) వేడుకలు అంగరంగవైభవంగా జరగను న్నాయి. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడు వాహనాలపై ఏడుకొండలస్వామి ఆలయ మాఢ వీధుల్లో ఊరేగనున్నారు. ఆరోజు ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేకదర్శనాలు టిటిడి రద్దుచేసింది. అన్ని రకాల ఏర్పాట్లు, భక్తులకు సేవలందించేందుకు సీనియర్ అధికారులు, సిబ్బం దిని నియమించుకుని, కలసి సమన్వయంతో భక్తులకు తిరుమలలోని మాఢవీధుల్లో, గ్యాలరీల్లో నిరంతరాయంగా సేవలందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచిం చారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలను పూర్తిస్థాయిలో సమష్టిగా విజయవంతం చేసినట్లే మినీబ్రహ్మోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై ,సేవలపై టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం,టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ విజిలెన్స్,పోలీసు విభాగాల అధికారులతో గురువారం మధ్యాహ్నం పద్మావతి విశ్రాంతి భవనంలో సమీక్షించారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఏర్పాటుచేసి, 25న ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులకు విధులు కేటా యించాలన్నారు .భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు చలికి, ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన ప్రాంతాల్లో అదనపు ఏర్పాట్లు చేసేలా చూస్తున్నారు. ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుండటంతో భద్రతా పరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రవేశ,నిష్క్రమణ మార్గాలను కూడా సాఫీగా ఏర్పాటుచేయాలని అదనపు ఇఒ చౌదరి సూచించారు.



మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీనివాసులును ఘనంగా సత్కరిస్తున్న దృశ్యం


## విద్యార్థులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ డి. శ్రీనివాసులు**

రాప్తాడు, జనవరి 8 ప్రభాతవార్త యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో మండల పరిధిలోనే హంపాపురం సమీపన ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురంలో విద్యార్థుల కోసం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ డి. శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్డు భద్రతా నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో రోజు రోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు నిర్లక్ష్య డ్రైవింగ్ ప్రధాన కారణమని తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగించడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని సూచించారు. ఈ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన అన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలు రోడ్డు ప్రమాదాల నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని, విద్యార్థులు రోడ్డు భద్రతకు సంబంధించిన నియమాలను తమ జీవితంలో అమలు చేసి, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

# చిత్తూరు కోర్టుకు బాంబు బెదిరింపు

**- రంగంలోకి దిగిన పోలీసులు, బాంబ్ డిస్పోజల్ టీమ్**
**- బాంబు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న పోలీసులు**



చిత్తూరు, జనవరి 8 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా కోర్టుకు గురువారం బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో కోర్టులో విధులు నిర్వర్తిస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు, ఇతర సిబ్బంది ఒక్కసారిగా హడలిపోయారు. చిత్తూరు కోర్టులో బాంబు పెట్టారని పోలీసులకు సమాచారం అందించడంతో వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ సత్వరం ఈ విషయంను ఎస్పీ తుషార్ డూడి దృష్టికి తీసుకెళ్ళారు. ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఏఆర్ ఎఎస్పీ దేవదాస్, చిత్తూరు డిఎస్పీ సాయినాథ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణిలకు సమాచారం అందించారు. ఏఆర్ ఎఎస్పీ దేవదాసు, చిత్తూరు డిఎస్పీ సాయినాథ్, బాంబ్ డిస్పోజల్ టీమ్, ఫైర్ సిబ్బంది హుటాహుటిన కోర్టు ప్రాంగణం చేరుకుని నాలుగు బృందాలుగా ఏర్పడి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి కోర్టు భవనాల్లో ఎక్కడా బాంబు లేదని తేల్చడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఎప్పటిలా గురువారం సైతం యథావిధిగా కోర్టు ప్రారంభమైన కొద్ది సేపటిలోనే మధ్యాహ్నం 12 గంటల సమయంలో జిల్లా కోర్టు సూపరిటెండెంట్ అధికారిక ఇ-మెయిల్‌కు ఒక తెలియని వ్యక్తి నుండి ఒక బెదిరింపు మెయిల్ వచ్చింది. ఈ మెయిల్‌లో కోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టామని, ప్రేలుడు పదర్థాలతో కోర్టును ధ్వంసం చేస్తామని, మధ్యాహ్నం 1.15 గంటలకు కోర్టులో ప్రేలుడు సంభవిస్తుందని బెదిరింపు మెయిల్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు కోర్టులకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. ఏలూరు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు వచ్చింది. అదే సమయంలో చిత్తూరు జిల్లా కోర్టుకు కూడా బాంబు బెదిరింపులచ్చాయి. బాంబులు పెట్టినట్లు మెయిల్ ద్వారా దుండగులు సందేశం పంపించారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. రంగంలోకి దిగిన పోలీసులు కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేయించి అణువణువు బాంబు స్క్వాడ్‌తో గాలిస్తున్నారు. అనంతపురం జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు మెయిల్ కలకలం రేపింది. రికార్డ్ అసిస్టెంట్, ఫస్ట్ క్లాస్ జిల్లా అడిషనల్ మెజిస్ట్రేట్‌లకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చినట్లు సమాచారం. ఈ ఘటనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే అక్కడకు చేరుకుని డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్‌తో కలిసి జిల్లా కోర్టు పరిసరాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. కోర్టు అంతా పోలీసులు గాలింపు చర్యలు నిర్వహించారు.


**FORM NO.14 [See Regulation 33(2)]**
**OFFICE OF THE RECOVERY OFFICER - I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)**
**1st Floor, Triveni Complex Abids, Hyderabad 500001**

**DEMAND NOTICE**

**NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.**

RC/723/2025 28-11-2025

HDFC Bank Ltd.
Versus
To M/s. Sree Eco Lighting Solutions And Others

**(CD 1) M/S. Sree Eco Lighting Solutions** Rep. By Its Partners Mr. Mattaparthy Srinivas And Mattaparthy Sripurna, D.No. 8-49/8 CHR Plaza, NH 5 Road, Above Icici Bank, Lankelapalem Junction, Visakhapatnam, Andhra Pradesh-530 046

**(CD 2) Mr. Mattaparthy Srinivas** S/o Mattaparthy Venkata Satyanarayana Murthy H.No. 1-10-397, 397/1 To 7, Flat No.304A, Brahamanwadi, Lakeview, Mirra Residency, Begumpet Railway Station Road, Hyderabad-500 016, Telangana State

**(CD 3) Mr. Mattaparthy Sripurna,** W/o Mr. Mattaparthy Srinivas, H.No. 1-10-397, 397/1 To 7, Flat No.304A, Brahamanwadi, Lakeview Mirra Residency, Begumpet Railway Station Road, Hyderabad-500 016, Telangana State

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT2) in **OA/455/2024** an amount of **Rs 2991810.24 (Rupees Twenty Nine Lakhs Ninety One Thousands Eight Hundred Ten And Paise Twenty Four Only)** along with pendentellite and future interest @ 12.75 % Simple Interest Yearly w.e.f. **12/09/2024** till realization and costs of **Rs 77000 (Rupees Seventy Seven Thousands Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **23-01-2026** at 10:30 a.m. for further proceedings.

5. In addition to the sum aforesaid, you will also be liable to pay:

(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.

(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date **28-11-2025**

**Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT2)**

వార్త


ఒక రాజ్యంలో నివసించే ప్రజల భాషను తెలుసుకోకుండా, ప్రజాభిప్రాయం తెలుసుకోవడం సాధ్యం కాదు.

న-బార్కర్

# పెరుగుతున్న పేదరికం

ధనిక పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమ సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని, అందుకోసం పేదల అభ్యున్నతికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు పదేపదే చెప్పుకుంటున్నారు. కానీ ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశం మొత్తం సంపదలోయాభైఎనిమిది శాతంపైగా కేవలం పిడికెడు మంది గుప్పెట్లో చిక్కుకుపోయిందనే విషయం గతంలో ఎన్నో నివేదికలు వెల్లడించాయి. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ అంతరాయం అంతకంతకు పెరిగిపోతున్నది. గతంలో ఈ విషయంలో జరిగిన ఎన్నో ప్రపంచ ఆర్థిక సదస్సులోనూ కూడా వెల్లడైంది. దేశ జనాభాలో డెబ్బైశాతం మంది వద్ద ఎంత సంపద ఉందో కేవలం అంత సంపద దాదాపు అరవై మంది వద్ద ఉన్నట్లు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. నిరుపేదల ఆదాయం గత దశాబ్దంలో పది శాతంపెరిగితే లక్ష్మీపుత్రుల ఆదాయం నూట ఎనభై శాతం పెరిగిందని చెబుతున్నారు. ఇండోనేషియా, చైనా, లావోస్, బంగ్లాదేశ్, శ్రీలంక, తదితర దేశాలు పది శాతం ధనికుల సంపద ఇరవైయేళ్లలో పదిహేను శాతం పెరిగింది. అదే సమయంలో దేశంలో ఆర్థికంగా అట్టడుగునున్న పది శాతం మంది ప్రజల సంపాదన దాదాపు పదిహేను శాతానికి పడిపోయింది. కూలీల చెల్లింపుల విషయంలో ఆసియా దేశాల్లో మహిళలపై వివక్ష తీవ్రంగానే ఉంది. ఒకే పని చేస్తున్నా పురుషులకు ఇచ్చే కూలి, మహిళలకు ఇవ్వడం లేదు. వేతనాల చెల్లింపుల్లో వివక్ష భారత్‌లోనే ఎంతో ఉన్నట్లు అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచంలోని అతిపెద్ద వస్త్ర కంపెనీలన్నింటికి భారత్‌లోని కాటన్ స్పిన్నింగ్ మిల్లులతో వ్యాపార లావాదేవీలు ఉన్నాయి. ఈ మిల్లుల్లో బాలికలతో తక్కువ వేతనాలతో పని చేయిస్తున్నారు. ఏదిఏమైనా భారతదేశంలో సంపద అసమానత పెచ్చుమీరుతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది. అయితే మరొకపక్క ప్రభుత్వ లెక్కలు ఇందుకు విరుద్ధంగా కన్పిస్తున్నాయి. గత పదేళ్ల వ్యవధిలోదాదాపు ఇరవైఐదు కోట్ల మంది భారతీయులు పేదరికం కోరల నుంచి బయటపడ్డారని నీతి ఆయోగ్ తాజాగా విడుదల చేసిన పత్రంలో స్పష్టం చేసింది. 2013-14లో 29.7 శాతం నమోదైన పేదరిక నిష్పత్తి 2022-23నాటికి 11.28 శాతానికి దిగివచ్చిందని స్పష్టం చేసింది. నిరుపేదల సంఖ్య తగ్గుదలలో బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌తోపాటు ఒడిశా, ఛత్తీస్‌గడ్ లాంటి రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులకు ఈ అంకెలకు పొంతన కుదరడం లేదు. ఇదే విషయాన్ని గతంలో ఎందరో మేధావులు స్పష్టమైన అంకెలతో విమర్శనాస్త్రాలు సంధించారు. దారిద్ర్య రేఖకు దిగువన ఆకలితో అలమటిస్తున్న అభాగ్యులెందరో నిగ్గు తేల్చడానికి అనుసరిస్తున్న విధివిధానాలు తప్పుల తడకలుగా ఉన్నాయని నోబెల్ పురస్కార గ్రహీత అమర్త్యసేన్ గతంలో తూర్పారబట్టారు. దేశ జనాభాలో 30 శాతం వరకు పేదరికంలో మునిగితేలుతున్నారని 2014లో నిర్ధారించిన రంగరాజన్ కమిటీ నివేదిక ఇందుకు అద్దం పడుతున్నది. దేశంలో ఆకలితో నకనకలాడుతున్నవారి సంఖ్య యాభైకోట్లని సక్సేనా కమిటీ వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఎనభైఒక్క కోట్ల ముప్పైఐదు లక్షల మంది అన్నార్తులకు ఉచితంగా తిండిగింజలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని మరో ఐదేళ్ల పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికీ కోట్లాది మంది జీవితాలు అర్ధాకలి, పస్తులతోనే గడుస్తున్నాయనే విషయం తెలియంది కాదు. నూట ఇరవైఐదు దేశాలను పరిగణనలోకి తీసుకున్నా అంతర్జాతీయ క్షుద్బాధ సూచికలో భారత్‌కు నూట పదకొండో స్థానం దక్కింది. దక్షిణ ఆసియా, కొన్ని ఆఫ్రికా దేశాల్లో పేదరికం ఛాయలు అధికంగానే ఉన్నాయి. ప్రపంచంలో పేదలు అధికంగా దక్షిణాసియా, సబ్ సహారా, ఆఫ్రికా దేశాల్లోనే ఉన్నారు. ఆయా దేశాల్లో జనాభాఎంత పెరిగిందో పేదల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నది. భారతదేశంలో పేదరికాన్ని పారద్రోలేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. పేద కుటుంబాలకు ఆకలి బాధలు లేకుండా చేయాలనే లక్ష్యంతో ఎన్నో సబ్సిడీ పథకాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నది. సబ్సిడీలో బియ్యం, మధ్యాహ్నభోజన పథకం లాంటివి ఎన్నో ఉన్నాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ ఇందులో కీలకపాత్ర వహిస్తున్నది. లబ్ధిపొందే వారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం పేదరికం విస్తరిస్తున్నదనే సంకేతాలు ఇస్తున్నది. ఒకపక్క నీతి ఆయోగ్‌తో పాటు గ్రామీణాభివృద్ధి సంస్థ లాంటివి సర్వే నిర్వహించి పేదరికం గణనీయంగా తగ్గిందని చెప్తుంటే ప్రజాపంపిణీవ్యవస్థ రికార్డులు అందుకు అంగీకరించడంలేదు. ఆ లెక్కల ప్రకారం పేదల సంఖ్య తగ్గిపోతుంటే ప్రజాపంపిణీ సంస్థ లెక్కల్లో ఊహించని రీతిలో పేదరికం పెరిగిపోతున్నది. దేశంలో ఎన్ని పథకాలు రూపొందించినా, మరెన్ని లక్షల కోట్ల నిధులు వెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. పేదరికం దానంతట అదే తగ్గిపోతుందనుకుంటే భ్రమే అవుతుంది. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్ర పోషిస్తూనే పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యపడుతుందనే విషయాన్ని కొన్ని దేశాలు రుజువు చేశాయి. ప్రభుత్వ విధానాలు ఇందుకు అనుగుణంగా ఉండాలి. ఆర్థికాభివృద్ధితోపాటు సంపద పంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్యసేవల విస్తరణ, విద్య తదితర అంశాలపై దృష్టి పెట్టాలి.

అందరూ జోక్యం చేసుకునే విషయం ఏ ఒక్కరి సొంత విషయమూ కాదు.



సిసిరో

కలలు మన అంతర్గత కోర్కెలకు నిజమైన భాష్యాలు. వాటిని అర్థం చేసుకోవడానికి కళా నైపుణ్యం కావాలి.



యావా చర్చిస్

# అమెరికా ఆగడాలకు అదుపులేదా?

***విదేశీ సైన్యం దేశంలోకి చొరబడటం ప్రజల్లో తీవ్రఆగ్రహాన్ని రగిలించింది. మరోసారి దాడి జరిగితే దేశమంతా ప్రతిఘటిస్తామని ప్రజలుహెచ్చరిం చారు. తాత్కాలిక అధ్యక్షురాలిగా ఎన్నికైన డెల్సీ రోడ్రిగ్స్ వెనెజువెలా గగనతలంలో విదేశీ విమానాలపై నియంత్రణ విధించారు. స్వతంత్ర సార్వభౌమ దేశమైన వెనెజువెలాలోకి చొరబడి అమెరికా చేపట్టిన అత్యంత అమానుషమైన దాడిపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా పై ధిక్కారం న్యాయ అవగాహన, ప్రజాస్వామ్య ఆలోచనలు కలిగిన ప్రతి ఒక్కరినీ షాక్‌కు గురిచేసింది. వామపక్ష ప్రభుత్వాలు ఉన్న దేశాల నాయకులే కాకుండా, ఇతర రాజకీయ ధోరణులు అనుసరించే పాలకులు కూడా ట్రంప్ ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించారు. వెనెజువెలాలో జరిగిన దాడిలో తమ పాత్రలేదని, అంతర్జాతీయ చట్టాలను పాటించాల్సిందేనని అమెరికాకు అత్యంత సన్నిహిత మిత్ర దేశమైన బ్రిటన్ ప్రధాని కియర్ స్టార్మర్ తక్షణమే స్పందించడం గమనార్హం.***

టి.నాగరాజు

ఇరవై ఒకటవ శతాబ్దంలోకి ప్రపంచం అడుగుపెట్టినప్పటికీ, ప్రపంచం చూస్తుండగానే ఏదైనా చేయడానికి వెనకాడని అమెరికా సామ్రాజ్యవాదం అసలైన రూపాన్ని శనివారం వెనెజువెలాలో చూశాం. ఎనిమిది దశాబ్దాల క్రితం రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత జపాన్‌పైఅణు బాంబులు వేసి పసిపిల్లలతో సహా లక్షలాది మందిని కాల్చి చంపిన అమెరికా భీకరత్వాన్ని ప్రపంచం చూసింది. అనంతరం వియత్నాంలో రెండు దశాబ్దాల పాటు సాగిన ఆక్రమణలో లక్షలాది మందిని పొట్టన పెట్టుకోవడాన్ని, చివరికి ఆ రైతు ప్రజల పోరాటం ముందు మోకారిల్లి వెనక్కి తగ్గిన దృశ్యాన్ని కూడా చూశాం. తరువాత కూడా అనేక దేశాల్లో అమెరికా ఆక్రమణలు, కుట్రలు కొనసాగాయి. అయినప్పటికీ, మానవులు మరింత సంస్కృతులుగా మారిన ఈ ఆధునిక కాలంలో కూడా మానవత్వ విరుద్ధమైన సామ్రాజ్యవాద యుద్ధోన్మాదానికి ఏమాత్రం మార్పులేదని, కొత్త సంవత్సరంలో తనతొలి దాడితోనే అమెరికా మరోసారి నిరూపించింది. వెనెజువెలాఅధ్యక్షుడు నికోలాస్ మదురోను, ఆయన భార్యను అపహరించిన ఈ అఘాయిత్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లోని నియంతృత్వ దురాశకూ, ఆర్థిక లాభానికీ నిదర్శనం మాత్రమే కాదు. అమెరికా సైనిక చర్యకు అరగంట కూడా పట్టలేదని వార్తలు చెబుతున్నాయి. అయితే కనీసం ఐదు నెలలుగా దీనికి సంబంధించిన ఏర్పాట్లు అమెరికా చేస్తోందన్నది స్పష్టమే. ఈ కుట్రలో భాగంగానే గత అక్టోబరులో నార్వేజియన్ కమిటీ, వెనెజువెలాలోయుద్ధోన్మాదాన్ని ప్రోత్సహించే తీవ్ర రైట్ వింగ్ భావజాలమచ్చాడోకు నోబెల్ శాంతి బహుమతి అందించింది. దాని ద్వారా మదురోను, వెనెజువెలా ప్రభుత్వాన్ని అంతర్జాతీయంగా విలన్ చేసిన తరువాతే అమెరికా దాడి జరిగింది. ఈ ఘటనలో నోబెల్ శాంతి కమిటీ కూడా సహనిందితురాలే. ఇంతకుముందు వెనెజువెలాలో కూలదోపే ప్రయత్నాలను అక్కడి తన అనుచరుల చేత చేయించిన అమెరికా, ఈసారి నేరుగా సైనిక దాడికేదిగింది. అమెరికాకు వెనెజువెలా నుంచి ఎలాంటి భద్రతా ముప్పులేదు. ఈ రెండు దేశాలకు మధ్యసరిహద్దులు కూడాలేవు. భౌగోళికంగా వీటి మధ్య 4500 కిలోమీటర్లకు పైగా దూరం ఉంది. సామ్రాజ్యవాద ఆధిపత్యానికి లొంగడానికి సిద్ధంగా లేనందుకే వెనెజువెలా అమెరికాకు కంటిలో ముల్లుగా మారింది. తమ సహజ వనరులనుదేశం, ప్రజల ప్రయోజనాల కోసం వినియోగించుకునే హక్కును, సార్వభౌమాధికారాన్ని వెనెజువెలా వామపక్ష ప్రభుత్వం గట్టిగా నిలబెట్టింది. అదే కారణంగా నిర్బంధం లేకుండా దోచుకున్న అమెరికా, అక్కడి చమురు కంపెనీలు వెనెజువెలాపై శత్రుత్వంతోదాడులు ప్రారంభించాయి. 2002లోహ్యూగో చావెజ్‌ను కూలదోసేందుకు చేసిన ప్రయత్నం ప్రజాప్రతిఘటనతో విఫలమయ్యాక, అమెరికా ఏకపక్ష ఆంక్షలు విధించి ఆర్థిక యుద్ధాన్ని ప్రకటించింది. దాంతో వెనెజువెలాఆర్థికంగా నలిగిపోయేలా చేసి, ప్రజలను కష్టాల్లోకి నెట్టడం ద్వారా అట్టడుగు తిరుగుబాటుకు వేదిక సిద్ధం చేసింది. మదురో మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సహకరిస్తున్నాడని ట్రంప్, అమెరికా ఆరోపిస్తున్నాయి. కానీ ఆ ఆరోపణలకు ప్రపంచాన్ని నమ్మించే ఒక్కఆధారాన్నీచూప లేకపోయాయి. నిజానికి లాటిన్ అమెరికా నుంచిఅమెరికాకు చేరే మాదక ద్రవ్యాల్లో వెనెజువెలా తీరాలద్వారా వెళ్లేవి అతిస్వల్ప శాతం మాత్రమే. అవి అమెరికాకు చేరుతున్నాయంటే, సరిహద్దుల్లో, నౌకాశ్రయాల్లో, విమానాశ్రయాల్లో అడ్డుకోవాల్సిన బాధ్యత ట్రంప్ ప్రభుత్వానిదే అది చేయకుండా అట్టడుగు కుట్రకు కథలు అల్లుతూ పచ్చిఅబద్ధాలు చెప్పడమే ట్రంప్ చేస్తున్న పని. దక్షిణ అమెరికా మొత్తాన్ని అమెరికా ఆధిపత్యంలోకి తెచ్చే పాత మాన్‌రో సిద్ధాంతాన్ని మళ్లీ అమలు చేయడంలో వెనెజువెలా ప్రధాన అడ్డంకిగా



మారిందన్నదే, అంతర్జాతీయ చట్టాలు, ప్రపంచ మర్యాదలను ఏ మాత్రంలెక్కచేయకుండా అక్కడ తిరుగుబాటు చేయడానికి ట్రంప్‌ను ప్రేరేపించింది. 'బెల్ట్ అండ్ రోడ్' ప్రాజెక్ట్ ద్వారా ఆ ప్రాంతంలో భారీగా పెట్టుబడులు పెంచుతున్న చైనా ప్రభావాన్ని తగ్గించాలన్నదీ ట్రంప్ లక్ష్యమే. పచ్చి అబద్ధాల ఆధారంగా జార్జ్‌బుష్ జూనియర్ ఇరాక్‌పై దాడి చేసినప్పటికీ, ముందుగా అమెరికా కాంగ్రెస్ అనుమతితీసుకున్నాడు. కానీ ట్రంప్ దానికి కూడా సిద్ధంగా లేకపోవడం ద్వారా అమెరికా ప్రజాస్వామ్యాన్నే సవాలు చేశాడు. ఎన్నికల్లో ఓడినప్పుడు తన అనుచరులతో కలిసి పార్లమెంట్‌పై దాడి చేసి తిరుగుబాటుకు యత్నించిన ట్రంప్‌కు ప్రజాస్వామ్యంపై మాట్లాడే నైతిక హక్కుఏముంది? క్యూబాసహా ఈ ప్రాంతంలోని ఇతర వామపక్ష పాలితదేశాలపై కూడా ఈ యుద్ధోన్మాద పాలకుడి సైన్యం ఎక్కుపెట్ట వచ్చు. ట్రంప్ నేతృత్వంలోని అమెరికా దక్షిణ అమెరికా దేశాలకు మాత్రమే కాదు, దాని మిత్రదేశాలకు కూడా ముప్పు గానే మారింది. కెనడాను అమెరికా 51వ రాష్ట్రంగా విలీనం చేయాలన్న కోరికను ట్రంప్ బహిరంగంగానే వ్యక్తంచేశాడు. దేశంపై దాడిచేసి వెనెజువెలా అధ్యక్షుడు నికోలాస్ మదురోను, ఆయన భార్య సీలియా ఫ్లోరెస్‌ను అమెరికా సైన్యం అపహరించినఘటనకు వ్యతిరేకంగా వెనిజువెలా అంతటా తీవ్ర నిరసనలు ప్రజలు చేస్తున్నారు. రాజధాని కరాకస్‌తో పాటు ప్రధాన నగరాల్లో వృద్ధులు, యువకులు, మహిళలు, పిల్లలు వేల సంఖ్యలో రోడ్లపైకి వచ్చారు. మదురోకు మద్దతుగా బ్యానర్లు పట్టుకొని, నినాదాలు చేస్తూ ప్రజలుప్రదర్శనలు నిర్వహించారు. వెనెజువెలా సార్వభౌమాధికారంపై ఎవరి చేయి పడనివ్వబోమని, తమ ప్రియ నాయకుడు మదురోను ఎంతటి మూల్యం చెల్లించైనా తిరిగి తీసుకువస్తామని వెనెజువెలా ప్రజలుగట్టిగా ప్రకటించారు. విదేశీ సైన్యం దేశంలోకి చొరబడటం ప్రజల్లో తీవ్రఆగ్రహాన్ని రగిలించింది. మరోసారి దాడి జరిగితే దేశమంతా ప్రతిఘటిస్తామని ప్రజలుహెచ్చరించారు. తాత్కాలిక అధ్యక్షురాలిగా ఎన్నికైన డెల్సీ రోడ్రిగ్స్ వెనెజువెలా గగన తలంలో విదేశీ విమానాలపై నియంత్రణ విధించారు. స్వతంత్ర సార్వభౌమ దేశమైన వెనెజువెలాలోకి చొరబడి అమెరికా చేపట్టిన అత్యంత అమానుషమైనదాడిపై ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా పై ధిక్కారం న్యాయ అవగాహన, ప్రజాస్వామ్య ఆలోచనలు కలిగిన ప్రతిఒక్కరినీ షాక్‌కు గురిచేసింది. వామపక్ష ప్రభుత్వాలు ఉన్న దేశాల నాయకులే కాకుండా, ఇతర రాజకీయ ధోరణులు అనుసరించే పాలకులు కూడా ట్రంప్ ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించారు. వెనెజువెలాలో జరిగిన దాడిలో తమ పాత్రలేదని, అంతర్జాతీయ చట్టాలను పాటించాల్సిందేనని అమెరికాకు అత్యంత సన్నిహిత మిత్ర దేశమైన బ్రిటన్ ప్రధాని కియర్ స్టార్మర్ తక్షణమే స్పందించడం గమనార్హం. మదురో ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించని స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ కూడా అమెరికా దాడిని తిరస్కరించారు. అంతర్జాతీయ నియమాలను ఉల్లంఘించి, దేశాన్ని అనిశ్చితిలోకి నెట్టేలా జరిగిన జోక్యాన్ని అంగీకరించ లేమని సాంచెజ్ స్పష్టంగా చెప్పారు. సాధారణంగా అమెరికాకు మద్దతు ఇచ్చే ఫిలిప్పీన్స్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో కూడా విస్తృత స్థాయిలో నిరసన ర్యాలీలు జరిగాయి. వెనెజువెలాపై ఆక్రమణ దాడికి వ్యతిరేకంగా అమెరికాలో కూడా తీవ్రఆగ్రహం వెల్లువెత్తుతోంది. వాషింగ్టన్, న్యూయార్క్, లాస్ ఏంజెలెస్, బోస్టన్‌సహా వందకు పైగా నగరాల్లో వేలాది మంది వీధుల్లోకి వచ్చి నిరసన తెలిపారు. మరో దేశాధ్యక్షుడిని అపహరించే అధికారం అమెరికా ప్రభుత్వానికి లేదని వారునినాదించారు. ఈ ఆందోళనలు ప్రపంచమంతా జరుగుతుండగానే వెనెజువెలాలో మదురోకు జరిగినట్లు మరె ఎక్కడైనా జరగవచ్చన్న బెదిరింపును ట్రంప్, అతని అనుచరులు పదేపదే చెబుతూ బెదిరింపులు చేస్తున్నారు. తానుచెప్పిన దానికి సరైన పనిచేయకపోతే మదురో చెల్లించిన దానికన్నా ఎక్కువ మూల్యంచెల్లించాల్సి వస్తుందని వెనె జువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగెస్‌ను ట్రంప్ బెదిరిస్తున్నారు. డెన్మార్క్‌కు చెందిన గ్రీన్‌ల్యాండ్‌ను తమకు అప్పగించాలని ట్రంప్‌డిమాండ్ చేస్తున్నాడు. ప్రపంచం మొత్తం ఈఅంశంపై కదిలిపోతున్నా, మోడీ ప్రభుత్వం మాత్రం మౌనంలోనే ఉంది. నూనెసంపదపై లాభం, రాజకీయ విద్వేషం పెరిగి ట్రంప్‌ఆదేశాల మేరకు జరిగిన సైనిక చర్యను పేరుకైనా ఖండించడానికి భారత్ సిద్ధంగా లేదు. వెనెజువెలాలో పరిణామాలు ఆందోళనకరమని, రెండు పక్షాల మధ్యశాంతి చర్చలవసరమని మాత్రమే విదేశాంగ మంత్రి

# గ్రామీణ జీవనాన్ని కుదిపేస్తున్న కోతుల సమస్య

కె. శ్రీనివాస్ రెడ్డి

వ్యవసాయం అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు.. గ్రామీణ జీవనానికి ప్రాణాధారం. అయితే నేటి పరిస్థితుల్లో ఆ వ్యవసాయం రైతుకు లాభం కాకుండా భారంగా మారుతోంది. ఇందుకు ప్రధాన కారణంగా మారిన అంశం అదుపు తప్పిన కోతుల జనాభా. ఇది ఇక అటవీ ప్రాంతాలకు మాత్రమే పరిమితమైన సమస్య కాదు. గ్రామాలు, పంట పొలాలు, ఇళ్ల ముంగిట వరకూ విస్తరించి, వ్యవసాయంతో పాటు గ్రామీణ జీవన విధానాన్నే కుదిపేస్తున్న తీవ్రమైన సంక్షోభంగా మారింది. ఒకప్పుడు పల్లెల్లో ప్రతి ఇంట్లోనూ తీగజాతి కూరగాయలు, ఆకుకూరలు, వంకాయ, మిర్చి, టమాట వంటి పంటలు సహజంగా పండేవి. ఇంటి అవసరాలకు సరిపడేంత కూరగాయలు ఇంటి ముందర పందిళ్లు, పొలాల గట్ల వెంట ఉండేవి. నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో కూరగాయల సాగు దాదాపు అంతరించిపోయింది. ఇక కూరగాయలకే పరిమితం కాకుండా మొక్కజొన్న, మిర్చి, కంది, పెసర, మినుము వంటి పంటలు కూడా కోతుల ధ్వంసానికి గురవుతున్నాయి. పంటలు పండే దశలోనే కోతులు పొలాల్లోకి దూసుకెళ్లి నాశనం చేస్తున్నాయి. రైతు పెట్టిన పెట్టుబడి కళ్లముందే మట్టిపాలవుతుండటంతో సాగు చేయాలనే ఉత్సాహమే కోల్పోతున్నాడు. ఇది కేవలం పంట నష్టంతోనే ఆగడం లేదు. కోతులు ఇళ్లలోకి చొరబడి ధాన్యాలను, వంట సామాగ్రిని ధ్వంసం చేయడం, పిల్లలు-వృద్ధులపై దాడులకు పాల్పడటం వంటి ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి. గ్రామాల్లో భయాందోళన వాతావరణం నెలకొంది. గ్రామాల్లో ప్రజలు కోతుల భయంతో బతికే పరిస్థితి దాపురించడం అత్యంత ఆందోళనకరం. కూరగాయలు, పప్పుధాన్యాలు, ఇతర వాణిజ్య పంటలు సాగు చేయలేని పరిస్థితుల్లో రైతులు తప్పనిసరిగా వరి పంటవైపు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా ఒకే పంటపై ఆధారపడే ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది. వరిసాగు విస్తృతంగా పెరగడంతో యూరియా వినియోగం విపరీతంగా పెరిగింది. దీని వల్ల యూరియా కొరత, భూసార నాశనం, భూగర్భజలాల కాలుష్యం, సాగు వ్యయం పెరుగుదల వంటి సమస్యలు రైతును మరింత కుంగదీస్తున్నాయి. వ్యవసాయం లాభసాటిగా కాకుండా అప్పుల కూపంగా మారుతోంది. ఈ సమస్య తీవ్రతను ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలే స్పష్టంగా ప్రతిబింబించాయి. ముఖ్యంగా సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు అభ్యర్థుల ముందు ఉంచిన ప్రధాన సమస్య కోతుల బెడద కావడం గమనార్హం. రోడ్లు, తాగునీరు, పారిశుద్ధం వంటి అంశాలకంటే ముందుగా -కోతుల నుంచి గ్రామాన్ని ఎలా కాపాడతారు? అనే ప్రశ్నే ప్రధానంగా వినిపించింది. పలువురు అభ్యర్థులు తాము గెలిస్తే కోతుల సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడం, ఈ సమస్యఎంత తీవ్రమైందో స్పష్టంగా తెలియజేస్తోంది. కోతుల సంఖ్యను నియంత్రించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కొనసాగితే, వ్యవసాయం మాత్రమే కాదు, గ్రామీణ జీవన విధానం మొత్తం కూలిపోయే ప్రమాదం ఉంది. ఈ సమస్యను ఇకపై అటవీశాఖ పరిధిలోని అంశంగా కాకుండా, వ్యవసాయ అత్యవసర సమస్యగా ప్రభుత్వం పరిగణించాల్సిన అవసరం ఉంది. కోతుల సంఖ్యను శాస్త్రీయంగా అంచనా వేయడం, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయడం, అడవులు-గ్రామాల మధ్య రక్షణ చర్యలు తీసుకోవడం, పంట నష్టానికి తగిన పరిహారం ఇవ్వడం, పంట మార్పిడి విధానాలను ప్రోత్సహించడం వంటి చర్యలు తక్షణమే చేపట్టాలి. లేకపోతే రైతు సాగు మానేస్తాడు. గ్రామాలు ఖాళీ అవుతాయి. ఆహార భద్రతకే ముప్పు ఏర్పడుతుంది. అప్పుడు వ్యవసాయం పండగగా కాదు, దండగగా మారిపోతుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామీణ ప్రజలు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిగణలోకి తీసుకుని, సమగ్ర విధానంతో పరిష్కరించాలి. లేకపోతే పంటల నాశనం, రైతుల నిరుత్సాహం, వ్యవసాయ వ్యవస్థ పతనం అనివార్యం. ఇది హెచ్చరిక కాదు వ్యవసాయ భవి

# ప్రజావాక్కు



## అమెరికాను అదుపు చేయడం కష్టం

వెనిజువెలా అధ్యక్షుడైన నికోలస్ ముదురోను ఆయన భార్యనుఅమెరికా సైనిక దళాలు ఆ దేశం వెళ్ళి అధ్యక్షుని చేతికిసంకెళ్ళు వేసికళ్ళకు గంతలు కట్టి అమెరికా తీసుకు వెళ్ళిఅక్కడ జైలులో పెట్టారు. ఇంతఘోరం జరుగుతుంటే భద్రతా దళాలు ఏమి చేస్తున్నాయి? అక్కడి అధికారులు అమెరికాతోలాలూచి పడ్డారా? అక్కడి సైనిక బలగాలు ప్రజలు తమకేమీ పట్టనట్టు వ్యవహరించడమేమిటి? ఏ న్యాయ సూత్రాలనుపాటించి ఈ ఎత్తుగడ సాగింది? అంతర్జాతీయ న్యాయస్థానంఏంచేస్తోంది? ఇతర ప్రపంచ దేశాలు అమెరికా చేసినఈఘాతుకానికి గట్టిగా ప్రతిస్పందన చేసినట్టు వార్తలేమీ రాలేదు. రష్యా, బ్రెజిల్, చైనా యితర కొన్ని చిన్న దేశాలు మాత్రమే అమెరికా చర్యనుతప్పుబట్టాయి. అన్ని దేశాలుఒకే త్రాటిపై నిలబడక పోతే అమెరికాను అదుపు చేయడం కష్టం.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## 15 సార్లు పెరోల్ బెయిలా ?

ఒకసామాన్యుడు అరెస్టు అయితే సంవత్సరాల తరబడి జైల్లో మగ్గుతుంటాడు. అదే ఒక బాబా నేరం రుజువై జీవిత శిక్షపడిన వానికి ఆరేళ్లలో 15 సార్లు పెరోల్ బైలు! 2020 సంవత్సరంలో హత్యనేరం, అత్యాచార నేరం రుజువై 20 సంవత్సరాల జీవిత శిక్షపడిన డేరాబాబాకు నిన్న 15వసారి పెరోల్ బైలు వచ్చింది. ఉత్తర భారతంలో దొంగ బాబాలకు ప్రత్యేక గుర్తింపు, గౌరవం ఉంటుంది అనడానికి ఇదిఒక నిదర్శనం. ఈబాబా అరెస్టు అయినపుడు నాలుగైదు రాష్ట్రాల్లో భక్తులు నానాహంగామా చేసారు. ఇలాంటి నేరగాళ్లు, ఇలాంటి డేరా బాబాలు వ్యవస్థలను, పాలకులను నడిపిస్తున్నారా అనుమానంగా ఉంది.

- నార్నె వెంకటసుబ్బయ్య, ఒంగోలు

## వ్యవస్థలు బాగా పని చేయాలి

దేశంలోని ముఖ్యమైనవ్యవస్థలు సక్రమంగా పని చేయాలి. పోలీసు, చట్టాలు, చట్ట సభలు, ఇతర రంగాల ఉద్యోగులు, పౌరులు బాగా పని చేయాలి. వ్యవస్థలను నియంత్రించి అణచి వేసేది రాజకీయ శక్తులు కాబట్టి వ్యవస్థలు అప్రమత్తంగా ఉంటే సరిపోతుంది. వ్యవస్థలు ఎవరి వత్తిళ్లకు లొంగకూడదు. ప్రజా సేవలో ఉన్న ప్రతి ఒక్క పౌరులు నిజాయితీగా పనిచేయాలి.

- కె.రామారావు, నల్గొండ జిల్లా

## నిర్లక్ష్యమే అన్ని సమస్యలకు కారణం

ప్రపంచ క్రీడా వేదికపై భారత్ సాధిస్తున్న పురోగతితో పాటు ఒక చేదు వాస్తవం దేశాన్ని కలవరపెడుతోంది. అంతర్జాతీయ గణాంకాలప్రకారం డోపింగ్ కేసులసంఖ్యలో భారత్ అగ్రస్థానంలో నిలవడం దేశ ప్రతిష్టకు గట్టి దెబ్బ. ఇది కొందరు క్రీడాకారుల వ్యక్తిగత తప్పిదంగా కాకుండా, మొత్తం క్రీడా వ్యవస్థలో పాతుకుపోయిన వైఫల్యంగా చూడాలి. ఈ పరిస్థితి కొనసాగితే 2036 ఒలింపిక్స్ నిర్వహణపై భారత్ పెట్టుకున్న ఆశలే ప్రశ్నార్థకమవుతాయి. డోపింగ్‌న్యాయమైన పోటీని ఖండించడమే కాకుండా నిజాయితీగా శ్రమించే క్రీడాకారుల కలలను చిదిమేస్తుంది. యువతకు విజయం కోసంఏదైనా సరే" అన్న ప్రమాదకర సందేశాన్ని పంపుతుంది. అవగాహన లోపం, అనుభవం లేని కోచ్‌లు, పోషకాహారం-నిషేధిత పదార్థాల తేడా తెలియకపోవడం, ఫలితాల కోసం అతివాద ఒత్తిడి ఇవన్నీ భారత్‌లో డోపింగ్ విస్తృతికి కారణాలు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## డాలర్‌కు గడ్డుకాలం

ఇప్పుడు కొత్త సంవత్సరం అంత యుద్ధకాలమే. తన మాట మాత్రమే చెల్లుబాటు కావాలె అని అయితేఇక్కడో మెలిక ఉంది. ఇప్పుడు డాలర్‌కు గడ్డుకాలం నడుస్తోంది. అంటే క్వాడ్ రూపంలోనోఆసియాన్ రూపంలోనో లేక షాంఘై రూపంలోనో సంస్థలు తమ అవసరాలు తీర్చుకోవడానికి సొంత ఆర్థిక సంస్థలు ఫామ్ చేసుకోవడానికి ప్రయత్నం చేయడం ఆఫ్రికన్ యూనియన్ కూడా జీ 20లో 21 వ కూటమిగా చేరడం మూలంగా చిన్న దేశాలు, పశ్చిమాన పెద్ద దేశాలకు భయపడడం లేదు. తమ వ్యాపారాన్ని తమ సొంత కరెన్సీలోనే నిర్వహించుకోవడానికి ప్రయత్నం చేయడం అభివృద్ధి చెందిన దేశాలకు కంటగింపుగా మారింది.

-భారత అవినాష్, జనగామ

## భూ కబ్జాలను ఆపండి

తెలంగాణ రాష్ట్రంలోని మండల కేంద్రాలలో ఉన్న ఎస్సీ ఎస్టీ కాలనీలలో భూకబ్జాలు, భూ అక్రమణలు, అక్రమ కట్టడాలు జరుగుతున్నాయి. న్యాయం కోసం పోలీస్ స్టేషన్, రెవెన్యూ అధికారులకు, ఎస్సీ ఎస్టీ కమిషన్ వికలాంగుల సంక్షేమ శాఖ. జిల్లా కలెక్టర్‌లకు కూడా ఫిర్యాదు చేసినా కూడా సమస్యలు పరిష్కారం కావడం లేదు. సంవత్సరాలు గడిచినా కూడా భూ సమస్యలు పరిష్కారం కావడం లేదు.

-రాపాక రవీందర్, జనగాం

# ఓటు బ్యాంకులుగా ప్రవాస భారతీయులు

రామకిష్టయ్య సంగన భట్ల

ఒకనాడు ఉన్నత విద్య అనంతరం మోహన్ దాస్ కరమ్ చాంద్ గాంధీ దక్షిణా ఆఫ్రికా వెళ్లి న్యాయ వాద వృత్తి చెప్పట్టేలా చేసింది. 1893లో దక్షిణాఫ్రికాకు వెళ్ళిన మహాత్మాగాంధీ, దేశం బానిస రాజుల చేతిలో మగ్గి పోతుంది అనే వాస్తవాన్ని గ్రహించి, 9 జనవరి 1915 న దక్షిణాఫ్రికా నుంచి భారతదేశానికి జాతిపిత మహాత్మాగాంధీ తిరిగి వచ్చిన దినం సందర్భంగా, మహాత్ముడు ప్రవాసీ నాయకుడే అనేభావనతో, ప్రవాస భారతీయుల దినోత్సవం జనవరి 9న జరుపుకొన బడుతున్నది. భారతదేశఅభివృద్ధికి విదేశీ భారతీయ వర్గాల సహకారాన్ని గుర్తించడానికి భారత దేశపు రిపబ్లిక్ ద్వారా జనవరి 9న ఏటా జరిగే వేడుక రోజు. ఎల్.ఎమ్. సింగ్వి నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ జనవరి 2002లో ఈ దినోత్సవాన్ని సిఫారసు చేసింది. 2003 నుండి ప్రతి సంవత్సరం జనవరి 9న ప్రవాస భారతీయుల దినోత్సవాన్ని జరుపుతున్నారు. భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమాఖ్య, భారత పరిశ్రమల సమాఖ్య, నార్త్ ఈస్టర్న్ రీజియన్ అభివృద్ధి మంత్రిత్వశాఖ చేత స్పాన్సర్ చేయబడింది. దేశం యావత్తు ప్రవాసీ భారతీయ దివస్ పేరిట ఎన్నో కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నది భారత ప్రభుత్వం. వివిధ దేశాల్లో భారత సంతతి వారు అందరూ కలిసి దాదాపు 3కోట్ల వరకూ వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. మాతృదేశ అభివృద్ధికి ఎందరో దేశాభిమానంతో విశేషకృషి చేస్తున్నారు. నేడు భారత జాతి ప్రగతిలో ప్రవాస భారతీయుల భాగస్వామ్యం చిరస్మరణీయం. ప్రవాస భారతీయుల దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రశంసనీయమైన కృషి చేసిన ప్రవాస భారతీయులకు భారతదేశ వృద్ధిలో ప్రవాసి భారతీయుల పాత్రను అభినందించడానికి, వారిలో అసాధారణమైన యోగ్యత కలిగిన వ్యక్తులకు, భారత రాష్ట్రపతి ప్రతిష్టాత్మక ప్రవాసీ భారతీయ సమ్మాన్ పురస్కారాలను ప్రతి సంవత్సరం అందజేస్తారు. మానవ జాతి పరిణామ క్రమంలో భారతావని అనే స్వామి వివేకానందుల మాటలను నిజం చేస్తూ భారతీయ మూలాలు లేని మనుషులులేరు. ఈ దేశంలో అని ప్రపంచ దేశాల్లో ఒక్కదేశాన్ని కూడా చూపించలేం. భారతీయుల మేధాశక్తి ఒక దశలో వలసపోయిందిఅనకుండా మేధో వలస అనే పరిస్థితి వచ్చింది. చదువు మేధా సంపత్తి వైట్ కాలర్ ఉద్యోగాల పేరిట యూరోప్‌వైపు వలసలు జరిగితే, అపార కండర బలం ఉండి శ్రామికులుగా గల్ఫ్ దేశా




లకు నిరక్షరాస్యులైన కార్మిక వర్గం విస్తృత స్థాయిలో వలసలు జరిగాయి. వలసల ప్రక్రియ భారతజాతి వికాసానికి గణనీయమైన బాటలు పరిచింది. వ్యక్తిగత అభివృద్ధితో పాటు దేశాభివృద్ధి శరవేగంగా జరగడం ప్రారంభమైంది. 90వ దశకంలో వచ్చిన ఆర్థిక సరళీకరణ, ప్రపంచీ కరణ విధానాలు కూడా కొంత అభివృధికి దోహదపడ్డాయి. ఈ వలసలకు అభివృద్ధికిగల ప్రముఖమైన సంబంధాన్ని కాదనలేం, విస్మరించలేం. కానీ ఈ ప్రవాసీ భారతీయ దివస్ బడా పారిశ్రామిక వేత్తల పెట్టుబడిని ఆహ్వానించే ఒక సంపన్నుల కార్య స్థలంగా రూపు దిద్దుకొన్నదే కానీ, శ్రమజీవులను ఒక్క తాటికి తీసుకొచ్చి శ్రమైక జీవన సౌందర్యాన్ని ఒక వేదికపై ఆవిష్కరించలేకపోయింది. ఈ వలసలను విస్తృత కోణంలో అర్థం చేసుకోగలిగితే ప్రతి ఒక్కరి ప్రయోజనాలు నెరవేరుతాయి, సమిష్టి ప్రయోజనాలు మెరుగు పడుతాయి. ఒక వైపు ప్రపంచం ఒక కుగ్రామం అయినా నేడు సంపన్న పాశ్చాత్య దేశాల భారతీయుల సేవలు ఇంకా అవసరమైన దేశాలు స్థిర నివాసం ఏర్పరుచుకొనుట కోసం ఎన్నో రాయితీ ప్రయోజనాలు వలస మార్గాలను సులభతరం చేశాయి. అనేక దేశాలలో ప్రవాస భారతీయులు అక్కడి దేశపు చట్టసభల్లో ప్రముఖమైన స్థానాల్ని కైవసం చేసుకుంటున్నారు. మరో వైపు ఈ గల్ఫ్ దేశాలకు పెద్ద సంఖ్యలో మన దేశంనుండి కార్మికుల వలసలు 1970 నుండిమొదలై, నేటికీ కొనసాగుతున్నాయి. వీరి ఆర్జన మొత్తం ఈ దేశానికి పంపుతున్న ఆర్థిక సైనికులైన గల్ఫ్‌వలస కార్మికుల వలస జీవితాల్లో గణనీయమైన మార్పు రావాల్సి ఉంది. కార్మికులుగా వలస వెళ్లిన వీరు తిరిగికుటుంబాన్ని కలవాలిఅంటే అది ఒక గొప్ప విజయమే. ఇట్టి కార్మికులు గల్ఫ్ నుండి 48 డిగ్రీల పై ఉండే అధిక ఉష్ణోగ్రతలో తమ రక్తాన్ని చెమట చుక్కలుగా, ఆపై విదేశీ మారకంగా మార్చి పంపుతున్న క్రమంలో, విదేశీ మారకంతో క్రూడాయిల్, పెట్రోల్ వంటివి కొనడానికి ఉపయోగపడుతున్నాయి. కార్మికుడిగా వెళ్లి ఎన్నో వ్యాపారాల్లో ఉన్నత స్థాయి అందుకున్న మన భారతీయ గల్ఫ్ ప్రవాసీలు, ప్రవాసీ భారతీయ దివస్‌లో ప్రవాసీ సమ్మాన్ అవార్డు అందుకోలేకపోతున్న అంశమే బాధాకరం. టాక్స్‌ల రూపంలో అందుకుంటున్న ప్రభుత్వాలు, వారిదీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి విధాన పరమైన నిర్ణయాలు తీసుకున్న దాఖలాలే లేకపోగా వారిని ఓటు బ్యాంక్‌గా మార్చుకుంటూ, ఆచరణకు నోచులోని హామీలతో కాలం వెళ్లదీయడం అత్యంత శోచనీయం. గల్ఫ్ వలస కార్మికులకు కనీస ప్రాతినిధ్యలేని, ప్రవాసీ భారతీయ దివస్‌ను 'మజ్దూర్ ప్రవాసీ భారతీయ దివస్' గా మార్చాలని దశాబ్దానికి పైగా ప్రవాసుల సంక్షేమ వేదిక అధ్యక్షులు నిరంతరం కార్మికుల హక్కులకోసం అవిశ్రాంతంగా పోరాడుతూనే ఉన్నారు. కార్మికుల జీవిత భీమా, ఆరోగ్య సంరక్షణ, మృత ధనసహాయం, పునరావాసం పునరేకీకరణ, నైపుణ్యంతో తిరిగి వచ్చినకార్మికులకు తోడ్పాటు, ప్రధానంగా గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, అప్పుడే ప్రవాసీల కృషికి గుర్తింపు ఇచ్చినట్లు అవుతుందని ప్రవాసీ లేబర్ యూనియన్ అధ్యక్షు

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

9-1Pg5.qxd:9-1Pg5.qxd 1/1/02 5:52 AM Page 1



# 1.5లక్షల కోట్ల డాలర్లకు రక్షణ బడ్జెట్



డొనాల్డ్ ట్రంప్ కొత్త ప్రతిపాదనలు

**వాషింగ్టన్, జనవరి 8:** ప్రపంచంలో ప్రమాదకరమైన, సమస్యాత్మకమైన పరిస్థితులు నెలకొన్నాయని చెబుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2027 సంవత్సరానికి గాను దేశ సైనిక బడ్జెట్‌ను ఏకంగా 1.5 ట్రిలియన్ డాలర్లకు పెంచాలని ఆయన ప్రతిపాదించారు. 2026 నాటి సైనిక బడ్జెట్ 901 బిలియన్ డాలర్లుగా ఉన్న నేపథ్యంలో ఈ ప్రతిపాదిత పెంపు చాలా అధికం. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను పట్టుకుని, అమెరికాకు తరలించేందుకు యూఎస్ దళాలు ఆపరేషన్ చేపట్టిన కొన్ని రోజులకే ట్రంప్ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం కరేబియన్ సముద్రంలో అమెరికా దళాలు పెద్ద ఎత్తున మోహరించి ఉన్నాయి.ఇదే సమయంలో జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవాలని, కొలంబియాలో సైనిక చర్యలు చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని ట్రంప్ ఇటీవల సంకేతాలిచ్చారు. మరోవైపు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సైతం తమ చిరకాల ప్రత్యర్థి క్యూబా ఇబ్బందుల్లో ఉంది అని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ స్పందించారు.ఈ బడ్జెట్ పెంపుతో మనం ఎప్పటినుంచో కోరుకుంటున్న డ్రీమ్ మిలిటరీని నిర్మించుకోవచ్చు. శత్రువు ఎవరైనా సరే, ఇది మనకు పూర్తి భద్రత, భరోసా ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధదేశాలపై విధించిన సుంకాల ద్వారా ప్రభుత్వఆదాయం గణనీయంగా పెరిగిందని, కాబట్టి సైనిక వ్యయాన్ని పెంచడంలో ఎలాంటిఇబ్బందిఉండదని ట్రంప్‌ధీమా వ్యక్తం చేశారు.

**సోలార్ అలయెన్స్ నుంచి వైదొలిగిన అమెరికా**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. యుఎస్ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న పలు అంతర్జాతీయ సంస్థలు, ఒప్పందాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారని వైట్‌హౌస్ ఓ ప్రకటనలో పేర్కొంది. మొత్తం 66 సంస్థలకు యుఎస్ తన మద్దతును నిలిపివేస్తున్నట్లు వైట్‌హౌస్ పేర్కొంది. ఇందులో 31 ఐక్యరాజ్య సమితికి చెందిన సంస్థలతో పాటు మరో 35 ఐక్యరాజ్యేతర సంస్థలు ఉన్నట్లు తెలిసింది. భారత్, ఫ్రాన్స్ నేతృత్వంలోని ఇంటర్నేషనల్ సోలార్ అలయెన్స్ నుంచి కూడా వైదొలుగుతున్నట్లు తెలిపింది. మరికొన్ని కీలక సంస్థల నుంచి కూడా తప్పుకుంటున్నట్లు వెల్లడించింది. ఇక, యుఎన్‌కు చెందినకీలకమైన ఇంటర్నేషనల్ లా కమిషన్, ఇంటర్నేషనల్ ట్రేడ్‌సెంటర్, ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఏజెన్సీ తో పాటు మరికొన్నింటినుంచి కూడా బయటకు వస్తున్నట్లు తెలిపింది.

**రష్యాతో వ్యాపారంచేసే దేశాలపై 500% సుంకాలకు పచ్చజెండా**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించేందుకు రష్యాపై మరింత ఒత్తిడి పెంచే దిశగా 500 శాతం సుంకాలు వేయాలని నిర్ణయించారు. రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై ద్వితీయ ఆంక్షలు విధించే ద్వైపాక్షిక బిల్లుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రష్యా నుంచి చమురు, యురేనియం కొనుగోలు చేసే దేశాలపై అమెరికా అధ్యక్షుడికి 500 శాతం వరకు సుంకాలు పెంచే అధికారాన్ని ఈ బిల్లు ఇస్తుంది. రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయిన తర్వాత సోషల్ మీడియాలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ బిల్లు చైనా, భారత్, బ్రెజిల్ వంటి దేశాలపై ఒత్తిడి పెంచి, రష్యా చమురు కొనుగోళ్ల ఆపేలాచేస్తుందని, అదిపుతిన్ చేస్తున్న యుద్ధానికి నిధులు లేకుండా చేస్తుందని గ్రాహంచెప్పారు. ఈబిల్లు వచ్చే వారం సెనేట్‌లో ఓటింగ్ కు రావచ్చని తెలిపారు. రష్యా నుంచి చమురు కొనుగోలుదారుల్లో చైనా మొదటి స్థానంలో ఉండగా, భారత్ రెండో స్థానంలో ఉంది.



## 111 నగరాలకు పైగా వ్యాపించిన ఇరాన్ నిరసనలు

ఖమైనీపై పెరుగుతున్న వ్యతిరేకత

**టెహ్రాన్, జనవరి 8:** ఇరాన్‌లో జన్‌జెడ్ ఆందోళనలు పెచ్చుమీరిపోతున్నాయి.సుమారు 111కుపైగా నగరాల్లో ఈ ఆందోళనలు హింసాత్మకంగా మారుతున్నాయి. కనీసం 35 మంది ఇప్పటివరకూ చనిపోగా రెండువేల మందికిపైగా అరెస్టులు అయ్యారని తెలుస్తోంది. 12వరోజుకు చేరిన ఈ నిరసనల్లో తాజాగా షాపుకీపర్లు వారి మొత్తం షాపులన్నింటినీ ముందుగానే మూసివేశారు. క్షీణిస్తున్న ఇరాన్ కరెన్సీకి నిరసనగాను, ద్రవ్యోల్బణం కట్టడిలో వైఫల్యం చెందడానికి నిరసనగా వారు మొత్తం షాపులు మూసివేశారు. ఇరాన్ కరెన్సీ రియాల్ రికార్డుకనిష్టానికి చేరింది. అమెరికా డాలరుతో పోలిస్తే భారీ స్థాయిలో క్షీణించింది. ద్రవ్యోల్బణం 42.2శాతానికి మించి వెళ్లిపోయింది. ఆహార ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది. ఆహార ఉత్పత్తులధరలు 72శాతంపెరిగాయి. ఆరోగ్య, వైద్య ఉత్పత్తులు కూడా 50శాతానికిపైగా ధరలు పెరిగిపోయాయి. ఖ్యాజిస్, బందర్ అబ్బాస్, మషద్, అబాదన్, అలిగుదర్జ్, లార్డెగాన్ నగరాల్లో నిరసనలు హింసాత్మకంగా మారాయి. టెహ్రాన్ వాయువ్య ప్రాంతంలోకూడా భారీ ఎత్తున గుంపులు రోడ్లపైకి వచ్చి నియంతకు మరణం తప్పదు అంటూ నినాదాలు హోరెత్తించారు. ఇరాన్ సుప్రీంనేత అయతొల్లా అలీఖమైనీకి వ్యతిరేకత భారీ స్థాయిలో పెరిగిపోయింది. అలిగుదర్జ్‌నుంచి వచ్చిన వీడియోలు హింస తీవ్రతను స్పష్టంచేస్తున్నాయి. ఆర్మీ దళాలు టియర్‌గ్యాస్ గోళాలు ప్రయోగించాయి. ప్రజలు ప్రతిఘటిస్తున్నట్లు వీడియోల్లో కనిపించింది. లార్డెగాన్ నిరసనల్లో ఇద్దరు పోలీసు అధికారులు చనిపోయారు. ఉపాధ్యక్షుడు మహ్మద్ జాఫర్ క్వాహేనాహా మాట్లాడుతూ అధ్యక్షుడు పెజెష్కియాన్ నిరసనకారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. మారణాయుధాలు, కత్తులు, కొడవల్లు వంటి వాటిని కలిగి ఉన్నవారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.



## కొలంబియాపై స్వరం మార్చిన ట్రంప్

గుస్తావోతో భేటీకి సిద్ధమని ప్రకటన

**బొగొటా, జనవరి 8:** వెనిజులా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురో నిర్బంధం తర్వాత లాటిన్ అమెరికాలోని మెక్సికో, క్యూబా, కొలంబియాలను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఈ విషయంలో ట్రంప్ తాజాగా తన స్వరాన్ని మార్చారు. కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రోతో చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. గుస్తావోతో స్నేహపూర్వకమైన ఫోన్ సంభాషణ జరిగిందని ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు. మాదకద్రవ్యాలు, ఇతర విభేదాల గురించి తాము చర్చించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా త్వరలోనే గుస్తావోతో భేటీ కోసం ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. వైట్‌హౌస్‌లో ఈ సమావేశం జరుగుతుందని వెల్లడించారు. ఇక, మదురో నిర్బంధం తర్వాత మెక్సికో, క్యూబా, కొలంబియా సైతం మాదకద్రవ్యాలు తయారుచేసి అమెరికాకు తరలిస్తున్నాయి ట్రంప్ ఆరోపించారు. ఈ పద్ధతి మార్చుకోకపోతే వెనిజులా వంటి పరిస్థితినే వీరు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని బెదరించారు. ఈ హెచ్చరికలపై గుస్తావో కూడా తీవ్రంగా స్పందించారు. 'నన్ను తీసుకెళ్లండి. ఇక్కడే మీకోసం ఎదురుచూస్తున్నా' అని సవాల్ విసి రారు. తమ దేశంపై యుఎస్ సైనిక చర్య చేపడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు.

## పర్యావరణ శాస్త్రవేత్త మాధవ్ గాడ్గిల్ కన్నుమూత



**ముంబై, జనవరి 8:** ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త, పశ్చిమ కను మల పరిరక్షణ యోధుడు, పద్మభూషణ్ పురస్కార గ్రహీత మాధవ్ గాడ్గిల్ కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 83 యేళ్లు. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన పుణెలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు ప్రముఖులు మాధవ్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. కాగా, ప్రపంచంలోనే అత్యంత జీవవైవిధ్యాన్ని కలిగిన పశ్చిమ కనుమల్లో పర్యావరణ పరిరక్షణకు ఆయన ఎనలేని కృషి చేశారు. అభివృద్ధి పేరిట అక్కడ జరుగు తున్న పర్యావరణ విధ్వంసంపై అలుపెరుగని పోరాటం చేశారు. పశ్చిమ కనుమల్లో పర్యావరణ పరిరక్షణకు చేసిన కృషికిగానూ 2024యేడాదికి సంబంధించి ఐక్యరాజ్యసమితి (ఐరాస) అత్యు న్నత పర్యావరణ పురస్కారం 'చాంపియన్స్ ఆఫ్ ఎర్త్ అవార్డ్' ఆయ నను వరించింది. ఇప్పుడు ఆయన మృతితో దేశ పర్యావరణ రంగంలో ఓ శకం ముగిసిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగమంటూ నకిలీ జాయినింగ్ లెటర్లు: ఆరు రాష్ట్రాల్లో ఇడి తనిఖీలు

**న్యూఢిల్లీ, జనవరి 8:** ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలంటూ మోసపూరిత జాయినింగ్ లెటర్స్ పంపి నేరాలకు పాల్పడుతున్న ఓ ముఠా కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. ఇందులో భాగంగా ఆరు రాష్ట్రాల్లోని 15 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. బీహార్, పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు, గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో గురువారం పెద్ద ఎత్తున సోదాలు నిర్వహించింది. ఈ ముఠా ప్రభుత్వ అధికారిక డొమైన్లను పోలిన నకిలీ మెయిల్స్ నుంచి మోసపూరిత ఆఫర్ లెటర్లను అభ్యర్థులకు పంపింది. ఈ స్కామ్‌లో భాగంగా ఆర్పీఎఫ్, రైల్వే టిటిఇ వంటి ప్రభుత్వ ఉద్యోగాలు పొందారంటూ కొంతమందికి 2,3 నెలల జీతాలు కూడా చెల్లించింది. దాంతో కొత్త అభ్యర్థులను మభ్య పెట్టినట్లు దర్యాప్తులో తేలింది. మొదట రైల్వే విభాగంలో ఈ కుంభకోణం బయటపడటంతో ఇడి దర్యాప్తు చేపట్టింది. ఆ తర్వాత తీగ లాగితే దాదాపు 40కి పైగా ప్రభుత్వ విభాగాల పేర్లను ఈ ముఠా దుర్వినియోగం చేసినట్లు తేలింది. వీటిలో ఆదాయపు పన్ను విభాగం,పోస్టాఫీసు వంటి ప్రభుత్వ విభాగాలు ఉండటం గమనార్హం.

## పాక్ జాతీయతను దాచి ప్రభుత్వ ఉద్యోగం

విద్యాశాఖ విచారణలో వెల్లడి

**లక్నో, జనవరి 8:** పాకిస్థాన్ జాతీయతను దాచి ప్రభుత్వ ఉద్యోగం పొందిన ఓ ఉపాధ్యాయురాలిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఈవ్యవహారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాంపుర్‌కు చెందిన మాహిరా అక్తర్ ఎలియాస్ ఫర్జానా 1979లో ఓ పాకిస్తానీ వ్యక్తిని పెళ్లి చేసుకుంది. అనంతరం ఆమెకు ఆ దేశపౌరసత్వం లభించింది. కొన్నేళ్లకు విడాకులు కావడంతో ఇద్దరుపిల్లలతో కలిసి పాకిస్తాన్ వీసాపై భారత్‌కు చేరుకుంది. స్థానికంగా ఓవ్యక్తిని వివాహం చేసుకుంది. అదే సమయంలో తనను తాను భారతీయురాలిగా చెప్పుకొంటూ ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగంసాధించింది. రాంపుర్ జిల్లా కుమ్హరియా గ్రామంలో విధులునిర్వహించింది. అయితే విద్యాశాఖ అధికారులు నిర్వహించిన అంతర్గతవిచారణలో ఆమె పాకిస్థానీ జాతీయురాలిగా తేలింది.నకిలీ పత్రాలతో ఉద్యోగం సాధించినట్లు గుర్తించారు. మొదట ఆమెపై సస్పెన్షన్ వేటు వేశారు. అనంతరం విధుల నుంచి తొలగించారు.ఈ క్రమంలోనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నౌక స్వాధీనంపై మాస్కో ఆగ్రహావేశాలు

అలాగే కొనసాగిస్తే టార్పిడోలతో పేల్చేస్తాం



**మాస్కో, జనవరి 8:** వెనిజులాతో సంబంధం ఉందంటూ, రష్యా జెండా కలిగిన ఆయిల్ ట్యాంకర్‌ను అమెరికా బలగాలు స్వాధీనం చేసుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో జరిగిన ఈ ఘటనపై రష్యా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికా తీరు ఇలాగే కొనసాగితే, వారి కోస్ట్ గార్డ్ పడవలను టార్పిడోలతో ముంచివేయాల్సి వస్తుందని రష్యా చట్టసభ సభ్యుడు ఒకరు గట్టి హెచ్చరిక జారీచేశారు. ఐస్‌లాండ్‌కు దక్షిణంగా 190 మైళ్ల దూరంలో మారినెరా అనే రష్యన్ ట్యాంకర్‌ను అమెరికా రక్షణశాఖ, కోస్ట్‌గార్డ్ సంయుక్తంగా సీజ్ చేశాయి. ఈ ఆపరేషన్‌కు బ్రిటన్ కూడా సహక రించింది. హెలికాప్టర్ ద్వారా నౌకపైకి దిగిన అమెరికా మెరైన్ల సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో, జెండా లేని ఎం/టీ సోఫియా అనే మరో నౌకను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వీడియోను యూఎస్ కోస్ట్ గార్డ్ విడుదల చేసింది. ఈ ఘటనపై రష్యా ఎంపీ అలెక్సీ జురావ్లెవ్ తీవ్రంగా స్పందించారు. 'ఏం చేసినా శిక్ష పడదన్న ధీమాతో అమెరికా ఉంది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తే సైనిక దాడులకు సిద్ధంగా ఉండాలి. అవసరమైతే అమెరికా కోస్ట్ గార్డ్ పడవలను ముంచేయాల్సి వస్తుంది' అని ఆయన హెచ్చరించారు. ఈ చర్యను 'సముద్రపు దోపిడీ' అని రష్యా అధికారులు అభివర్ణించారు. ఇది అంతర్జాతీయ సముద్ర చట్టాలను ఉల్లంఘించడమేనని రష్యా రవాణా శాఖ ఖండించింది. వెనెజువెలా చమురు ఎగుమతులపై అమెరికా విధించిన ఆంక్షలను అమలు చేయడంలో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఆంక్షలను తప్పించుకోవడానికి వెనెజువెలా, ఇరాన్ వంటి దేశాలు ఉపయోగిస్తున్న షాడో ఫ్లీట్ నౌకలను లక్ష్యంగా చేసుకుని అమెరికా ఈ ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఈ తాజా ఘటనతో అమెరికా, రష్యా మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

## మోడీ నన్ను కలవాలని ప్రాధేయపడ్డారు

ఫ్రాన్స్ మేక్రాన్ తోపాటు భారత్ ప్రధాని పైనా ట్రంప్ వ్యంగ్యం



**వాషింగ్టన్, జనవరి 7:** పెండింగ్ రక్షణ కొనుగోళ్లు, వాణిజ్య అంశాలకు సంబంధించి భారత ప్రధాని నరేంద్ర మోదీ సర్.. ప్లీజ్ మిమ్మల్ని కలవొచ్చా అంటూ తనను ప్రాధేయపడ్డారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ తనకు మంచి మిత్రుడని చెబుతూనే ఆయనను కించపరిచే విధంగా ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. అపాచీ హెలికాప్టర్ల సరఫరా తోసహా పెండింగ్‌లో ఉన్న రక్షణ కొనుగోళ్లు, వాణిజ్య అంశాలను చర్చించేందుకు భారత ప్రధాని మోదీ తనను వ్యక్తిగతంగా కలుసుకున్నారని ట్రంప్ తెలిపారు. ఓ ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్ తనకు, మోదీకి మధ్య జరిగిన సంభాషణను గుర్తుచేసుకున్నారు. అపాచీ హెలికాప్టర్ల కొనుగోలు కోసం భారత్ అమెరికాతో ఒప్పందం చేసుకుంది. ఐదేండ్లు గడిచినా భారత్‌కు ఆ హెలికాప్టర్లు అందలేదు.కాగా సుంకాలకు సంబంధించి మోదీ తన పట్ల సంతోషంగా లేరని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. పైగా భారత్ తమ నుంచి చమురు కొనుగోలు చేయడం లేదని కూడా ఆయన తెలిపారు. రష్యా నుంచి చమురు కొనుగోలును భారత్ గణనీయంగా తగ్గించినప్పటికీ ఇంకా చాలా తగ్గించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. సుంకాల ప్రభావం అమెరికా ఆర్థిక వ్యవస్థను ఎంత బలోపేతం చేసిందో కూడా ఆయన ప్రస్తావించారు. సుంకాల వల్ల మనం చాలా సంపన్నులయ్యామని, ఇప్పటికే అందరికీ ఆ విషయం అర్థమై ఉంటుందని ట్రంప్ చెప్పారు.65 వేల కోట్ల డాలర్ల మేరకు సుంకాల ద్వారా అమెరికా లోకి సంపద చేరుతోందని ఆయన చెప్పారు. అదేవి ధంగాతాను విధించిన సుంకాలపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ తనను ప్రాధేయపడిన తీరును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుకరిస్తూ ఎద్దేవా చేశారు. అమెరికాకు ఎగుమతి అయ్యే అన్ని ఫ్రెంచ్ ఉత్పత్తులపై సుంకాలు విధిస్తామని బెదిరించి మందుల ధరలను పెంచేలా ఫ్రాన్స్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చినట్లు ట్రంప్ వెల్లడించారు. డొనాల్డ్ మా ప్రిస్క్రిప్షన్ మందుల ధరలను 200 శాతం లేదా అంతకుమించి పెంచడానికి మేము సిద్ధం. మీరు చెప్పినట్లే చేస్తాను. కాని దయచేసి మా ప్రజలకు ఈ విషయం చెప్పొద్దు. మిమ్మల్ని వేడుకుంటున్నాను అంటూ మాక్రాన్ తనను ప్రాధేయపడినట్లు ఆయనను అనుకరిస్తూ ట్రంప్ మాట్లాడారు. అమెరికా సుంకాల విషయంలో ప్రపంచ దేశాలు ఏవిధంగా భయపడుతున్నదీ కూడా ఆయన ప్రస్తావిం చారు. ధరలు పెంచాలన్న అమెరికా ప్రతిపాదనను ప్రాథమికంగా ప్రతి దేశం వ్యతిరేకిస్తుందని, అయితే తమ నిర్ణయం తమ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని గుర్తించిన మరుక్షణం అమెరికా చెప్పినట్లు వినడానికి సిద్ధపడుతుందని ట్రంప్ వ్యాఖ్యానించారు.

## ట్రాన్స్‌జెండర్లకు పిఎఫ్ చెల్లింపులు సులభతరం

**న్యూఢిల్లీ,జనవరి 8:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) సామాజిక సమానత్వం దిశగా ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌జెండం ఉద్యోగులు తమ పీఎఫ్ ఖాతా రికార్డులలో పేరు లేదా జెండర్ మార్చుకునే ప్రక్రియను సరళతరం చేసింది. ఇకపై కేంద్ర ప్రభుత్వం జారీ చేసే ట్రాన్స్‌జెండర్ సర్టిఫికేట్ లేదా ఐడీ కార్డును ఈ మార్పుల కోసం అధికారిక ధృవీకరణ పత్రంగా ఆమోదిస్తున్నట్లు ఈపీఎఫ్ఓ ప్రకటించింది. ఈ నిర్ణయంతో లక్షలాది మంది ట్రాన్స్‌జెండర్ ఉద్యోగులకు పెద్ద ఊరట లభించినట్లయింది. ఇంతకుముందు పీఎఫ్ రికార్డులలో పేరు,పుట్టిన తేదీ లేదా జెండర్ వంటి వివరాలు మార్చుకోవాలంటే ఆధార్, పాన్ కార్డు వంటి పత్రాలు అవసరమయ్యేవి. అయితే, లింగమార్పిడి తర్వాత పాత పత్రాలతో వివరాలు మార్చుకోవడం ట్రాన్స్‌జెండర్లకు ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యను అధిగమించేందుకు ఈపీఎఫ్ఓ ఈ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ పోర్టల్ ఫర్ ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ జారీ చేసే ఐడీ కార్డును చెల్లుబాటయ్యే పత్రాల జాబితాలో చేర్చింది. ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల హక్కుల పరిరక్షణ చట్టం2019కి అనుగుణంగా వారికి సమాన అవకాశాలు కల్పించడంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నారు. అర్హులైన ఉద్యోగులు ఈపీఎఫ్ఓ యూనిఫైడ్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో జాయింట్ డిక్లరేషన్ సమర్పించి, తమ ట్రాన్స్‌జెండర్ ఐడీ కార్డును అప్‌లోడ్ చేయడం ద్వారా వివరాలను సులభంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. ఈ నిర్ణయం వల్ల పత్రాల సేకరణలో వారు ఎదుర్కొనే వివక్ష, సాంకేతిక ఇబ్బందులు తొలగిపోతాయి. భవిష్యత్తులో పీఎఫ్ విత్‌డ్రా, పింఛను క్లెయిమ్‌లు కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా జరిగిపోతాయి.



## షూటర్‌ను వేధించాడని కోచ్‌పై కేసు

**న్యూఢిల్లీ, జనవరి 8:** జాతీయ షూటింగ్ కోచ్ అన్‌కుష్ భరద్వాజ్‌పై హర్యానా పోలీసులు కేసు నమోదు చేశారు. 17 ఏళ్ల జాతీయ స్థాయి షూటర్‌ను లైంగికంగా వేధించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫరీదాబాద్‌లో ఆ ఘటన జరిగినట్లు తెలుస్తున్నది. గత ఏడాది డిసెంబర్ 16న ఈ ఘటన జరిగింది. దక్షిణ ఢిల్లీలోని డాక్టర్ కర్నీ సింగ్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన పోటీల్లో ఆ అమ్మాయి పాల్గొన్నది. ఆ సమయంలో షూటర్‌ను వేధించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఫరీదాబాద్‌లోని సూరజ్‌కుండ్ ఏరియాలో ఉన్న హోటల్‌కు వచ్చి కలవాలని భరద్వాజ్ షూటర్‌ను అడిగినట్లు ఫిర్యాదులో తెలిపారు. తొలుత హోటల్ లాబీలో కలుసుకుందామని చెప్పాడు, ఆ తర్వాత రూమ్‌కు రమ్మన్నట్లు తెలిసింది. కెరీర్‌పై ఫోకస్ పెట్టేందుకు చర్చించాలని చెప్పి రూమ్‌కు తీసుకెళ్లినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒకవేళ విషయాన్ని బయటకు చెబితే కెరీర్‌ను నాశనం చేస్తానని భరద్వాజ్ బెదిరించాడు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎన్ఐటీ ఫరీదాబాద్ వుమెన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 6 , బీఎన్ఎస్‌లోని సెక్షన్ 351(2) కింద కేసు పెట్టారు.

## తమిళనాట ఎఐఎడిఎంకె, బిజెపిల మధ్య పొత్తు

**చెన్నై,జనవరి 8:** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలు పొత్తులు, సీట్ల కోసం అప్పుడే కసరత్తు ప్రారంభించాయి. ఈ అంశంపై బీజేపీఏఐఏడీఎంకే మధ్య ఒక అవగాహన కుదిరిందని తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా,ఏఐఏడీఎంకే అగ్రనేత పళనిస్వామి మధ్య సీట్ల విషయంలో ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేయాలనే నిర్ణయానికొచ్చాయి.

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తమిళనాడులో బీజేపీ బలహీనంగా ఉన్న సంగతి తెలిసిందే. అందుకే అసెంబ్లీకి పోటీ చేయబోయే సీట్లు,మంత్రి పదవుల విషయంలో అమిత్ షా ఆచితూచి అడుగులేస్తున్నారు. అక్కడ మొత్తం 234 అసెంబ్లీ సీట్లకుగాను, 56 సీట్లు కావాలని అమిత్ షా పళనిస్వామిని అడిగారు. ఒకవేళ అక్కడ ఏఐఏడీఎంకే బీజేపీ కూటమి అధికారంలోకి వస్తే మూడు క్యాబినెట్ మంత్రి పదవులు కూడా బీజేపీకి కావాలని అడిగారు. అలాగే పార్టీ తిరుగుబాటు నేతలు పనీర్ సెల్వం, దినకరన్ కు కూడా సీట్లు అడిగినట్లు తెలుస్తోంది. దీంతోపాటు ఎన్డీయే కూటమిలోనే ఇతర పార్టీలకు సీట్ల కేటాయింపుపైనా చర్చించారు. వీటన్నింటిపై పళనిస్వామి ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ప్రచారం జరుగుతోంది. పార్టీలో చర్చించి నిర్ణయం చెబుతానని ఆయన అమిత్ షాకు చెప్పారు.

అయితే, బీజేపీతో పొత్తు పెట్టుకుంటే తమ పార్టీకి ఇబ్బంది తప్పదని ఏఐఏడీఎంకే నేతలు భావిస్తున్నారు. ఈ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే కంట్రోల్ అంతా బీజేపీ చేతుల్లోకి వెళ్తుందని అధికార డీఎంకే విమర్శిస్తున్న విషయాన్ని పార్టీ నేతలు గుర్తుచేస్తున్నారు.

మరోవైపు ఎన్డీయే కూటమిలోకి నటుడు విజయ్ స్థాపించిన టీవీకే కూడా చేరే అవకాశం ఉందనే ఇంకో ప్రచారం కూడా జరుగుతోంది. వచ్చే వేసవిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి ఏ పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకుంటుందో తెలుస్తుంది.

## యాచకునివద్ద రూ.4.5 లక్షల నగదు

విస్తుపోయిన దర్యాప్తు అధికారులు



**అలప్పూజ, జనవరి 8:** కేరళలోని అలప్పుజలో రోడ్డు ప్రమాదంలో మరణించిన ఓ బిచ్చగాడి వద్ద ఏకంగా రూ.4.5 లక్షలకు పైగా నగదు లభ్యం కావడంతో స్థానికులు, అధికారులు ఆశ్చర్యపోయారు. ఈ ఘటన ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. చారుమ్మూడ్ ప్రాంతంలో అనిల్ కిషోర్ అనే వ్యక్తి భిక్షాటన చేస్తూ జీవించేవాడు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆతడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఎవరికీ ఏమీ చెప్పకుండా అతడు ఆసుపత్రి నుంచి వెళ్లిపోయాడు. మరుసటి రోజు ఉదయం ఓ దుకాణం ముందు విగతజీవిగా కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి, అతడి సమీపంలో దొరికిన ఓ కంటైనర్‌ను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పంచాయతీ సభ్యుడు ఫిలిప్ ఉమ్మన్ సమక్షంలో ఆ కంటైనర్‌ను తెరిచి చూడగా, అధికారులు నివ్వెరపోయారు. అందులో ప్లాస్టిక్ డబ్బాల్లో నింపిన కరెన్సీ నోట్ల కట్టలు ఉన్నాయి. మొత్తం రూ.4.5 లక్షలకు పైగా నగదుతో పాటు రద్దయిన రూ.2000 నోట్లు, విదేశీ కరెన్సీ కూడా ఉన్నట్లు గుర్తించారు. రోజూ తిండి ఖర్చుల కోసం అడుక్కునే అనిల్ వద్ద ఇంత పెద్ద మొత్తంలో డబ్బు ఉండటం తమను షాక్‌కు గురిచేసిందని పంచాయతీ సభ్యుడు తెలిపారు. అతడి దగ్గర అంత డబ్బు ఉందని ఎవరూ ఊహించలేదని స్థానికులు చెబుతున్నారు. ఈ నగదును కోర్టుకు అప్పగిస్తామని, అతడి కుటుంబ సభ్యులు ఎవరైనా వచ్చినా రాకపోయినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## యుద్ధం తర్వాత పెరిగిన జెట్ విక్రయాలు: పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్



**ఇస్లామాబాద్, జనవరి 8:** ప్రగల్భాలు పలకడం, నవ్వులపాలవడం పాకిస్థాన్‌కు కొత్తేంకాదు. అయినా సరే తీరు మార్చుకోని అక్కడి నేతలు మళ్లీమళ్లీ అలాంటి వ్యాఖ్యలే చేస్తున్నారు. తాజాగా దాయాది రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ భారత్‌తో యుద్ధం తర్వాత తమ యుద్ధ విమానాలకు ఎక్కడలేని గిరాకీ వచ్చిందని, అవి హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయన్నారు. ఇకపై తమ ఆర్థిక కష్టాలు తీర్చేందుకు ఐఎంఎఫ్ రుణం కూడా అవసరం ఉండకపోవచ్చని పగటి కలలు కంటున్నారు. 'గతేడాది మే నెలలో భారత్‌తో నాలుగు రోజులపాటు జరిగిన యుద్ధం తర్వాత పాకిస్థాన్‌కు రక్షణ ఆర్డర్లు పెరిగాయి. అవి ఏ స్థాయిలో అంటే.. ఆరు నెలల తర్వాత మాకు అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) నుంచి రుణాల అవసరం ఉండకపోవచ్చు. పాక్ మిలిటరీ సామర్థ్యాలు ప్రపంచం దృష్టిలో పడ్డాయి' అని ఖవాజా వ్యాఖ్యలు చేశారు.

## సంక్షిప్తంగా..

### చెన్నై రోడ్లపైకి విద్యుత్ డబుల్ డెక్కర్లు



**చెన్నై, జనవరి 8:** చెన్నై మహానగర రోడ్లపై డబుల్ డెక్కర్ బస్సులు మళ్లీ సందడి చేయనున్నాయి. సుమారు 17 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత, 20ఏసీ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులను నగరంలో ప్రవేశపెట్టేందుకు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఎంటిసి) ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు గురువారం టెండర్లు ఆహ్వానించింది. ఈ బస్సులను గ్రాస్‌కాస్ట్ కాంట్రాక్ట్ (జిసిసి) పద్ధతిలో సేకరించనున్నారు. దీని ప్రకారం, బస్సుల యాజమాన్యం, నిర్వహణ, ఆపరేషన్ అంతా కాంట్రాక్టు పొందిన ప్రైవేట్ సంస్థ చూసుకుంటుంది. బస్సులు నడిచిన కిలోమీటర్ల ఆధారంగా ఆ సంస్థకు డబ్బులు చెల్లిస్తుంది. ఆసక్తిగల సంస్థల కోసం జనవరి 13న ప్రీ బిడ్ సమావేశం నిర్వహించనున్నారు.

### బిఎన్‌పి నాయకుడి కాల్చివేత

**ఢాకా, జనవరి 8:** బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) స్వచ్ఛంద విభాగం స్వచ్ఛసేవక్ దళ్ నాయకుడు అజీజుర్ రెహమాన్ ముసాబ్బీర్‌ను బుధవారంరాత్రి ఢాకాలో గుర్తు తెలియని దుండగులు కాల్చి చంపారు. ఈ ఘటనలో మరొక వ్యక్తి గాయపడ్డారు. మరికొద్ది రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అజీజుర్ గతంలో బీఎన్‌పీకి చెందిన ఢాకా మెట్రోపాలిటన్ నార్త్ స్వచ్ఛ సేవక్ దళ్‌కు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఢాకాలోని కర్వాన్ బజార్ వద్ద ఒక హోటల్ సమీపంలో ఈ సంఘటన జరిగింది.

### దీపుదాస్ హత్యకేసు నిందితుడి అరెస్టు



**ఢాకా, జనవరి 8:** బంగ్లాదేశ్ లో గత నెలలో జరిగిన దీపు చంద్రదాస్ అనే హిందువు దారుణ హత్య ఘటనలో ప్రధాన నిందితుడిని బంగ్లా పోలీసులు అరెస్టు చేశారు. దీపుదాస్ హత్యకు స్తానికుల్ని రెచ్చ గొట్టినట్లుగా భావిస్తున్న యాసిన్ అరాఫత్‌ను అరెస్టు చేసినట్లు బంగ్లా పోలీసులు తెలిపారు. గత ఏడాది డిసెంబరు 18న దీపు చంద్రదాస్‌ను కొందరు ఇస్లామిస్టులు తను పనిచేసే ఫ్యాక్టరీ నుంచి బయటకు తీసుకొచ్చి, దాడి చేశారు. అనంతరం అతడిని దహనం చేసి హత్యచేసిన ఘటన సంచలనం సృష్టించింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఘటన జరిగిన మిమెన్ సింగ్ ప్రాంతంలో నిందితుడు అరాఫత్ కు స్థానిక లీడర్గా పేరుంది. అతడు స్తానిక జనాన్ని పిలిచి, రెచ్చగొట్టి దీపుదాస్ పై దాడి చేసేలా ఉసిగొల్పాడు.

### హాదీ హత్యను రాజకీయం చేస్తున్న యూనస్ సర్కార్



**న్యూఢిల్లీ, జనవరి 8:** బంగ్లాదేశ్ విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యను భారత్‌తో ముడిపెట్టడాన్ని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఖండించారు. హాదీ హత్య విషాదకరమని, ఖండించదగినదని అన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక యూనస్ ప్రభుత్వంలో దేశంలో హింస పెరుగుతుందనడానికి ఇది నిదర్శనమని అన్నారు. ఉస్మాన్ హాదీ మరణాన్ని ప్రభుత్వం రాజకీయ సాధనంగా ఉపయోగించుకుంటోందని ఆమె ఆరోపించారు. ప్రజలను రెచ్చగొట్టడానికి, ప్రజాస్వామ్య సంస్థలపై దాడి చేయించేందుకు తీవ్రవాద గ్రూపులు ఉపయోగించుకుంటున్నాయని అన్నారు.

### దేశంలో 49 లక్షల టైఫాయిడ్ కేసులు: లాన్సెట్ రిపోర్టులో వెల్లడి



**న్యూఢిల్లీ, జనవరి 8:** రెండేళ్లనుంచి దేశంలో సుమారు 49 లక్షల టైఫాయిడ్ జ్వరం కేసులు నమోదు అయినట్లు వెల్లడైంది. ఈ జ్వరంతోనే 7850 మరణించినట్లు వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో టైఫాయిడ్ జ్వరాల కేసులు అధికంగా ఉన్నాయి. ఆ రాష్ట్రాల్లో సుమారు 30 శాతం కేసులు నమోదు అయినట్లు ద లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్ఈస్ట్ ఏషియాలో ప్రచు రించారు. టైఫాయిడ్ జ్వరం సోకినవారిలో 7.3 లక్షల మంది ఆస్పత్రిలో చేరారని, దాంట్లో ఆరు లక్షల మందికి ఫ్లోరోక్వినోలోన్ రెసిస్టెన్స్ కలిగి ఉన్నట్లు నిర్ధారణ జరిగింది.

### కువైట్‌లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష

**కువైట్‌సిటీ, జనవరి 8:** మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసులో కువైట్‌లోని ఓ న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. మాదకద్రవ్యాలతో పట్టుబడిన ఇద్దరు భారతీయులను దోషులుగా తేల్చి, మరణశిక్ష విధించింది. అయితే, వారిద్దరు భారత్‌లో ఏ రాష్ట్రానికి చెందిన వారనే విషయంపై స్పష్టత లేదు. వారి వద్దనుంచి 14 కిలోల హెరాయిన్, 8 కిలోల మెథాంపెటమైన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులకు అంతర్జాతీయ డ్రగ్స్‌నెట్‌వర్క్‌తో సంబంధమున్నట్లు దర్యాప్తులో తేలగా వీటికి సంబంధించిన ఆధారాలను ప్రాసిక్యూటర్లు కోర్టులో ప్రవేశపెట్టగా, మరణశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు చెప్పింది.

9-1Pg6exHMNWJQE.qxd:9-1Pg6exHMNWJQE.qxd 1/1/02 5:59 AM Page 1



# అమరావతి వేదికగా గణతంత్ర దినోత్సవాలు

**• రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం**

విజయవాడ, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: గణతంత్ర వేడుకలకు తొలిసారిగా ఏపీ రాజధాని అమరావతి వేదిక కాబోతోంది. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక వేడుకలైన గణతంత్ర వేడుకలు, స్వాతంత్ర్య దినోత్సవాల్ని ఏటా విజయవాడలో నిర్వహిస్తోంది. ఇకపై వీటిని అమరావతిలోనే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 26వ తేదీన జరగనున్న 77వ గణతంత్ర వేడుకల్ని రాజధానిలో తొలిసారి అట్టహాసంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. రాజధాని పరిపాలన నగరంలో మంత్రుల బంగ్లాలకు ఎదురుగా 10 ఎకరాల విస్తీర్ణంలో పరేడ్‌గ్రౌండ్‌ను సిద్ధం చేస్తున్నారు. మరో పదెకరాల్లో పార్కింగ్‌కి ఏర్పాట్లు జరుగుతున్నాయి. పరేడ్ గ్రౌండ్ సిద్ధం చేసే బాధ్యతను ప్రభుత్వం సీఆర్డీఏకి అప్పగించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించనున్నారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు సహా దాదాపు 500 మంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని భావిస్తున్నారు. తొలిసారి గణతంత్ర వేడుకల్ని అమరావతిలో నిర్వహిస్తుండటంతో వాటిని తిలకించేందుకు రాజధాని గ్రామాల నుంచి, అటు గుంటూరు, ఇటు విజయవాడ నుంచి సుమారు 10వేల మంది వరకు వస్తారని అంచనా వేస్తున్నారు. ఈ నెల 24న పూర్తిస్థాయి డ్రస్ రిహార్సల్స్ నిర్వహిస్తారు. వేడుకలకు హాజరయ్యే ప్రముఖులు, ప్రజలకు వేర్వేరుగా బ్లాక్‌లను ఏర్పాటుచేస్తున్నారు. వర్షం కురిసినా ఇబ్బంది లేకుండా వాటర్‌ప్రూఫ్ షామియానాలు వేదిక వద్ద వేస్తున్నారు. వందేమాతరం, పది సూత్రాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్ని ప్రతిబింబించేలా శకటాలు ఉంటాయి. మూడు ఉత్తమ శకటాలకు బహుమతులను అందజేస్తారు. రాజధాని నిర్మాణ పనుల్లో వేగం పెంచడంతో పాటు, ప్రభుత్వ పాలన అంతా ఈ ప్రాంతం నుంచే సాగుతుందనే సంకేతాలను రాష్ట్ర ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. రాజధాని అమరావతిలో అధికారిక వేడుకలను నిర్వహించడం ద్వారా అమరావతి అస్తిత్వాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. వేడుకల ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి వసతి, తాత్కాలిక మరుగుదొడ్లు, బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ రోజు హైకోర్టు, అసెంబ్లీ, లోక్‌భవన్, సచివాలయం, సీఎం క్యాంప్ కార్యాలయం సహా ఇతర ప్రభుత్వ భవనాల్ని విద్యుద్దీపాలతో అలంకరించాలని ఆయన ఆదేశించారు. సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు, గణతంత్ర వేడుకలకు శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఏపీ రాజధాని అమరావతిలో జరుగుతున్న ఈ తొలి గణతంత్ర వేడుకలు రాజధాని చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోనున్నాయి.

# అమరావతిపై జగన్ కావాలనే విష ప్రచారం

**• మంత్రులు పి.నారాయణ, కొలుసు పార్థసారథి**

విజయవాడ, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: అమరావతి రాజధాని విషయంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. గురువారం మంత్రులు పి.నారాయణ, కొలుసు పార్థసారథి వేర్వేరుగా మీడియా సమావేశాలు నిర్వహించి, జగన్ విమర్శలను తిప్పికొట్టారు. అమరావతిపై జగన్ కావాలనే విష ప్రచారం చేస్తున్నారని, గత ఐదేళ్ల పాలనలో రాజధానిని ధ్వంసం చేసిన వ్యక్తికి ఇప్పుడు మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రులు వ్యాఖ్యానించారు. రాజధానిని నదీ గర్భంలో కడుతున్నారన్న జగన్ వ్యాఖ్యలపై మంత్రి నారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రివర్ బేసిన్ అంటే ఏమిటో జగన్ తెలుసుకోవాలి, నదీ గర్భంలో భవనాలు ఎక్కడ కడుతున్నామో చూపించాలి అని సవాల్ విసిరారు. జగన్ కేవలం మిడిమిడి జ్ఞానంతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని, అమరావతిని నదిలో కాకుండా అన్ని రకాల పర్యావరణ అనుమతులతోనే నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. మూడు ముక్కలాట ఆడి రాజధానిని అస్తవ్యస్తం చేసిన జగన్, ఇప్పుడు రెండో దశ భూసేకరణపై తప్పుడు మాటలు చెబుతున్నారని విమర్శించారు. అమరావతికి గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వకుండా నిలిపివేసిందని, కానీ కూటమి ప్రభుత్వం రాగానే పునర్నిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభించిందని మంత్రులు తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఎంతమంది అడ్డుపడినా అమరావతి నిర్మాణం ఆగిపోదు అని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. రాజధాని నిర్మాణానికి చట్టబద్ధత కల్పించేందుకు తాము నిరంతరం శ్రమిస్తున్నామని, రైతుల ఆమోదంతోనే ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ సాగుతోందని వివరించారు. జగన్ చేస్తున్న తప్పుడు ప్రచారాల వల్లే గత ఎన్నికల్లో వైసీపీకి కేవలం 11 సీట్లు వచ్చాయని మంత్రులు ఎద్దేవా చేశారు. ప్రజలకు వాస్తవాలు అర్థమయ్యాయని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఆ 11 స్థానాలు కూడా రావడం కష్టమని జోస్యం చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ అభద్రతా భావంతో మాట్లాడుతున్నారని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో అమరావతి స్వరూపాన్ని మార్చేందుకు జగన్ చేసిన ప్రయత్నాలను ప్రజలు మర్చిపోలేదని గుర్తు చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను నిలిపివేశామన్న జగన్ వ్యాఖ్యలను కూడా మంత్రులు ఖండించారు. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టాల్సిన అవసరం తమ ప్రభుత్వానికి లేదని, ప్రతి ప్రాజెక్టును పారదర్శకంగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. జగన్ ఎన్ని కుతంత్రాలు పన్నినా, రాష్ట్రానికి అమరావతి ఏకైక రాజధానిగా విరాజిల్లుతుందని వారు స్పష్టం చేశారు.

# గుడివాడ టిడిపి నేత దుగ్గిరాల ప్రభాకర్ కిడ్నాప్

విజయవాడ. జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: గుడివాడ టిడిపి నేత దుగ్గిరాల ప్రభాకర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేయడం కృష్ణా జిల్లాలో కలకలం రేపుతోంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై ఫిర్యాదులు చేసినందుకే ఈ ఘటన జరిగిందని టీడీపీ వర్గాలు, బాధితుని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిన్న ఉదయం 9 గంటలకు ప్రభాకర్ తన బైక్‌పై మచిలీపట్నం వెళుతుండగా పెడన వద్ద కొందరు దుండగులు ఆయనను అడ్డగించి కిడ్నాప్ చేశారు. అనంతరం నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి సాయంత్రం వరకు నిర్బంధించి బెదిరింపులకు గురి చేశారు. నిన్న రాత్రి సమయంలో ఆయనను వదిలేశారు. తనను వదిలేసిన తర్వాత... ప్రభాకర్ నేరుగా గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అడ్మిట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... దుండగులు తనను కొట్టారని తెలిపారు. ఈ కిడ్నాప్ వెనుక మాజీ మంత్రి కొడాలి నాని, అబ్కారీ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి ఉన్నారని ప్రభాకర్ కుటుంబ సభ్యులు అనుమానిస్తున్నారు. లిక్కర్ గోడౌన్, లీజు వ్యవహారాల్లో జరిగిన అవినీతిపై కొడాలి నాని, వాసుదేవరెడ్డిలపై పోలీసులకు గతంలో ప్రభాకర్ ఫిర్యాదు చేశారు. ఈ కేసు ప్రస్తుతం విచారణకు రాబోతోంది. ఈ నేపథ్యంలో ప్రభాకర్‌పై వారే దాడి చేయించి ఉంటారని కుటుంబ సభ్యులు అంటున్నారు. అయితే, ఈ కేసు విషయంపై మాట్లాడేందుకు ప్రభాకర్ నిరాకరిస్తున్నారు. కుటుంబ సభ్యులు ఈ కిడ్నాప్ వ్యవహారంపై గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కిడ్నాప్, దాడి వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారు.

# 629 పిఎంశ్రీ పాఠశాలల్లో సిక్ గదులు



విజయవాడ, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలల్లో అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందించే లక్ష్యంతో సిక్ గదులను ఏర్పాటు చేస్తున్నారు. పాఠశాలల్లో ఆరోగ్య నిర్వహణ కోసం ప్రభుత్వం ఈ గదులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రాథమిక వైద్య సహాయాన్ని అందించేందుకు ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉంచనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మార్చి నెల చివరి నాటికి ప్రత్యేక గదుల ఏర్పాటు చేస్తారు. వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సమగ్ర శిక్షా అభియాన్ చర్యలు చేపట్టింది. ఒక్కో ఆరోగ్య నిర్వహణ గది ఏర్పాటుకు రూ.5 లక్షల ఎస్ఎస్ఏ నిధులు పాఠశాలలో పెద్దగా ఉండే ఒక తరగతి గదిని రెండుగా విభజించి, సగం గదిని సిక్ రూమ్‌గా మార్పు చేస్తారు. రాష్ట్రంలో 629 పీఎంశ్రీ పాఠశాలల్లో మొదటిగా వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఈ సిక్ రూమ్‌ల నిర్వహణకు పాఠశాల సిబ్బంది, ఆరోగ్య నిపుణులు, తల్లిదండ్రులతో ఆరోగ్య కమిటీని ఏర్పాటు చేస్తారు. స్థానిక ఆసుపత్రుల సహకారంతో విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఒత్తిడి, ఆందోళన లాంటి సమస్యలు పరిష్కరించేందుకు శిక్షణ పొందిన మానసిక ఆరోగ్య కౌన్సిలర్ల సేవలు వినియోగించుకుంటారు. సబ్బుతో చేతులు కడుక్కునేందుకు స్టేషన్లు, మరుగుదొడ్లు, సురక్షిత తాగునీరు, శానిటరీ ప్యాడ్లను అందుబాటులో ఉంచుతారు. ఒక్కో ఆరోగ్య నిర్వహణ గది ఏర్పాటు కోసం రూ.5 లక్షల చొప్పున ఎస్ఎస్ఏ నిధులు విడుదల చేసింది.

### అవగాహన కార్యక్రమాలు టెలీమెడిసిన్ హాట్‌లైన్

పాఠశాల స్థాయిలో పరిశుభ్రత, మానసిక ఆరోగ్యం, నెలసరి పరిశుభ్రత, అనారోగ్యాలపై అవగాహన శిబిరాలను నిర్వహిస్తారు. ఆరోగ్య విద్య పుస్తకాలు అందిస్తారు. ఆరోగ్యానికి సంబంధించిన వీడియోలను తయారు చేసి, అందిస్తారు. స్థానిక ఆసుపత్రులతో కలిసి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతి విద్యార్థి డిజిటల్ ఆరోగ్య ప్రొఫైల్ రూపొందిస్తారు. గాయాలు, ఎలర్జీ లాంటి ఆరోగ్య అత్యవసర పరిస్థితులపై మాక్‌డ్రిల్లులు నిర్వహిస్తారు. టెలీమెడిసిన్ హాట్‌లైన్ ద్వారా అత్యవసర సంప్రదింపుల సౌకర్యం కల్పిస్తారు. అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులకు బడుల్లో ప్రాథమిక వైద్యం అందించేందుకు అవకాశం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

# మడ అడవుల పరిరక్షణకు పటిష్ట చర్యలు




**నేషనల్ క్యాంపా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆనంద్ మోహన్**

విజయవాడ, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: సముద్ర తీర ప్రాంతాల్లో క్షీణిస్తున్న మడ అడవులను పునరుద్ధరించి ఆ ప్రాంతాల్లో నివసించే ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడమే మిస్టీ పథకం ప్రధాన ఉద్దేశ్యం అని నేషనల్ క్యాంపా (సిఏఎంపిఏ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆనంద్ మోహన్ తెలిపారు. కేంద్ర పర్యావరణ,అటవీ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర అటవీ శాఖల సంయుక్తంగా తీరప్రాంత ఆవాసాలు, స్పష్టమైన ఆదాయాల కోసం మాంగ్రోవ్ ఇనీషియేటివ్ (మిస్టీ)పై విజయవాడ లెమన్ ట్రీ ప్రీమియర్‌లో గురువారం రెండు రోజులపాటు నిర్వహించే జాతీయ వర్క్‌షాప్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన అనంతరం ఆనంద్ మోహన్ మాట్లాడుతూ.. సముద్ర తీరప్రాంతాల్లో క్షీణిస్తున్న మడ అడవులను రక్షించి, సముద్రం కోత నుంచి కాపాడటమే లక్ష్యంగా మిస్టీ పథకం పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం ఇది సుమారు రెండున్నర ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ పథకానికి జాతీయ కాంపా నిధుల నుండి 10శాతం కేటాయిస్తున్నారన్నారు. మొత్తం 825 కోట్ల రూపాయల కేటాయింపుల్లో ఇప్పటివరకు కేవలం రూ.100 కోట్లు మాత్రమే వినియోగించబడ్డాయన్నారు. మడ అడవులు ప్రకృతి సిద్ధమైన రక్షణ గోడలా పనిచేసి తుపానులు, ఉప్పెనల వంటి ప్రకృతి వైపరీత్యాల నుండి తీరప్రాంతాలను కాపాడతాయన్నారు. మడ అడవుల క్షీణత వల్ల భూగర్భ జలాల్లో ఉప్పునీరు చేరి వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయన్నారు. వీటిని కాపాడుకోవడం వల్ల స్థానిక రైతుల భూములు సురక్షితంగా ఉంటాయన్నారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ డాక్టర్ పివి చలపతిరావు స్వాగతోపన్యాసం చేస్తూ.. గత నాలుగు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో మడ అడవుల విస్తీర్ణం పెరుగుతూ ఉండటం ఒక సానుకూల అంశమని, భవిష్యత్తులో తీర ప్రాంతాన్ని మరింత సురక్షితంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మడ అడవులను ఎలా అభివృద్ధి చేయాలి, తీర ప్రాంత రక్షణలో వాటి పాత్రపై లోతైన చర్చలు జరుగుతున్నాయన్నారు. పశ్చిమ బెంగాల్, గుజరాత్ తర్వాత, ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా మడ అడవులు ఉన్నాయన్నారు. మన రాష్ట్రంలో సుమారు 50వేల హెక్టార్లలో ఈ అడవులు ఉండగా, అందులో 40వేల హెక్టార్లు నోటిఫై చేయబడ్డాయన్నారు. మడ అడవులు తుఫానులు, సునామీలు మరియు ఉప్పెనల నుండి ప్రాథమిక స్థాయి రక్షణగా నిలుస్తాయని, డెల్టా ప్రాంతాల్లోకి ఉప్పు నీరు చొచ్చుకు రాకుండా అడ్డుకుంటాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన మిస్టీ పథకం ద్వారా మడ అడవుల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారని, 2028 వరకు ఈ పథకం కొనసాగుతుందన్నారు. రాష్ట్ర తీర ప్రాంతంలో దాదాపు 30శాతం కంటే ఎక్కువ భాగం కోతకు గురవుతోందని, దీనిని అరికట్టడానికి నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ (ఎన్‌సిసిఆర్) సహకారంతో మేనేజ్మెంట్ ప్లాన్స్ సిద్ధం చేస్తున్నారన్నారు. కృష్ణాగోదావరి డెల్టా ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌కు అన్నపూర్ణ లాంటిదని, ఇక్కడ లభించే చేపలు, ఇతర వనరులు మన దేశానికి అవసరమైన ప్రోటీన్, కార్బోహైడ్రేట్లను అందిస్తాయన్నారు.

# త్వరలో గరుడకు శ్రీకారం

**• పేద బ్రాహ్మణ కుటుంబాలకు మేలు**

**• బ్రాహ్మణల సంక్షేమానికి సిఎం ప్రాధాన్యం**

**• కూటమి ప్రభుత్వం రాకతో బ్రాహ్మణులకు మంచి రోజులు: రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత**



విజయవాడ, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: గరుడ పథకానికి త్వరలో శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ పథకం అమలుకు సంబంధించి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభమైనట్లు వెల్లడించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితతో బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె.బుచ్చిరాంప్రసాద్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గరుడ పథకం విధివిధానాలపై చర్చించారు. త్వరలో ఈ పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. గరుడ పథకం నిరుపేదలైన బ్రాహ్మణులు మృతి చెందితే రూ.10 వేల ఆర్థిక సాయం అందివ్వనున్నట్లు వెల్లడించారు. ఈ ఆర్థికసాయంతో పేద బ్రాహ్మణ కుటుంబాలకు కష్టసమయంలో ఉపశమనం లభిస్తుందన్నారు. బ్రాహ్మణుల సంక్షేమానికి మొదటి నుంచి సీఎం చంద్రబాబు ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బ్రాహ్మణుల్లో పేదరిక నిర్మూలనకు 2014లోనే సీఎం చంద్రబాబు బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఆ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎన్నో పథకాలను అమలు చేస్తూ, బ్రాహ్మణులకు ఆర్థిక భరోసా కల్పనకు కృషి చేశారన్నారు. 201419లో భారతి, భారతీ విదేశీ విద్య, గాయత్రి, వేదవ్యాస, వశిష్ట, ద్రోణాచార్య, చాణక్య, కల్యాణమస్తు, కశ్యప, గరుడ వంటి పది పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేశారన్నారు. దేవాలయాల్లో ధూప దీప 6నైవేద్యాల పథకాన్ని మొదట అమలు చేసిన ఘనత కూడా సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్ వచ్చిన తరవాత చంద్రబాబు అమలు చేసిన పథకాన్నింటినీ నిలిపేశారన్నారు. అన్ని వర్గాల మాదిరిగానే నవరత్నాల పేరిట బ్రాహ్మణులనూ నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడంతో బ్రాహ్మణులకు మంచిరోజులు వచ్చాయన్నారు. పాత పథకాలతోపాటు కొత్త పథకాలూ అమలుచేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి వెల్లడిరచారు. స్వయం ఉపాధి కోసం కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బ్రాహ్మణులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే సిఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఆదాయం లేని ఆలయాలకు ధూప దీప నైవేద్యం పథకాన్ని 2014 -19లో సిఎం చంద్రబాబు అమలు చేశారని గుర్తుచేశారు. అప్పట్లో అర్చకులకు రూ.3 వేల గౌరవ వేతనంతోపాటు ధూప దీపాల కోసం మరో రూ.2 వేలు ఇచ్చేవారన్నారు. మరోసారి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు అర్చకుల గౌరవ వేతనం రూ.7వేలకు, ధూప దీపాల కోసం రూ.3 వేలు పెంచుతూ ఇటీవల జీవో జారీ చేశారన్నారు. రూ.50 వేలకు పైగా ఆదాయం వచ్చే ఆలయాల్లో దేవస్థానాల్లో పనిచేసే అర్చకులకు గౌరవ భృతిని రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచామన్నారు. నిరుద్యోగ వేదపండితులకు రూ.3 వేల నిరుద్యోగ భృతిని సంభావన పేరుతో అందజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కె.బుచ్చిరాంప్రసాద్, ఎండీ చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# అద్దె బస్సుల సమస్య పరిష్కరిస్తాం

**• ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలకు పరిష్కారం చూపుతాం**

**• మంత్రి రాంప్రసాద్‌రెడ్డి చర్చలు**



విజయవాడ, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో తిరుగుతున్న వివిధ రకాల అద్దె బస్సుల్లో ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుంచి అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం కారణంగా ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగిన నేపథ్యంలో, అద్దె బస్సు యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను అద్దె బస్సుల అసోసియేషన్ల ప్రతినిధులు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లిరాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, అల్ట్రా పల్లెవెలుగు మరియు పల్లెవెలుగు అద్దె బస్సుల్లో పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా సరిపడా బస్సులు లేకపోవడం వల్ల కొన్ని చోట్ల ఓవర్‌లోడింగ్ పరిస్థితులు ఏర్పడుతున్నాయని, దీని కారణంగా ప్రమాదాల ముప్పు, బస్సులలో ప్రయాణికుల మధ్య వివాదాలు, సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతున్న విషయాలను వారు మంత్రి గారికి వివరించారు. అలాగే, ఓవర్లోడింగ్ కారణంగా బస్సుల నిర్వహణపై అదనపు ఆర్థిక భారం పడుతున్నట్లు, ప్రమాదం జరిగిన సందర్భంలో ఇన్సూరెన్స్ కవరేజ్‌కు సంబంధించి సమస్యలు ఎదురవుతున్నాయని అసోసియేషన్ల నాయకులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ల ప్రతినిధులు అమరావతి సచివాలయంలోని మంత్రి చాంబర్‌లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ అంశంపై మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, ప్రజా రవాణా వ్యవస్థపై ప్రభావం పడకుండా అద్దె బస్సు యజమానులకు అన్యాయం జరగకుండా సమస్యలకు పరిష్కారం చూపేందుకు సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విధానాలు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడి నవేనని, వాటి అమలులో ఏర్పడే సమస్యలను సమీక్షించి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.



# కోనసీమ ప్రభల తీర్థానికి రాష్ట్ర పండుగ హోదా

విజయవాడ, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: కోనసీమ విశిష్ట సంప్రదాయమైన జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ మంత్రిమండలి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మక సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి కొనియాడారు. ఈ మేరకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని 4వ బ్లాక్ ప్రచార విభాగంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 400 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ప్రభల తీర్థానికి రాష్ట్ర పండుగ హోదా కల్పించడం ద్వారా తెలుగువారి సంస్కృతికి, ఆచారాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంతో కోనసీమ ప్రాంతం ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందుతుందని, తద్వారా ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ వేళ కనుమ నాడు నిర్వహించే ఈ తీర్థం, 11 పురాతన శైవ క్షేత్రాల కలయికతో అత్యంత వైభవంగా జరుగుతుందని వివరించారు. కౌశికా నదిలో ప్రభల ఊరేగింపు వంటి అద్భుత దృశ్యాలను చూడటానికి ఏటా సుమారు 6 లక్షల మంది భక్తులు తరలివస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు, కేంద్ర పర్యాటక శాఖ గుర్తింపు పొందిన ఈ ఉత్సవానికి, ఇప్పుడు రాష్ట్ర పండుగ హోదా రావడం గర్వకారణమని తెలిపారు. రాష్ట్ర పండుగ హోదా కల్పించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఈ వారసత్వాన్ని మరింత భద్రంగా అందించేందుకు, ఉత్సవాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.



# బ్లోఅవుట్ శకలాల తొలగింపు

**నేడు సిఎం చంద్రబాబు ఏరియల్ సర్వే**

రాజోలు, జనవరి 8 ప్రభాతవార్త: కోనసీమ జిల్లా ఇరుసుమండలో నాలుగు రోజుల క్రితం సంభవించిన ఓఎన్జీసి మోరి 5 వెల్ బ్లోఅవుట్ పూర్తిస్థాయిలో అదుపు చేసే పనులు వేగవంతమయ్యాయి. నిపుణుల బృందం బ్లోఅవుట్ వద్ద ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికను రూపొందిస్తున్నారు. రిగ్ శకలాల తొలగింపు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. బ్లోఅవుట్ మంటలకు ఛిద్రమైన రిగ్ శకలాల ఇనుము కరిగిపోవడంతో రిగ్ శకలాల కింద చిక్కుకున్న వెల్ బయటపడలేదు. దీంతో వెల్ కేపింగ్ మరికొంత సమయం పడుతుందని భావిస్తున్నారు. సిఎం చంద్రబాబు శుక్రవారం ఏరియల్ సర్వే ద్వారా పరిస్థితిని పరిశీలించనున్నారు. మరోవైపు రాత్రి సమయంలో గ్యాస్ మంటలు తీవ్రత పెరుగుతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కార్యాచరణకు అనుకూలంగా సమీక్షలు నిర్వహించి శకలాలను తొలగించే పనులను కొనసాగుతున్నాయి. డెబ్రిస్ తొలగింపు ప్రక్రియ చేపట్టారు. మంటలు, శబ్దం తీవ్రత కూడా గణనీయ తగ్గింది. వాటర్ అంబ్రెల్లాతో వేడిని ఆర్పే చర్యలు జరుగుతున్నాయి. బ్లోఅవుట్ మంటలు తగ్గుముఖం పట్టడంతో అగ్ని కీలలు తీవ్రత తగ్గుదల కనిపిస్తుంది. తగ్గిన అగ్నికీలలతో శకునాల తొలగింపు వేగవంతమయ్యే అవకాశం ఏర్పడింది. పూర్తిస్థాయి అదుపునకు నిపుణులు చర్యలుచేపడుతున్నారు. వెల్ క్యాపింగ్ ప్రక్రియకు ప్రణాళిక, డెబ్రిస్ శకలాల తొలగింపు ప్రక్రియ జరుగుతుంది. బ్లో అవుతో కుప్పకూలిన రిగ్ రిగ్గు వెల్ ఫైర్ ఫైటింగ్ అంబ్రెల్లా ద్వారా మంటలను అదుపు చేస్తున్నారు. రిగ్ సేకలాల తొలగింపుతో పాటు వెల్ మోత్ ని కూడా నిపుణులు బృందం పరిశీలిస్తుంది. స్కం బడ్జెర్ వాహనం కూడా గ్యాస్ నియంత్రణకు ఏర్పాటు చేస్తున్నారు.

# తీర ప్రాంత రక్షణ, జీవ వైవిధ్యం పెంపుదలలో రోల్ మోడల్ కావాలి

**• అన్ని శాఖల సమన్వయంతో లక్ష్యాన్ని సాధించాలి**

**• మడ అడవుల పెంపుదల- సుస్థిర ఆదాయం**

**జాతీయస్థాయి వర్క్‌షాప్‌లో డి.సిఎం పవన్ కల్యాణ్**



విజయవాడ, జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి: “తీర ప్రాంత రక్షణకు, ప్రకృతి వైపరీత్యాల నుంచి నష్ట నివారణకు మడ అడవులు చాలా కీలకం. మడ అడవుల్లో జీవ వైవిధ్యాన్ని రక్షించడంలో ఆంధ్రప్రదేశ్ జాతీయస్థాయిలోనే రోల్ మోడల్‌గా నిలవాలి. దీనికోసం అటవీ శాఖ సిబ్బంది సమష్టిగా పని చేస్తూ ముందుకు కదలాలి“ అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. 1052 కిలోమీటర్ల ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత రక్షణకు మడ అడవులు బలమైన గోడల్లాంటివి.. వీటిని పెంపొందించడంలో, రక్షించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధిగా పని చేస్తుందని చెప్పారు. రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో “మడ అడవుల పెంపుదల వాటి నుంచి సుస్థిర ఆదాయం “ జాతీయ స్థాయి వర్క్ షాపు గురువారం విజయవాడలో ప్రారంభమైంది. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఉపముఖ్యమంత్రి పవన్ మాట్లాడుతూ... “రాష్ట్రానికి తుపానుల ప్రభావం చాలా అధికం. దీనివల్ల ప్రతి ఏటా అపార నష్టం జరుగుతుంది. ముఖ్యంగా గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో తుపానుల వల్ల కలిగే నష్టాన్ని నివారించడానికి మడ అడవులను సమృద్ధిగా పెంచడం అనేది కీలకం. మడ అడవుల పెంపకంలో జీవ వైవిధ్యాన్ని రక్షించాలి. మడ అడవులను కొత్తగా పెంచడంతోపాటు, ఉన్న మడ అడవులను కాపాడుకోవడం ప్రధానం. 2025 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీర ప్రాంతంలో సుమారుగా 700 హెక్టార్లలో మడ అడవులను పెంచింది. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోను కొనసాగిస్తాం“ అని పిలుపునిచ్చారు.

### తీర ప్రాంతవాసులకు ఆదాయం అందించే ప్రయత్నం

“మడ అడవులను పెంపకంలో గాని, తీరప్రాంతాన్ని రక్షించడంలో గాని మూడు దశలుగా గ్రీన్ బెల్టు అభివృద్ధి చేయాలని భావిస్తున్నాం. దీనిలో తీర ప్రాంతవాసులను కూడా మమేకం చేసి వారి జీవన ప్రమాణాలు పెరిగేలా వారికి సుస్థిరమైన ఆదాయం అందేలా ప్రయత్నాలు చేస్తున్నాం. తీర ప్రాంతంలో పెంచే అడవుల నుంచి ఆదాయం వచ్చే పద్ధతుల మీద స్కిల్ డెవలప్మెంట్ పెంచుతాం. వారికి తగిన ప్రోత్సాహకాలు అందిస్తూ మార్కెటింగ్ మీద దృష్టి సారిస్తాం. ఎకో టూరిజం అభివృద్ధి చేసి ఆదాయం పొందే మార్గాలను తయారు చేస్తాం“ అని డి.సిఎం అన్నారు.

తీర ప్రాంతంలో గ్రేట్ గ్రీన్ వాల్ కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా చేపట్టాం. విభిన్నమైన దేశవాళీ మొక్కలను పెంచి వాటి ద్వారా ఆదాయం సాధించే ఓ బృహత్తర ప్రణాళిక దీనిలోదాగిఉంది. పచ్చదనాన్ని పెంపొందించడమే కాకుండా దాని నుంచి ఆర్థికంగా ఫలాలు స్వీకరించాలి అని కొత్త ఆలోచనతో ముందుకు వెళ్తున్నాం. గ్రేట్ గ్రీన్ వాల్ సాకారం అయితే ఆంధ్రప్రదేశ్ అన్నిరాష్ట్రాల్లోనూ మొదలవుతుంది. దీనికి అటవీ శాఖ సిబ్బంది సమన్వయంతో పని చేయాల్సిన అవసరంఉంది. అటవీ శాఖతోపాటు ఇతర శాఖలను కూడా సమన్వయం చేసుకొని, ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలి. దీని ద్వారా తీర ప్రాంతానికి అద్భుతమైన రక్షణతో పాటు, తీర ప్రాంతంలో ఉన్న వారికి మంచి ఆదాయం లభించే అవకాశాలు ఉంటాయి. దీనికి స్థానికంగా ఉన్న యువతను సమన్వయం చేసుకోవాలి. వారిని చైతన్య పరిచి కార్యక్రమం విశిష్టతను తెలియజేయాలి ఈ వర్క్ షాప్ దేశంలోని తీర ప్రాంత రక్షణకు ఓ గొప్ప ముందడుగు కావాలని కోరుకుంటున్నాను“ అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కాంతిలాల్ దండే, పిసిసిఎఫ్ పివి చలపతిరావు, కాంప్రా జాతీయ ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఆనంద్ మోహన్, రాష్ట్ర అటవీశాఖ సలహాదారు మల్లికార్జున రావు, ఎన్.ఏ.ఈ.బీ. అడిషనల్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ రమేష్ కుమార్ పాండే తదితరులు పాల్గొన్నారు.



పర్యాటక సందర్శనీయ స్థలాల వీక్షణకు

# ఇంటిగ్రేటెడ్ టికెటింగ్ సిస్టం

**-వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్**

( ప్రభాతవార్త -విశాఖపట్నం )

వీఎంఆర్డీఏ పర్యాటక సందర్శనీయ స్థలల వీక్షణకు ఇంటిగ్రేటెడ్ టికెటింగ్ సిస్టంను అమలు చేయనున్నట్టు వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ వెల్లడించారు. గురువారం 8వ పేజీలో

# ఏసీబీ వలలో మరో తిమింగలం

**రిటైర్డ్ టీచర్ వద్ద లంచం తీసుకుంటూ ఎసిబి హ్యాండెడ్‌గా పట్టుబడిన పాడేరు ఎంఈఓ మోరీ జాన్ -నేడు ఎసిబి కోర్టులో ఎంఈఓను హాజరు పరుస్తాం -అవినీతి నిరోధిక శాఖ డీఎస్పీ రమణ మూర్తి వెల్లడి**




పాడేరు,జనవరి8,ప్రభాతవార్త

ఏజెన్సీ విద్యాశాఖ చరిత్రలో లంచం తీసుకుంటూ ఒక మండల విద్యాశాఖ అధికారి అవినీతి నిరోధిక శాఖ కు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన వైనం అల్లూరి సీతారామరాజు జిల్లాలో విద్యాశాఖలో కలకలం.. సంచలనం సృష్టించింది.దీంతో ఎసిబి అధికారులు దాడులు జిల్లా ఏజెన్సీ విద్యాశాఖలో చర్చానీయంగా హాట్ టాపిక్‌గా మారింది. విద్యాశాఖలో ఎన్నడూలేని విధంగా మండల విద్యాశాఖ అధికారి పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడిని లంచం డిమాండ్ చేయడంతో అవినీతి ఏంఈఓను వలపన్ని ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేసారు. వివరాల్లోకి వెళితే... పాడేరు పట్టణం గొందురులో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు పి.శ్రీరాములు తనకు రావలసిన పెన్షన్ ప్రతిపాదనను విజయవాడలో ఉన్న ఏజి కార్యాలయానికి పంపించేందుకు పాడేరు మండల విద్యాశాఖ అధికారి (ఎఫ్ఏసి) మోరీ జాన్ రిటైర్డ్ టీచర్ శ్రీరాములులను రూ.40,000 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసారు.అంత భారీ మొత్తం డబ్బులు చెల్లించడానికి రిటైర్డ్ టీచర్ శ్రీరాములు నిరాకరించాడు.దీంతో తన పెన్షన్ ప్రతిపాదనకు 40 వేలు డబ్బులు పాడేరు ఎం ఈ ఓ మోరీ జాన్ డిమాండ్ చేస్తున్నారని విశాఖపట్నం అవినీతి నిరోధిక శాఖ అధికారులను ఆశ్రయించి ఏం ఈ ఓ పై శ్రీరాములు ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదు మేరకు విశాఖ ఏసిబి డీఎస్పీ రమణ మూర్తి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పాడేరు ఎంపీడీఓ కార్యాలయంలో ఉన్న ఏంఈఓ చాంబర్లో ఉన్న ఏంఈఓ మోరీ జాన్ కు రిటైర్డ్ టీచర్ శ్రీరాములు ఎసిబి అధికారులు ఇచ్చిన 40 వేల రూపాయలు ఐదు వందలు నోట్లను లంచంగా ఇస్తుండగా అప్పటికే మాటు వేసి ఉన్న ఎసిబి అధికారులు ఏం ఈ ఓ మోరీ జాన్ శ్రీరాములు వద్ద లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఎసిబి అధికారులు పట్టుకున్నారు.దీంతో లంచం తీసుకున్న ఐదు వందల నోట్లను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా రెడ్ హ్యాండెడ్‌గా ఎసిబికి పట్టుబడిన ఏం ఈ ఓ మోరీ జాన్ నివాసంలో కూడా సోదాలు చేసారు.ఈ సందర్భంగా విశాఖ అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ రమణ మూర్తి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రిటైర్డ్ టీచర్ పి.శ్రీరాములు గత ఏడాది జూన్ 30 రిటైర్డ్ అయ్యారనీ ఐతే రిటైర్డ్ పెన్షన్ బెనిఫిట్స్ సంబంధించిన కాగితాలు విజయవాడ ఎజి కార్యాలయానికి పంపడానికి ఏం ఈ ఓ జాన్ మోరీ 40 వేలు లంచంగా అడగగా రిటైర్డ్ టీచర్ 10 లేదా 8వ పేజిలో

# నేటి నుంచి లైట్ హౌస్ ఫెస్టివల్




**మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు రాక**

విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త:

విశాఖ వైభవాన్ని మరింత చాటిచెప్పేలా పోర్ట్స్, షిప్పింగ్, ఓడరేవుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి రెండు రోజులు పాటు ఎంజీఎం పార్కులో లైట్ హౌస్ ఫెస్టివల్ 3.0 నిర్వహించనున్నారు. ఈ ఫెస్టివల్ కు సంబంధించి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. సముద్ర వారసత్వాన్ని ప్రోత్సహించడం, లైట్ హౌస్ టూరిజాన్ని విస్తరించడం, తీర ప్రాంత ప్రజలను భాగస్వామ్యులను చేయడం లక్ష్యంగా ఈ ఫెస్టివల్ ను నిర్వహిసున్నారు. ఫెస్టివల్ లో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి సాంస్కృతిక ప్రదర్శనలు, ఇతర విశేషాలతో కూడిన కార్యక్రమాలు ఉంటాయి. వేడుకకు మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, కేంద్ర టూరిజం మంత్రి సురేష్ గోపి, రాష్ట్ర టూరిజం మంత్రి కందుల దుర్గేశ్, ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం అవుతున్నారు. గతంలో గోవా, పూరీ నగరాల్లో లైట్ హౌస్ ఫెస్టివల్ ను విజయవంతంగా నిర్వహించిన అనుభవంతో, విశాఖలో ఈ సారి మరింత వైభవంగా నిర్వహించేందుకు పోర్టు అధికారులు, జిల్లా అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సూచించారు.

# ప్రభుత్వ నర్సుల సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

**ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**
**ఆటపాటలతో అలరించిన స్థానిక నర్సులు -స్టేజ్‌పై సంక్రాంతికి సంబంధించిన పలు స్కిట్లను ప్రదర్శించిన నర్సులు**



8లో

# యువత మంచి ప్రవర్తనతో ఎదగాలి



విశాఖపట్నం, ప్రభాతవార్త

యువత మంచి ప్రవర్తనతో ఉన్నతస్థానాలకు ఎదగాలని ముఖ్యంగా దుర్వసనాలకు దూరంగా ఉండాలని గీతం ప్రో-వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌత మ్రావు పిలుపునిచ్చారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుత 8వ పేజిలో

టౌన్ కొత్తరోడ్డు చెత్త ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో

# ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సుడిగాలి పర్యటన

**చెత్త నిల్వ ఉండడంపై జీవీఎంసీ సిబ్బందిపై ఆగ్రహం -తక్షణం తరలించాలంటూ ఆదేశం**





8లో

# రెవిన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి: గంటా



9లో

# సంక్రాంతి వేళ అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ప్రజలకు ఎస్పీ తుహిన్ సిన్హా సూచన**

(నక్కపల్లి-ప్రభాతవార్త)

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ ఎస్పీ తుహిన్ సిన్హా ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సెలవుల్లో సొంత ఊర్లకు వెళ్లే వారు తమ విలువైన సొత్తు నివాసాల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అందుకు జిల్లా ప్రజలు భద్రత ఏర్పాటు చేసుకోవాలని, దూరప్రాంతాలకు వెళ్లే వారి వివరాలు సంబంధిత 8వ పేజిలో



# కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గంటా



ఆనందపురం, జనవరి 8, ప్రభాతవార్త:

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆనందపురం కేజీబీవీ స్కూల్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, భోజనం నాణ్యతను పరిశీ లించారు. ఇదే రోజు విద్యార్థినులు ఫేర్ వెల్ ఏర్పాటు చేసుకోవడంతో తనిఖీల అనంతరం అందులో పాల్గొని బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థినులు భవిష్యత్ లక్ష్యలను నిర్దేశించుకుని వాటిని చేరుకోవడానికి కష్టపడి చదువుకోవాలని తెలిపారు. పుట్టిన ఊరికి.. తల్లిదండ్రులకు. చదువుకున్న విద్యా సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కేజీబీవీలో సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగమణి, ఎస్.ఎం.సి. చైర్మన్ కోరుకొండ శివాజీ, కూటమి నాయకులు 8వ పేజిలో

# యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్ఆర్ఐ కార్నివాల్




విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త:

ప్రవాసీ హమారా గౌరవ్ (2025-26) ప్రచారంలో భాగంగా యూనియన్ బ్యాంక్ జోనల్, రీజినల్ ఆఫీసులు సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ కార్నివాల్ కార్యక్రమాన్ని బుధవారం డాల్ఫిన్ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈడి అమరీష్ ప్రసాద్, జీఎం ఐబిడి సత్యజిత్ మహంతి, జీఎం డాక్టర్ హెచ్ టీ వాసప్ప, రీజినల్ హెడ్ జె. సింహాచలం విచ్చేశారు.


వారు మాట్లాడుతూ బ్యాంక్ ప్రస్తుత, నూతన ఎన్ఆర్ఐ కస్టమర్లతో వ్యక్తిగతంగా అనుసంధానం కావడానికి, వారి సహకారాన్ని గుర్తించేందుకు ఈ కార్యక్రమాలు టచ్ పాయింట్ లుగా పనిచేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాలు బ్యాంకింగ్ పరిష్కారాలు, పెట్టుబడుల ఉపయోగాలు, ఆర్థిక 8వ పేజీలో

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎన్ఆర్ఐ కార్నివాల్

7వ పేజీ తరువాయి

నిర్వహణ వంటి కార్యక్రమాలకు కేంద్రంగా వ్యవరిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు, ముఖ్యంగా అధిక సంఖ్యలో ఎన్ఆర్ ఐ కస్టమర్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎన్ ఆర్ ఐ కస్టమర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం పూర్తి స్థాయిలో దిగ్విజయంగా జరిగిందని యూనియన్ బ్యాంక్ అధికారులు తెలిపారు.

## ఏసీబీ వలలో మరో తిమింగలం



7వ పేజీ తరువాయి

20 వేలు ఇస్తానని లేదా డబ్బులు వచ్చిన తర్వాత 40 వేలు ఇస్తానని ప్రాధేయపడినా ససేమిరా అనడంతో రిటైర్డ్ టీచర్ ఎసిబి ఆశ్రయించడంతో ఫిర్యాదు చేయడంతో దీనిపై నిర్ధారించుకొని ఏంఈఓ మోరీ జాన్ శ్రీరాములు నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగిందన్నారు. ఏంఈఓ మోరీ జాన్‌పై అవినీతి నిరోధిక చట్టం 1988 (2018)సవరణతో) లోని సెక్షన్ 7 ప్రకారం కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్టు డీఎస్పీ రమణ మూర్తి తెలిపారు.లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిన ఏం ఈ ఓ కార్యాలయం నివాసంలో కూడా




సోదాలు నిర్వహిస్తున్నామన్నారు.అరెస్ట్ చేసిన ఏంఈఓ ను విశాఖపట్నం ఎ సి బి కోర్టులో ఈనెల 9 వ తేదీ శుక్రవారం హాజరుపరచనున్నా మని డిఎస్పి రమణ మూర్తి తెలిపారు. ఏ ప్రభుత్వ అధికారైనా సరే జీతం తీసుకుంటున్నారు..ధర్మశీగా పనిచేయండి..ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఎ సి బి చూస్తూ ఊరుకోదని ..ఎవరైనా నిర్భయంగా ఫిర్యాదు చేయాలనుకుంటే 1064 కాల్ చేయాలని లేదా 9440440057 సెల్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని డీఎస్పీ రమణ మూర్తి కోరారు.ఈ దాడుల్లో ఏ సి బి సర్కిల్ ఇన్ స్పెక్టర్ సి హెచ్ లక్ష్మణరావు,శ్రీనివాసరావు,సుమిత్ర,వెంకటరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి వేళ అప్రమత్తంగా ఉండాలి

7వ పేజీ తరువాయి

పోలీస్ స్టేషన్లో తెలియచేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేరాల నియంత్రణ దొంగతనాల అరికట్టడమే లక్ష్యంగా ఆయన పలు కీలక సూచనలు జారీ చేశారు. ఊర్లకు వెళ్లే వారు తమ ఇంట్లోని బంగారు ఆభరణాలు, నగదు , ఇతర విలువైన సామాగ్రిని ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచు కోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని సూచించారు. ఇది పగలు ,రాత్రి సమయాల్లో జరిగే అవాంఛనీయ సంఘటనలను గుర్తించడంలో పోలీసులకు ఎంతో దోహదపడుతుంది అన్నారు. పండుగకు ఊర్లకు వెళ్లే వారు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించా లని. స్థానిక పోలీస్ స్టేషన్ ను సంప్రదిస్తే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీ ఇంటి భద్రతను స్థానిక పోలీసులు పర్యవేక్షస్తారు చెప్పారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో రాత్రి గస్తీ ముమ్మరం చేసేందుకు వీలవుతుందని అన్నారు. ఇంటికి తాళం వేసినట్లు బయట వ్యక్తులకు స్పష్టంగా తెలియకుండా జాగ్రత్త పడాలని. నమ్మకస్తులైన పొరుగువారికి సమాచారం ఇచ్చి వెళ్లాలని. మీ పరిసరాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే డయల్ 100/112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో ప్రజల దృష్టి మళ్లించి దొంగతనాలకు పాల్పడే అటెన్షన్ డైవర్షన్ ముఠాలు తిరుగుతున్నట్లు సమాచారం ఉందన్నారు. ముఖ్యంగా వారపు సంతలు, బ్యాంకులు, గ్రామ ఉత్సవాలు రద్దీగా ఉండే బహిరంగ ప్రదేశాల్లో ఈ ముఠాలు చురుగ్గా ఉండే అవకాశం ఉందని దీని పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రయాణాల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే ఆహారం, పానీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకో కూడదని. ?బ్యాంకుల వద్ద లేదా రద్దీ ప్రదేశాల్లో ఎవరైనా మీ దుస్తులపై మురికి పడిందని చెప్పినా, డబ్బులు కింద పడ్డాయని చెప్పినా అప్రమత్తంగా ఉండాలని కోరారు "ప్రజల రక్షణే మా ప్రాధాన్యత పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా ఉంటుందని. ప్రజలు పోలీసు లకు సహకరించాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పండుగను సురక్షతంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## గ్రేటర్‌కు గుడ్ న్యూస్

### అర్బన్ ఛాలెంజ్ ఫండ్ -రూ.3 వేల కోట్లతో 4 ప్రాజెక్టులు- కేంద్రానికి ప్రతిపాధనలు పంపిన జీవీఎంసీ

విశాఖపట్నం, జనవరి 08, ప్రభాతవార్త


మహావిశాఖ నగరపాలక సంస్థ అభివృద్ధిలో జెఎన్ఎన్‌యుఆర్‌ఎమ్ (జాతీయపట్టణ పునఃనిర్మాణ ప్రయోజన పథకం) కీలకపాత్ర పోషించింది. 2007 నుంచి 2012 వరకు అప్పటి కేంద్రప్రభుత్వం ఏకంగా రూ.2200 కోట్లను 21 ప్రాజెక్టులకు కేటాయించింది. ఆ నిధులతోనే జీవీఎంసీలో కీలక ప్రాజెక్టులు చేపట్టారు. రూ.452 కోట్లతో సింహాచలం, పెందుర్తి బిఆర్ టిఎస్ కారిడార్లు, తెలుగుతల్లి ఫ్లైఓవర్, రూ.244 కోట్లలో భూగర్భడ్రైనేజీ పనులు, మరో రూ.300 కోట్లతో మంచినీటి ప్రాజెక్టులు చేపట్టడం జరిగింది. ఆ తరువాత 2014 నుంచి ఎన్డీఏ ప్రభు త్వం తొలివిడతలోనే జీవీఎంసీని స్మార్ట్ సిటీ కింద ఎంపిక చేసి ఐదేళ్ల కాలానికి సుమారు రూ. వెయ్యికోట్లు నిధులు మంజూరు చేసింది. దీంతో 51 ప్రాజెక్టులు పూర్తి చేశారు. ఆ తరువాత ఆటల్ మిషన్ ఫర్ రెజూవ్నషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ ఫర్ మిషన్ (అమృత్ 1.0, 2.0) కింద పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరిగింది.

### తొలిసారిగా అర్బన్ ఛాలెంజ్ ఫండ్

దేశ వ్యాప్తంగా ఆయా నగరాలు, పట్టబంది అభివృద్ధికి భాగంగానే 2014 నుంచి అనేక పథకాలు ప్రవేశపెట్టి కీలక ఎన్ఏ ప్రభుత్వం తొలి నుంచి బాటలు నగరాలకు వేల కోట్ల నిధులు మంజూరు చేస్తుంది. అయితే అందులో భాగంగానే ఈసారి అర్బన్ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా జీవీఎంసీకి సుమారు రూ.3 వేల కోట్లు ప్రాజెక్టులు మంజూ రయ్యే అవకాశాలున్నాయి. ఇందులో 25 శాతం నిధులను కేంద్రం ఉచితంగా అందజేస్తుంది. తిరిగి ఈ మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదు. ఇక జీవీఎంసీ సొంత నిధులు 25 శాతం నిధులు మ్యాచింగ్ గ్రాంట్ కిందసమకూర్చుకోవాల్సి ఉంటుంది. మరో 50 శాతం విధులను బ్యాంక్లు బాండ్లు విక్రయాలు తదితర వాటి ద్వారా సమకూర్చుకోవాలి. అయితే రూ.3వేల కోట్ల లో కేంద్రం నుంచి దశల వారీగా జీవీఎంసీకి సుమారు రూ.750 కోట్లను కేంద్రం గ్రాంట్గా విడుదల చేయ నుంది. ఈ మొత్తం కేంద్రానికి తిరిగి చెలించాల్సిన అవసరం ఉండదు.

### రూ.3 వేల కోట్లతో నాలుగు ప్రాజెక్టులు

అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకంకి జీవీఎంసీ నాలుగు ప్రాజెక్టులను సిద్ధం చేసి అవసరమైన ప్రణాళికలను కేంద్రానికి నివేదించింది. అందులో రెండు ప్రాజెక్టులు మధురవాడకు కేటాయించడం జరిగింది. రూ.700 కోట్లతో మధురవాడలో నిరంతర మంచినీటి ప్రాజెక్టును చేపట్టనున్నారు. మరో రూ.700 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పథకం (యూజీడీ) చేపడతారు. ఈ రెండు ప్రాజెక్టులతో పాటు జీవీఎంసీ పరిధిలో మురుగునీటిని శుద్ధి చేసి మంచినీటిగా మార్చే ప్రాజెక్టులను సుమారు రూ.1500 కోట్లతో చేపట్టనున్నారు. పలు ప్రాంతాల్లో ఈ రీసైక్లింగ్ ప్రాజెక్టులు చేపట్టి ఎన్టీపిసి, గ్రీన్ హైడ్రోజన్ వంటి సంస్థలకు రీసైక్లింగ్ చేసిన వాటర్ను విక్రయించనున్నారు. అలాగే బల్క్, సెమీబల్క్ మంచినీటి కనెక్షన్లు వినియోగించే వినియోగదారుల వద్ద బిల్లులు వసూళ్లకు ఇది. మీదట స్కాడా సిస్టమ్ ప్రవేశపెట్టను న్నారు. దీంతో ఎవరు ఎంత నీటిని వినియోగించిన అందుకు సంబంధిం చిన బిల్లు స్కాడా సిస్టమ్లో ఖచ్చితత్వంతో జారీ కానుంది ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.50 నుంచి రూ.100 కోట్ల వరకు ఖర్చు చేసే అవకాశం ఉంది. మరో వైపు పబ్లిక్ ప్రయివేట్ భాగస్వామ్యం కింద జీవీఎంసీ పరిధిలో బల్క్ మంచినీటి కనెక్షన్లకు రూ.150 కోట్లతో ప్రత్యేకంగా పైపులైన్ వేసే ఆలోచన కూడా చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ప్రతి పాదనలను కమిషనర్ కేతన్ గార్గ్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విభాగం రూపొందించి కేంద్రానికి నివేదించింది. తద్వారా కేంద్రం మంజూరు చేసే నిధులను బట్టి గ్రేటర్ పరిధిలో ఎన్ని ప్రాజెక్టులు చేపట్టాలన్నది నిర్దేశిస్తారు అలాగే ఇప్పుడు పంపించిన ప్రతిపాదనల్లో ఏఏ ప్రాజెక్టులు అత్యవసరమైతే వాటికి ప్రాధాన్యత ఇస్తారు. అలా కాకుండా నాలుగు ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం లభిస్తే దశల వారిగా అన్ని పూర్తి చేయడానికి వెసులుబాటు కలుగుతుంది.



## కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గంటా





7వ పేజీ తరువాయి

ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి.నాయుడు, గండ్రెడ్డి సోమినాయుడు, లొడగల వెంకట్రావు, మహంతి శివాజీ, లోడగల రమణ, పాండ్రంకి అప్పలరాజు, కోరాడ వైకుంఠం, తదితరులు పాల్గొన్నారు.

## చేతి వృత్తుల పరిరక్షణే లక్ష్యంగా అఖిల భారత క్రాఫ్ట్స్ మేళా

### మధురవాడ శిల్పారామంలో క్రాఫ్ట్స్ మేళా ప్రారంభంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు -నేటి నుంచి 22 వరకు కొనసాగనున్న మేళా

విశాఖపట్నం, జనవరి 08, ప్రభాతవార్త

చేతి వృత్తుల వారిని, కళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా అఖిల భారత క్రాఫ్ట్స్ మేళాను ఏర్పాటు చేసినట్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మధురవాడ శిల్పారామంలో ఏర్పాటు చేసిన అఖిల భారత క్రాఫ్ట్స్ మేళాను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన 100 స్టాల్లను సందర్శించి, ఉత్పత్తుల విశేషాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలకు తిలకించి వారిని అభినందించారు. వారితో బృందచిత్రం దిగారు. అనంతరం మాట్లాడుతూ ఈ మేళా 15 రోజుల పాటు జరుగుతుందని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పూర్తి స్థాయి ప్రోత్సాహం అందుతోందని చెప్పారు. స్టాల్లు ఏర్పాటు చేసుకునే వారికి ఉచితంగా మౌలిక వసతులు, ఉచిత వసతి కల్పించినట్లు తెలిపారు. కళలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, కళాకారులను గౌరవించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. మేళాలో ప్రదర్శిస్తున్న చేనేత వస్త్రాలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయని, ప్రజలు అందరూ ఆదరించి కొనుగోలు చేసి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. తాను కూడా చేనేత దుస్తులు కొనుగోలు చేశానని, అవి ఎంతో నాణ్యంగా ఉన్నాయని పేర్కొన్నారు. శిల్పారామం ఎంతో మంచి ప్రాంతమని, ముఖ్యంగా విశాఖపట్నం మధురవాడ ప్రాంతంలో దీని ప్రాధాన్యత మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. శిల్పారామం అభివృద్ధి కోసం టూరిజం మంత్రి, సంబంధిత సెక్రటరీలతో చర్చించానని, ఇక్కడ రోజువారీ క్యాలెండర్ ప్రకారం సాంస్కృతిక, కళా కార్యక్రమాలు నిర్వహిస్తే మరింత ఆకర్షణీయంగా మారుతుందని సూచించినట్లు చెప్పారు. అఖిల భారత క్రాఫ్ట్స్ మేళాను అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, తమవైపు నుంచి పూర్తి సహకారం అందుతుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. శిల్పారామం సొసైటీ ఛైర్పర్సన్ చెరెడ్డి మంజుల రెడ్డి, సీఈవో స్వామి నాయుడు, ఏవో రమేష్ రెడ్డి, ఇతర అధికారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఏయూలో రోడ్లు శుభ్రం చేసే కార్మికురాలితో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం పై పుస్తక ఆవిష్కరణ

విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త:



భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము జీవితం ఆధారంగా రచించిన పుస్తకాన్ని ఆంధ్రా విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ప్రాంగణంలో రోడ్లు శుభ్రం చేసే మహిళా పారిశుద్ధ్య కార్మికురాలు లక్ష్మమ్మ చేతుల మీదుగా ఆవిష్కరించడం విశేషంగా నిలిచింది. ఈ అరుదైన, అర్థవంతమైన కార్యక్రమం సామాజిక సమానత్వం, శ్రమ గౌరవం, సమావేశతకు ప్రతీకగా మారింది. "అగ్ని సరస్సులో వికసించిన కమలం ద్రౌపది ముర్ము" అనే శీర్షికతో ఈ పుస్తకాన్ని విశ్వహిందీ పరిషత్ అధ్యక్షులు, మాజీ ఎంపీ, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ యార్లగడ్డ లక్ష్మ ప్రసాద్ రచించారు. కష్టసాధ్య పరిస్థితుల నుంచి దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిని అధిరోహించిన ద్రౌపది ముర్ము జీవన ప్రయాణాన్ని ఈ శీర్షిక రూపకాత్మకంగా ప్రతిబింబిస్తుంది. పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఆంధ్రా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉదయం వేళ ఒక చెట్టు కింద నిర్వహించబడటం విశేషం. సంప్రదాయాలకు భిన్నంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికురాలితో పుస్తకాన్ని ఆవిష్కరింపజేయడం ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరి శ్రమకు గౌరవం ఇవ్వాలన్న సందేశాన్ని రచయిత స్పష్టంగా చాటారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లక్ష్మ ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం మహిళలకు, గిరిజనులకు, అణగారిన వర్గాలకు గొప్ప ప్రేరణ అని అన్నారు. పారిశుద్ధ్య కార్మికురాలిని పుస్తక ఆవిష్కరణకు ఆహ్వానించడం ఉద్దేశపూర్వక నిర్ణయమని, అది ద్రౌపది ముర్ము ప్రాతినిధ్యం వహించే వినయం, పట్టుదల, శ్రమ పట్ల గౌరవం వంటి విలువలకు అద్దం పడుతుందని తెలిపారు. "అత్యంత కఠిన పరిస్థితుల నుంచే మహోన్నతమైన వ్యక్తిత్వాలు రూపుదిద్దుకుంటాయి. ద్రౌపది ముర్ము జీవితం కేవలం రాజకీయ ప్రయాణం కాదు, అది మానవీయ విలువల ప్రతిరూపం," అని ఆయన పేర్కొన్నారు. పుస్తకాన్ని శ్రీ వేములపల్లి విద్యాసాగర్‌కు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన వారు ఇది హృదయాన్ని తాకే, ఆలోచింపజేసే వేడుకగా అభివర్ణించారు. సాదాసీదా విధానంలో నిర్వహించిన ఈ పుస్తక ఆవిష్కరణ, నిజమైన ప్రజాస్వామ్యం అనేది సాధారణ కార్మికుల గౌరవాన్ని గుర్తించడంలోనే ప్రారంభమవుతుందన్న బలమైన సామాజిక సందేశాన్ని అందించిందని వారు వ్యాఖ్యానించారు.

## ఘనంగా జాతీయ యువజనోత్సవం

అనకాపల్లి (కలెక్టరేట్ ) జనవరి 8, ప్రభాతవార్త:





జనవరి 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ యువజన ఉత్సవాన్ని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా యువజన సర్వీసులు శాఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎం రమ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు హాజరై వ్యాసరచన, పెయింటింగ్, వ్యక్తిగత ప్రసంగల పోటీలలో గెలిపొందిన విజేతలకు బహుమతులు అందించారు, మరియు రాష్ట్ర స్థాయి హై జంప్ పోటీలలో ప్రథమ బహుమతి పొందిన రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంత్సరం చదువుతున్న బి.జనని ని శాలువాతో సత్కరించి ప్రశంస పత్రం బహుకరించారు. ఈ సందర్భంగా డి అర్వో మాట్లాడుతూ వివేకానందుడు అందరికీ స్ఫూర్తిదాయకుడని మరియు వివేకం, విజ్ఞానం నిరంతర శ్రమతో విజయానికి బాటలు వెసుకోవాలని విద్యార్థులకు సూచన చేసారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి ఎం. వినోద్ బాబు విద్యార్థులను ఉద్దేశించి యువత అవకాశాలను అందిపుచ్చుకోవా లని సూచించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా యువజన సర్వీసులు శాఖ ముఖ్యకార్య నిర్వహణ అధికారి ఎం.రమ్య మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని సమాజ నిర్మాణశీ మరియు పర్యావర్ణ పరిరక్షణ కొరకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ కళాశాల ఉపాధ్యాయులు, విధ్యార్థులు, తల్లితండ్రులు,సెట్విస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త:




ప్రతి సంవత్సరం జనవరి 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గురువారం మిస్సెస్ ఏ.వి.యన్ కళాశాలలో జాతీయ యువజన ఉత్సవాన్ని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వాహన అధికారి ఎం .రమ్య మరియు మై భారత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిస్ రహీ మునిషా బేగం మెంబర్ ఆఫ్ డిస్టిక్ కన్జ్యూమర్ డిస్ప్యూట్ రిడ్రెసల్ కమిషనర్ విశాఖపట్నం ,నాగేశ్వరరావు సీనియర్ జర్నలిస్ట్, ఎం మహేశ్వరరావు నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ హాజరై వ్యాసరచన, పెయింటింగ్, వ్యక్తిగత ప్రసంగల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా రహీమునిషా బేగం మాట్లాడుతూ వివేకానందుడు అందరికీ స్ఫూర్తిదాయకుడని మరియు వివేకం విజ్ఞానం నిరంతర శ్రమతో విజయానికి బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచన చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వాహన అధికారి శ్రీమతి ఎం. రమ్య గారు మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని సమాజ నిర్మాణం మరియు పర్యావరణ పరిరక్షణ కొరకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.వి.న్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, ఎన్ ఎస్ ఎస్ పి ఓ అర్చన గారు,విద్యార్థులు , సెట్విస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత మంచి ప్రవర్తనతో ఎదగాలి

7వ పేజీ తరువాయి

సమాజంలో పెరుగుతున్న నేరాలకు కారణం యువత తప్పు మార్గంలో ప్రయాణించడం, దుర్వసనాలకు బానిస కావడం ప్రధాన అంశంగా ఉందన్నారు. యువత దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మంచి సాంకేతిక నిపుణులుగా, పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో కేంద్ర సామాజిక న్యాయ సాధికారిక విభాగం డిప్యూటీ డైరక్టర్ డా.ఎం.సునీల్ కుమార్, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఆర్.ప్రసాద్, నషాముక్త్ భారత్ అభియాన్ రాష్ట్ర నిపుణుడు డా.కె.కె.ఎల్.ప్రసాద్, వి.ఎస్.ప్రకాశరావు తదితరులు పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. యువత ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవరచుకుని, జీవితంలో ఎదగాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్లు, గీతం కేంపస్ లైఫ్ సహాయ డీన్ అరుణ్కార్తిక్, గీతం సెక్యూరిటీ డైరక్టర్ కె.మధు, గీతం యాంటీ డ్రగ్స్ ఆఫీసర్ ఆర్.శివాజి, ఎన్ సిసి కేడిట్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ కొత్తరోడ్డు చెత్త ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సుడిగాలి పర్యటన

విశాఖపట్నం, ప్రభాతవార్త

నగర పరిధి టౌన్ కొత్త రోడ్డులో వున్న చెత్త ట్రాన్స్ఫర్ స్టేషన్ (డంపింగ్ యార్డ్)లో గురువారం దక్షణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. చెత్త ట్రాన్స్ఫర్ స్టేషన్ లో నిల్వ ఉన్న చెత్త , దుర్వాసన పై స్థానిక సిబ్బందినీ అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజులుగా డంపింగ్ యార్డ్ లో చెత్త నిల్వకు కారణాల గూర్చి ఆరా తీశారు. నీళ్లు చల్లక పోవడం తో దుమ్ము ధూళి వలన చుట్టుపక్కల ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడంతో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి స్థానిక ప్రజలు తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. కార్యక్రమంలో అధికారుల నుంచి సరైన సమాధానం లేకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు .పరిసరాలలో దుర్వాసన రావడంతో ప్రజల యొక్క ఆరోగ్య పరిస్థితిని కనీసం బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్న అధికారులు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ నుంచి వెహికల్స్ ఉన్నప్పటికీ చెత్త తరలించేట్లో అలసత్వం వహిస్తున్న సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లి సింహాచలం, ప్రణీత్, మాచి పోగురాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నర్సుల సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

విశాఖపట్నం, ప్రభాతవార్త

కేజీహెచ్‌లో ప్రభుత్వ నర్సులు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంక్రాంతి విశిష్టతకు సంబంధించిన పలు స్కిట్లను స్థానిక నర్సులు స్టేజ్‌పై ప్రదర్శించారు. అదేవిధంగా సంస్కృతి సాంప్రదాయాలకను గుణంగా నిర్వహించబోయే సంక్రాంతి విశిష్టకు సంబంధించిన అంశాలను ఆటపాటలతో నర్సులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ నిరంతరం ఉద్యోగరీత్యా అనేక ఒత్తిడిలో ఉన్నప్పటికీ ఇలాంటి కార్యక్రమాల ద్వారా మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్ళడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు మహిళలకు బహుమతులను అందజేశారు. స్థానిక కేజీహెచ్ సూపరిండెంట్ వాణి, ప్రిన్సిపాల్ సంధ్య, డిప్యూటీ సూపరిండెంట్ డా.వాసవిలత, అడ్మినిస్ట్రేటివ్ రమణ, నర్సింగ్ పద్మావతి, కుమారి, అమ్మనమ్మ, స్థానిక అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగాభవాని, కార్యదర్శి వరలక్ష్మ, కోశాధికారి వంశీ, ఈసి పద్మజ, వినీలా, గౌరీ, శాంతి, ఇతర సంఘం పెద్దలు, వివిధ విభాగాల డాక్టర్లు, నర్సులు పాల్గొన్నారు.

## పర్యాటక సందర్శనీయ స్థలాల వీక్షణకు ..



7వ పేజీ తరువాయి

వీఎంఆర్డీఏ సమా వేశ మం దిరంలో ప్రముఖ వాణిజ్య బ్యాంకు అధికారులుతో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ పట్నం మెట్రో పాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథరిటీ (వీఎంఆర్డీఏ) పరిధిలోని ప్రముఖ పర్యాటక, ముఖ్యమైన సందర్శనీయ స్థలలైన కైలాసగిరి, వీఎంఆర్డీఏ పార్క్, సెంట్రల్ పార్క్, సబ్మెరైన్ మ్యూజియం, టీయు 142 యుద్ధ విమాన మ్యూజియం, హెలికాప్టర్, సీ హర్రియేర్ మ్యూజియం తదితర ప్రదేశాల్లో పర్యాటకుల సౌలభ్యం కోసం సమగ్ర టికెటింగ్ (ఇంటిగ్రేటెడ్ టికెటింగ్ సిస్టం) విధానం అమలు చేయాలని నిర్ణయించిన్నట్లు పేర్కొన్నారు. ఈ విధానంను ప్రవేశపెట్టడం ద్వారా ఒకే టికెట్‌తో బహుళ సందర్శనీయ స్థలాలను సందర్శించే అవకాశం వారికి కల్పించవచ్చునన్నారు. తద్వారా వారికి సమయం, ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని, క్యూ లైన్లలో వేచివుండనవసరం లేకుండా టికెట్ కొనుగోలు సులభతరం అవుతుందనే ఉద్దేశంతో విశాఖపట్నం ఇంటిగ్రేటెడ్ స్మార్ట్ టికెటింగ్ అప్లికేషన్(వీ ఐఎస్‌టీఏ) పేరుతో అప్లికేషను అందుబాటులోకి తీసుకురాదలిచామన్నారు. అదేవిధంగా విశాఖపట్నం ఇంటిగ్రేటెడ్ బయ్యర్ సెల్లర్ ఎకో(వీఐబీఈ)సిస్టమ్ పేరుతో వీఎంఆర్డీఏ అప్రూవ్డ్ లేఅవుట్ పూర్తి వివరాలతో కూడిన అప్లికేషన్ కూడా అందుబాటులోకి తీసుకువస్తామని దీని ద్వారా కొనుగోలు దారుడు పూర్తి పారదర్శకంతో స్థలాల క్రయ, విక్రయాలను జరుపుకోవచ్చునని తెలిపారు. వీటికి మీ యొక్క విలువైన సాంకేతిక సహకారం అందించడం ద్వారా మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని కాబట్టి మీసలహాలు సూచనలను సాధ్యమైనంత త్వరగా తెలియపర్చాలని అన్నారు. కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన గణాంకాధికారి హరిప్రసాద్, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్ తదితరులు పాల్గొన్నారు

**Paper Publication**
[Substituted Service]
**FORM NO.14**
{See Regulation 33(2)}

**OFFICE OF THE RECOVERY OFFICER-I**
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/879/2019 02.07.2025

INDIAN OVERSEAS BANK
Versus
M/S GANESH INDUSTRIAL GASES & ANOTHER

To,
(CD-1) M/s GANESH INDUSTRIAL GASES, Rep. By Prop. Dhanabhala Thatabai, Dr No 7-5-48, Thokada, Autonagar, Gajuwaka, Visakhapatnam, Andhrapradesh.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM in OA/424/2015 an amount of **Rs.1376673.85 (Rupees Thirteen Lakhs Seventy Six Thousands Six Hundred Seventy Three And Paise Eighty Five Only)** along with pendentellite and future interest@11.75% p.a compounded with monthly rests from the date of application i.e. 22.06.2015 till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
5. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:

**16(1)** Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
**16 (2)** Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 02nd July 2025)

(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

## సిఎంఎ ఫౌండేషన్ ఫలితాలలో అగస్త్య కామర్స్ కాలేజ్ విజయభేరి




విశాఖపట్నం, ప్రభాతవార్త

ఈరోజు విడుదలైన సీఎంఏ ఫౌండేషన్ ఫలితాలలో విశాఖ ద్వారకానగర్ లో గల అగస్త్య విద్యార్థులు విజయ దంకా మోగించారు. పరీక్షకు హాజరైన 42 మంది విద్యార్థులకు గాను 38 మంది విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. వారిలో కె కిరణ్మయి 284 మార్కులు, ఎస్ అమృత 280 మార్కులు, పి పూజిత 266 మార్కులు, ఎస్ భవిత 264 మార్కులతో పాటు మొత్తం 38 మంది అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించారని కాలేజీ డైరెక్టర్ జి శ్రీనివాస్ గారు తెలిపారు. ఈ విజయానికి ఎంతగానో కృషి చేసిన ఉపాధ్యాయుల బృందానికి, పిల్లలకి వారి తల్లిదండ్రులకి కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత విలువలతో విద్యాబోధన జరగాలి అన్న ఆశయంతో మొదలుపెట్టిన అగస్త్య కాలేజీ ఇంత ఘన విజయాన్ని సాధించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## సింహగిరిపై వైభవంగా సింహాద్రినాధుని' స్వర్ణ పుష్పార్చన'

గోపాలపట్నం, ప్రభాతవార్త



దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా, కోట్లాది మంది భక్తుల ఇష్టదైవంగా విరాజిల్లుతున్న సింహాచల శ్రీ వరాహ లక్ష్మనరసింహ స్వామి వారి "స్వర్ణ పుష్పార్చన" సేవ అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేకువజామునే అర్చకస్వాములు అప్పన్న స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, సాంప్రదాయబద్ధంగా ప్రాతఃకాల పూజలు,ఆరాధనలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కళ్యాణ మండపంలోని ప్రత్యేక వేదికపై అధిష్టింపజేశారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ 108 బంగారు స్వర్ణ పుష్పార్చన విశిష్ట పుష్పాలతో స్వామివారికి అర్చన గావించారు. ఒక్కో సువర్ణ పుష్పాన్ని స్వామివారి చరణాల చెంత ఉంచుతూ అష్టోత్తర శతనామావళిని పఠిస్తుంటే, కళ్యాణ మండపమంతా ఆధ్యాత్మిక చైతన్యంతో పులకించిపోయింది. ఈ అపురూప వేడుకను కళ్లారా వీక్షించేందుకు భక్తులు తరలివచ్చారు. ఆర్జిత సేవలో పాల్గొన్న భక్తులు స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని పునీతులయ్యారు. వేద పండితుల ఆశీర్వచనాలు, మంగళాశాసనాలతో భక్తులకు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## విశాఖ జిల్లా కోర్టులో బాంబు కలకలం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ జిల్లా కోర్టులో బాంబు కలకలం భయ భ్రాంతులను చేసింది. గుర్తుతెలియని అగంతకులు గురువారం మధ్యాహ్నం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మెయిల్‌కు ఒక సమాచారం పంపించారు. జిల్లా కోర్టులో బాంబు పెట్టినట్లు అలజడి సృష్టించారు. వెంటనే స్పందించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు విశాఖ పోలీస్ కమిషనర్కు లేఖ రాశారు. క్షణాల్లో బాంబు స్క్వాడ్ కోర్టు మొత్తం తనిఖీలు నిర్వహించారు. ఎక్కడా ఏ విధమైన బాంబు ఆడవాళ్ల లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దీనిపై స్పందించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి వాస్తవాలను నీకు తేల్చాలని మెయిల్ కు సంబంధించిన సమాచారాన్ని దర్యాప్తు చేయాలని జిల్లా జడ్జ్ ఒక లేఖ రాశారు. దీనిపై పోలీసు కమిషనర్ స్పందిస్తూ పూర్తి సమాచారం సేకరించి తదుపరి ప్రారంభిస్తామని చెప్పారు. ప్రస్తుతం జిల్లా కోర్టు యంత్రాంగం పూర్తి వివరాలను పోలీస్ కమిషనర్‌కు ఇవ్వడంతో దర్యాప్తు మొదలైంది. త్వరలోనే పూర్తి సమాచారాన్ని అందిస్తామని కమిషనర్ వెల్లడించారు.

## చాకచక్యంగా మిస్సింగ్ కేసులను ఛేదించిన టూటౌన్ పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఒక్కసారిగా మూడు మిస్సింగ్ కేసులను ఛేదించి టూటౌన్ పోలీసులు శభాష్ అనిపించు కున్నారు. అదృశ్యమైన ముగ్గురు యువతుల కేసులను గంటల వ్యవధిలోనే ఛేదించడంతో టూటౌన్ పోలీసులను సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ప్రత్యేకంగా అభినందించారు. వివరాల్లోకి వెళ్తే బానోజీ నగర్ ప్రాంతానికి చెందిన బాలిక జనవరి రెండో తేదీన తల్లిదండ్రులకు చెప్పా పెట్టకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయింది. కొబ్బరితోటకు చెందిన లండా స్వప్న, కల్లుపాకలకు చెందిన బొందల భవాని సాయి కూడా అదృశ్యమైనట్టు ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోచేసి, గాలింపు చర్యలు చేపట్టి మొబైల్ సిగ్నల్స్ ట్రేసింగ్ ద్వారా ఎస్ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, కానిస్టేబుల్ నారాయణ కలిసి మూడు మిస్సింగ్ కేసులను చాకచక్యంగా ఛేదించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని సీఐ ఎర్రం నాయుడు గురువారం మీడియాకు తెలిపారు. మూడు కేసులలో మైనర్ మహిళను రాజంలో ఉన్నట్టు గుర్తించామని, లండా స్వప్నను అనకాపల్లి, బొందల భవాని సాయిను గాజువాక ప్రాంతంలో ఉన్నట్టు గుర్తించామని సీఐ తెలిపారు. వీరు ముగ్గురు ఇంట్లో తగాదాలు, తల్లిదండ్రుల మందలించడంతో ఇంటిని వీడి వెళ్లినట్టు దర్యాప్తులో తేలిందని సీఐ తెలిపారు. యువతలను తల్లిదండ్రులకు అప్పగించినట్టు ఆయన చెప్పారు.

## శంఖబ్రత సంకల్పం - సేవలో మరో మైలురాయి

### ఎమ్మార్వేట సీఐ దివాకర్ యాదవ్ సేవా తత్పరత - ఏఎన్ఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మరో సేవా కార్యక్రమం - అగ్ని ప్రమాదానికి గురైన బాధితునికి రూ.45 వేలు ఆర్థిక సాయం





(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి నిరంతరం చేపడుతున్న సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని ఏఎన్ఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మరో సేవా కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన బంగారు రమేష్ (21) గత తొమ్మిది నెలలుగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ యాదవ్ దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని ఆయన వెంటనే ఏఎన్ఆర్ హెల్పింగ్ హాండ్స్ దృష్టికి తీసుకువచ్చి బాధిత కుటుంబానికి సహాయం అందించాలని కోరారు. దీనికి స్పందించిన ఏఎన్ఆర్ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు అందరీ సహకారంతో రూ.40 వేలు, విప్లవ్ భారత్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ వినోద్ బాలు రూ.5 వేలు ఆర్థిక సహాయంతొ పాటు మొత్తం రూ.45 వేలు టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దివాకర్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.

## పరహితమే పరమ గురువుల మార్గం

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



లోకహితార్థమై దిగివచ్చే అవతార మూర్తుల పరమ గురువుల ప్రబోధాల ద్వారా మానవాళిని సంస్కరిస్తుంటారని, పరహితమే పరమగురువుల మార్గమని ట్రస్ ఐరోపా ఖండ కో-ఆర్డినేటర్ లుడ్జర్ ఫిలిప్స్ అన్నారు. తాటిచెట్లపాలెంలోగల మాస్టర్ ఇ.కె. సంస్కృతి సదన్‌లో గురువారం ట్రస్ట్ నిర్వ హించిన సభలో ఆయన గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగించారు.మాస్టర్ ఇ.కె,మాస్టర్ పార్వతీ కుమార్ విదేశాలలో చేసిన ప్రబోధాలకు,వారి రచనలకు వందలాదిమంది ప్రభావితులై ఆధ్యాత్మిక జీవనాన్ని సాగిస్తున్నారని ఆయన చెప్పారు. స్విట్జర్లాండ్ వనిత డోనా మాట్లాడుతూ తాను భారత దేశంలో 20 పర్యాయాలకు పైగా పర్యటించానన్నారు. స్పెయిన్ దేశీయుడు మిఖేల్ మాట్లాడుతూ పార్వతీకుమార్ తన గృహంలో శ్రీ కృష్ణ విగ్రహాన్ని ప్రతిష్టించారన్నారు. సభకు అధ్యక్షత వహించిన జగద్గురుపీఠం డైరెక్టర్ ఆఫ్ సర్వీసెస్ చింతలపాటి సత్యదేవ్ మాస్టర్ ఇ.కె.సంస్కృతి సదన్‌లో జరుగుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ట్రస్ట్ భౌగోళిక అధ్యక్షుడు కె.గురుప్రసాద్ ప్రసంగంలో భౌగోళికంగా ట్రస్ట్ చేస్తున్న కృషిని తెలిపారు. సభలో ట్రస్ట్ కార్యదర్శి బి.ఆర్.కె.రాజు మాట్లాడుతూ ట్రస్ట్ నిర్వహిస్తున్న గురుపూజలో పాల్గొనడానికి 25 మంది విదేశీయులు రావడం జరిగిందని చెప్పారు. సంస్కృతి సదన్‌ను 23 మంది విదేశీయులు సందర్శించారు. వారు నేర్చుకున్న వేద మంత్రాలను పఠించారు. సంస్కృతి సదన్‌లో వృత్తి విద్యలలో శిక్ష ణ పొందిన 30 మందికి కుట్టు మిషన్లను, ధృవ పత్రాలను, చిన్నారులకు రగ్గులను విదేశీయుల చేతులమీదుగా ట్రస్టు అందజేసింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ బి.ఉషారాణి, ప్రాంతీయ గణపతులు కె.శ్రీనివాస్, యమ్.యస్. ఆర్.స్వామి, భానూ సురేంద్ర, దాట్ల రాధ సహకరించారు. డా.సి.హెచ్ యస్. గోపాలకృష్ణ, సర్వాణి వర్మ, జనకులం ఫౌండేషన్ ధర్మకర్త సి.హెచ్.శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

## స్పోకెన్ ఇంగ్లీష్‌లో ఉచిత శిక్షణ



ఆనందపురం, జనవరి 8, ప్రభాతవార్త:

లీడర్ సొసైటీ ఆధ్వర్యంలో, మాస్టర్ ట్రైనర్ గంటానా మోహన్ రావుచే ఆనందపురం వేముల వలసలో ఏర్పాటు చేసిన స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ కార్యక్రమం పోస్టర్‌ను ఆనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ వాసు నాయుడు గురువారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నో ఉపాధి అవకాశాలకు స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ అవసరమని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో లీడర్ సొసైటీ అధ్యక్షుడు జంగం జోషి, కోఆర్డినేటర్ కోన ప్రకాష్, ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం ఆనందపురం మండలం అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి పడాల వినోద్, ఆఫీస్ సిబ్బంది సరస్వతి తదితరులు పాల్గొన్నారు. ఉచిత శిక్షణ పొందడానికి ఆసక్తి గల వారు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## రెవిన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి : గంటా

ఆనందపురం, జనవరి 8, ప్రభాతవార్త



రెవిన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం ఎమ్మార్వో కార్యాలయంలో గురువారం ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. రెవిన్యూపై అత్యధిక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో త్వరితగతిన పరిష్కారం చూపించాలని చెప్పారు. రీ సర్వేలో దొర్లుతున్న తప్పుల విషయంలో సీఎం సీరియస్‌గా ఉన్నారని.. ఎలాంటి తప్పులు లేకుండా రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను అందించాలన్నారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి ఫిర్యాదులను పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించారు. ఎమ్మార్వో శ్రీనుబాబు, ఎంపీడీఓ జానకి, కూటమి నాయకులు తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి.నాయుడు, లొడగల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకి ఘన స్వాగతం



గాజువాక,జనవరి 08,ప్రభాతవార్త :

భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకి విశాఖపట్నం విమానాశ్రయంలో బిజెపి మాజీ ఎంపి జీవీఎల్ నరసింహారావు, జిల్లా అధ్యక్షులు పరశురాం రాజు, రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డా.కరణంరెడ్డి. నరసింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దానేష్, జిల్లా మీడియా పేనలిస్ట్ గూటూరు శంకరరావు నాయకులు దాడి రమేష్, పొలిమేర శ్రీనివాస రావు, దామోదర్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గాన బయలుదేరి విశాఖలోని ఆయన నివాసానికి చేరుకున్నారు.

## ప్రజల గళాన్ని ప్రభుత్వాల వరకు తీసుకెళ్లే ప్రధాన భూమిక జర్నలిస్టులదే

### వైఎస్సార్సీపి పార్టీ ఎల్లప్పుడూ జర్నలిస్టులకు అండగా ఉంటుంది -విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్సీపి భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు -చిన్న శ్రీనును మర్యాదపూర్వకంగా కలుసుకున్న స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు -అసోసియేషన్ రూపొందించిన డైరీ అందజేత

విశాఖపట్నం - ప్రభాతవార్త



సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైయస్సార్సీపి భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) అన్నారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విజయనగరంలో గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని అసోసియే షన్ రూపొందించిన డైరీని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలు, వారి సంక్షమం, అలాగే ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఎస్సీఆర్డబ్ల్యూఏ పాత్రపై చర్చించారు. ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ మీడియా ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభం అన్నారు. ప్రజల గళాన్ని ప్రభుత్వాల వరకు తీసుకెళ్లే ప్రధాన భూమిక జర్నలిస్టులదే అన్నారు. "వైయస్సార్సీపి జర్నలిస్టుల హక్కులు, సంక్షమం కోసం ఎల్లప్పుడూ పోరాడుతుందన్నారు. నిజాయితీగా, భయపడకుండా వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువచ్చే జర్నలిస్టులకు తన పూర్తి మద్దతు ఉంటుందనీ అన్నారు.మీడియా వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాను అన్నారు. అనంతరం ఎస్సీఆర్డబ్ల్యూఏ ప్రతినిధులు ఆయనను దుస్సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్,ఉపాధ్యక్షులు ఎం.పి.రాజు, ఎల్.గణపతిరావుతో పాటుగా వైయస్సార్సీపీ విశాఖ జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు వంకాయల మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.

## 10న మెగా ఉచిత వైద్య శిబిరం గోడపత్రిక ఆవిష్కరణ



విశాఖపట్నం - ప్రభాతవార్త

అఖిల భారత విద్యార్థి పరిషత్ విశాఖ శాఖ ఆధ్వర్యంలో, స్టూడెంట్స్ ఫర్ సేవ పిలుపుతో, ఈ నెల 10న కొమ్మాదిలో జరుగు మెగా ఉచిత వైద్య శిబిరం గోడపత్రిక ఆవిష్కరణను కేజీహెచ్ ప్రధాన వైద్య సంచాలకురాలు డా.ఐ.వాణి ఆవిష్కరించారు. కేజీహెచ్ ఆవరణలో వారు ప్రసంగిస్తూ వైద్య శిబిరాలను పేద ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతుల రూపకల్పన కోసము, పేద రోగులకు నాణ్యమైన వైద్యము అందించుటకు కృషి చేస్తున్నాయని అన్నారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణలో కేజీహెచ్ పరిపాలన అధికారి బివి రమణ, ఆర్ఎంవోలు డా.బి.బంగారయ్య, డా.ఏ.రాజేష్, డాక్టర్ కిరణ్ కుమార్, చీఫ్ డైటీషియన్ హెచ్ వి రమణ, ఏపీ రాష్ట్ర బిజెపి వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్, ఏబీవీపీ విశాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి సాయి కుమార్, జిల్లా కన్వీనర్ నితిన్, అనిల్ కుమార్ శాంత్రో వివేక్, ప్రసాద్, కిరణ్ కుమార్ వినోద్ కుమార్, మొదలగువారు పాల్గొన్నారు.

## మహిళల్లో పెరుగుతున్న క్యాన్సర్లు

### సర్వికల్ ఆరోగ్యంపై అవగాహన అవసరం : డా.వి.శ్రీ దివ్య చౌదరి

విశాఖపట్నం - ప్రభాతవార్త



మారుతున్న జీవనశైలిలో భాగంగా విశాఖ మహిళా లోకం కూడా అందుకు అనుగుణంగా మారుతోంది. దీంతో పాటే వారి ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతూనే ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా అధ్యయనాలు పరిశీలిస్తుంటే ఎక్కువ మంది మహిళల మరణాల్లో క్యాన్సర్ సర్వ సాధారణంగా కనిపిస్తోంది. పాశ్చాత్య జీవనశైలి, వాతావరణంలో వస్తున్న మార్పులు, రసాయనాల వినియోగం ఇందుకు కారణమవుతున్నాయి. మహిళకు క్యాన్సర్ అనగానే కేవలం రొమ్ము క్యాన్సర్ లేదా ఇతర క్యాన్సర్ల వస్తాయనే అపోహాలు చాలా మందిలో ఉన్నాయి. ప్రతి మహిళ జీవితంలో ఆరోగ్యం అత్యంత ముఖ్యమైనది. అయితే మహిళల్లో ఎక్కువగా నిర్లక్ష్యం చేయబడే సమస్యలలో సర్వికల్ ఆరోగ్యం (గర్భాశయ ముఖద్వార ఆరోగ్యం) ఒకటి. ప్రతి సంవత్సరం జనవరి నెలను సర్వికల్ హెల్త్ అవగాహన మాసంగా పాటిస్తున్నారు. దీనివల్ల మహిళల్లో సర్వికల్ క్యాన్సర్‌పై అవగాహన పెంచి, సకాలంలో పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించడం లక్ష్యం. మొత్తం దేశంలో సర్వికల్ క్యాన్సర్ కేసుల సంఖ్య ఎక్కువగా 50ఉ59 సంవత్సరాల వయసు మహిళలలో కనిపిస్తుంది. కొన్ని అధ్యయనాలు చూపిస్తాయంటే, 40ఉ50 సంవత్సరాల వయస్సులో కూడా కేసులు ఎక్కువగా వస్తున్నాయి. 30 ఏళ్లకు పైగా మహిళలు హెచ్‌పి వి వైరస్ కారణంగా ప్రమాదం ఎదుర్కొంటారు. ఎక్కువగా కేసులు 40-59 మధ్య వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. 30 సంవత్సరాలకు పైబడిన మహిళలు పరీక్షలు చెయ్యించుకోవాలి.

## కొత్తనక్కవానిపాలెం ప్రాథమిక పాఠశాలకు ఫర్నిచర్ ఎలక్ట్రికల్ వస్తువులు అందజేత

గాజువాక, జనవరి 8,ప్రభాతవార్త



జీవీఎంసీ 59వ వార్డు కొత్తనక్కవానిపాలెం పరిధిలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో ఐడిబిఐ బ్యాంకు సిఎస్ఆర్ నిధులతో విద్యార్థుల కోసం ఫర్నిచర్, ఎలక్ట్రికల్ వస్తువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిథిగా హాజరై సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు కార్పొరేట్ సంస్థల సిఎస్ఆర్ సహకారం కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఐడిబిఐ బ్యాంకు జనరల్ మేనేజర్ దాస్, జనసేన నాయకులు పుర్రి సురేష్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సంస్కరణలు అద్భుతం : ఏపీ ప్రభుత్వ పని తీరు భేష్



విశాఖపట్నం జనవరి 8 ప్రభాతవార్త

ఏపీ ప్రభుత్వం విద్యారంగంలో చేపడుతున్న పలు సంస్కరణలు అద్భుతంగా ఉన్నాయని సీనియర్ జర్నలిస్టు నాయుడు కొనియాడారు. విశాఖ పర్యటనకు విచ్చేసిన ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను నాయుడు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేశ్‌కు నాయుడు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛమందజేసి అభినందించారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సంబంధిత కీలక అంశాలపై వీరిద్దరి మధ్య కాసేపు చర్చ జరిగింది. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని మంత్రి లోకేశ్ వివరించగా, ప్రజా సమస్యల్ని ప్రస్తావిస్తూ జర్నలిస్ట్ నాయుడు తన అభిప్రాయాల్ని వెల్లడించారు.

## సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రాజెక్టులపై జిల్లా కలెక్టర్ సమీక్ష

విశాఖపట్టణం, జనవరి 8, ప్రభాతవార్త



జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలు, ఇతర కార్యకలాపాల నిర్వహణ, ప్రగతి అంశాలపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సమీక్షి ంచారు. ఈ నెల 09వ తేదీన జిల్లా ఇన్చార్జి మంత్రి ఆధ్వర్యంలో జరగనున్న డీఆర్సీ నేపథ్యంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో గురువారం కలెక్టరేట్ మీటింగు హాలులో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గత డీఆర్సీలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన జీవోల అమలు, సాధించిన లక్ష్యాలపై లోతైన విశ్లేషణ చేశారు. వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, రెవెన్యూ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అమలవుతున్న పథకాల తాజా స్థితిగతులను తెలుసుకున్నారు. సంక్షేమ శాఖల పరిధిలో జరుగుతున్న కార్యకాలపాలు, లక్ష్య సాధన కోసం అనుసరిస్తున్న ప్రణాళికల గురించి, ఫలితాల గురించి సూక్ష్మ ంగా సమీక్షి ంచిన ఆయన ప్రాధాన్యాంశాలను గుర్తించి తీసుకోవాల్సి న చర్యలపై దిశానిర్దేశం చేశారు. పక్కా నివేదికలను రూపొందించాలని, ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అధికారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## అనకాపల్లి జోన్ అభివృద్ధికి ప్రాధాన్యతగా కార్యాచరణ

### అనకాపల్లి జోన్ సమీక్ష సమావేశంలో వెల్లడించిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

అనకాపల్లి జోన్ అభివృద్ధికి ప్రాధాన్యత దిశగా కార్యాచరణ చేపట్టడం జరుగునని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ అనకాపల్లి గుండాల జంక్షన్ వద్ద ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో అనకాపల్లి జోన్ అభివృద్ధి పనులు, సమస్యలపై అనకాపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, అనకాపల్లి జోన్ కార్పొరేటర్లు కొణతాల నీలిమ, మండపాటి సునీత, జాజుల ప్రసన్నలక్ష్మి, మాదంశెట్టి చిన్నతల్లి, జీవీఎంసీ ఉన్నత, విభాగాధికారులు, అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తిలతో పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సచివాలయం కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా అనకాపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ జీవీఎంసీలో పది జోనులుగా పునర్వ్యవ స్థీకరించి వాటి అభివృద్ధి కొరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టడంతో పాటు ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లతో జోనల్ వారీగా సమీక్షలు నిర్వహించడం అభినందనీయమని, తక్కువ కాలంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అవలంబిస్తున్న జివిఎంసి కమిషనర్‌కు అభినందనలు తెలిపారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి నుండి విశాఖపట్నం చేరుకోవడానికి రెండు గంటలు సమయం పడుతుందని వాహనాలు రాకపోకలు, ప్రజలకు ఇబ్బందులు ప్రమాదాల గురవుతున్నందున రోడ్డు విస్తరణను చేపట్టాలన్నారు. పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థను, తాగునీటి సరఫరాను మెరుగుపరచాలని, ఎస్టిపిని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాలని, అంతర్గత కాలువలను ప్రధాన కాలువులకు అనుసంధానం చేయాలని, కాలువలలో పూడుకతీతలకు అవసరమగు మిషనరీని ఏర్పాటు చేయాలన్నారు. అదనపు కమీషనర్ పీఎం సత్యవేణి, అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తి, ప్రధాన వైద్యాధికారి డా.ఈఎన్ వి నరేష్ కుమార్,డి.సి.ఆర్. ఎస్.శ్రీనివాసరావు, పట్టణ ప్రణాళిక అధికారి మీనా కుమారి, పర్యవేక్షణ ఇంజనీర్లు ఇంజనీ ప్రధాన వైద్యాధికారి డా.ఈ.ఎన్.వి.నరేష్ కుమార్, ఇంచార్జ్ డి.డి.హెచ్. వాసుకి, పి.డి. యుసిడి సరోజిని, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, ఏడుకొండలు, గోవిందరావు ,కే శ్రీనివాసరావు ,పల్లంరాజు, ఎపిడి సంతోష్ ,సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్, సహాయక వైద్యాధికారిని లక్ష్మి తులసి, కార్యనిర్వాహక ఇంజనీర్ శేఖర్ ,టిడ్కో హౌసింగ్ కార్యనిర్వాహక ఇంజనీర్, ఇతర జివిఎంసి అధికారులు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## నేడు కలక్టరేట్లో డీఆర్సీ సమావేశం

విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త

జిల్లా ఇన్ఛార్జి మంత్రి ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం (డీఆర్సీ) శుక్రవారం కలక్టరేట్లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. పక్కా నివేదికలతో హాజరు కావాలని అధికారులను ఆదేశించారు. అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, గతంలో చర్చించిన సమస్యలకు తీసుకున్న పరిష్కార చర్యలను తెలుపుతూ నివేదికలు తీసుకురావాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు అడిగే ప్రశ్నకు సూటిగా సమాధానం ఇచ్చేలా సన్నద్ధమై ఉండాలన్నారు. వైద్యారోగ్యశాఖ, ప్రాథమిక రంగాలు, రెవెన్యూ, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ పరిధిలో చేపట్టిన ప్రాజెక్టులు, చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను స్పష్టంగా పొందుపర్చాలని సూచించారు.

## 3 కోట్ల మందిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే గేమ్ లక్ష్యం

### ఐదేళ్లలో 200 జిల్లాల్లో కార్యకలాపాల విస్తరణకు ప్రణాళికలు -విశాఖలో ఆరు ప్రాజెక్టులకు శ్రీకారం

విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త



దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలే కీలకమని, వచ్చే ఐదేళ్లలో 3 కోట్ల మందిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే గ్లోబల్ అలయన్స్ ఫర్ మాస్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (గేమ్) పనిచేస్తోందని గేమ్ వైజాగ్ డిస్ట్రిక్ట్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ మిషన్(డీఈఎం) ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.సుభాష్‌కిరణ్ తెలిపారు. గురువారం పార్క్ హోటల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఉన్న వనరులను వినియోగించుకుంటూ పారిశ్రామికవేత్తలుగా అక్కడి యువతను ప్రోత్సహించాలన్న ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అన్ని రంగాల పారిశ్రామికవేత్తలను ఒక తాటిపైకి తీసుకొచ్చి వారి ద్వారా ఔత్సాహికులకు పారిశ్రామిక, వ్యాపార మెళకువలు, మార్కెటింగ్, టెక్నాలజీ ఇలా అన్నింట్లోను ఉచితంగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే నాగాలాండ్, నాగ్‌పూర్‌లో ఈ ప్రోగ్రాంను ప్రారంభించగా.. మరో ఐదేళ్లలో 200 జిల్లాల్లో కార్యకలాపాలు విస్తరించాలన్న ఆలోచనలో ఉన్నట్లు వివరించారు. గతేడాది సెప్టెంబర్‌లో విశాఖ కేంద్రంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్(ఆర్‌టీఐహెచ్)లో ప్రారంభమైన గేమ్ ద్వారా అనతి కాలంలోనే అద్భుత ఫలితాలు వస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.

### విశాఖలో ఆరు ప్రాజెక్టులకు శ్రీకారం..

విశాఖలో గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో యువత, మహిళలు, రైతులను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్న సంకల్పంతో ఆరు వినూత్న ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. పాడేరు, అర కు ప్రాంతాల్లో కమ్యూనిటీ టూరిజంను అభివృద్ధి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఒక గ్రామం మొత్తాన్ని టూరిజం విలేజ్‌లా మార్చాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఈ గ్రామంలోనే హోం స్టేలు, కమ్యూనిటీ కిచెన్, ప్రతి ఇంట్లో వ్యక్తిని పర్యాటక ప్రాంతాలను చూపించే గైడ్‌లుగా.. ఇలా ఒక గ్రామంలో ఐదు రకాల వ్యాపారాలు చేసుకునేలా స్థానికులకు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టును ఐదు గ్రామాల్లో చేపట్టాలని ఆలోచన చేస్తుండగా.. ఇప్పటికే కిల్లోగూడ గ్రామంలో ప్రారంభించామన్నారు. పాడేరు, వంజంగి, ఇతర గ్రామాలను పరిశీలిస్తున్నామన్నారు. గేమ్ సహ వ్యవస్థాపకుడు రవి వెంకటేషన్, గేమ్ అధ్యక్షుడు కేతుల్ ఆచార్య, ఆర్టీఐహెచ్ సీఈఓ రవి ఈశ్వరాపు పాల్గొన్నారు.

## విశాఖ వేదిక గా ఫిబ్రవరి 23న '9వ మిస్టర్ ఆంధ్ర' బాడీ బిల్డింగ్ పోటీలు



విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని యువతలో శారీరక దృఢత్వం, జక్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు ఏటా నిర్వహించే మిస్టర్ ఆంధ్రా పోటీలు ఈసారి 9వ వసంతంలోకి అడుగు పెట్టాయి. వచ్చే నెల 23న విశాఖలోని గురజాడ కళాక్షేత్రంలో జరగబోయే ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 26 జిల్లాల నుంచి 400మంది బాడీ బిల్డర్లు పాల్గొంటారని అని ఏపీ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాడపల్లి శ్రీనివాస్ రాజు తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన వాడపల్లి శ్రీనివాస్ రావు, అధ్యక్షులు ఈశ్వర రావులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గురజాడ కళాక్షేత్రంలో సాయంత్రం 5 గంటల నుండి ఈ పోటీలు ప్రారంభమవుతాయని వారు వెల్లడించారు. ప్రతి విభాగంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతులు అందజేస్తారు. ఈ కార్యక్రమ నిర్వహణలో అసోసియేషన్ ప్రతినిధులు ఎస్. రాజారావు, బి. కోటిరెడ్డి, ఎస్. బాబి తదితరులు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శివ వైజాగ్ బౌన్సర్ ఫౌండర్ శివ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు బాడీ బిల్డింగ్ రంగానికి గుర్తింపు తీసుకువచ్చేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, ఏపీ వ్యాప్తంగా ఉన్న బాడీ బిల్డర్స్ పాల్గొనాలని క్రీడాభిమానులు అందరూ తరలివచ్చి ఈ పోటీలను విజయవంతం చేయాలని వారు కోరారు.

ong-6_ong-6.qxd 1/9/2026 12:05 AM Page 1






## అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**

**పాడేరు,జనవరి 8, ప్రభాతవార్త:**






అల్లూరి సీతారామరాజు జిల్లా, కొత్తగా ఏర్పాటు అయిన పోలవరం జిల్లాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంగా ఉన్న స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మైదానం , నూతనంగా ఏర్పాటైన పోలవరం జిల్లా కేంద్రంగా ఉన్న రంపచోడవరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని చెప్పారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు గిరిజన ప్రాంత సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఉండాలన్నారు. కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు జరగకుండా అధికారులు విధిగా ప్రోటోకాల్ పాటించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శకటాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. అదేవిధంగా ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేస్తున్న స్టాల్స్ లో ఈ ప్రాంతంలో లభ్యం అవుతున్న ఆహార పంటల ఉత్పత్తుల తయారీ విధానాలు ప్రతిబింబించే విధంగా ఉండాలన్నారు. వేడుకలలో ఏర్పాటుచేసిన శకటాలు, స్టాల్స్ ప్రజలు ఆలోజింప చేసే విధంగా డ్రోన్ ద్వారా అత్యవసర సమయాల్లో ఉపయోగపడే మందులు సరఫరా, డోలి మోతల నుండి విముక్తికి రహదారుల నిర్మాణం మొదలగు విషయాలను పొందుపరచాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వారసులను, జిల్లాలో ఉన్న ప్రతి శాఖ నుండి ఉత్తమ ప్రతిభ కనబరచిన గిరిజన ప్రాంత సంస్థలను , పౌరులను ప్రత్యేక ఆహ్వానితులుగా గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించి గౌరవించాలన్నారు. వేడుకలకు హాజరైన అతిథులు, ప్రజలు, విద్యార్థులకు, అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, స్నాక్స్ కల్పించాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముందు , తరువాత మైదానాన్ని పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. అంతరాయం లేని విద్యుత్తు సరఫరా చేయాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ ఆర్డిఓ ఎమ్ వి ఎస్ లోకేశ్వరరావు, పాడేరు డిఎస్పి కావూరి అభిషేక్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 1/70చట్టానికి రక్షణ ఏది

**- ఆదివాసీ గిరిజన సంఘం. సూటి ప్రశ్న.**

**డుంబ్రిగూడ: జనవరి: 08: ప్రభాతవార్త**



1/70 చట్టానికి రక్షణ ఏదని గిరిజన సంఘం మండల అధ్యక్షులు పాంగి. డొంబు, కార్యదర్శి పాంగి. సత్యనారాయణ ప్రశ్నించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం, అరకు సంతబయలు సచివాలయంకు ఆమడ దూరంలో నేషనల్ హైవే రోడ్డుకు ఇరువైపులా గిరిజనేతరులు బినామీ పేర్లతో అక్రమ కట్టడాలు నిర్మాణం జోరుగా సాగుతుందని ,అసలు రెవెన్యూ అధికారులు,గ్రామ పంచాయతీ అధికారులు అరకు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నరా, లేక నిద్ర మత్తులో ఉండి కాసులకు కక్కుర్తి పడి దగ్గర ఉండి అక్రమ నిర్మాణానికి సహకారం అందిస్తున్నారా అనేది సందేహం ఉందనివారు చెప్పారు. పంచాయతీ కార్యాలయానికి దగ్గర్లోనే కురిడి గ్రామానికి చెందిన వెల్డర్ నందీశ్వరరావు 1/70చట్టాన్ని తూట్లు పొడుస్తూ ఇప్పటివరకు రెండవ అంతస్తు భవనం నిర్మాణం చేసుకున్నారని చెప్పారు. మరలా నేషనల్ హైవే పక్కన శాశ్వతంగా నిర్మాణం చేస్తున్న అధికారులు చర్యలు తీసుకో పోవడానికి గల కారణాలు ఏమిటని వారు ప్రశ్నించారు.గిరిజనుడు చిన్న దుకాణం పెట్టుకుంటే చాలు ఆగమేఘాల మీద వెంటనే తొలగించడం జరుగుతుంనీ గిరిజన చట్టాలు కాపాడావలసిన అధికారులే మోనం వహిస్తే, చట్టాలు రక్షణకు ఎవరు బాద్యులు అని ప్రశ్నించారు. గిరిజన చట్టాలు రక్షణకు అల్లూరి జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మార్వో కార్యాలయాని ముట్టడిస్తామనీ చెప్పారు.

## రింతాడ బాలికల పాఠశాల విద్యార్థులకు హెచ్.బి స్క్రీనింగ్ పరీక్షలు

**గూడెం కొత్తవీధి జనవరి 8(ప్రభాతవార్త)**



మండలం లోనీ జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు, జీకే వీధి పీహెచ్సీ వైద్యాధికారి ఋషశ్రీ ఆధ్వర్యంలో రింతాడ 1 సబ్ సెంటర్ పరిధి జి.టి.డబ్ల్యూ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు హెచ్.బి స్క్రీనింగ్ పరీక్షలు చేయడం జరిగింది. మొత్తం 364 మందికి హెచ్.బి స్క్రీనింగ్ పరీక్షలు చేయగా, రక్త హీనత కలిగిన వారికి ఇరాన్ మాత్రలు వాడాలనీ సూచించారు,అలాగే పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల రక్త హీనత రాకుండా ఉంటుందని వివరించారు. ప్రతి గురువారం ఐరన్ మాత్రలు విద్యార్థులకు, ఆశా వర్కర్ల దగ్గర నుండి వేయించాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, ఆరోగ్యంగా ఉండటానికి శారీరక వ్యాయామం చేయాలంటూ విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్పి ఎస్.తనూజ, హెల్త్ అసిస్టెంట్ ఎం.సత్యనారాయణ, సచివాలయం ఏ.ఎన్.ఎం ఎస్.పద్మ, జి.టి.డబ్ల్యూ గర్ల్స్ ప్రధాన ఉపాధ్యాయూరాలు సుమిత్ర, వార్డెన్ గంగా భవాని, హాస్టల్ సిబ్బంది , ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది.

## 11న భగవాన్ శ్రీసత్యసాయి త్రాగునీటి పథకం ప్రారంభం

**రాజవొమ్మంగి, జనవరి 08, ప్రభాతవార్త**

ఈనెల 11 తేదీన వంచంగి పంచాయతీ జి.కొత్తపల్లి గ్రామంలో భగవాన్ శ్రీ సత్యసాయి త్రాగు నీటి పథక (కొళాయిలు) పనులు ప్రారంభ కార్యక్రమమని సర్పంచ్ కొర్రాబు పద్మావతి తెలిపారు. అల్లూరి జిల్లాలో గల 22 మండలాల్లో సత్య సాయి సేవా సంస్థలు ద్వారా 500 గ్రామాల్లో త్రాగునీటి సమస్యను తీర్చడం జరిగిందని సేవాసంస్థలు వారు తెలిపారు. ఇంకా కొళాయిలు కావాల్సిన వారు జి. కొత్తపల్లి గ్రామంలో కార్యక్రమం జరిగే ప్రాంతా నికి వచ్చి అర్జీని ఇవ్వాలన్నారు.

## కమ్యూనిటీ భవనం ఏర్పాటుకు స్థలం కేటాయించాలంటూ ఎమ్మెల్యేకి వినతులు

**రాజవొమ్మంగి, జనవరి 08, ప్రభాతవార్త**



కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించాలంటూ మండలంలోని ఎలక్ట్రిషియన్స్ యూనియన్ కార్మికులు గురువారం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవిని కోరారు. వట్టిగడ్డ గ్రామంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద గురువారం కార్మికులు ఎమ్మెల్యేను కలసి తమ సమస్యలు వివరించారు. గత దశాబ్దకాలంగా మండలంలో తమ సంఘంలోని సుమారు వందమంది ఎలక్ట్రికల్ కార్మికులు రోజువారి పని చేసుకుని జీవనం సాగిస్తున్నారని వారి నెలవారి సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి సరైన భవనం లేక ఇబ్బంది పడుతున్నారని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రామరాజు తెలిపారు.ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడారు.స్థలం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.

# పోలవరం నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు: సిపిఐ

**ఎటపాక: జనవరి 8, ప్రభాతవార్త**







మండల పరిధిలోని గన్నవరం గ్రామం లో కందుకూరి స్వర్ణ,వాసం రాము అధ్యక్షతన సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ గ్రామం లో సమావేశం లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యనాయకులు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత పోలవరం ముంపు పేరుతో విలీన మండల ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తూ,ముంపు ప్రాంత ప్రజల ను గాలికి వదిలేసింది అని ఆవేదన వ్యక్తం చేశారు.ముంపు ప్రాంత ప్రజలు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి సర్వం కోల్పోయి భూములను ప్రాంతాలను త్యాగం చేస్తే అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వాసితుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అని ఆరోపించారు. పోలవరం నిర్వాసి తులకు న్యాయం జరిగే వరకు సిపిఐ పార్టీ వారికి అండగా నిలుస్తుందన్నారు.సీపీఐ పార్టీ ఆధ్వర్యం లో పోలవరం నిర్వాసితుల కోసం ఉద్యమాలు చేస్తామని అన్నారు.గత ప్రభుత్వాలు నిర్వాసితు లకు పునరావాసం ,ప్యాకేజీ ఇచ్చిన తరువాత మాత్రమే పోలవరం పనులు చేపడతామని మాయ మాటలు చెప్పి ఇప్పుడు నిర్వాసితుల త్యాగాలకు విలువ లేకుండా ముంపు ప్రాంత ప్రజలను మోసం చేశాయి అని దుయ్యబట్టారు.ఇప్పటికైన ప్రభుత్వాలు నిర్వాసిత ప్రాంత ప్రజలకు న్యాయం చేయకపోతే నిరంతర ఉద్యమాలు తప్పవు అని హెచ్చరించారు.భారత గడ్డ పై కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వంద ఏండ్లు పూర్తి అయిందని కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి అడ్డు కాదు అని పోలవరం నిర్వాసితులకు న్యాయం చేసిన తరువాత ప్రాజెక్ట్ పనులు చెప్పటండి అని అప్పట్లో నే కమ్యూనిస్టు పార్టీ చెప్పింది అని గుర్తు చేశారు. నిర్వాసితులు అందరూ కలిసి ఉద్యమ చేస్తే తప్ప న్యాయం జరగదు అని నిర్వాసితులకు అండగా నిలుస్తాము అని అన్నారు. అలాగే ఖమ్మం జిల్లాలో పద్దేమిదవ తేదీన జరగబోయే ముగింపు సభకు నాయకులు కార్యకర్తలు పోలవరం నిర్వాసిత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఎర్ర జెండా సత్తా చాటాలని పిలిచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ,కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు, జాతీయ నాయకులు రామకృష్ణ, భాగం హేమంత్ రావు,జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, ఏపీ గిరిజన సంఘా నాయ కులు కారం దారయ్య,ఏలూరి జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అల్లూరి జిల్లా కార్యదర్శి బొటిక సత్యనారాయణ,రాష్ట్ర కమిటీ సభ్యులు మున్నీరు,గుజ్జ మోహన్,మైసాక్షి వెంకట సాయి,రామ కృష్ణ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార కమిషన్ సభ్యులుకు మాజీ ఎమ్మెల్యే పాల్గుణ సన్మానం

**డుంబ్రిగుడ: జనవరి 08:(ప్రభాతవార్త)**



మండలంలో పర్యటించిన రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కృష్ణకిరణ్కు మాజీ ఎమ్మెల్యే ఫాల్గుణ సాదర ఆహ్వానాన్ని పలికారు. పెట్రోల్ బంకు ఆవరణలో మార్యద పూర్వకంగా కలిసిన ఆయన పుష్పగుచ్చాన్ని అందించి శాలువతో సన్మానించారు. గిరిజన ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు రక్తహీనత నివారణతోపాటు మరణాల అడ్డుకట్టకు చర్యలు చేపట్టాలని ఆయన విన్నవించారు. ఈ కార్యక్రమంలోఉప ఎంపీపీ ఆనందరావు. ఎంపీటీసీ సభ్యుడు పాపారావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు శ్రీరాములు, మండల నాయకుడు సింహాచలం, దాసు, త్రినాథ్ పాల్గొన్నారు.

## ప్రోటోకాల్కి అభివృద్ధికి తేడా తెలియని నాయకులు

*- ప్రోటోకాల్ గురించి ప్రశ్నిస్తే అభివృద్ధి పేరుతో మాట మార్చడం హాస్యాస్పదం.*

*- అమ్మ గిడ్డి ఈశ్వరి ప్రోటోకాల్ కోసం మీ కూటమి నాయకులకు శిక్షణ ఇవ్వండి*

*- నాయకులకు అధికారులకు సమాచారం అందించిన పత్రం ఏది అంటూ వైకాపా నేతల కౌంటర్*

**గూడెం కొత్తవీధి,జనవరి 8 (ప్రభాతవార్త):**




జీ.కే వీధి కూటమి నాయకులు ప్రోటోకాల్ అంటే అర్థం తెలియకుండా అభివృద్ధి పై అడ్డుకోవడం అంటూ నిందలు మోపడం హాస్యాస్పదమని గూడెం కొత్త వీధి వైకాపా మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ అన్నారు. ప్రజలు రెండు సార్లు చీకొట్టిన పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డిలో అహం తగ్గలేదు,ఇటువంటి ఒంటెద్దు పోకడలతో ముందుకు వెళ్తే మీరు ఎన్నిసార్లు పోటీ చేసిన ప్రజలు మెచ్చరు.మేము ఎప్పుడు అభివృద్ధికి అడ్డు కాదు,స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయకుండా శంకుస్థాపన కార్యక్రమం ఎలా నిర్వహిస్తారు అన్నదే మా ప్ర? అభివృద్ధి కార్యక్రమాలు చేసేది ప్రజాధనం తోనా? లేక రోడ్లు,బ్రిడ్జిలు ఏమైనా నారా వారి రెడ్ బుక్ ఖాతా నుండి నిర్మిస్తున్నారా? లేక కూటమి నాయకుల జేబుల్లోంచి ఖర్చు పెడుతున్నారా? కూటమి నాయకులకు రాజ్యాంగం హక్కులు, చట్టాలు వర్తించవా? మనది ప్రజా స్వామ్య దేశం అనుకుంటున్నారా? లేకపోతే నియంత పాలన అనుకుంటున్నారా? ఈరోజు మాజీ ఎమ్మెల్యే గా గిడ్డి ఈశ్వరి ప్రజల్లో చలామణి అవుతున్నారు అంటే మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వలెనే అన్న విషయం మర్చిపోవద్దు అని, ప్రోటోకాల్ ఉల్లంఘన విషయం గురించి మేము ప్రశ్నిస్తే మా పార్టీ నాయకులు మీద,కూటమి పార్టీ నాయకులు అభివృద్ధి ని అడ్డుకోవడం అని అనడం చాలా హాస్యాస్పదంగా వుంది. అసలు కూటమి నాయకులకు ప్రోటోకాల్ గురించి ఏమైనా తెలుసా? అని ప్రశ్నిస్తు న్నాం. దేశాధ్యక్షులు అయినా పంచాయితీకి వచ్చేముందు స్థానిక సర్పంచ్ని ముందు సంప్రదించి రావాలి అన్న విషయం తెలియదా? రాష్ట్రంలో కేంద్రంలో ప్రజలు మీకు అధికారం ఇచ్చి ఉం డొచ్చు.కానీ అధికారం శాశ్వతం కాదు, ఈరోజు రాష్ట్రం లో అధికారం మీకు వుంది.కానీ, స్థానికంగా ఎంపీ,ఎమ్మెల్యే జడ్పిటిసి,ఎంపీటీసీ సర్పంచ్ ఇలా ప్రతీ పదవుల్లో మా పార్టీ కి చెందిన వారమే ఉన్నాం.రాబోయే ఖచ్చితంగా 2029 లో జగన్ మోహన్ రెడ్డి రెండవ సారి ముఖ్య మంత్రి అవుతారు. ఇప్పటికైనా నిజ నిజాలు తెలుసు కుని మాట్లాడితే బాగుంటుంది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు,మండల ఎస్టిసెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 30న ఎపిఎన్జీజీఓ అల్లూరి జిల్లా బ్రాంచ్ ఎన్నికలు

**పాడేరు,జనవరి 8, ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ మరియ గెజిటెడ్ అధికారుల సంఘం, అల్లూరి సీతారామరాజు జిల్లా బ్రాంచ్ ఎన్నికలు ఈనెల 30వ తేదీన జరగనున్నాయని ఎన్నికల అధికారి జివిఆర్ఎస్.కిషోర్ అధ్యక్షులు, ఏ పి ఎన్ జిజి ఓ స్ అసోసియేషన్ పార్వతీపురంమన్యం జిల్లా , మరియు, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ కె.రంగాచారి జిల్లా సెక్రటరీ ఏపిఎన్ జిజిఓస్ అసోసియేషన్ పార్వతీపురం మన్యం జిల్లా అబ్జర్వర్ గా ఎన్ భారతి ప్రసాద్, ఏ పి ఎన్ జి జి ఓ స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, అమరా వతి వ్యవహారిస్తారని ఎన్నికల అధికారి జివిఆర్ఎస్.కిషోర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో 2,200 మంది ఉద్యోగులు సభ్యులుగా ఉన్న ఈ జిల్లా బ్రాంచ్ లో 109 మంది ఓటర్లు, 17 పోస్టులకు అనగా జిల్లా అధ్యక్షులు , కార్యదర్శి , కోశాధికారి, అసోసియేట్ ప్రెసిడెంట్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ, వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ, మహిళా వైస్ ప్రెసిడెంట్, మహిళా జాయింట్ సెక్రెటరీతో కలిపి మొత్తం 17 పోస్టులకు గాను ఈనెల9 వ తేదీ ఉదయం 09:00 గంటల నుండి 12.00 గంటల వరకు నామినేషన్ స్వీకరిస్తామని అయన తెలిపారు. ఈ ఎన్నికల ప్రక్రియ అంతా పాడేరు ఎపిఎన్జీజిఓ హోం జరుగుతుందన్నారు. కావున అల్లూరిసీతారా మరాజు జిల్లా లో గల అన్ని తాలూకా లో ఎన్నిక కాబడిన ఆఫీస్ బారిర్స్, ఈసి, డిఈసి, మెంబర్లు అందరూ అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయలని ఎన్నికల అధికారి జివిఆర్ఎస్.కిషోర్ కోరారు.

## ఉపాధి హామీ పథకం రక్షణ కై పోరాడుదాం

**- సీఐటీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సిహెచ్ నర్సింగరావు**

**అరకులోయ, జనవరి 8, ప్రభాతవార్త :**



ఉపాధి హామీ పథకం రక్షణ కై ఐకమత్యంతో పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్ నర్సింగరావు పిలుపు నిచ్చారు. గురువారం అరకులోయ మండలం లోని పద్మాపురం పంచాయతీ దుమ్మగూడ గ్రామంలో గిరిజన నిరుపేదలకు ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కిల్లో సురేంద్ర తో కలిసి ఆయన చలి దుప్పట్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి హెచ్ నర్సింగరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో చలి తీవ్రంగా ఉండడంతో గిరిజనులకు చలి దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా గ్రామీణ ఉపాది హామీ పథకం వలన గిరిజన ప్రాంతంలో వెనకబడిన గిరిజనులకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తుందన్నారు. పథకం యూపీఏ గవర్నమెంట్ సమయంలో వామపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి ఉపాధి హామి పథకం చట్టం చేయడం జరిగిందని తెలిపారు. అయితే నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు మార్పులు చేర్పులు చేసి కుట్రలు చేస్తుందని చెప్పారు . భవిష్యత్తులో ఉపాధి పథకం ఉండదని, దీంతో వెనకబడిన గిరిజన ప్రాంతం మరింతగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కనే పరిస్థితి వస్తుందన్నారు. దీనిపై పేదలందరూ ఐక్యంగా పథకాన్ని పట్టిష్టం చేసేందుకు కేంద్రంపై పోరాడాలని ఆయన అన్నారు. కార్పొరేట్లకు ధనవంతులకు మేలు చేసే విధంగా కార్మిక చట్టాలు మార్పులు చేసి పాత చట్టాలు రద్దుచేసి, కార్మికులుకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని తెలిపారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతంలో పేదలకు నష్టం చేసే విధంగా, కార్పొరేట్లకు లాభం కలిగే విధంగా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, సీఐటీయూ మండల కార్యదర్శి జే.భగత్ రామ్, సిపిఎం మండల కార్యదర్శి కె.రామారావు, పంచాయతీ నాయకులు కె.దశరథ్,కె.ధర్మ పాల్గొన్నారు.

## ఆశ్రమ నిర్వాహకులు తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పదు

**- సమస్యలను విన్నవించిన పిల్లలను బెదిరేస్తే సహించేది లేదు**

**- రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కృష్ణకిరణ్**

**డుంబ్రిగుడ: జనవరి: 08: (ప్రభాతవార్త):**



గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భోజన మెనూ అమలు పరచడంలో ఆశ్రమ పాఠశాలల యాజమాన్యం తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పదని, మెనూ అమలు తీరుపై సమస్యలు తెలిపిన విద్యార్థులకు యాజమాన్యం బెదిరిస్తే సహించేదిలేదని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కృష్ణకిరణ్ హెచ్చరించారు. మండలంలో గురువారం ఆయన విస్తృత పర్యటన చేసిన ఆయన కస్తుర్బా గాంధీ గురుకుల విద్యాలయం, మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రోజు వారి మెనూ అమలులో నిత్యావసర సరకుల భద్రత గదులతోపాటు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కేజీబీవీలో విద్యార్థినిలకు కల్పించే భోజన మెనూలో బియ్యం 20కేజీలు వ్యత్యాసం ఉండడం పై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఉల్లిపాయలు, కూరగాయల నాణ్యతను పరిశీలించిన నాణ్యత లేకపోవడంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. టెండర్దారులు సక్రమంగా సరఫరా చేయడం లేదని సిబ్బంది తెలిపగా, టెండర్దారునిపై నివేదిక అందించాలని ప్రత్యేక అధికారి భవానిని ఆదేశించారు. అనంతరం విద్యార్థినిలతో ముఖాముఖీతో మమేకకమైన ఆయన నాణ్యతమైన విద్య బోధనతోపాటు భోజన మెనూపై రాతపూర్వక 0గా విద్యార్థి విద్యార్థుల నుండి సమస్యలు తెలుసుకున్నారు. 90శాతం మంది విద్యార్థినిలు భోజన మెనూ అమలు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేయడం గ్రహించిన ఆయన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి సోకాజ్లు జారీ చేస్తామని హెచ్చరించారు. డుంబ్రిగుడ బాలుర ఆశ్రమ పాఠశాలలో మెనూ చార్ట్ లేకపోవడంతో నిర్వాహకులపై మండిపడ్డారు. కించుమండ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సందర్శించిన ఆయన నిత్యావసర సరకుల గదితోపాటు, విద్యార్థులతో రహస్యంగా రాతపూర్వక సమస్యలను తెలుసుకున్నారు. భోజన మెనూ అమలులో ప్రధానోపాధ్యాయులు, వార్డెనపై ఉందని, సక్రమంగా అమలు కాని పక్షంలో ఉపేక్షించబోమని హెచ్చరించారు. మరో ఆరు నెలల్లో ఏజెన్సీ ప్రాంతంలోని గల ఆశ్రమ పాఠశాలలో పర్యటన చేస్తానని, అప్పటికి తీరు మార్చుకోకపోతే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట సివిల్ సప్లయ్ ఇన్చార్జి డీఎం, డీసీఎం మోహన్, ఏటీడబ్ల్యూవో వెంకటరమణ సీడీపీవో ఎస్తేరురాణి తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ పాలనలో రెవెన్యూ వ్యవస్థకు సంస్కరణలు

*- రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్*

**హుకుంపేట, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వ పాలనలో రెవెన్యూ వ్యవస్థలో విస్తృత సంస్కరణలు తీసుకువచిన ఘనత కూటమి ప్రభుత్వానిదని,ప్రజలకు తమ భూములపై సంపూర్ణ భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. హుకుంపేట మండలం, సుకూరు పంచాయతీ బిరిసింగి గ్రామంలో ఏర్పాటు చేసిన మన భూమి - మన హక్కు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ సంస్కరణలు, రీసర్వే ప్రక్రియ, కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై విస్తృతంగా వివరించారు.ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్తో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం రూపొందించిందని, ఎలాంటి లోపాలు లేకుండా రీసర్వే పూర్తైన 7,200 గ్రామాల పరిధిలోని 23 లక్షల మందికి ఈ నెల 9వ తేదీ వరకు కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ చర్యతో రైతులు, భూస్వాములకు వారి ఆస్తులపై నమ్మకం, భరోసా మరింత బలపడిందన్నారు. గత ప్రభుత్వం ప్రజల ఆస్తులపై రాజకీయ నేతల ఫోటోలు ముద్రించిందని విమర్శించిన ఆయన, కూటమి ప్రభుత్వం ప్రజల ఆస్తులపై రాజకీయ బొమ్మలు, స్టిక్కర్లు ఉండకూడదనే ఉద్దేశ్యంతో కొత్త పాస్ పుస్తకాలను రూపొందించిందన్నారు. ఇది ప్రజల ఆస్తి హక్కులను గౌరవించే ప్రభుత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వే-1.0 వల్ల అనేక భూ వివాదాలు తలెత్తాయని, వాటిని పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి 6,688 గ్రామాల్లో వచ్చిన 2,79,712 అర్జీలను 100 శాతం పరిష్కరించిందన్నారు. రైతులకు భారం కాకుండా జాయింట్ ఎల్పీఎమ్ సబ్ డివిజన్ ఫీజును కూడా మాఫీ చేశామని తెలిపారు.భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా రైతులను భాగస్వాములుగా చేసుకుని రీసర్వే-2.0ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రెండు దశల్లో 1,376 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని, 2027 నాటికి ఎలాంటి భూ వివాదాలు లేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించారు.ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ను రద్దు చేసి ప్రజల్లో నమ్మకాన్ని పెంచిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల జారీతో మరింత భరోసా కల్పించిందన్నారు. అలాగే 22ఏ భూముల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రైవేట్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మాజీ సైనికోద్యోగులు, స్వాతంత్ర్య సమరయోధులు, రాజకీయ బాధితుల భూములపై కూడా న్యాయం చేస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ల చొరవతోనే ఈ కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ సాధ్యమైందని, ప్రజల భూ హక్కులకు భరోసా కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హుకుంపేట డిప్యూటీ తహసీల్దార్, సుకూరు సర్పంచ్ సత్యవతి, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, అందిబా సర్పంచ్ సత్యనారాయణ, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, బొడ్డ పుట్టు సర్పంచ్ బాలన్న ఎంపీటీసీ కొమ్మ రమ, స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, ఎస్టీ సెల్ కార్యనిర్వాహణ కార్యదర్శి తిరుపతి రావు, మాజీ సర్పంచ్ రామలింగం, మహిళా నాయకురాలు సత్యవతి, టీడీపీ నాయకులు లక్ష్మణ్, తెల్లన్న, త్రినాథ్, మురళి, అచ్చిబాబు, మహేష్, మల్లేష్, సచివాలయం మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## గంజాయి అక్రమ రవాణాదారునిపై పిట్ ఎన్‌డిపిఎస్ చట్టం ప్రయోగం

**విశాఖ సెంట్రల్ జైలు రిమాండ్‌కు తరలింపు**


**చోడవరం/చీడికాడ, జనవరి 8, ప్రభాతవార్త:**
అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా, గంజాయి అక్రమ రవాణా నేరాలకు పాల్పడుతున్న నిందితుడిపై పి ఐ టి ఎన్ డి పి ఎస్ కింద ఉత్తర్వులు జారీ అయ్యాయనీ తెలిపారు. అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి పర్యవేక్షణలో, కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు, చీడికాడ ఎస్సై బి.సతీష్ సిబ్బంది కలిసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వివరాలు గోకాడ చెల్లుబాబు (45), తండ్రి: లేట్ కుల్లు బాబు, బైలపూడి గ్రామం, చీడికాడ మండలం, అనకాపల్లి జిల్లా.



నేర చరిత్ర:నిందితుడిపై గతంలో చీడికాడ , కశింకోట పోలీస్ స్టేషన్లలో 2015, 2016, 2022 2023 సంవత్సరాల్లో మొత్తం నాలుగు గంజాయి అక్రమ రవాణా కేసులు నమోదై ఉన్నాయి.నిందితుడు నిరంతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో, ఎస్పీ సిఫార్సు మేరకు ప్రభుత్వం ఆదేశాల మేరకు నిందితుడిని ఏడాది పాటు నిర్బంధించాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, జిల్లాలో గంజాయి వ్యాపారం చేసే వారు లేదా రవాణా చేసే వారిపై నిఘా కొనసాగుతుందని, పునరావృత నేరాలకు పాల్పడే వారిపై ఇలాంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని హెచ్చరించారు.

## పదవీ ఉన్నతి పొందిన గ్రేడ్ టూ కార్యదర్శికి ఘన సన్మానం

**గొలుగొండ జనవరి 8, ప్రభాతవార్త**



ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం కార్యదర్శులకు కల్పించిన పదవి ఉన్నతిలో గొలుగొండ కార్యదర్శి టీవీ రమణకు గ్రేడ్ టూ గా ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా మండల పరిషత్ సిబ్బంది కార్యదర్శుకి సన్మానం ఏర్పాటు చేశారు. మండలంలో 11 ఏళ్లగా కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ అన్ని ప్రాంతాల ప్రజలతో మమేకంగా పనిచేశారని గుర్తు చేశారు. గొలుగొండ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన పదవి ఉన్నతలో గ్రేట్ టు గా పదవి ఉన్నతి పొంది రోలుగుంట మండలం రోలుగుంట పంచాయతీకి నియమితులయ్యారు. మండల పరిషత్ సిబ్బంది, కార్యదర్శి అంతా కలిసి టీవీ రమణను ఘనంగా సత్కరించారు. మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మరింత పదవీ ఉన్నతంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో మహేశ్వర రావు కార్యదర్శులు అప్పారావు, కుమార్, రమణమ్మ,గౌరీ గ్రామపంచాయతీల కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా దల్లమ్మ దేవి

**రాంబిల్లి జనవరి 8 ప్రభాతవార్త**



జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా మండలంలో దిమిలి గ్రామానికి చెందిన కోటాపు దల్లమ్మ దేవి నియమితులయ్యారు, ఈ మేరకు ఆమెకు గురువారం జిల్లా భాజపా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఒరుగంటి నాగమణి నియామక పత్రం అందజేశారు, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలిగా ఉన్న తనకు పార్టీ పెద్దలు జిల్లాస్థాయి పదవి ఇవ్వడం పట్ల దల్లమ్మ దేవి భాజపా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు, ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర అధ్యక్షులు పి. వి. ఎన్ మాధవ్, జిల్లా నాయకులు అడుగుజాడల్లో నడుచుకుంటూ పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేస్తానని ఈ సందర్భంగా ఆమె చెప్పారు, ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షులు పట్టాభి ప్రసాద్, నాయకులు జెవిఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

## రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ

**రాంబిల్లి జనవరి 8 ప్రభాతవార్త**
మండలంలో గొరపూడి రెవెన్యూ గ్రామములో గురువారం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు, ఎటువంటి లోపాలు చోటు చేసుకోకుండా ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు అందజేస్తున్నామని స్థానిక తహసిల్దార్ ఏ. శ్రీనివాసరావు అన్నారు. మొత్తం 485 పాసు పుస్తకాలు రాగా ఒక్కరోజే 200కు పైగా పుస్తకాలను రైతులకు అందజేశామన్నారు, మిగిలిన పాసుపుస్తకాలు త్వరలో రైతులకు అందిస్తామని చెప్పారు, ఈ కార్యక్రమంలో తెదేపా మండల మాజీ కార్యదర్శి లాలం తాతబాబు, ఆర్.ఐ. ఏ. రవికుమార్, వీఆర్వోలు ఎస్. సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కేంద్రం దృష్టికి ఎన్.ఏ.ఓ.బి సమస్యలు

**రాంబిల్లి జనవరి 8 ప్రభాతవార్త**



జిల్లాలో రాంబిల్లి, ఎస్. రాయవరం మండలాల్లో నిర్మిస్తున్న ప్రత్యామ్నాయ నావికాస్తావరం (ఎన్ఏఓబి) సమస్యలను భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీ.వి.ఎన్ మాధవ్ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని ఆ పార్టీ నాయకులు చెప్పారు, రక్షణ శాఖకు అప్పగించిన అటవీ భూముల చుట్టూ ప్రహరి నిర్మాణంపై పడుతున్న ఇబ్బందులు పరిష్కరించాలని మండలంలో పెద్దకలవలపల్లి లో మహిళా రైతులు రెండున్నర ఏళ్లుగా దీక్షలు చేస్తున్నారు, ఈ దీక్ష శిబిరాన్ని గురువారం భాజపా మండల అధ్యక్షుడు కారే రాముడు, పార్టీ సీనియర్ నాయకులు ధర్మాల గోవింద్ రెడ్డి, ఉమ్మడి వెంకటేశ్వర్లు మహిళల దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు, గత వైకాపా ప్రభుత్వం వీరి సమస్యలు పట్టించుకోలేదన్నారు, 986 రోజులుగా దీక్షను కొనసాగిస్తున్న రైతుల సమస్యను అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు రావి దేముడు మరియు భాజపా నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు మధ్యలో ఇంటి నిర్మాణ సామాగ్రి..

**- టౌన్ ప్లానింగ్ సెక్రటరీ, అధికారులు ఉన్నారా...**

**ఎలమంచిలి, జనవరి 08, ప్రభాతవార్త:**



పట్టణంలోని నూతన గృహ నిర్మాణాలు నిర్మించుకునే యజమానులు నిర్మాణ సామాగ్రిని రోడ్డు మధ్యలో వేయడంతో అటుగా ఇటుగా వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. పట్టణంలోని భాష్యం స్కూల్ సమీపంలో నూతన గృహ నిర్మాణాలు జరుగుతున్నాయి. గురువారం నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతం లో పిక్కా , ఇసుక రోడ్డు మధ్యలో వేయడంతో ఆ ప్రాంతం గుండా వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. టౌన్ ప్లానింగ్ అధికారులు నూతన గృహ నిర్మాణాలకు ప్లానింగ్ ఇచ్చి, నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయి అన్నది కూడా పర్యవేక్షణ లేదు అనడానికి ఇదే నిదర్శన. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ నూతన గృహ నిర్మాణాలు జరిగిన అక్కడ ఇంటి నిర్మాణ సామాగ్రి రోడ్డు మీద వేసి నిర్మాణాలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతి అధికారులు స్పందించి నిర్మాణ సామాగ్రిని ఒకపక్కగా వేసుకుని నిర్మాణం చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు.

## సమాచార హక్కు చట్టం, సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన

**ఎలమంచిలి, జనవరి 8, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని సోమలింగపాలెం గ్రామంలోలో గురువారం సాయంత్రం గ్రామంలో గ్రామస్తులతో ఏర్పాటుచేసిన సమావేశంలో రూరల్ ఎస్సై ఉపేంద్ర సమాచారహక్కు చట్టంపై అవగాహన కల్పించారు. గ్రామంలోకి ఎవరైనా కొత్తవారు సంచరించినట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం చేరవేయాల ని సూచించారు. బంగారానికి మెరుగు పెడతామని మోసగాలు వస్తారు వారిని ఒక కంట కనిపెట్టి ఎవరు మోసపోకుండా చూడాలి అని అన్నారు. సెల్ ఫోన్లు వినియోగంలో కూడా జాగ్రత్తా ఉండాలి సైబర్ నేరాలు జరిగే ప్రమాదం ఉంది వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. ఓటిపిలు ఎవరైనా అడిగితే చెప్పకండి అని ఎస్సై ఉపేంద్ర నేరాలపై అవగాహన కల్పించారు.

## లేఅవుట్ పనులు నిబంధనలు అనుగుణంగా జరుగుతున్నాయా..

**- స్థానిక గ్రామస్తులు టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు...**

**ఎలమంచిలి, జనవరి 8, ప్రభాతవార్త:**





మున్సిపాలిటీ పరిధిలోని కొత్త ఎర్రవరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న లేఔట్ కు రహదారి అనుమతులు ఉన్నాయా లేక వారికి నచ్చినట్లుగా 30 అడుగుల రోడ్డును వారే నిర్మించుకుంటున్నారు అంటూ టౌన్ ప్లానింగ్ అధికారికి ఎర్రవరం గ్రామానికి చెందిన యువకులు ఫిర్యాదు చేశారు. కొత్తగా నిర్మిస్తున్న లేఅవుట్ కు మందరగట్టు ఉండేదని పక్కనే కాలువ కూడా ఉండేదని మందర గట్టు లోపల ఉన్న పొలంలోకి వెళ్లే దారి ఉండేదని దానిని కూడా కొత్తగా నిర్మిస్తున్న లేఔట్ యజమానులు పూర్తిగా తాటి చెట్టును కూడా తీసి వేశారని అంటున్నారు. దీనిపై టౌన్ ప్లానింగ్ అధికారి గురువారం కొత్త ఎర్రవరం గ్రామంలో గల లేఅవుట్ నిర్మిస్తున్న స్థలాన్ని పరిశీలించడానికి వెళ్లగా ఇరువురికి సర్వే చేయించుకోవాలని సర్వే చేయించుకున్న తర్వాత నిర్ణయం చెబుతానంటూ వెళ్లారు. అక్కడే కొత్త ఎర్రవరం గ్రామం నుండి ఈ లేఔట్ కు వెళ్లాలంటే రహదారి ఉండాలి ఇది చిన్న రహదారిగా ఉండగా దీనిని సుమారు 30 అడుగుల వెడల్పుతో రహదారిని గ్రావెల్ వేసి తయారు చేశారని యువకులు వాపోతున్నారు. ఏదిఏమైనా అధికారులకుగానీ స్థానిక రాజకీయ నాయకులు తెలియకుండానే సుమారు 8 ఎకరాల్లో లేఅవుట్ ఏర్పాటు చేస్తారా అని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## ఆంధ్ర మత్స్యకార జేఏసీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కార్యదర్శిగా మైలపల్లి అమ్మోరయ్య.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 14 ఉప కులాల మత్స్యకారులు ఐకమత్యం చాటడం శుభపరిణామమని ఆంధ్ర మత్స్య కార జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కంబాల అమ్మోరయ్య హర్షం వ్యక్తం చేశారు. గురు వారం నక్కపల్లి లో మత్స్యకార నాయకులతో కలిసి రాజకీయ వ్యవహారాల కార్యదర్శిగా పదవి మైలపల్లి అమ్మోరయ్యను నియమించారు. ఈ సందర్భంగా కంబాల అమ్మోరయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు దివంగత నేత నడికుదుటి నరసింహారావు పేరు మీద మచిలీపట్నం ఫిషింగ్ ఆర్బర్ కు పేరు పెట్టడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకి మా సామాజిక వర్గంలోకూటమి ప్రభుత్వానికి మత్స్యకారులంతా రుణపడి ఉంటామన్నారు. అనంతరం మత్స్యకారుల వెనుకబాటుతనాన్ని గుర్తించి మత్స్యకారులనుఎస్టీ జాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు..నూతన చైర్మన్ మత్స్యకారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా కృషి చేయాలనిమత్స్యకారులను అన్నిరంగాలలో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోదండరాం, జేఏసీ మండల అధ్యక్షులు పీక్కి నూకనాథము, ఉత్తరాంధ్ర సమన్వయకర్త ఉమ్మడి సంజీవరావు, జిల్లా కార్యదర్శి చింతకాయల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి వాసుపల్లి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు నక్కపల్లి క్రీడాకారులు ఎంపిక.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**





జాతీయ స్థాయి 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, జిల్లా డిస్టిక్ స్పోర్ట్స్ అదారిటీ ఆధ్వర్యంలో అండర్ 19 బాలురు విభాగంలో గత నెలలో 22 నుండి 24వరకు నక్కపల్లి లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 హాకీ పోటీలలో ప్రతిభ చూపిన పట్టణానికి చెందిన కె. సాయిరామ్, ఎం. మణికంఠ, ఎస్. ప్రణిత్ ఈశ్వర్ నారాయణ, కె.రిషి, కె. గణేష్ తో పాటు రాష్ట్ర నలుమూలల నుండి ఎంపిక అయిన జట్టు ఈనెల 12 నుండి, 17 వరకు అండర్ 19 బాలురు విభాగంలో రాజస్థాన్ ర్నాష్ట ఉదయపూర్ లో జరగబోయే జాతీయ హాకీ పోటీలలో పాల్గొంటారని డి.ఎస్.డి.ఓ పూజారి శైలజ ఎస్.జి.ఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎ. పుష్ప లత తెలిపారు.

## బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న చిన్నారికి అండగా నిలిచిన మనం చారిటబుల్ ట్రస్ట్..

**ఎలమంచిలి, జనవరి 08, ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం, మామిడివాడ కొత్తూరు గ్రామానికి చెందిన కొప్పోజు పావని, కొత్తూరు జెడ్ పి హెచ్ పాఠశాలలో ఆరవ తరగతి విద్యను అభ్యసిస్తుంది. చిన్నారి పావని గత కొన్ని నెలలుగా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. తన తండ్రి అయినటువంటి కొప్పోజు వాసు పావనికి పలు ప్రైవేటు ఆసుపత్రులలో వైద్య చికిత్సను చేస్తున్నారు. సమస్య మాత్రం గుర్తించలేకపోయారు. చివరికి కె జి ఎచ్ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించగా పావనిని పరీక్షించి, పాపకి బ్రెయిన్ ఇన్ఫెక్షన్ సమస్య ఉందని, అది తీవ్రమైందని తెలిపారు. కంటి చూపు మీద కూడా ప్రభావం చూపుతుందని వైద్యులు తెలిపారు. పావని తల్లితండ్రులు నిరుపేదలు. పాప ని ఎలాగైనా బ్రతికించుకోవాలనే తన తల్లితండ్రులు పడుతున్న తపనను గుర్తించిన పావని ఉపాధ్యాయురాలు అద్దాల అనిత, (ఎమ్‌పిపి కొత్తూరు ఎచ్‌సి) యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని సంవత్సరాలనుండి ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న మనం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులని కలిసి పాపసమస్య గురించి పూర్తిగా వివరించారు. దీనిపై స్పందించిన మనం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కర్రి వీరు నాయుడు (స్కూల్ అసిస్టెంట్, సోషల్ స్టడీస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జంపపాలెం) తనకు తెలిసినటువంటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ద్వారా తన మిత్రులు ద్వారా, పాప ఆరోగ్య పరిస్థితిని వారికీ వివరించి లక్ష రూపాయలు పైనే సేకరించారు. ఈ నగదును మున్సిపల్ కమిషనర్ గబిజెస్‌పి రాజు, ట్రైనీ డిఎస్పి చైతన్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు చేతుల మీదుగా పాప తల్లితండ్రులకు చెక్ రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మనం చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ మురుకుర్తి గోపి, ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి పి. సురేష్, కోశాధికారి సి హెచ్ శ్యామలరావు, ట్రస్ట్ సభ్యులు కర్రి వీరు నాయుడు మాస్టారు, దొడ్డి వెంకటేష్, తంగేటి సూర్య ప్రకాష్, కోరిబిల్లి సీతారాం, అల్లు రత్న రాజు మాస్టారు, అద్దాల అనిత, మామిడి రాము, వియ్యపు అమలేంద్ర పాల్గొన్నారు.

## పని దినాలు సద్వినియోగం చేసుకోవాలి..

**- ఉన్నచోట పనే ఉపాధి లక్ష్యం... సామాజిక తనిఖీ గ్రామసభ**

**గొలుగొండ జనవరి 8, ప్రభాతవార్త**



జాబ్ కార్డు ద్వారా దొరికే పని దినాలను శ్రామికులు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా ఉన్నచోటే ఉపాధి లక్ష్యంగా పథకం అమలు జరుగుతుందని డిఆర్ పి నర్సింగరావు అన్నారు. పప్పుశెట్టిపాలెం పంచాయతీలో గడచిన ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీలో సామాజిక తనిఖీలు పై గ్రామసభ సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు ఉన్నచోట పని కల్పించి ఉపాధి పొందేలా పథకం యొక్క ఉద్దేశం అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు జరిగే ఈ పథకంలో జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్క కుటుంబం తమ పని దినాలను 100 వినియోగించుకోవాలన్నారు. లేని పక్షంలో ఉపాధి కోల్పోవడమే కాకుండా రానున్న రోజుల్లో బడ్జెట్ కోతలు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వలస కూలీలను అరికట్టేందుకే ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని అన్నారు. అనంతరం పంచాయతీలో 442 జాబ్ కార్డులు కలిగి ఉన్నాయని వీటి ద్వారా 98 లక్షల 25 వేల రూపాయలు మేర పనులు నిర్వహించారని తెలిపారు. వీటన్నిటిపై విచారించి తుదినివేదికను తయారు చేసినట్లు వెల్లడించారు. చెరువులు, ఇల్లు నిర్మాణం, గోకులాలు తో పాటు వివిధ పనులను నీ నిధులు ద్వారా ఖర్చు చేశారన్నారు. వీటిలో ఎక్కువ శాతం శ్రామికుల ద్వారానే పని కల్పించారని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా పని దినాలను 125 రోజులకు పెంచుతూ వ్యవసాయానికి అనుబంధం చేసే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ సిబ్బంది వాసు, ఓటమి నాయకులు జలుమూరి రాజేష్, రాయపురెడ్డి నాని బాబులు, పెట్ల చంటి, రాధాకృష్ణ, సచివాలయం సిబ్బంది గిరి, వి ఆర్ పి నూకరాజు, శ్రమ శక్తి సంఘాల సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- రాజముద్ర కలిగిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీలో కూటమి నాయకులు**

**గొలుగొండ జనవరి 8, ప్రభాతవార్త**



రాష్ట్రం అభివృద్ధి లో రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని నాయకులు అన్నారు. నాగన్న దొరపాలెం, అమ్మపేట రెవెన్యూ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన రాజముద్ర కలిగిన ఆధార పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. కథ ప్రభుత్వం ముఖ్యమంత్రి బొమ్మలతో రైతుల హక్కులను హరించే విధంగా రీ సర్వే పాస్ పుస్తకాలను మంజూరు చేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వాటిని రద్దుచేస్తూ రైతులకు నాణ్యత భద్రతతో కలిగిన భూహక్కు పత్రాలను పంపిణీ చేస్తుందన్నారు. రైతులంతా గమనించాలని మంచి చేసే ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కోరారు. ఇది మంచి ప్రభుత్వం అని అధికారం చేపట్టిన నాటి నుండే ప్రజల్లో మమేకమవుతుందన్నారు. కార్యక్రమంలో నర్సిపల్లి మోహన్, రాయపురెడ్డి నాని బాబులు, నిద్ర అప్పలనాయుడు, మాకిరెడ్డి మణికంఠ, అమ్మపేట సర్పంచ్ నిద్ర దేవుడు నాయుడు, విప్పలపాలెం ఆయకట్టు చైర్మన్ గొర్లి సత్యనారాయణ, వీఆర్వోలు పడాల్, నాయుడు, రెండు రెవెన్యూలో పరిధిలో రైతులు, స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అక్షరాంధ్ర ఉల్లాస్ పుస్తకాలు పంపిణీ

**ఎస్ రాయవరం ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండల మహిళా సమాఖ్య ఆవరణలో అక్షరాంధ్ర ఉల్లాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. మహిళలలను విద్యావంతులుగా తీర్చి దిద్దే విదంగా ఉండాలని మండలంలో గల అక్షర ఆంధ్ర టీచర్లు సమావేశములో భాగంగా ఎంపీడీవో మీనా కుమారి మాట్లాడుతూ ప్రతి వయోజనులు అక్షరములు నేర్చుకొని గ్రామాల్లో నిరక్షరాశులు ఉండకూడదని బస్సులో ప్రయాణించినప్పుడు ఏ బస్సు ఎక్కడికి వెళుతుంది. అలాగే మీ యొక్క పేర్లను మీరు రాసుకునేలాగా ఉండాలన్నారు. వివో ఏలు ఉల్లాస్ టీచర్లకు పూర్తిగా అవగాహన కూడా కల్పించాలన్నారు. అనంతరం విద్య నేర్పించుటలో కీలక పాత్ర పోషించిన టీచర్ లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే వెంకటలక్ష్మి. జడ్పిటిసి కాకర దేవి. మాజీ ఎంపీపీ వినోద్ రాజు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం. డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ. ఏ పి ఎం శివప్రసాద్ , సిసి లు, వివఏ లు, టీచర్ లు పాల్గొన్నారు.

## కసింకోటలో గోదా రంగనాయకి తిరువీధి మహోత్సవం

**కసింకోట, జనవరి 8, ప్రభాతవార్త;**



మండల కేంద్రమైన కసింకోటలో ధనుర్మాసం ఉత్సవాలలో భాగంగా గురువారం ధనుర్మాస కార్సాయని దేవి పూరకంలో భాగంగా గోదా రంగనాయకి తిరువీధి మహోత్సవం రేజేటి మారుతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అమ్మవారి ఉత్సవమూర్తులను కసింకోట పురవీధులలో మేళ తాళాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి త్రినాథ్, భక్తులు పాల్గొన్నారు

## పోలీసుల నిఘానేత్రంలో ఎలమంచిలి

**- పర్యవేక్షించిన ట్రైనీ డిఎస్పి కృష్ణ చైతన్య, సీఐ ధనుంజయరావు..**

**ఎలమంచిలి,జనవరి 8, ప్రభాతవార్త**





పట్టణములోని తులసి ఘాట్, స్మశానం ప్రాంతాలలో, పంట కాలువ వద్ద ఆంజనేయస్వామి గుడి సమీప ప్రాంతాలలో గురువారం ట్రైనీ డీఎస్పీ కృష్ణచైతన్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు పర్యవేక్షణలో నిఘానేత్రంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కొన్ని ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. ఈ నిఘానేత్రం ద్వారా బహిరంగ ప్రదేశాలలో ఏమైనా అసాంఘిక కార్యక్రమాలు చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు కూడా నమోదు చేస్తామని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సావిత్రి, టౌన్ ,సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాణిజ్య అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనకు శ్రీకారం డిఆర్‌డిఎ పిడి కే శశిదేవి

**నక్కపల్లి ప్రభాతవార్త**

మండల సమైక్య కార్యాలయంలో గురువారం వాణిజ్య ప్రణాళిక రూపకల్పన లో భాగంగా మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పిడి కే శశి దేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తు లక్ష్యాలు దిశగా మహిళ సంఘాలు అభివృద్ధి చెందాలని ప్రణాళిక ప్రకారం నిర్మాణ పద్ధతిలో పొదుపు సంఘాలు విజన్ బిల్డింగ్ సమకూర్చుకోవాలన్నారు. అనంతరం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి వెంకటరమణ మాట్లాడుతూ గ్రామస్థాయి సమాచారం ఆధారంగా మండలంలో వ్యక్తిగతంగా కుటుంబం. గ్రామం అత్యుత్తమ గా ఉండాలని విధంగా ఏర్పాటు చేసుకోవాలని వీటిని ఎలా సాధించుకోవాలన్నదే ఈ లక్ష్యం ఈ శిక్షణ ద్వారా తెలుసుకోవాలన్నారు.గ్రామ సమైక్య లీడర్లు గ్రూపులుగా ఏర్పడి వారి గ్రామాల్లో నిర్దేశించి ఆరోగ్యం. విద్య జీవనోపాధి.ఆర్థిక సేవలు లక్ష్యాలుగా కృఢీకరించి అందరికీ తెలియజేయాలన్నారు. మిగిలిన ఏడు మోడల్ మండలాల్లో ఏపీఎంలు సీసీ లుతో జనవరి 20 తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగుతాయని.ఈయన తెలియజేశారు.ఈ శిక్షణ జిల్లాలోని 8 మండలాలు ఏపి ఎంలో సీసీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాస్. కళ్యాణి మండల సమైక్య కార్యవర్గ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టివేత

**ఎస్ రాయవరం ప్రభాతవార్త**



అడ్డరోడ్డు జాతీయ రహదారిపై గురువారం అక్రమంగా తరలిస్తున్న గోవులను బోలోరో వాహనాన్ని పట్టుకోవడం జరిగిందని సిఐ రామకృష్ణ తెలియజేశారు. ఈ వాహనంలో 8 గోవులను గుర్తించడం జరిగిందని.ఈ వాహనం పాడేరు నుండి రాజమండ్రి వెళ్తుందని వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని శ్రీ రామకృష్ణ తెలియజేశారు. ఈయన వెంట ఎస్సై విభూషణ రావు ఉన్నారు.

## యూరియా వినియోగంపై రైతులకు అవగాహన సదస్సు

**ఎస్ రాయవరం ప్రభాతవార్త**



యూరియా వినియోగంపై గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో సౌజన్య మాట్లాడుతూ ఎక్కువ యూరియా వాడడం వల్ల ఆరోగ్యం పై కలిగే దుష్ప్రభావాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుకాణదారులు. పిఎసిఎస్ సిబ్బంది.రైతులు పాల్గొన్నారు.

## ఎరువులు దుకాణాలు తనిఖీలు

**ఎస్ రాయవరం ప్రభాతవార్త**

గురువారం మండలం పరిధిలో గల కొరుపోలు అడ్డరోడ్డు తిమ్మాపురం. వమ్మవరం ఎరువు దుకాణాలను విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. దుకాణదారుల లైసెన్స్, స్టాక్ వివరములు అడిగి తెలుసుకున్నారు. ఎరువులు నిర్దేశించిన ధరల మేరకే అమ్మకాలు జరగాలని డీలర్లను ఆదేశించారు. ఈ తనిఖీలలో వ్యవసాయ సహాయ సంచాలకులు, నర్సీపట్నం శ్రీదేవి, మండల వ్యవసాయాధికారి సౌజన్య పాల్గొన్నారు.

## రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు రాజముద్ర పాస్ పుస్తకాలు అందజేసిన రెవెన్యూ అధికారులు

**పాయకరావుపేట, జనవరి 8, ప్రభాతవార్త**





జురాయితి భూములున్న రైతుల యాజమాన్య హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమంలో భాగంగా మండలంలో ఇప్పటి వరకు రీ సర్వే ప్రక్రియ పూర్తయిన గ్రామాల్లోని రైతులకు రాజ ముద్రతో పట్టాదారి పాస్ పుస్తకాలను అందజేస్తున్నట్లు స్థానిక తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు తెలిపారు.కొత్త పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన మండలంలోని ఎస్.నరసాపురం స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మండా గోపి ఆధ్వర్యంలో ఆ గ్రామ రైతులకు కొత్త పట్టాదారి పాస్ పుస్తకాలను అందజేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ మహేశ్వరరావు పాసుపుస్తకాల కోసం పంచాయతీ కార్యాలయానికి వచ్చి నట రైతు భుజంపై చేయి ఉంచి రైతన్నా మీకు పాస్ పుస్తకం మంజూరయింది ఇస్తాను తీసుకుంటారా అని ఎంతో ఆప్యాయంగా పలకరించడాన్ని చూసిన మిగతా రైతన్నలు ఎమ్మార్వో రైతుల పట్ల కనపర్చిన ఆదరాభిమానాలకు పాసు పుస్తకాల కోసం అక్కడకు వచ్చిన రైతులు ఒకింత ఆనంద పరవశులయ్యారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహేశ్వరరావు మాట్లాడుతూ భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా ఎస్.నరసాపురం గ్రామంలో 470.52 ఎకరాల విస్తీర్ణంలో రీ సర్వే పనులు పూర్తికాగా 330 రైతు పట్టాదారి పాస్ పుస్తకాలు మంజూరైనట్లు తెలిపారు. జిరాయితీ భూములున్న ప్రతి ఒక్క రైతుకు పాస్ పుస్తకాలు అందజేస్తామని తాసిల్దార్ మహేశ్వరరావు తెలియజేశారు. కొత్తగా విడుదల చేసిన పాస్ పుస్తకాల్లో ఎక్కడైనా తప్పులు ఉంటే సమస్యను తమ దృష్టికి తీసుకొచ్చినట్లైతే పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వం రైతులను దృష్టిలో పెట్టుకుని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజ ముద్రతో కూడిన పట్టాదారి పాస్ పుస్తకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మహేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ టి.త్రినాథ్, వీఆర్వో నాగేశ్వరరావు,గ్రామ పెద్దలు సహా రైతులు పలువురు పాల్గొన్నారు.

## ఇళయరాజా సంగీత కార్యక్రమానికి నక్కపల్లి మ్యూజికల్ టీం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బెంగళూరులో ఈ నెల ఏడో తేదీన ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ కల్చరల్ కు చెందిన ఇంటర్ సింగర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు,ప్రముఖ సంగీత గాయకులు డాక్టర్ ఇళయరాజా పాల్గొంటున్నారు. ఆయన పాల్గొనే సంగీత కచేరి కి మండలంలోని నక్కపల్లి పట్టణానికి చెందిన గురుమూర్తి బ్యాండ్ పార్టీ టీం కి చోటు దక్కింది.! ఈ మేరకు గురుమూర్తి కుమారుడు ఉప్పలు శివ, శ్రీనివాసరావులు సారధ్యంలో టీం సభ్యులు బెంగళూరుకు నక్కపల్లి నుండి బయలుదేరి వెళ్లారు. ఇటువంటి అవకాశం గ్రామీణ ప్రాంతమైన నక్కపల్లి ప్రాంతానికి దక్కడం ఎంతో సంతోషంగా ఉందని శివ ఆనందం వ్యక్తం చేశారు.

## కరి ముక్కిపుట్టు పంచాయతీలో కట్టాల పంపిణీ కార్యక్రమం

**ముంచంగిపుట్టు జనవరి 8 (ప్రభాతవార్త)**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని కరిముక్కిపుట్ పంచాయితీ లో గల గేదెలబంధ, బొండాపుట్ గ్రామాలలో గురువారం మండల తహసిల్దార్ సిబ్బంది పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టగా ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ 1 పాటు బోయిపోయి సత్య నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నోపోరాటాల ఫలితంగా ప్రభుత్వాలు స్పందించి రీ సర్వేలు నిర్వహించి, పలు గ్రామాలలో పట్టాలు పంపిణిచేసుకోవాలన్నారు. ఈ పట్టాదారు పుస్తకాలుపంపిణీ ,పట్టాలు విభజన అవ్వటపోతే రైతుభరోసా రేషంకార్డ్ పింఛను వంటి ప్రభుత్వపథకాలు అందకుండా లబ్ధిదారులకు అందలేదు అలాగే మండలంలో మిగిలిన అన్ని గ్రామాలలో రీ సర్వే నిర్వహించి జాయింట్ పట్టాలు విభజన చేయాలని వైస్ ఎంపీపీ 1 సత్యనారాయణ డిమాండ్ చేశారు . ప్రస్తుత ప్రజలకు పట్టాదారు పుస్తకాలు చాలాప్రాముఖ్యంగా మారిందన్నారు . ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ , వీఆర్వో, సర్వేయర్, అర్జున్ , రాంప్రసాద్, లక్ష్మణ్, గేదెలబంధ , బొండాపుట్ లబ్ది దారులు పాల్గొన్నారు.



## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

- రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన 300 మంది దాతలు..
- 54 మంది నుండి 54 యూనిట్ల రక్తం సేకరణ చేసిన రెడ్ క్రాస్ సొసైటీ..

**ముంచంగిపుట్టు జనవరి 8 (ప్రభాతవార్త)**






అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రం లో రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక తహాశీల్ధార్ ఎం బి అప్పారావు, మండలఎంపీడీవో కే ధర్మారావుల ఆద్వార్యాంలో గురు వారం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణం లో నిర్వహించరు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గురువారం మండలంలోగల ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులు సహకారంతో రక్తదాన శిబిరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గం జిల్లా వైస్ చైర్మన్ గంగరాజు మాట్లాడుతూ రక్తదాన శిబిరానికి మండలంలో గల వివి ధ శాఖల ఉద్యోగులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారన్నారు. రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో రక్తదాన శిబిరాల షెడ్యూల్ ప్రకారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నమన్నారు. ఈ శిబిరంలో సుమారు 300 మంది హాజరు కాగా వారిలో 54 మంది రక్త దానం చేసేందుకు అర్హులు అయ్యారని తెలిపారు. మండల ఎంపీడీవో కే ధర్మారావు, తహాశీల్ధార్ఎంబి అప్పారావులు మాట్లాడుతూ ఉద్యోగులు ప్రజలు అవగాహన కలిగి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒకరి రక్తదానం వల్ల ఒక ప్రాణం నిలబడుతుందని ప్రాణదాతలు అవుతారని అన్నారు. శ్రావణ్ కుమార్ సి ఆర్ పి ఎఫ్ సి ఐ, ఏ టి డబ్ల్యూ జే జగత్ రాయ్ నిర్వహణ బాధ్యతలు చేపట్టగా కోశాధికారి సూర్యారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, సంజీవ్, ప్రసాద్ నాయకుడు, లోహితస్, మణి, డాక్టర్ రాఘవేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయతీపై వేరుశెనగ విత్తనాల పంపిణీ

**గూడెం కొత్తవీధి,జనవరి 8 (ప్రభాతవార్త)**



మండలంలోనీ దామనపల్లి గ్రామంలో గురువారం జాతీయ నూనె గింజల అభివృద్ధి పథకం కింద రైతులకు 90 శాతం రాయతీపై వేరుశెనగ విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బి.వి. తిరుమల రావు, మండల వ్యవసాయ అధికారి డి.గిరి బాబు, గ్రామ సర్పంచ్ కె.రామకృష్ణ, కూటమి నాయకులు బాలరాజు, పల్లంనాయుడు, మునసాబు నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఉషా మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు. వ్యవసాయ నిపుణులు రైతులకు విత్తన వినియోగం, పంట నిర్వహణ మరియు వాతావరణానికి తగిన సాగు పద్ధతుల గురించి వివరించారు.

## నేటి నుండి పాడేరు వైపు బస్సు సర్వీసులు నిలుపుదల

**రాజవొమ్మంగి, జనవరి 08, ప్రభాత వార్త**



జాతీయ రహదారి 516 ఈ పనుల్లో భాగంగా ఈ నెల 9 తేదీ నుండి 13 తేదీ వరకూ అనకాపల్లి జిల్లా కె. డి. పేట నుండి పాడేరు వైపు బస్సు సర్వీసులు నిలుపుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పాడేరు నుండి రంపచోడవరం, పాడేరు..మంప సర్వీసులు ఉండవని పాడేరు డిపో మేనేజర్ శ్రీనివాస్, సీనియర్ ట్రాఫిక్ కంట్రోల్ ఆఫీసర్ అప్పారావు తెలిపారు. కె.డి. పేట నుండి రంపుల,కె. డి.పేట నుండి చింత పల్లి బస్సు సర్వీసులు ఉండవని నర్సీపట్నం డిపో అసిస్టెంట్ మేనేజర్ మోహనరావు తెలిపారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన వైస్ ఎంపీపీ


**ఎటపాక:జనవరి 8, ప్రభాతవార్త**



మండల పరిధిలోని చలం పాలెం గ్రామం లో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వ ర రావు మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య పెనుబల్లి సాయి గురువారం ప్రారంభించారు. టీడీపీ సీనియర్ నాయకులు పెనుబల్లి సాయి బాబు తండ్రి కీర్తిశేషులు పెనుబల్లి సుబ్బయ్య అలాగే ఎడ్ల పల్లి ప్రసాద్ తండ్రి కీర్తిశేషులు ఎడ్లపల్లి సోమయ్య ల జ్ఞాపకార్ధంగా ఈ క్రికెట్ టోర్నమెంటు ను ప్రారంభ చారు. ప్రధమ బహుమతి ఇరవై వేలు రెండవ బహుమతి పది వేలు ప్రకటించారు.ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ చైర్మన్ మాచినేని రాజేష్ తెలుగుదేశం సీనియర్ నాయకులు చంద్ర రఘు నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు గ్రామ పెద్ద తదితరులు పాల్గొన్నారు.

## సిలేరు జెన్కో ఎఫెక్టెడ్ గ్రామాల పరిశీలించిన ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజా

**పాడేరు, జనవరి 8 ప్రభాతవార్త:**



అల్లూరి జిల్లా,జీకే వీధి మండలం సీలేరులో జెన్కో ఎఫెక్టెడ్ గ్రామాలు పరిశీలించిన ఇన్చార్జ జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ. ఈపర్యటనలోభాగంగా సీలేరు జెన్‌కో (జెన్ కో) ప్రాజెక్టు వల్ల ప్రభావితమైన గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ స్వయంగా పర్యటించి, అక్కడి పరిస్థితులను సమీక్షించి ప్రజలతో ముఖాముఖి గ్రామస్థులతో నేరుగా మాట్లాడి, ప్రాజెక్టు వల్ల వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటి వల్ల నష్టపోయే ప్రభుత్వ ఆదుకుంటుందన్నారు. జెన్‌కో వల్ల నష్టపోయిన లేదా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె తెలిపారు. పునరావాసం మరియు సహాయం, ప్రభావిత గ్రామస్తులకు నియమ నిబంధనల ప్రకారం అందాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ పర్యటన వల్ల స్థానిక ప్రజల్లో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారులు తదుపరి చర్యలుగా నష్టపరిహారం లేదా పునరావాస పనులను వేగవంతం చేసే చర్యలు చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెన్కో అధికారులు,మండల తాసిల్దార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డ్రైవర్లతో వారి కుటుంబీకులతో కౌన్సిలింగ్

**పాడేరు, జనవరి 8, ప్రభాతవార్త**

పాడేరు ఆర్టీసీ డిపో లో గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవలో భాగంగా పాడేరు డిపో మేనేజర్ పీ..శ్రీనివాస్ డిపో యందు పనిచేస్తున్న డ్రైవర్ సోదరులతో వారి కుటుంబీకులతో కౌన్సిలింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఆల్కహాల్కు దూరంగా ఉండాలని మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవాలని ప్రయాణికులు నుండి మన్ననలు పొందాలని ఏపీఎస్ఆర్టీసీలో ప్రయాణము ప్రయాణికులకు సురక్షితము అని తెలియజేసేటట్లు మన డ్రైవర్ సోదరులందరూ బస్సులను నడపాలని ఘాట్ రోడ్లు యందు హార్న్ కొట్టి బస్సును నడపాలని సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ సోదరులు వారి కుటుంబీకులతో హాజరయ్యారు మరియు శ్రీనివాస్ సూపర్డెంట్, భద్రయ్య ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ హాజరయ్యారు.

## చేపలు పెంపకంలో జాగ్రత్తలపై శిక్షణ

**రాజవొమ్మంగి, జనవరి 08, ప్రభాతవార్త**




చేపలు పెంపకంలో మేళకువలపై గంగవరం మండలం దోనేలపల్లి గ్రామంలో మూడు రోజులు శిక్షణ కార్యక్రమం గురువారం నుండి మత్యశాఖ అధికారి ఏ. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఆక్వాకల్చర్ పద్ధతులు, మేలైన జాతులు వైవిద్యకరణ, లాభదాయకమైన సాగు పద్ధతులపై అన్వి సంస్థకు చెందిన చంద్రశేఖర్, భువన.వివరించారు. రైతులు పాల్గొన్నారు

## బీటీ రోడ్డు పనులను పరిశీలించిన లక్ష్మీపురం సర్పంచ్ కొర్రా త్రినాథ్

- నాణ్యతా ప్రమాణాల్లో రాజీలేదు..ఒక కోటీ 9 లక్షలతో బుంగా పుట్టు పి ఆర్ రోడ్డు నుండి జబడవరకు బీటీ రోడ్డు పనులు..పంచాయతీరాజ్ ఏఇ మురళీకృష్ణ, గోపికృష్ణ..

**ముంచంగి పుట్టు జనవరి 8, ప్రభాతవార్త**





అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలం లక్ష్మీపురం పంచాయితీ,జబడ గ్రామంలో పీఎం జన్ మన్ నిధులతో వేస్తున్న తారు రోడ్డు పనులను లక్ష్మీపురం పంచాయితీ సర్పంచ్ కొర్రా త్రినాథ్, పియర్ ఏఇ మురళి కృష్ణ,గోపి కృష్ణ,లు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొర్రా త్రినాథ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి పోరాట ఫలితంగా బుంగపుట్టు పియర్ రోడ్డు నుండి జబడ వరకు 950 మీటరుకి ఒక కోటి 9 లక్షల రూ,లతో తారు రోడ్డు మంజూర అయిందని ఈ పనులను గురువారం నుండి ప్రారంభించడం ఎంతో ఆనందదాయకం అన్నారు, దీనితో గ్రామ ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు, దశాబ్ద కాలంనాటి ప్రజలకు కలలను నెరవేర్చి ప్రభుత్వం కొత్తగా బీటీ రోడ్డు వేస్తున్న సందర్భంగా ప్రజల తరుపున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సహకారనించిన అధికారులకు తన పంచాయతీ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాను అన్నారు., రోడ్డు నిర్మాణ పనుల్లో సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని రోడ్డు పది కాలాలపాటు నాణ్యతగా ఉండేలా అధికారులు చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ త్రినాథ్ కోరారు. అనంతరం పంచాయతీరాజ్ ఏఈ మురళీకృష్ణ గోపికృష్ణలు మాట్లాడుతూ మండలంలో చేపడుతున్న రోడ్డు పనుల్లో నాణ్యతలో రాజీ పడేదే లేదని, ఎప్పటికప్పుడు నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం జరుగుతుందని అందుకు విరుద్ధంగా ఎక్కడైనా జరిగితే సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు ఉంటాయని. అదేవిధంగా రోడ్డు నిర్మాణం జరిగి ఐదేళ్ల వరకు పూర్తి బాధ్యత సంబంధిత కాంట్రాక్టర్ పై ఉంటుందని. బీటీ రోడ్డు ఎటువంటి గుంతలు ఏర్పడి పూర్తి బాధ్యత కాంట్రాక్టర్ పై ఉంటుందని అంతవరకు కొంతమేరకు బిల్లులు పెండింగ్లో ఉంటాయని కనుక గ్రామస్తులు గాని మరెవరు రోడ్డు నిర్మాణ నాణ్యతా ప్రమాణాల్లో అనుమాన పడాల్సిన పనిలేదని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ జి.సాయి,రమేష్ ,వార్డు సభ్యులు ఎస్.సోదా,పిసా సభ్యులు టి.గణపతి,రాము,ధనుర్జయ్ టి.గోపాల్, అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు,

## గ్రామాల్లో శుభ్రత స్వచ్ఛ సంక్రాంతి

**రాజవొమ్మంగి, జనవరి 8, ప్రభాతవార్త**




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాలు శుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాన్ని తీసుకు వచ్చిందని శరభవరం సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి అన్నారు. శరభవరంలో గురువారం స్వచ్ఛ సంక్రాంతి జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామాలలో చెత్త కుప్పలు, పేడ కుప్పలు తొలగింపు, క్లాప్ మిత్రలకు వేతన బకాయిలు చెల్లింపులు, శానిటేషన్ సేఫ్టీ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈరోజు శరభవరం గ్రామంలో క్లాప్ మిత్రలు గొడుగు వెంకటరమణ, పప్పుల హరినాథ్ కి శానిటేషన్ సేఫ్టీ కిట్స్,కొత్త బట్టలను ఏ. యం. సి చైర్మన్ లోతా లక్ష్మణరావు అందించారు, ఈ కార్యక్రమంలో ఏ. యం. సి చైర్మన్ లోతా లక్ష్మనరావు , పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ పి. శివ, గ్రామసేవక్ బేబీ పాల్గొన్నారు.

## ఘనంగా ఆరోహణ్ 2026 వేడుకలు

- వైద్య వృత్తి అత్యున్నతమైనది మానవత్వంతో రోగులను రక్షించాలి: కలెక్టర్

**పాడేరు,జనవరి8, ప్రభాతవార్త:**



వైద్య వృత్తి కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, అది ప్రాణాలను కాపాడే అత్యంత పవిత్రమైన బాధ్యత అని, కాబోయే వైద్యులు మానవీయ విలువలతో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ హితవుపలికారు. పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఏకైక హిల్ స్టేషన్ అయిన పాడేరులో వైద్య విద్యను అభ్యసించే అవకాశం రావడం విద్యార్థుల అదృష్టం అన్నారు.



కలెక్టర్లు, మంత్రులు చేయలేని పనిని, అంటే పోతున్న ప్రాణాన్ని నిలబెట్టే శక్తి ఒక్క డాక్టర్లకే ఉంటుందన్నారు.. అందుకే వైద్య వృత్తిని దైవంతో సమానంగా భావిస్తారన్నారు. ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ డెడ్ఖి అనే నానుడిని తుడిచిపెట్టి, ప్రతి రోగి ప్రాణాన్ని కాపాడేందుకు కృషి చేయాలి" అని హితబోధ కలెక్టర్ చేశారు.



ఒకప్పుడు మారుమూల గిరిజన ప్రాంతమైన పాడేరులో మెడికల్ కాలేజీ వస్తుందని ఎవరూ ఊహించలేదని, ప్రభుత్వ దూరదృష్టి వల్ల నేడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసి స్తున్నారని ఆయన కొనియాడారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు సెకండ్ ఇయర్ నుండి కమ్యూనిటీ మెడిసిన్ ద్వారా నిరుపేద గిరిజనులకు సేవ చేసే గొప్ప అవకాశం పొందుతారని, ఇది కార్పొరేట్ ఆసుపత్రుల్లో దొరకని గొప్ప అనుభవాన్ని ఇస్తుందని దినేష్ కుమార్ తెలిపారు. కళాశాల ఏర్పాటులో ప్రిన్సిపాల్ మరియు జీజీహెచ్ సూపరింటెండెంట్ హేమలత దేవి చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రారంభంలో ఒక చిన్న గదిలో కార్యకలాపాలు మొదలుపెట్టి, నేడు కొండల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో అద్భుతమైన భవన సముదాయాన్ని నిర్మించుకోవడం వెనుక అధికారుల నిరంతర శ్రమ ఉందని అభినందించారు. ప్రారంభంలో ఇక్కడి వాతావరణం పట్ల భయపడిన విద్యార్థులు, తల్లిదండ్రులకు నేడు ఈ క్యాంపస్ ఒక భరోసాగా నిలిచిందన్నారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొని, జూనియర్లకు ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, అడిషనల్ డి.ఎం.ఇ డాక్టర్ హేమలత దేవి ఖిఆరోహణ్ఖి అంటే అభివృద్ధి మరియు ఉన్నత శిఖరాలను అధిరోహించడం అని అర్థమని పేర్కొన్నారు. విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచి నేటి వరకు జ్ఞానంలో, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంలో అద్భుతమైన ప్రగతిని సాధించారని ఆయన కొనియాడారు. కేవలం చదువులోనే కాకుండా, సాంస్కృతిక, క్రీడా రంగాల్లో విద్యార్థులు చూపుతున్న ప్రతిభ అభినందనీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ వారి ప్రత్యేక చొరవతో కళాశాలలో విద్యార్థుల కోసం ప్లేగ్రౌండ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనివల్ల విద్యార్థులు క్రీడల్లో చురుగ్గా పాల్గొనే అవకాశం కలిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. చివరగా, విద్యార్థులు బాధ్యతాయుతమైన వైద్యులుగా ఎదిగి, సమాజానికి, ముఖ్యంగా గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్స్ డా. లక్ష్మీ కుమారి, డా. పాపరత్నం, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. నరసింహారావు, వివిధ విభాగాల అధిపతులు డా. సురేశ్వర రెడ్డి (జనరల్ మెడిసిన్), డా. వెంకటేశ్వర్లు (మైక్రోబయోలజీ), డా. శ్రీనివాస్ (జనరల్ సర్జరీ), డా. బి. శ్రీనివాస్ (ఆర్థోపెడిక్స్),డా.తమర్భ నరసింగరావు, మరియు ఎపీఎంఎస్ డిఐసి తిశిలీఠీదీది ఈఈ అచ్చం నాయుడు ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు.

## ఐదుగురు ఉపాధ్యాయులకు మెమోలు

**గొలుగొండ జనవరి 8, ప్రభాతవార్త**

మండలంలో ఐదు ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వ్యవహరించి గొలుగొండ, చోద్యం, పోలవరం పాఠశాలలో పనిచేస్తున్న ఐదుగురు ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేశామన్నారు. ఈనెల ఆరో తేదీన మండల ఎంఆర్సి భవనమునకు వచ్చి పనివాళ్లలో విధులకు దూరంగా ఉండటమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని డిఇఓ ఆదేశాలతో మెమోలు జారీ చేసి వివరణ కోరామన్నారు. పాఠశాల పనివేళల్లో విధులు పట్ల నిర్లక్ష్యం వ్యవహరించాలని ఇటువంటి సమాచారం లేకుండా వ్యవహరించారని ఎంఈఓ అన్నారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి..

చీపురుపల్లి జనవరి 8 ప్రభాతవార్త

చీపురుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల ఐదున గడ్డి మందు తాగి గరివిడి మండలం వెదుళ్ళ వలస గ్రామానికి చెందిన జంపాన బుచ్చి వెంకట బంగారాజు 55 అనే వ్యక్తి చికిత్స పొందుతూ విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించినట్లు చీపురుపల్లి పోలీసులు గురువారం వివరించారు. సాయి రంగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన బావమరిది జంపాను బుచ్చి వెంకట రాజు ఎరువులు కొనుగోలు చేయుటకు చీపురుపల్లి కి చేరుకొని ఈనెల ఐదున చీపురుపల్లిలో గడ్డి మందు సేవించి అపస్మారక స్థితికి చేరుకుని చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్సలు నిర్వహించారు అన్నారు. అనంతరం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహిస్తుండగా ఈనెల 7న మృతి చెందినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఏఎస్ఐ శ్రీనివాసరావు వివరించారు.

## సర్వేలో పాల్గొని సమస్యలు పరిష్కరించుకోవాలి : తహశీల్దార్ డి ధర్మరాజు



చీపురుపల్లి జనవరి 8 ప్రభాతవార్త

ప్రభుత్వం రెండో విడతగా మంజూరు చేసిన భూ సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని చీపురుపల్లి తాసిల్దార్ డి ధర్మరాజు రైతులకు సూచించారు. గురువారం నాడు రీసర్వే లో భాగంగా మండలంలోని నడిపల్లి గ్రామంలో జరుగుతున్న సర్వే పనులను ఆయన తన సిబ్బందితో పరిశీలించారు. ప్రధానంగా సర్వే ద్వారా భూముల హద్దులు నిర్ణయించడం జరుగుతుందని రైతులు సర్వేలో పాల్గొని వారి సమస్యలను అధికారులు దృష్టి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చీపురుపల్లి మండలంలోని అలజంగి చీపురుపల్లి పట్టణంలోని పలు సచివాలయాలను తాసిల్దార్ సిబ్బంది పరిశీలన జరిపారు.

## సీఎం సహాయ నిధి పంపిణీ..



చీపురుపల్లి జనవరి 8 ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం నిమ్మలవలస గ్రామానికి చెందిన పట్నాన శ్రీలక్ష్మ కు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 23,603 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును టిడిపి యువనేత, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు నిరంతర కృషితోనే ఈ నిధులు త్వరితగతిన మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్సి భవనానికి శంకుస్థాపం : ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



కురుపాం, జనవరి 8 ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గం జియ్యమ్మవలస మండల కేంద్రంలో సర్వ శిక్ష అభియాన్ రూ.53 లక్షల నిధులు తో నిర్మించనున్న ఎంఆర్సి (మండల వనరుల కేంద్రం) నూతన భవన నిర్మాణానికి గురువారం ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా మౌలిక వసతుల బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎంఆర్సి భవనం ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ, విద్యా ప్రణాళికల అమలు మరింత సమర్థవంతంగా జరిగి, విద్యార్థుల అభ్యాస ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కద్రక కళావతి, జియ్యమ్మవలస ఎంపీపీ బొంగు సురేష్, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంకాడ రామకృష్ణ, అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు దాసరి రామారావు, ఒట్టిగెడ్డ ప్రాజెక్ట్ చైర్మన్ సత్యంనాయుడు, నియోజకవర్గ రైతు అధ్యక్షులు గురాన శ్రీరామ్ మూర్తి నాయుడు, టి.ఎ.సి సభ్యులు కృష్ణబాబు, బీజేపురం పి.ఎ.సి.ఎస్ చైర్మన్ సోములు, మాజీ మండల కన్వీనర్ పల్లా రాంబాబు, మాజీ సమితి అధ్యక్షురాలు వెంపటాపు భారతి, జనసేన నాయకులు పెంట శంకర రావు, ఎంపిడిఓ, మండల విద్యాశాఖ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పనిలో నిపుణత చూపి లబ్ది చేకూర్చవలెను : ఎంపిడివో రత్నం



రామభద్రపురం,జనవరి 8 ప్రభాతవార్త

ఎంపీడీవో ఈరోజు గొల్లపేట గ్రామ సచివాలయం సందర్శించడం జరిగినది. గ్రామ సచివాలయం రికార్డులను తనిఖీ చేయడం జరిగినది.సర్వేలు యొక్క పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగినది. హౌసింగ్ సంబంధించి కొత్తగా అప్లై చేసిన లబ్ధిదారులు జియో టాకింగ్ చెసే చేయడం జరిగింది. రామభద్రపురం గ్రామపంచాయతీలో జరుగుతున్నటువంటి ఉపాధి హామీ పనులను కూడా తనిఖీ చేయడం.ఏవో సన్యాసిరావు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ ఐటీఐ కాలేజ్‌కి ఫ్లెక్స్ చూపించండి ప్లీజ్ ..!

సాలూరు జనవరి 8 ప్రభాతవార్త



సాలూరు పట్టణ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ) కాలేజ్ భవన నిర్మాణానికి తక్షణమే సొంత స్థలం కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద నిరసన చేపట్టింది.జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రవి కుమార్ మాట్లాడుతూ ఐటీఐ కాలేజ్ మంజూరై 16 ఏళ్ల గడిచినా ఇప్పటికీ స్థలం కేటాయించ కపోవడం దురదృష్టకరమన్నారు. ప్రతి ఏటా వందలాది మంది విద్యార్థులకు సాంకేతిక విద్య అందిస్తున్న ఐటీఐ ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతుండంతో స్టూడెంట్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా గతంలో ఐటీఐ భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసినప్పటికీ స్థలం లేకపోవడంతో ఆ నిధులు వెనక్కి వెళ్లాయన్నారు. అందుకే తక్షణమే ఐటీఐకి సొంత స్థలం కేటాయించి విద్యార్థుల భవిష్యత్తును ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డైట్‌లో 21న జిల్లా స్థాయి రంగోత్సవ్ పోటీలు

నెల్లిమర్ల, జనవరి 8, ప్రభాతవార్త

ఇక్కడి వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాలలో ఈ నెల 21న పాఠశాల విద్యార్థులకు జిల్లా స్థాయి లో రంగోత్సవ పోటీలు జరుగుతాయని జిల్లా విద్యాశాఖాధికారి యు. మాణిక్యాలనాయుడు ఒక ప్రకటన లో తెలిపారు. మండల స్థాయిలో 6,7,8 తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహించి ఆ విజేతలను జిల్లా స్థాయి పోటీలకు పంపాలని తెలిపారు. పిల్లల్లో ఆనందం, ఉత్సాహం పెంచుతూ వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడటం దీని లక్ష్యమని ఆయన వివరించారు. విద్యార్థుల సహజ కళ ప్రతిభను గుర్తించి, పెంపొందించడమే రంగోత్సవ్ ఉద్దేశ్యమని ఆయన వివరించారు. చిత్రలేఖన పోటీలు (భారత స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలను గీయడం), తెలుగు ఇంగ్లీష్ భాషల్లో హ్యాండ్ రైటింగ్ (హస్తలేఖన) పోటీలు జరుగుతాయని ఆయన తెలిపారు. జిల్లాస్థాయి విజేతలకు రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 23వ తేదీన విజయవాడ పోరంకిలోని మురళి రిసార్ట్‌లో జరుగుతాయని డీఈవో మాణిక్యాల నాయుడు వివరించారు.(7) రాష్ట్ర స్థాయి పోటీలు 23, జనవరి 2026న మురళి రిసార్ట్, పోరంకి, విజయవాడ నందు నిర్వహించ బడతాయి. వివరాలకు ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డి. అప్పలనాయుడు,(9440 33 80 45) ఎం రమేష్, సీనియర్ లెక్చరర్( 9490 37 63 84) లను సంప్రదించాలని ఆయన సూచించారు.

## రవాణా శాఖ, ఆర్టీసి సిబ్బందికి నేత్ర పరీక్షలు



పార్వతీపురం, డిసెంబర్8, ప్రభాతవార్త

డ్రైవర్లకు కంటిచూపు ముఖ్యమని, దృష్టి దోషాలకు సకాలంలో చికిత్స తీసుకోవాలని కంటి చూపు సక్రమంగా ఉంటే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా గురువారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డ్రైవర్లు, ఆర్టీసి సిబ్బందికి ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య విభాగపు ఆప్తాల్మిక్ ఆఫీసర్ కృష్ణారావు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా రవాణా శాఖ అధికారి దా.భాస్కరరావు ఆదేశాలు మేరకు నిర్వహించినట్లు తెలిపారు. కంటి చూపులో లోపం ఉన్న వారికి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని ప్రోగ్రామ్ మేనేజర్ డా.సూర్య కౌశిక్ తెలిపారు. జిల్లా రవాణాశాఖ అధికారి దుర్గా ప్రసాద్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ కాశీరాంనాయక్, సుమన్ కుమార్, డిపో మేనేజర్ బిడ్డగారావు, ఆరోగ్య పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 104 వాహనాలను ప్రభుత్వమే నిర్వహించాలి

నెల్లిమర్ల, జనవరి 8, ప్రభాతవార్త

104 వాహనాలు,ఉద్యోగస్తులను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించాలని ఆ ఉద్యోగుల సంఘం నాయకులు డి. జగన్మోహన్ ఎం.శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మండలంలోని బొప్పడాం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తు, ప్రజా సంజీవని గా పేరుతెచ్చుకున్న 104 వాహనాల సిబ్బంది మానవ సమస్యల వలలో చిక్కుకొని పున్నారని అన్నారు. 104 ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టినట్లు వారు వివరించారు. ప్రస్తుత యాజమాన్యం అయిన భవ్య హెల్త్ కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం కూడా ఉద్యోగుల సంక్షేమం పట్ల ఏమాత్రం పట్టించుకోకుండా ఉద్యోగుల మీద తీవ్రమైన ఒత్తిడి పెట్టి పనిచేయిస్తున్నా నిబంధనలను ఏ మాత్రం పాటించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే భవ్య యాజమాన్యం యూనియన్ ప్రతినిధులు తో చర్చించి సమస్యలను పరిష్కరించాలని జగన్మోహన్, శ్రీనివాస్ డిమాండ్ చేశారు.



## సచివాలయాలను సందర్శించిన డిఎల్‌డిఓ

మక్కువ జనవరి 8 ప్రభాతవార్త

మక్కువ, కాశీపట్నం గ్రామ పంచాయితీలలో డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ నల్లి రమేష్ రామ సందర్శించడం జరిగింది. సదురు కార్యక్రమంలో ఫ్యామిలీ ముస్తాబు గురించి, మరుగు దొడ్లు వాడకం గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి, పరిసరాలు పరిశుభ్రత, మొక్కలు నాటడం గురించి, ప్లాస్టిక్‌ను దశలవారీ నిషేదించాలని, తడి చెత్త, పొడి చెత్త కోసం విడి విడిగా డస్ట్ బిన్‌లు వాడాలని గ్రామ ప్రజలు అందరికీ అవగాహన కలిపించడం జరిగింది. యు ఎఫ్ ఎస్ సర్వే, మరియు పాస్ పుస్తకాలు పంపిణీ పరిశీలించారు. సచివాలయం సిబ్బందికి అవగాహన కల్పించి తగు సూచనలు ఇచ్చారు. ఎంపీడీఓ - అర్జున రావు, డిప్యూటీ ఎంపీడీవో ఎల్ ఫణి భూషన్, మక్కువ ఈవో బెహరా శ్రీనివాసరావు,పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

నెల్లిమర్ల, జనవరి 8, ప్రభాతవార్త



పూసపాటి రేగ మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పూసపాటిరేగ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు చేతుల మీదుగా అందజేశారు. పోరాం గ్రామానికి చెందిన నలుగురు బాధితులు బుర్లె విజయశంకర్ వెంపడాపు లక్ష్మ. కర్రోతు భూలక్ష్మ. రెడ్డి జ్యోతి లకు 1,51,033లను చెక్కుల రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మహంతి చిన్నం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఆకిరి ప్రసాద్, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు విక్రం జగన్నాథం, పార్టీ నాయకులు ఆకిరి జగదీష్, చందక ఆనంద్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## తోటపల్లి ఐటిడిఏ పార్కు వద్దగాయపడిన స్కూటరిస్ట్ మృతి

గరుగుబిల్లి,జనవరి 8 ప్రభాతవార్త

ఈ నెల 5 వ తేదీన గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన సంఘటనలో తీవ్రంగా గాయపడిన తోటపల్లి గ్రామానికి చెందిన స్కూటర్టిస్ మార్కొండ ఆనందరావు వైజాగ్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ఈ రోజు తోటపల్లిలో వందలాదిమంది బంధువులు, అభిమానుల అశ్రునయనాల మధ్య దహన సంస్కారాలు నిర్వహించారు. మృతుడు తోటపల్లి దేవస్థానం పూర్వ ప్రైవేట్ ట్రస్ట్ కార్యదర్శి, కోశాధికారిగా పనిచేసిన కీర్తి శేషులు మార్కొండ అప్పలస్వామి నాయుడుగారి కుమారుడు. మృతుడు ఆనందరావు తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ ప్రతి దేవుని కల్యాణంలో స్వామివారి ఊరేగింపుకు స్వంత ట్రాక్టర్ ను ఉచితంగా నడిపేవాడు. గ్రామంలో ఎవరు చనిపోయినా.. తన ట్రాక్టర్ తో కావేటిలో కట్టెలు వేయటం నుండి సహాయ సహకారాలు అందించే వాడు.. అదేరోజు ఉదయం తోటపలి గ్రామానికే చెందిన మరో వ్యక్తి పార్వతీపురం నుండి వస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించడం, ఆ వ్యక్తి బంధువు లను పార్వతీపురంలో బస్సు ఎక్కించ దానికి వెళ్తూ ఆనందరావు ప్రాణాన్ని కోల్పోవడం అందర్నీ వేధిస్తుంది. 46 సంవత్సరాల వయస్సులో చని పోయిన కొడుకు మరణవార్త విని ఆనందరావు తల్లి (90 సం.)రోదన అందర్నీ కలసి వేసింది. సాయంత్రం 6గంటలు..6.30 గంటలు మధ్య... మెయిన్ రోడ్ మీద.. ఐటిడిఎ పార్కుకి కేవలం 100 అడుగుల దూరంలో ప్రమాదం జరిగినా ప్రమాదం చేసిన వ్యక్తి తప్పించుకు పోవడం మరింతగా బాధిస్తుందని ప్రజలు భావిస్తున్నారు. ఆ సమయంలో పార్వతీపురం నుండి వస్తున్న చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ తిరుపతిరావు అంబులెన్స్‌కి ఫోన్ చేసి పార్వతీపురం ఏరియా హాస్పిటల్‌లో చేర్పించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఐటిడిఎ పార్కు సమీపంలో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని, గతంలో కిరాయి మనుషులతో భర్తను చంపించిన భార్య సంఘటనతో పాటు చాలా ప్రమాదాలు జరుగుతున్నా ఆ ప్రాంతంలో క్లోజ్ సర్క్యూట్ టెలివిజన్ కెమేరాలు (సీ.సీ. కెమెరాలు) ఏర్పాటు చేయక పోవడం వల్ల దోషులు తప్పించుకు పోతున్నారు.. పోలీస్ అధికారులు ఖడ్గవలస, ఎర్రన్నగుడి దగ్గరున్న అన్ని సీసీ టీవీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని, ఐటిడిఎ పార్కుతో పాటు మిగతా ప్రాంతాలలో కూడా సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. అదే విధంగా ఈ సంఘటన చూసిన ప్రత్యక్ష సాక్షులు,ప్రమాద వివరాలు తెలిస్తే దయచేసి తెలియజేయ వలసినదిగా కోరుతున్నామన్నారు.

## దివ్యాశీగుల పాఠశాలలో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు



గరివిడి జనవరి,8 ప్రభాతవార్త

శ్రీరాం నగర్ స్త్రీ శిశు సంక్షమ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యా శీగుల పాఠశాల లో గురువారం జరిగిన ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. శ్రీరాం నగర్ లయన్స్ క్లబ్ సౌజన్యం, ఫేకర్ జి.ఎం.రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాలు ఉత్సాహ వాతావరణంలో ఆనందోత్సాహాలు మధ్య వేడుకగా జరిగాయి. సంప్రదాయ వస్త్ర ధారణలో పిల్లలు, పెద్దలు పాల్గొని భోగి మంటలు వేశారు. సంస్కృతి, సంప్రదాయాలు మేళవించే విధంగా డూ డూ బసవన్నలు వేషధారణ, సన్నాయిలు మోత, గొబ్బెమ్మలు రశీగవల్లులు,గశీగెరెద్దులు మధ్య భోగి మంటలు వేసి కన్నుల పండువగా సంక్రమణం ఉత్సవాన్ని నిర్వహించారు. దివ్యాశీగ విద్యార్థుల మోముల్లో ఆనందాన్ని నింపడం తోపాటు వారిలో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తించారు. ఎంతో సంబరంగా సాగిన వేడుకల్లో ఫేకర్ జనరల్ మేనేజర్ జివి ఎం.రామకృష్ణ, పెర్సనల్ ఆఫీసర్ వైఆర్ వి సూర్యనారాయణ, లయన్స్,లియో ప్రతినిధులు వేణు, గోపాల్ వర్మ,బొడ్డేపల్లి ప్రసన్న కుమార్, సీనియర్ కార్మిక నాయకులు ముదునూరు జగన్నాధరాజు, పాఠశాల సిబ్బంది పి.కుమార్, పాత్రుడు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

నెల్లిమర్ల, జనవరి 8, ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ విశిష్టతను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రేఖ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 అండ్ 2 ప్రాజెక్టు అధికారులు అప్పారావు, శ్రీని వాసరావుల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వేసిన ముగ్గులతో కళాశాల ప్రాంగణం అంతా ఆహ్లాదకరంగా మారింది.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేఖ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ కొత్త పళ్ళ తీస్తుందని, ఆనందమయం చేస్తుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె. రేఖతో పాటు వైస్ ప్రిన్సిపల్ అప్పారావు, ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ జైపాల్‌రావు, అకడమిక్ కోఆర్డినేటర్ రూపవాణి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 పిఓ కర్రోత్ శ్రీనివాస్‌రావు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సంక్షమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు




నెల్లిమర్ల, జనవరి 8, ప్రభాతవార్త

రైతు సంక్షమమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగారు రాజు అన్నారు. పూసపాటిరేగ మండలం లంకలపల్లి పాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ రీ సర్వే ప్రాజెక్టు నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి కర్రోతు బంగార్రాజు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. బంగార్రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పబ్లిసిటీ కోసం పాసుబుక్కుల పైన సర్వే రాళ్లపై ఎక్కడపడితే అక్కడ తన ఫోటోలను పబ్లిసిటీ పిచ్చితో వేసి ప్రజాధనాన్ని వృధా చేశారని విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వం అలా కాదని ప్రజలకు ఉపయోగపడే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు పాసుబుక్కులపై ఎవరి ఫోటోలు లేకుండా రాజముద్రతో పాస్ బుక్కులు ఈరోజు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకర్రావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఆకిరి ప్రసాద్, తహశీల్దార్ ఎన్వీ రమణ, పార్టీ నాయకులు ఇనపకుర్తి శ్రీను, రౌతు నారాయణప్పారావు,పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న నృత్య రూపకాలు ..అలరించిన స్కిట్ ప్రదర్శనలు

గరివిడి జనవరి,8 ప్రభాతార్త



గరివిడి పశువైద్య కళాశాల వేదికగా గత నాలుగు రోజులుగా జరుగుతున్న అంతర్ కళాశాలల ఆటలు, సాంస్కృతిక, సాహిత్య పోటీల్లో పశు వైద్య విద్యార్థులు ప్రదర్శిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను తన్మయత్వ పరుస్తున్నాయి. నృత్య రూపకాలు సభికులను ఆకట్టుకోగా, స్కిట్ ప్రదర్శనలు అక్కడివారిని అలరించాయి. తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వ విద్యాలయం సౌజన్యం తో గరివిడి పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 5 నుండి 10 వరకు జరుగుతున్న ఆటలు, సాహిత్య, సాంస్కృతిక పోటీలు ఎంతో ఉత్సాహ వాతావరణంలో కన్నుల పండువగా సాగుతున్నాయి. ఒక పక్క విద్యార్థుల ఆటలతో క్రీడా ప్రాంగణంలో కోలాహలం చోటు చేసుకోగా, మరోపక్క కళా వేదికపై విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు తో కళామతల్లి పులకించి పోయింది. క్రీడాభిమానులు,కళాభిమానులతో కళాశాల కళ కళ లాడుతోంది. పోటీలకు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కెన శ్రీను,డాక్టర్ బి.జయ చంద్ర(తిరుపతి), డా. వైఆర్ అంబేద్కర్, డా.జ్యోతి శ్రీ పర్యవేక్షస్తున్నారు.



## విజన్ బిల్డింగ్‌పై శిక్షణ

కొత్తవలస, జనవరి 8ప్రభాతవార్త

వెలుగు మండల కార్యాలయంలో ఏపిఎమ్ వెంకటరమణ ఆధ్వర్యంలో మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులకు విజన్ బిల్డింగ్‌పై గురువరం మండల స్థాయి శిక్షణా కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆరోగ్యం, విద్య, సుస్థిర జీవనోపాది, వ్యవసాయం, సామాజిక భద్రతలపై మహిళలకు అవగాహన కల్పించిరి. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు సిసిలు అప్పలస్వామి, అప్పల నాయుడు, భారతి, పద్మావతి, విఓఏలు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## కోటికి పెంట గ్రామానికి మంత్రి చొరవతో సబ్ రేషన్ డిపో



పాచి పెంట జనవరి 8 ప్రభాతవార్త

నూతనంగా కోటికి పెంట లో ఏర్పాటు చేసిన సబ్ రేషన్ డిపో మన మంత్రి జి.సంధ్యారాణి చొర వతో గురువారం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మతల బలరాం ప్రారంభించారు. గతంలో ఈ డిపో కొట్టుకు పెంట పంచాయితీ కొత్తవలసలో రేషన్ కొరకు డిపోకు సుమారు 10 కిలోమీటర్లు కాలినడకతో వినియోగదారులు వచ్చి తీసుకెళ్లేవారు. విషయాన్ని కొట్టుకు పెంట గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆమె తక్షణమే స్పందించి కొడుకు పెంట గ్రామానికి సబ్ రేషన్ డిపోను మంజూరు చేసి ఆ గ్రామ పంచాయతీ పరిధిలో డిపో డీలర్‌కు నోటిఫికేషన్ విడుదల చేశారు. మేరకు కొట్టుకు వెంట గ్రామానికి చెందిన బీసీ కులానికి చెందిన తిరుపతిరావును నియమించారు. గ్రామంలో సుమారుగా 350 రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పాచిపెంట మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మతల బలరాం కేస లి పిఎసిఎస్ అధ్యక్షులు మాదిరెడ్డి మధ్య రావు కోటికి పెంట పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాకోటి పాపారావు మర్రి మహేష్ సలాది సత్యనారాయణ మర్రి మోహనరావు పాచిపెంట మండల రెవెన్యూ డిప్యూటీ తాసిల్దారు రంగారావు సివిల్ సప్లై డిటి హేమలత సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొత్తబగ్గాములో "రైతు క్షత్ర పాఠశాల"

గజపతినగరం,జనవరి 8 (ప్రభాతవార్త)



మండలంలోని కొత్తబగ్గాము గ్రామంలో వ్యవసాయ అధికారులు రైతు క్షత్ర పాఠశాల అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి గోవిందమ్మ మాట్లాడుతూ, రైతును శాస్త్రవేత్తగా తీర్చి దిద్దాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. రైతులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వరిపంటలో తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి సాధించుట, మిత్ర పురుగులు సంరక్షణ, శత్రు పురుగుల నివారణ, నాణ్యమైన పంట వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. కిరణ్ కుమార్, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యానికి పటిష్టమైన చర్యలు



పాచిపెంట, జనవరి 8, ప్రభాతవార్త

నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్‌లో భాగంగా ప్రకృతి సేద్యం పక్కాగా నిర్వహించాలనే ఉద్దేశంతో ప్రకృతి సేద్య రైతుల పొలాలను జియో ట్యాగ్గింగ్ చేయాలని ప్రకాష్ అన్నారు. మండలంలో మంచాడవలస గ్రామంలో ఐసిఆర్‌పిలు రైతుల పొలాలను జియో టాకింగ్ చేసే విధానాన్ని పరిశీ లించారు. జియో టాకింగ్ చేసిన తర్వాత అమల ఏ ప్రకృతి సేద్య కార్యక్రమాల పరిశీలన మరింత సులువుగా కచ్చితంగా ఉంటుందని కాబట్టి ప్రకృతి సేద్య సిబ్బంది తప్పనిసరిగా రైతులతో ప్రకృతి వ్యవసా యం చేయించి లేదా ప్రకృతి వ్యవసాయం చేయడానికి ముందుకు వచ్చిన రైతుల పొలాలను జియో ట్యాగ్ చేయా లని తెలిపారు. అన్ని వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని ప్రకృతి సేద్యాన్ని విస్తరించాలని ప్రకృతి సేద్య విధానాలు రైతులకు కచ్చితంగా చేరవేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇప్పటినుండి జియో టాకింగ్ విధానాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ప్రకృతిసేద్య జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎం.శ్రావణ్‌కుమార్ నాయుడు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతి ఏంటి? : ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్‌బాబు విమర్శ

నెల్లిమర్ల, జనవరి 8, ప్రభాతవార్త

ఉమ్మడి రాష్ట్రంలోనూ, విభజన అనంతరం ఏపీలోనూ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు ఒక్క సాగునీటి ప్రాజెక్టునైనా పూర్తిచేశారా? అని ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు ప్రశ్నించారు. గురువారం మండలంలోని మొయిద విజయరామపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దాదాపు 16 ఏళ్ల పాటు సీఎంగా ఉన్నా ఒక్క ప్రాజెక్టుకు కూడా స్పష్టమైన రూపకల్పన చేయలేదని, అయినా 90 శాతం ప్రాజెక్టులు తానే పూర్తిచేశానని చెప్పడం విస్మయకరమన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్రెడ్డి జలయజ్ఞం కార్యక్రమం ద్వారా భారీ వ్యయంతో అనేక సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి, 44 ప్రాజెక్టులను పూర్తి చేసి రాష్ట్రానికి అంకితం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాల పేరుతో ఏపీ హక్కులను తాకట్టు పెట్టడం సరికాదన్నారు. 2019 తర్వాత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లారని, ఆయనకు పేరు వస్తుందనే అక్కసుతోనే గత 19 నెలలుగా పనులను నిలిపివేశారని ఆరోపించారు. ఈ విషయంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి వ్యవహరించడం ద్వారా రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే తారకరామతీర్థ సాగర్ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇప్పటికీ న్యాయం జరగలేదని, వారికి వెంటనే పునరావాసం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో అట్టాడ శ్రీను, సామాంతుల రమణ, తాడ్డి పైడినాయుడు, మీసాల గణ, సంతోష్ సూరినాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రహదారి నిబంధనలను విద్యార్థులు తెలుసుకోవాలి: మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రావ్య

విజయనగరం, జనవరి 8, ప్రభాతవార్త



ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రావ్య సూచించారు. నగరంలోని ఫోర్ట్ సిటీ పాఠశాలలో గురువారం రహదారి నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రావ్య ముఖ్యఅతిథిగా హాజరై నిబంధనల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ సంకేతాలు పాటించాలని, రోడ్లు దాటినప్పుడు ఎడమ, కుడి వైపు చూసి దాటాలని పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ పత్రాలు వాహనంతో పాటే వెంట వుండాలని, ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ కట్టుకోవాలని, మద్యం సేవించి డ్రైవ్ చేయడం నేరమని ఆమె వివరించారు. ఈ విధంగా ప్రయాణిస్తే ప్రమాదకరమని, వేగంకన్నా ప్రాణం మిన్న అని తెలిపారు. స్కూల్ జోన్, ఆసుపత్రి ప్రాంతాలలో వాహనాలను నెమ్మదిగా నడపాలని, డ్రైవింగ్ చేసి నప్పుడు ఫోన్లో మాట్లాడరాదని, బస్సు పూర్తిగా ఆగిన తర్వాతే ఎక్కాలని లేదా దిగాలని, విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని మొద లగు అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ రొయినాఖాన్, డైరెక్టరు మధు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతికి ముస్తాబవుతున్న రాజా కాలేజ్ రోడ్డు



బొబ్బిలి, జనవరి 8 ప్రభాతవార్త:

గత కొన్ని సంవత్సరాలుగా ఆర్టీసీ కాంప్లెక్స్ రాజా కళాశాల మీదుగా దాడి తల్లి గుడి వరకు మరమ్మత్తులకు గురై పెద్ద పెద్ద గోతులు ఏర్పడి నానా అవస్థలు పడుతున్న పట్టణ, గ్రామీణ ప్రజలకు తీవ్ర అసౌకర్యం నెలకొంది. ఈ రోడ్డుపై వెళ్లాలంటే నరక యాతన పడాల్సి వస్తోంది. ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే రంగారావు ప్రత్యేక చొరవ తీసుకొని మరమ్మతులకు నిధులు మంజూరు చేయించి పండగ నాటికి రోడ్డును ప్రజలకు అందజేయాలనే ఉద్దేశంతో కాంట్రాక్టర్‌తో సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయిస్తున్నారు. ఈ పనులను మున్సిపల్ చైర్మన్ ఆర్.శరత్ బాబు, డీఏ కిరణ్ కుమార్ పనులను పరిశీలిస్తున్నారు. ఈ రోడ్డు బాగుపడటంతో పట్టణ ప్రజలు ఎమ్మెల్యేకు చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో కాలంగా ఇబ్బంది పడుతున్న ప్రజలు హాయిగా ఈ రోడ్డుపై ప్రయాణం సాగిస్తున్నారు.

## తల్లి బిడ్డ ఆరోగ్యమే ప్రధాన లక్ష్యం : పీడీ విమల రాణి

చీపురుపల్లి, జనవరి 8 ప్రభాతవార్త :



అంగన్వాడీ కేంద్రాల ద్వారా తల్లి బిడ్డల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని విజయనగరం జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విమల రాణి అన్నారు. గురువారం చీపురుపల్లి ప్రాజెక్టులో విజయ కాలనీ, న్యూ కుమార కాలనీ, మెట్ట కాలనీ, అంగన్వాడీ సెంటర్లను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్ఎల్ఎం రిమోట్ లెర్నింగ్ మెథడ్ యాక్టివిటీస్‌లో ఉన్న యాక్టివిటీస్ చూసి దాని ప్రకారం ప్రీస్కూల్ జరిపించవలసిందిగా ఆదేశించారు. అలాగే బరువు తక్కువగా ఉన్న పిల్లలకి ఎన్.ఆర్.సికి పిల్లలను పంపించమని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా తల్లి బిడ్డలకు అవసరమైన సేవలను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సిడిపిఓ నాగమణి, సూపర్‌వైజర్ శశికళ, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శప్రాయులు మేరమ్మ
## డా.తేజ్ రతన్ రాజ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



వీరఘట్టం, డిసెంబరు 8 ప్రభాతవార్త

విద్యారంగంలో విశేష కృషిని కనబరిచిన మేరమ్మ ఎందరికో ఆదర్శప్రాయులని, ఆమె అకాల మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని స్థానిక శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రం వీరఘట్టంలోని మేరమ్మ స్వగృహానికి వెళ్లి ఆమె కుమారుడు డా.తేజ్ రతన్ రాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన సందర్భంగా మాట్లాడారు. మేరమ్మ తన ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో అంకిత భావంతో పనిచేసి ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. దైవంగా భావించే ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ అందరి మన్ననలు పొందారని ఆయన కొనియాడారు. మేరమ్మ లేని లోటు విద్యా వ్యవస్థకు తీరని లోటని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు డాక్టర్ తేజ్ రతన్ రాజ్, ఆమె సోదరులు డివిజనల్ పిఆర్ఓ నత్తల రాజు, హెల్త్ డిపార్ట్‌మెంట్ నత్తల కళ్యాణ ప్రసాద్‌లను ఓదార్చి నేనున్నానంటూ ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. శాసన సభ్యులు వెంట టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, కళింగ కోమటి రాష్ట్ర డైరెక్టర్ తూముల రమేష్, కూటమి నాయకులు జంపు శేఖర్, బి.హరి, నత్తల జాకబ్ దయానంద్, సైల శశిభూషణరావు, నవిరి భాస్కరరావు, నత్తల ధనుంజయరావు, నవిరి కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## వార్త పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన జగన్నాయకులు

సంతబొమ్మాళి, జనవరి 8 ప్రభాతవార్త



సంచలన వార్తలు సమహారం వార్త దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్‌ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి కెల్లి జగన్నాయకులు (గోవింద్) గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలు నిర్భయంగా వెలుగులోకి తెచ్చి ప్రజలు పక్షాన నిలిచేది వార్త పత్రిక అని ఆయన అన్నారు. 29 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వార్తపత్రిక ప్రజలు గుండెల్లో చిర స్థాయిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజిఎస్ క్షేత్ర సహాయకులు కృష్ణారావు, యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి వుండాలి



కోటబొమ్మాళి, జనవరి 8 (ప్రభాతవార్త)

యువత వారి కోసం రూపొందించబడిన చట్టాలపై అవగాహన కలిగి వుండాలని స్థానిక ఫుల్ అడిషనల్ సివిల్ జడ్జి ఎస్‌వాణి తెలియజేసారు. గురువారం కోట బొమ్మాళి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో స్వామి వివేకానంద వారి జయంతి వారోత్సవాల సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును సివిల్ జడ్జి నిర్వహించారు. 5 జనవరి నుండి 12 జనవరి వరకు స్వామి వివేకానంద వారి జయంతి ఉత్సవాలలో భాగంగా జాతీయ యువజన ఉత్సవాలలో భాగంగా ఈ సదస్సులో యువత యొక్క అభివృద్ధి, మత్తు పదార్థాల నిరోధం అంశాలపై సదస్సును నిర్వహించారు. యువత ఉన్నత విద్యను అభ్యసించి మంచి మార్గంలో వారి జీవితాలను తీర్చిదిద్దుకోవాలని, అదే విధంగా వ్యసనాలకు, మత్తు పదార్థాలకు మరియు మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని విద్యార్థులకు సూచించారు. స్వామి వివేకానంద జీవితమే యువతకు మార్గదర్శకం మరియు వ్యసనాలు లేకుండా ఉంటే దేశ అభివృద్ధికి మూల స్తంభాలని, అదే విధంగా యువత వ్యసనాలు మరియు మత్తు పదార్థాలు లేదా మాదక ద్రవ్యాల బారిన పడకుండా యువత జాగ్రత్త పడాలని అపరిచితుల ద్వారా ఇటువంటి మాదక ద్రవ్యాలు లేదా మత్తు పదార్థాలు ద్వారా యువత వారి యొక్క భవిష్యత్తును కోల్పోతున్నారని తెలియజేసారు. డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు, యువతే దేశానికీ భవిత అని వక్తలు స్లోగన్స్ తెలిపారు. చెడు అలవాట్లు మరియు మాదక ద్రవ్యాలు కలిగి ఉండడం కూడా నేరమని దానికి తీవ్రమైన జైలు శిక్షలు, జరిమానాలు ఉన్నాయని తెలియజేసారు మరియు ప్రతిజ్ఞ చేసారు. ఈ సదస్సులో కోటబొమ్మాళి న్యాయవాది వెలమల అప్పలనాయుడు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.అప్పారావు, పోలీస్ సిబ్బంది మరియు కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గున్నారు.

## జిల్లా విస్తృత స్థాయి పదాధికారుల సమావేశం

శ్రీకాకుళం, జనవరి 8 ప్రభాతవార్త:



శ్రీకాకుళం నారాయణ నర్సింగ్ కాలేజ్‌లో జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా విస్తృత స్థాయి పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ మట్టా ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ చేపట్టనున్న కార్యక్రమాల గురించి, ప్రతి కార్యక్రమంలో కార్యకర్తలందరినీ భాగస్వాములను చేస్తూ పార్టీ భావజాలాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే విషయాన్ని పార్టీ శ్రేణులందరికి తెలిపారు. జిల్లా అధ్యక్షులు, బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ మట్టా ప్రసాద్‌ను దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాల్, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబ్జి, సెవ్వనా ఉమామహేశ్వరీ, పూర్వ జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు చింతు పాపారావు, పేడాడ సూరపునాయుడు, బీజేపీ నాయకులు పోకాకోటి సింహాచలం, జిల్లా ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల నాయకులు, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో లోపాలు ఉంటే చర్యలు : రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు

సీతంపేట, జనవరి 8 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు. ఆశ్రమ పాఠశాలలల్లో చదువుతున్న విద్యార్థులకు అందజేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎలాంటి లోపాలు ఉన్నా చర్యలు తప్పవని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు స్పష్టం చేశారు. గురువారం సీతంపేట మండలంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలు, ఆశ్రమ పాఠశాలలు, డీలర్ డిపోలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హుద్దుబంగి డీలర్ డిపోలో రికార్డు నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జామి తోట అంగన్వాడీ కేంద్రం రిజిస్టర్ బుక్‌లో ఉన్న తప్పులు సవరించి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. హుద్దుబంగి గిరిజన బాలికల ఆశ్రమం పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మెనూలో కూర పరిమాణం తగ్గించి విద్యార్థులకు అందజేయడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో సరఫరా చేస్తున్న గుడ్డు పరిమాణం చిన్నగా ఉండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం అసంతృప్తి చెందారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వంటలు లోపాలు ఉన్నాయని వాటిని సరి చేయాలని అధికారులను ఆదేశించారు. సివిల్ సప్లై అధికారులు అసిస్టెంట్ మేనేజర్ చిన్నిక్రిష్ణ, సిఎస్‌డి టి రమేష్, సన్యాసిరావు, అసిస్టెంట్ డైరెక్టర్ డీశావో రామకృష్ణ, జీసీడీఓ భారతి, ఎంఈఓ ఆనంద రావు. వెంకట నాయుడు, ఫుడ్ సేఫ్టీ అధికారి వినోద్ కుమార్, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

## రైతన్నల సుదీర్ఘ భూ సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన

ఆముదాలవలస, జనవరి 8 (ప్రభాతవార్త)



ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డు రావికంటిపేట గ్రామ పరిధిలో అచ్చన్నపేట రెవెన్యూ ప్రాంతంలో ఏళ్ల తరబడి రైతన్నలను వేధించిన 22ఏ నిషేధిత జాబితాలోని రాంగ్ ఎంట్రీ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్లిష్ట సమస్యను సీరియస్‌గా తీసుకుని, సంబంధిత రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసి సమస్యను పరిష్కరించడం జరిగింది న్నారు. గత వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఈ సమస్యను గాలికి వదిలేసారని, రైతన్నల ఘోషను పట్టించుకోలేని దౌర్భాగ్యమైన స్థితిలో ఆనాటి వైసీపీ హయాంలో నిర్లక్ష్యానికి గురై, భూములపై హక్కులు లేక రైతన్నలు ఎదుర్కొన్న ఇబ్బందులను గ్రహించి మునిగిపు ఫలాలను నిర్ణయించి నిషేధిత జాబితాలో పొరపాటుగా చేర్చబడిన భూములను పరిశీలించాలని, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పోరాడి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంతో రైతన్నల కళ్లలో ఆనందం వెల్లివిరిసిందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు.

## ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

రాజాం, జనవరి 8 (ప్రభాతవార్త):



రాజాం పట్టణంలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరుగుతోంది. రోడ్లు విస్తీర్ణమైనప్పటికీ ట్రాఫిక్‌ను మాత్రం నియంత్రణ చేయడం లేదు. ఇటీవల ట్రాఫిక్ సమస్యల వలన వాహన ప్రమాదాలు బారినపడి మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయి. ముఖ్య కూడళ్లు వద్ద ఆటోలు, నిలిపివేసే పరిస్థితులు నెలకొన్నాయి. అంబేద్కర్ జంక్షన్ నుండి బొబ్బిలి వెళ్లే రోడ్డులో ఆటోలు ఎక్కడబడితే అక్కడ నిలిపివేయడంతో ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువవుతుంది. అసలే పండగ సీజన్. ఈ సీజన్‌లో ట్రాఫిక్ సమస్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ ట్రాఫిక్ నియంత్రణ విషయంలో పోలీసులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ ట్రాఫిక్ నియంత్రణ విషయంలో పోలీసులు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## కొండంపేట మురుగు కాలువల్లో పూడిక తీత చర్యలు ఎక్కడ!



రాజాం, జనవరి 8, ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కొండంపేట గ్రామంలో మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం చాలా రోజులుగా తొలగించక పోవడంతో కాలువల్లో ఉన్న మురికి నీరు ఉండి దోమలు, ఈగల వలన ఇబ్బందులు పడవలసి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. అలాగే రాత్రి సమయంలో దోమలు వలన చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ విషయంపై మున్సిపల్ సిబ్బందికి చాలాసార్లు తెలియచేసినా ఎటువంటి పురోగతి కనిపించలేదు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి మురుగు కాలువల్లో పేరుకుపోయిన పూడికలను తొలగించ వలసిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## డాక్టర్ నల్లి నరేష్ జ్ఞాపకార్థంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

పాతపట్నం, జనవరి 8 ప్రభాతవార్త:



మండలంలోని కొరసవాడ గ్రామంలో అమ్మ మెడికల్ కేర్ డా.నల్లి ఉమాదేవి ఆధ్వర్యంలో శ్రీకాకుళం కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో డాక్టర్ నల్లి నరేష్ జ్ఞాపకార్థంగా గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఈ వైద్య శిబిరానికి పాతపట్నం మండల పరిసర ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు చేశారు. ముఖ్యంగా బీపీ, షుగర్, ఈసీజీ, మరియు టుడీ ఈకో (హార్ట్ స్కాన్) వంటి పరీక్షలను ఉచితంగా చేసి, అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. సుమారు 326 మందికి పైగా ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పేద ప్రజలకు వైద్య పరీక్షలు అందుబాటులోకి తీసుకురావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కిమ్స్ హాస్పిటల్ వైద్యులు ఎస్.ఝాన్సీ, వైద్య సిబ్బంది రాధ, అప్పలస్వామి, మనోజ్, అమ్మ మెడికల్ కేర్ ప్రతినిధులు, కాగువాడ సర్పంచ్ నల్లి జగదీశ్వరావు (రాజారావు), గ్రామ ప్రముఖులు, కర్రి లక్ష్మీనారాయణ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పాతపట్నంలో ముమ్మరంగా వాహన తనిఖీలు



పాతపట్నం, జనవరి 8 ప్రభాతవార్త:

పాతపట్నం ఎస్ఐ కె.మధుసూదనరావు సూచనలతో స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఏఎస్ఐ శ్రీరామమూర్తి, పోలీస్ సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు స్థానిక దువ్వారవీధి జంక్షన్ వద్ద నిఘా ఏర్పాటు చేసి రాకపోకలు సాగిస్తున్న వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న పాత చలానాలను తనిఖీ చేశారు. వాహనదారులకు హెల్మెట్ లేకపోవడం, లైసెన్స్ లేని ప్రయాణం, అతివేగం వంటి కారణాలతో పెండింగ్‌లో ఉన్న చలనాలను కట్టించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. జరిమానాలు చెల్లించడమే కాకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టబద్ధమైన చర్యలు తప్పవని, వాహనదారులు తమ వాహనాలపై పెండింగ్ చలానాలు ఉంటే వెంటనే చెల్లించాలని ఏఎస్ఐ శ్రీరామమూర్తి కోరారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐతో పాటు కానిస్టేబుల్ శంకర్‌రావు,ఉన్నారు.

## శాంతినికేతన్‌లో వ్యాచరచన పోటీలు

ఇచ్ఛాపురం, జనవరి 8 ప్రభాతవార్త:



శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో మండల లీగల్ కౌన్సిల్ కమిటీ చైర్మన్ మరియు మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఫరీష్ కుమార్ ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. యువజన వారోత్సవాలు పురస్కరించుకుని దీనిని నిర్వహించారు. దీనిలో భాగంగా అడ్వకేట్ డి.కృష్ణమూర్తి రెడ్డి మత్తు పదార్థాలు జోలికి వెళ్ళొద్దని దాని వలన జీవితాలు నాశనం అవుతాయని, డ్రగ్స్‌కు నో చెప్పండని తెలియజేసారు. వ్యాసరచన పోటీల విజేతలకు నేషనల్ యూత్ సర్వీస్ డే 12న బహుమతులను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కె.సి. పూరి, ఉపాధ్యాయులు సురేఖ, జయలక్ష్మి పాల్గొన్నారు.

## జ్ఞాన భారతిలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



ఇచ్ఛాపురం, జనవరి 8 ప్రభాతవార్త;

జ్ఞాన భారతి పాఠశాలలో పాఠశాల కార్యదర్శి సీఈఓ జోహార్ ఖాన్ అధ్యక్షతన ముందస్తు సంక్రాంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా విద్యార్థులు సంక్రాంతి గీతాలకు నృత్యాలు చేసి అలరించారు. రంగవల్లుల పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగవల్లుల పోటీలో సంక్రాంతి సంబరాల ఇతివృత్తాన్ని అద్భుతంగా విద్యార్థులు ప్రతిబింబించారు. చిన్నారులకు సాంప్రదాయబద్ధంగా భోగి పళ్లు పోశారు. అనంతరం సంక్రాంతి పాయసాన్ని స్వయంగా పాఠశాల కార్యదర్శి జోహార్‌ఖాన్ వండారు. హరిదాసులు, గోదాదేవి వేషధారణతో పాటు, రైతు కుటుంబం, ఇతర సాంప్రదాయ వస్త్రధారణలతో విద్యార్థులు ఈ వేడుకలలో ప్రదర్శించారు. బాలికలు లంగా, ఓణిలు ధరించి తెలుగువారి వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. అనంతరం భోగి మంటలను వెలిగించారు. భోగి మంటలు చుట్టూ ఉపాధ్యాయులు విద్యార్థులు చేరి నృత్యాలు చేస్తూ సంబరాలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా జోహార్ ఖాన్ మాట్లాడుతూ తెలుగువారి గొప్ప పండుగ సంక్రాంతి ముందస్తు వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. జీవితాన్ని మరింత ఆనందంగా గడపడానికి, సంప్రదాయబద్ధంగా వస్తున్న పండుగలు నిర్వహించుకోవడం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆధ్యాత్మికవేత్త గోపాలకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ప్రాధాన్యతను వివరించారు. జ్ఞానభారతి పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించడం, అందులో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి మాట్లాడుతూ ముందస్తు సంక్రాంతి వేడుకలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. విద్యార్థులను వివిధ వేషధారణల కోసం తీర్చిదిద్దిన విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐబి పండా, మేనేజర్ ప్రమోద్ కుమార్, పరిపాలన అధికారిణి సయ్యదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలిం ఖాన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కవిటి సీహెచ్‌సీని తనిఖీ చేసిన ఎంపీడీఓ

కవిటి, జనవరి 8 ప్రభాతవార్త:



కవిటి మండల పరిషత్ పరిధిలో గల సీహెచ్‌సిని ఎంపీడీఓ గురువారం తనిఖీ చేశారు. దీనిలో భాగంగా హాస్పిటల్ లోపల బయట శానిటేషన్‌ను పరిశీలించారు. రోగుల సౌకర్యాలు పరిశీలించారు. మందుల స్టోర్ రూమ్ తనిఖీ చేశారు. డాక్టర్‌ను అడిగి వివిధ సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంజీ, డాక్టర్ సురేష్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సద్గురు త్యాగరాజ స్వామి 179వ ఆరాధన మహోత్సవాలు



కవిటి, జనవరి 8 ప్రభాతవార్త:

సద్గురు త్యాగరాజ స్వామి వారి 179వ ఆరాధన మహోత్సవాలు బి.గొనపపుట్టుగ శ్రీ గౌరీ శంకర ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. నియోజవర్గ స్థాయి కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం శ్రీ గౌరీ శంకర భక్త బృందం, గ్రామ పెద్దలు, ప్రజలు ఆధ్వర్యంలో జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్ అందజేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు




పాతపట్నం, జనవరి 8 ప్రభాతవార్త:

పాతపట్నం నియోజకవర్గంలోని కొత్తూరు మండలం బలద గ్రామానికి చెందిన బెహర శంకరరావు మేడపై నుండి జారి పడిపోవడంతో రెండు కాళ్ళు విరిగి ఇటీవల ఆపరేషన్ చేయించుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ స్థానిక నాయకులు ద్వారా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వద్ద విన్నవించుకోగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేపించి సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.80,916 ఆర్థిక సహాయ చెక్‌ను స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి, సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ ..

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రజాదర్బార్‌ను గురువారం నిర్వహించారు. ప్రజల నుండి సమస్యలను నేరుగా తెలుసుకొని 15 రోజుల్లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెదెపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్నేహభావంపై పూణేలో వర్క్‌షాప్



సీతంపేట, జనవరి 8 ప్రభాతవార్త :

మహిళలు స్నేహభావంపై మహారాష్ట్రలోని పూణేలో జాతీయస్థాయి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ తరపున ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. వీరిలో సీతంపేట పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు. మన్యం జిల్లా సీతంపేట పంచాయతీ తరపున జాతీయస్థాయిలో వర్క్ షాప్‌కు ఎంపిక కావడం పట్ల ఎంపీడీవో బీబీ మిశ్రా. పలువురు సర్పంచులు, కార్యదర్శులు అభినందించారు.

# శ్రీకాకుళం వార్త



## మర్రిగూడ జిపిఎస్ పాఠశాల డిప్యూటీ డిఈఓ ఆకస్మిక తనిఖీ



సీతంపేట, జనవరి 8 ప్రభాతవార్త :

సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న మర్రిగూడ జిపిఎస్ పాఠశాలను ఐటిడిఏ డిప్యూటీ డిఈఓ పాలక నారాయుడు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనం నిర్వాహణలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన పెంపొందించుకోవాలి

రణస్థలం, జనవరి 8 ప్రభాతవార్త :



నైతిక సమాజ నిర్మాణానికి రామాయణం పోటీలు విద్యార్థుల్లో ధార్మిక అవగాహన, నైతిక విలువలు పెంపొందించాలనే లక్ష్యంతో విద్యావికాస సేవాసమితి ఆధ్వర్యంలో రామాయణం ఆధారంగా పోటీలను విజయవంతంగా నిర్వహించారు. రణస్థలం ప్రఖండ రణస్థలం మండలంలో శాంతినికేతన్, ట్వింకిల్ కిడ్స్ స్కూల్, లంక పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేజీబీవీ పాఠశాల లావేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి 233మంది విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో 6,7,8 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రామాయణంలోని ఆదర్శాలు, ధర్మబోధనలను చక్కగా అధ్యయనం చేశారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి అభినందనపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తి పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విద్యా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరు కూడా విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు రామాయణం విశిష్టత, రాముడు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభించిన సీఐ



ఆముదాలవలస, జనవరి 8 (ప్రభాతవార్త)

ఆముదాలవలస పట్టణంలో 20వ వార్డు వెంగళరావు కాలనీలో జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని సిఐ సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ మాట్లాడుతూ ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ప్రారంభిం చడం శుభ పరిణామమని అన్నారు. యువత ఆటల పోటీల్లో రాణించాలని అన్నారు. క్రీడల పట్ల యువత ఉత్సవంగా పట్టుదలతో ఆడితే విజయము మీ సొంతం అవుతుందని అన్నారు. అనంతరం జిల్లాలో మొత్తం 70 మంది ఈ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తంగి దిలీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్ పోటీల్లో నాయకులు రెడ్డి రాంబాబు, బొడ్డేపల్లి రమేష్ కుమార్, రెడ్డి సంతోష్ కుమార్, యువత, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ నిధులతో విద్యార్థులకు మంచినీరు

జలమూరు, జనవరి 8 ప్రభాతవార్త :



మండలంలోని జడ్పీహెచ్ఎస్ పోగోడు పాఠశాల విద్యార్థులకు జలుమూరు జడ్పిటిసి మెండ విజయశాంతి చొరవతో 2.50 లక్షల నిధులతో మంజూరు చేసి పనులు ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులకు మంచినీటి సదుపాయం కల్పించే నిమిత్తం సుమారుగా 200 అడుగులు పైబడి బోరు తీయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కోటి బాబు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు త్రాగునీటి సమస్య, ఇతర అవసరాల నిమిత్తం రన్నింగ్ వాటర్ పుష్కలంగా లభిస్తోందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు ఐడెంటిఫికేషన్ కార్డులను ఎస్ఎంసి చైర్మన్ మంత్రి వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నక్క కోటి బాబు, సిఆర్ఎంటి పట్టవైకంఠ, గ్రామ పెద్దల చేతుల మీదుగా అన్ని తరగతుల విద్యార్థులకు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఐడి కార్డులకయ్యే ఖర్చు పిల్లలందరూ కలెక్షన్ చేసుకుని ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మంత్రి అప్పన్న, పంగ రామకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌తో శ్యాంప్రసాద్ రెడ్డి భేటీ



ఇచ్ఛాపురం, జనవరి 8 ప్రభాతవార్త;

మాజీ ముఖ్యమంత్రి వైస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయ కర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తాడేపల్లిలో కేంద్ర పార్టీ కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలియజేసారు. తనపై నమ్మకంతో ఇచ్చిన భాధ్యతలను వమ్ము చేయకుండా పార్టీ కోసం కష్టపడి నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురవేసి బహుమతిగా రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని హామీ ఇచ్చారు. వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్ కూడా పాల్గొన్నారు.

## అనాధ కారకంగా నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్‌పై చర్యలు ఎక్కడ!

### చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

రాజాం, జనవరి 8 ప్రభాతవార్త:



రాజాం మండలం పరిధిలో ఉన్న గురవాం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా అనాధ కారకంగా ఒక ఇంటిలో వాటర్ ప్లాంట్ నిర్వహణ చేస్తున్నారు. ఇలాంటి అనుమతులు లేని వాటర్ ప్లాంట్‌లు రాజాంలో చాలా చోట్ల పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. వీటి వ్యవహారంలో సంబంధిత రెవిన్యూ అధికారులు ఎటువంటి తనిఖీలు, చర్యలు చేపట్టడం లేదు. ఈ విధంగా తనిఖీలు చేపట్టకపోవడంతో వాటర్ ప్లాంట్ యాజమాన్యాలు వాళ్ల ఇష్టానుసారంగా ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి ఇలాంటి వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవల్సిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## క్షయ రోగులకు పోషకాహార కిట్లును పంపిణీ చేసిన కేర్ ఆస్పత్రి వైద్య సిబ్బంది



రాజాం, జనవరి 8 ప్రభాతవార్త

ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా విజయనగరం జిల్లా పరిధిలో ఉన్న 150 మంది క్షయ రోగులను గుర్తించి వారికి రాజాం జిఎంఆర్ కేర్ ఆస్పత్రి వైద్యులు పోషకాహార కిట్లులను అందజేశారు. ఈ కార్యక్రమం రోగులకు సుమారుగా మూడు నెలలపాటు ఉంటుందని తెలిపారు. ఈ మూడు నెలకు గాను రోగులకు జిఎంఆర్ ఫౌండేషన్, అలాగే కేర్ ఆస్పత్రి తరపున 7.50 లక్షలు రూపాయలు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. విజయనగరం జిల్లా వైద్యాధికారిణి డా. జీవన్ రాణి, అదనపు వైద్య అధికారిని డా. రాణి, పొగిరి పిహెచ్‌సి వైద్యులు డా.భార్గవి, జిఎంఆర్ ఫౌండేషన్ జనరల్ మేనేజర్ జయకుమార్, ఆస్పత్రి సంచాలకులు డా. రాజేందర్, ఇతర మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది తేది: 01-01-2020 నుండి 31-12-2020 వరకు గల కాలములో జెమ్స్ ఆసుపత్రిలో వైద్యము చేయించుకున్న రోగులకు సంబంధించిన, రోగి మెడికల్ రికార్డు అనగా కేషీట్లు సుమారు 20273 (ఇరవై వేల రెండు వందల డబ్భైమూడు) వరకు యున్నవి. ఈ కేషీట్లు నిర్ణీత సమయం అనగా నిల్వ యుండవలసిన కాలము దాటి నిరుపయోగముగా యున్నవి. మరియు ప్రభుత్వ నిబంధనలు ప్రకారము నిర్ణీత కాలముదాటి యున్నది. గావున వాటిని విస్మరించుట (డిస్కార్డ్) చేయవచ్చును. గావున పైన పేర్కొనిన వ్యవధిలో అనగా తేది: 31-12-2020 వ్యవధిలో జెమ్స్ చికిత్స చేయించుకుని, వారి మెడికల్ రికార్డు కేషీట్ కావలసినచో ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 30 రోజులలో ఆస్పత్రి రికార్డు సెక్షన్‌కు అప్పీలు చేసుకొనవచ్చు. 30 దినములు దాటినచో ఆ కేషీట్ డిస్కార్డ్ చేయబడును. తరువాత ఏ విధమైన అప్పీలు చెల్లదు అని తెలియజేయుచున్నాము.

కేషీటు కావలసిన వారు సంప్రదించవలసిన చిరునామా:
MRD సెక్షన్, జెమ్స్ ఆస్పత్రి
రాగోలు - శ్రీకాకుళం, సెల్ నెంబరు: 6309954146.

# ఆత్మహత్య ఆలోచనల్ని ముందుగానే..



పరీక్ష తప్పామనీ... ప్రేమలో విఫలం అయ్యామనీ... మంచి ర్యాంకు రాలేదనీ... ఇలా రకరకాల కారణాలతో బలవన్మరణాలకు గురవుతున్నారు. యువత. ఇవి ఒక్కరోజులో తీసుకున్న నిర్ణయాలు కాదు. రోజుల తరబడి బాధపడుతూ... ఒకానొక బలహీన క్షణంలో ఆత్మహత్య చేసుకుంటున్నారు. అయితే కృత్రిమ మేధతో ఆత్మహత్య ఆలోచనల్ని ముందుగానే గుర్తించవచ్చు అంటున్నారు ముక్కు లాలస. అదెలా అన్నది తెలుసుకుందాం..

ముప్పై ఏళ్లు దాటిన వారిలో చాలామంది ఎదురయ్యే సమస్యలను వ్యక్తపరచగలరు. పరిష్కారాల దిశగా ఆలోచించగలరు. కానీ యువత, విద్యార్థి దశలో ఉన్నవారికి ఇది సాధ్యం కాదు. ఈ భావాలన్నీ వాళ్లలోనే అణచి పెట్టుకుంటారు. ఇది అధ్యయనాలు చెబుతున్న మాట. యువతలో ఆత్మహత్యలు నానాటికీ పెరగడానికి ఇదే ఓ కారణం. అలా కాకుండా వారి మానసిక స్థితి తెలుసుకోగలిగితే సగానికిపైగా ఆత్మహత్యల్ని నివారించవచ్చు. నా పరిశోధనలకు బలం కూడా ఇదే అంశం. మాది తిరుపతి, నాన్న ముక్కు సత్యవంతుడు, న్యాయవాది. అమ్మ నాగలక్ష్మి ... ప్రొఫెసర్ బాగా చదువుకోవాలి. మంచి ఉద్యోగం చేయాలి ఇవే నా లక్ష్యాలు. బీటెక్ పూర్తిచేసి ఒప్పంద ఉద్యోగాన్ని సంపాదించా, రెండేళ్లు బిజినెస్ అనలిస్ట్ విధులు నిర్వర్తించా. కానీ ఏదో అసంతృప్తి వెంటాడేది. పరిశోధనల వైపు దృష్టిసారించాలి అనుకున్నా, అందుకు అమ్మానాన్నల ప్రోత్సాహమూ తోడైంది. అమ్మ తన వృత్తి జీవితంలో ఎంతో రాణించారు. ఆమె పేరుమీద చాలా పబ్లికేషన్లు ఉన్నాయి. ఆమె స్ఫూర్తితోనే ఉన్నత చదువులవైపు దృష్టి సారించా.

**మొదటి అవకాశం....** ఎంటెక్‌లో చేరాను. అక్కడే యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ కింద క్వాంటమ్ కంప్యూటింగ్ అంశంపై ఇంటర్న్‌గా పనిచేసే అవకాశం వచ్చింది. ఈ క్రమంలో చాలా విషయాలు నేర్చుకున్నా. తర్వాత బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీలో పీహెచ్‌ఎలో చేరారు. ఓవైపు పీహెచ్ చేస్తూనే ఏఐ సంబంధిత విషయాలపై శిక్షణ తీసుకున్నా. వీటన్నింటి వల్లా పరిశోధనల మీద ఆసక్తి మరింత పెరిగింది. మా పిన్ని కటారు రాధ, గైనకాలజిస్టు. ఆమె ద్వారా వైద్య రంగంలో కృత్రిమ మేధ అవసరాన్ని గ్రహించాను. ఏఐని ఉపయోగించి క్యాన్సర్‌ను గుర్తించే మోడల్‌ను ఆవిష్కరించాలనుకున్నా. ఆ దిశగా ప్రయత్నాలూ మొదలు పెట్టా. కానీ ఒక రోజు పత్రికలో యువత ఆత్మ హత్యల గురించి చదివా. బ్రేకప్‌లు చదువులో ఎదురవు తున్న అడ్డంకులతో... ఒత్తిడికి లోనవుతున్నారు.అదే దీర్ఘకాలం కొనసాగి ఆత్మహత్యే శరణ్యం అనుకుంటున్నారు. ఇవేవీ జీవితాన్ని అక్కడితో ముగించేంత పెద్దవి కావు. అందుకే ఈ డిప్రెషన్‌ని ముందుగానే గుర్తించే వీలుంటే బాగుంటుంది అనిపించింది. కృత్రిమ మేధను ఉపయోగించి ఓ టూల్ తయారుచేయాలి అనుకున్నా. 2022 నుంచి పరిశోధనలు మొదలుపెట్టా. కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుంచి కొండడా విద్యార్థుల డేటాను సేకరించారు. 400 మందిని ఎంపిక చేసుకొని వారి మానసిక పరిస్థితిపై అధ్యయనాలు నిర్వహించా, మానసిక శాస్త్రంలో ఇప్పటికే అందు బాటులో ఉన్న ప్రశ్నావళిని ఆధారంగా చేసుకుని, ఏఐఐఐ మోడల్ని తీసుకొచ్చా. ఏడు ప్రశ్నలు ఉంటాయి. మూడుకో సారి పరీక్షలు ముగిసిన వెంటనే గూగుల్ నెలల షీట్ల ద్వారా సమాధా నాలు సేకరించారు. మెషీన్ లర్నింగ్‌తో విద్యార్థుల సమాధానాలు విశ్లేషిస్తే... ఇది ప్రమాదంలో ఉన్నవారిని తెలివిగా, సమర్థంగా గుర్తించడానికి దోహదపడి నట్లు వెల్లడైంది. వీటిలో ఏవీ ప్రత్యక్ష ప్రశ్నలు కాదు. అన్నీ పరోక్షంగానే ఉంటాయి. దీనివల్ల జవాబు ఇచ్చే వారు ఏ సంకోచం తమ మనసు లోని భావాల్ని బయటికి చెబుతారు. వీటిని బేరీజు వేసి డిప్రెషన్ ఛాయనీ, సూసైడ్ టెండన్సీనీ తెలుపుతుందీ టూల్. ఈ పరిశోధనాంశం ప్రముఖ అంతర్జాతీయ జర్నల్‌లోనూ చోటుదక్కించుకుంది. దుబాయిలో జరిగిన ప్రతిష్టాత్మక న్యూరోసైన్స్ కాన్ఫరెన్స్‌లో పురస్కారాన్నీ దక్కించుకుంది. క్వాంటమ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధను కలిపితే వచ్చే ఫలితాల మీద తదుపరి పరిశోదన చేస్తున్నాను. కంపెనీ పుస్తకాన్నీ రాశా. లాలాస క్వాంటమ్ మెథడ్ను రూపొందించారు. ఇది పబ్లికేషన్‌కు సిద్ధమవుతోంది. □

## మేకప్ ఎంతసేపు ?

ప్రత్యేకంగా కనిపించాలి అనుకున్నపుడల్లా... మనం చూసేది మేకప్పేవే! కొన్ని ఉద్యోగాలకైతే ఇది తప్పనిసరి కూడా. అప్పటికి మెరిసినా అది చర్మానికి చేటు చేస్తుందన్నది వాస్తవం. అలా జరగొద్దంటే ఎంత సమయంలో దాన్ని తొలగించాలో తెలుసా?



రోజూ గంటలకొద్దీ పట్టే పూర్తి మేకప్ వేయకపోయినా కొద్దో గొప్పో టచప్ ఇచ్చే అమ్మాయిలూ ఎక్కువే దీర్ఘకాలం ఉండేవీ, వాటర్ ప్రూఫ్వీ అంటూ బోలెడు వాడేస్తుంటారు. కానీ నిర్ణీత సమయంలో వాటిని తొలగించాలి. లేదంటే చర్మ సమస్యలు చుట్టు ముడ తాయి. ఉద్యోగినులనే తీసుకోండి... ఉదయం వేసుకున్న సమయం దగ్గర్నుంచి తిరిగి ఇంటికి చేరుకోవడం వరకు లెక్కేసు కోవాలి. పనివేళలు 8గంటలు వేసుకున్నా, ఇంటి నుంచి బయల్దేరడం, తిరిగి చేరుకోవడా నికి ఇంకో రెండు గంటలు. 10 గంటల వరకూ ఉండొచ్చు అని చెప్పినా... ఎనిమిది గంటలు దాటితే మాత్రం మేకప్ తొలగిస్తే మేలు. అంతకు మించితే చర్మ సమస్యలు మొదలవు తాయి. ఇదికూడా నాణ్యమైన ఉత్పత్తులు వాడే వారికే వర్తిస్తుంది. వేసుకునే పుడు ఎంత జాగ్రత్తగా వేసుకుంటారో... తొలగిం చెప్పుడూ అంతే శ్రద్ధపెట్టాలి. లేదంటే ఉత్పత్తుల తాలూకా అవశేషాలు చర్మ రంధ్రాల్లో మిగిలిపోయి దద్దుర్లు, చర్మం పొడిబారడం, వృద్ధాప్య ఛాయలకు దారితీయడం వంటి అనేక సమస్య లకు కారణమవ ుతుంది. నిర్ణీత సమయం లోనే కాదు... సరిగా తొలగించడం పైనా దృష్టిపెట్టాలి. □

## తిరుప్పావై

### 25వ పాశురము

.ఒరుత్తి మగనాయ్ ప్పిఱన్దు
ఓరిరవిల్
ఒరుత్తి మగనాయ్ ఒళిత్తువళర
తరిక్కిలానాగి త్తాన్ తీంగు నిన్లైన్ద
కరుత్తై ప్పిళైప్పిత్తు కఞ్జన్
వయిత్తిల్
నెరుప్పెన్న నిన్ఱ నెడుమాలే! ఉన్నై
అరుత్తిత్తువన్దోమ్ పఱై
తరుతియాకిల్,
తిరుత్తక్క శెల్వముమ్ శేవకముమ్
యాంబాడి
వరుత్తముమ్ తారు మకిళ్ న్దేలో
రెమ్బావాయ్.



కృష్ణుడు దేవకి కుమారుడై పుట్టి అదేరాత్రి యశోదకు బిడ్డడై పెరిగినాడు. కంసుడు చెడు ఆలోచనతో నీకు కీడు తలపెట్టగా అతని ఆలోచనను వ్యర్థము చేసి, నిన్ను ఆశ్రయించిన వానికి మేలుచేయువాడా నిన్ను కోరటానికి వచ్చాను. 'పర'యను వాయిద్యమును మాకు ఇమ్ము. లక్ష్మీ ... శ్రీదేవికి పొందిన ఐశ్వర్యము, చరిత్ర పాటలుగా గానము చేసి శ్రమను తీర్చుకొని ఆనందిస్తున్నాము.

ఫలం: "సత్ సంతాన ప్రాప్తి"

## సౌందర్య సంరక్షణకూ 'టీ'

కొంతమంది తమ రోజును బ్లాక్ లేదా గ్రీన్టీతో ప్రారంభి స్తారు. కానీ అదే టీని మన సౌందర్య సంరక్షణ కోసం ఉపయోగించు కోవచ్చంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం..

- చర్మం పొడిబారినప్పుడు నిర్జీవంగా కనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు చల్లని గ్రీన్ టీతో ముఖం కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ముఖంపై మురికి తొలగి పోయి, చర్మం పొడిబారే సమస్య కూడా తగ్గుతుందంటున్నారు. అలాగే చర్మం తాజాగా కనిపిస్తుందని అంటు న్నారు.



- .వాడేసిన టీ బ్యాగులను కాసేపు ఫ్రిజ్‌లో ఉంచి వాటిని కాసేపు కళ్లపై పెట్టుకొని చూడండి. ఇలా చేయడం వల్ల కళ్ల వాపు, అలసట తగ్గుతుందట.
- . తలస్నానం చేస్తే ముందు బ్లాక్ టీని తలంతా రాసుకోవాలి. పది, పదిహేను నిమిషాల తరువాత షాంపూతో కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగు పడుతుందని నిపుణులు చెబుతున్నారు. 3.వ్యాక్సింగ్ చేసుకున్నప్పుడు కొన్నిసార్లు చర్మం ఎర్రగా కందిపోయి దురదగా అనిపించొచ్చు. సమస్య ఉన్నచోట చల్లని టీబ్యాగుల్ని కాసేపు ఉంచడం వల్ల ఉపశమనంగా అనిపిస్తుందట.
- కొందరిలో పాదాలకు ఎక్కువ చెమట పట్టడం వల్ల వాటి నుంచి దుర్వాసన వస్తుంది. ఇలాంటివారు పెద్ద గిన్నెడు నీళ్లలో రెండు కప్పుల గ్రీన్ డికాక్షన్ వేసి బాగా వేడి చేయాలి. ఆ నీటిని టబ్బులో పోసి పాదాల్ని కాసేపు అందులో ఉంచాలి. ఇలా చేయడం వల్ల చెమట సమస్యతో పాటు పాదాల పగుళ్లు తగ్గే అవకాశం ఉ టున్నారు నిపుణులు. □

## చలికి చెక్ పెడదాం!



రోజు రోజుకీ చలి పెరుగుతోంది. దాంతో పాటే జలుబు, దగ్గు, అలసట.. వంటివీ వేధిస్తున్నాయి. మరి వాటిని ఎదుర్కోవాలంటే.. ఒంట్లో తగినంత వ్యాధినిరోధకశక్తి కావాలి. అందుకోసమే ఇవి తీసుకోవాలి.

**ఆకుకూరలు :** పాలకూర, బచ్చలికూర, తోటకూర, గోంగూర, మెంతికూర.. ఇలా ఈ కాలంలో వచ్చే తాజా ఆకు కూరలు అన్నింటినీ తప్పక తినండి. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకలు బడపడతాయి. చర్మానికి తేమ అందుతుంది. ఈ ఆకుకూరల్లో విటమిన్ ఎ,సి,కె విటమిన్లతో పాటు ఫోలేట్, ఐరన్, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా చేస్తాయి. శక్తినిస్తాయి. పేగు ఆరోగ్యాన్నీ కాపాడతాయి.



**సిట్రస్ పండ్లు:** ఈ కాలంలో విరివిగా దొరికే నారింజ, నిమ్మ, జామ, జామ, ఉసిరి.. వంటి పండ్లలో విటమిన్ సి పుష్కలంగా దొరుకుతుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. తెల్లరక్తకణాల ఉత్పత్తిని పెంచుతుంది. వాటి పనితీరుని మెరుగుపరుస్తుంది. అంతేకాదు, సిట్రస్ అధికంగా ఉండే పండ్లలో నీటిశాతం, ఫైబర్ ఎక్కు. దీంతో అతి ఆకలిని అదుపులో ఉంచి.. బరువు తగ్గడానికీ సాయపడతాయి. ఒంట్లోని వ్యర్థాలనూ బయటకు పంపిస్తాయి.



**దుంపకూరలు:** చలికాలంలో దుంప కూరల్ని తినడం వల్ల ఫైబర్, పొటాషియం, విటమిన్ సి వంటి పోషకాలు లభిస్తాయి. ముఖ్యంగా లభిస్తాయి. ముఖ్యంగా చిలగడదుంప, బీట్‌రూట్, క్యారెట్ వంటి వాటి నుంచి బీటాకెరోటిన్ అందుతుంది. □

## చెలి చిట్కా


టివి ఉదయం నుంచి రాత్రి 12 గంటల దాకా తెల్లవారినపుడు పెట్టకూడదు. అలాచేసిన హీట్ ఎక్కువుగావచ్చి టి.వి. లోపలనుంచి పొగలు వస్తాయి. టివి దెబ్బతింటుంది. మధ్యమధ్య కొంచెంసేపు అంటే ఒక అరగంట ఆపాలి. □

## రంగవల్లి



19 చుక్కలు
5 వరుసలు
ఇటు అటు వదిలి
5 వరకు

- భార్గవి, సంబరాజు
సరూర్‌నగర్





## ముగ్గులకు ఆహ్వానం

**మా చిరునామా:** ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్ ట్యాంక్‌బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80. Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు

## 'రాజాసాబ్' ప్రి రిలీజ్

'రాజా సాబ్' కు మొదటి రోజు గ్లోబల్ గా రూ.100 కోట్లకు పైగా వసూళ్లు వస్తాయని ఆశిస్తున్నాం ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్'రాజా సాబ్' చూసి గుండెల నిండా ఆనందాన్ని నింపుకుని థియేటర్ నుంచి బయటకు వస్తారు డైరెక్టర్ మారుతిరెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'రాజా సాబ్'. ఈ చిత్రాన్ని హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. 'రాజా సాబ్' సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో అన్ కాంప్రమైజ్డ్ గా నిర్మిస్తున్నారు నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తు న్నారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు ఈ నెల 9న 'రాజా సాబ్' సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. హీరోయిన్ రిద్ధి కుమార్ మాట్లాడుతూ ఈ రాజా సాబ్ ఈవెంట్ లో రెబల్ స్టార్ ప్రభాస్ గారిని మిస్ అవుతున్నాం. 'రాజా సాబ్' సెకండ్ ట్రైలర్ కు మీరంతా హ్యూజ్ రెస్పాన్స్ అందించారు.హీరోయిన్ నిధి అగర్వాల్ మాట్లాడుతూ 'రాజా సాబ్' షూటింగ్ కోసం వేసిన ఈ సెట్ మాకు మరో ఇల్లులా మారింది. చాలా రోజుల పాటు ఇక్కడే షూటింగ్ చేశాం. ప్రొడ్యూసర్ కృతి ప్రసాద్ మాట్లాడుతూ రాజా సాబ్ ఈవెంట్ కు వచ్చిన అందరికీ థ్యాంక్స్.



## 'మన శంకర వరప్రసాద్ గారు' ప్రి రిలీజ్



మెగాస్టార్ చిరంజీవి అలాంటిది డాడీ సినిమాతో మీ ముందుకు రావడం చాలా గొప్ప విషయం. నాకు ఇంత అద్భుతమైన అవకాశం ఇచ్చిన నాన్నగారికి థాంక్యూ. ఇది ఎప్పటికి నా మనసులో నిలిచిపోతుంది. వెంకటేష్ నయనతార నయనతారనాకు ఈ అవకాశం ఇచ్చినం దుకు ధన్యవాదాలు. రామ్‌చరణ్ నా స్ట్రెంత్. నా ప్రతి అడుగులో తన ప్రోత్సహం ఉంటుంది. చరణ్ ఐ లవ్ యు ఫర్ దిస్. ఈ సినిమా మెగా ఫ్యాన్స్ కి నాకు మరి కొంచెం దగ్గర అయ్యేలా చేసింది. అది ఒక గాడ్ గిఫ్ట్ గా భావిస్తాను. జనవరి 12న అందరం థియేటర్స్ లో కలుద్దాం. ప్రొడ్యూసర్ సుస్మిత కొణిదెల తెలిపారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో మెగాస్టార్ చిరంజీవి మాట్లా డుతూ.. మెగా ఫ్యాన్స్ అందరికీ హృదయపూర్వక నమస్కారం. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు, ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు. ఈ సంక్రాంతి కేవలం శంకర వరప్రసాద్ దే కాదు.. మొత్తం తెలుగు సినిమా పరిశ్రమది అవ్వాలని కోరుకుంటు న్నాను. ప్రభాస్ రాజాసాబ్, నా తమ్ముడు రవితేజ సినిమా, మా ఇంట్లో చిన్నప్పుడు నుంచి సరదాగా తిరుగుతూ పెరిగిన శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి, నన్ను గురువుగా భావిస్తూ నా శిష్యుడుగా ఉన్న నవీన్ సినిమా..అన్ని సినిమాలు ఈ సంక్రాంతికి సూపర్ హిట్ అవ్వాలని, ఆశీర్వదించండి. విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. మెగా విక్టరీ ఫ్యాన్స్ అందరికీ నమస్కారం. చిరంజీవి గారితో వర్క్ చేయడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. ఇది మామూల ుగా లేదు. ఆయన రఫ్ ఆడేస్తారు. నేను కూడా ఎనీ సెంటర్ సింగల్ హ్యాండ్ అని రఫ్ ఆడాను ఇద్దరం రాఫ్ఫాడాం. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇది నాకు తొమ్మిదో సినిమా. మెగాస్టార్ చిరంజీవి గారితో చేయడం చాలా ఆనందంగా ఉంది.

## తెర



అందమైన భావోద్వేగాలతో కూడిన ఆద్యంతం వినోదభరితంగా సాగే చిత్రం 'అనగనగా ఒక రాజు' మూడు వరుస ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న స్టార్ ఎంటర్‌టైనర్ నవీన్ పొలిశెట్టి, ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయిక. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. అసలుసిసలైన పండగ చిత్రంగా 2026, జనవరి 14న థియేటర్లలో అడుగుపెట్టనున్న 'అనగనగా ఒక రాజు'పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## 'అనగనగా ఒక రాజు' ట్రైలర్ ఆవిష్కరణ

ఈ వేడుకలో కథానాయకుడు నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఇది మా టీమ్ అందరి ఏడాదిన్నర కష్టం. ఈ సంక్రాంతికి మీ కుటుంబంతో కలిసి చూసి ఎంజాయ్ చేసేలా సినిమాని రూపొందించాం. మొదటి నుంచి చివరివరకు నవ్వుతూనే ఉంటారు. దర్శకుడు మారి మాట్లాడుతూ.. ట్రైలర్ మీ అందరికీ నచ్చింది కదా. సినిమా కూడా అదేస్థాయిలో ఉంటుంది. మొదటి నుంచి చివరివరకు ఫుల్ ఎంటర్టైన్మెంట్ ఉంటుంది. .నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.. ట్రైలర్ లో ఎలాగైతే పంచ్‌లు పేలాయో.. సినిమా అంతా అలాగే పంచ్‌లు పేలుతాయి. అనగనగా ఒక రాజు చిత్రం సంక్రాంతి కానుకగా 2026, జనవరి 14న భారీ స్థాయిలో విడుదల కానుంది.

## 'నారి నారి నడుమ మురారి'
### ఫ్యామిలీ ఎంజాయ్ చేసేలా ఉంది: సాక్షి వైద్య



చార్మింగ్ స్టార్ శర్వా, రామ్ అబ్బరాజు దర్శకత్వం లో నటిస్తున్న హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నారి నారి నడుమ మురారి'. ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై. లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ సాక్షి వైద్య విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

ఏజెంట్ సినిమా జరుగుతున్న సమయంలోనే నిర్మాత అనిల్ గారు నాతో మరో సినిమా చేస్తానని చెప్పారు. ఆయన ప్రామిస్ నిలబెట్టు కున్నారు. ఈ సినిమాలో నిత్య క్యారెక్టర్ కోసం అనిల్ గారు, డైరెక్టర్ గారు నన్ను ఫైనల్ చేశారు.నిత్య క్యారెక్టర్, ఈ కథ చాలా నచ్చాయి. ఈ క్యారెక్టర్ నాకు పర్సనల్గా చాలా రిలేట్ అవుతుంది.

**శర్వా గారితో కలిసి నటించడం ఎలా అనిపించింది?**

శర్వా గారితో కలిసి పనిచేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన కామెడీ టైమింగ్ కూడా అద్భుతంగా ఉంటుంది. ఆయనతో కలిసి నటించడం చాలా మంచి ఎక్స్పీరియన్స్.అందరూ కూడా చాలా మంచి కోస్టార్స్. షూటింగ్ సమయంలో వెన్నెల కిషోర్ గారి పెర్ఫార్మెన్స్‌ని చూస్తే చాలా సర్ప్రైజింగ్ అనిపించింది. ఎందుకంటే క్యారెక్టర్‌లో ఉన్నప్పుడు ఆయన కంప్లీట్ గా ఒక డిఫరెంట్ పర్సన్ లా కనిపించారు.

**తెలుగులో నటించేటప్పుడు లాంగ్వేజ్ బ్యారియర్ ఉంటుంది కదా?**

తెలుగులో మాట్లాడటం ఒక బ్యారియర్. కాకపోతే డైలాగ్ విషయానికి వచ్చేటప్పటికి ముందుగానే ప్రిపరేషన్ ఉంటుంది. డైరెక్టర్ సాయి గారు టైమింగ్ విషయంలో చాలా కేర్ తీసుకున్నారు. తగినంత సమయాన్ని ఇచ్చారు చాలా సపోర్ట్ చేశారు.

## ఈవెంట్‌లో మాస్ మహారాజా రవితేజ

ఈవెంట్‌లో మాస్ మహారాజా రవితేజమాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల, సుధాకర్ చెరుకూరి, ఎస్ఎల్‌వి సినిమాస్ వారి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' ట్రైలర్ గ్రాండ్‌గా లాంచ్‌మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో, సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయు లకు విజ్ఞప్తి' జనవరి 13న గ్రాండ్‌గా విడుదల కానుంది. డింపుల్ హయతి, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటించిన ఈ చిత్రం, ఇప్పటికే టీజర్, మొదటి మూడు పాటలతో హ్యూజ్ బజ్‌ను సృష్టించింది. ఈ జోష్ ని కొనసాగిస్తూ, చిత్ర బృందం ఇప్పుడు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేసింది. కుటుంబ కథలను అద్భుతంగా హ్యాండిల్ చేసే డైరెక్టర్ కిశోర్ తిరుమల, ఈసారి తన ట్రేడ్‌మార్క్ ఫ్రెష్‌నెస్‌తో, హ్యూమర్‌ని మరింతగా పెంచాడు. కథను ముందుకు నడిపించే ప్రధాన శక్తిగా కామెడీ, సినిమాకు లైవ్లీగా ఫీల్‌గుడ్ వైబ్‌ను అంది స్తుంది. చివరి సీక్వెన్స్‌లో రవితేజ ఆత్మే తన క్లిష్ట పరిస్థితిని చూపించే తీరు సినిమాను పర్ఫెక్ట్‌గా హ్యూమర్ టోన్ సెట్ చేసింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో రవితేజ మాట్లాడుతూ.. అందరికీ హాయ్. ఈసారి పండక్కి సరదా సరదాగా గోల చేద్దాం. డైరెక్టర్ కిషోర్ తిరుమల మాట్లాడుతూ.. ఇది అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఫన్ ఫిల్మ్. ఖచ్చితంగా అందరూ ఎంజాయ్ చేస్తారు. సంక్రాంతికి రిలీజ్ అవుతున్న అన్ని సినిమా సూపర్ హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



## 'ద్రౌపది 2' సాంగ్ విడుదల



డైరెక్టర్ ప్రదీప్ అద్వైసంబంధం లేకుండా సినిమా చేసేస్తారు. ఒక కొత్త హీరోతో కేవలం స్వప్న గారు చిత్రం 'ద్రౌపది 2' ఇప్పటికే డిఫరెంట్ ప్రమోషనల్ యాక్టివిటీస్‌తో సినిమాపై అంచనాలు పెరుగు తున్నాయి. సినిమాలో రిచర్డ్ రిషి హీరోగా ,రక్షణ ఇందుసుదన్ హీరోయిన్‌గా నటిస్తోంది. వీరి పాత్రలకు సంబంధించిన లుక్స్‌ను, నెలరాజె.. అనే పాటను విడుదల చేయగా సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే.తాజాగా బుధవారం రోజున ఈ సినిమా నుంచి 'తారాసుకి' అనే పాటను రిలీజ్ చేశారు మేకర్స్. ఇందులో మహ్మబీన్ తుగ్లక్ పాత్రలో నటిస్తోన్న చిరాగ్ జానీపై ఈ పాటను చిత్రీకరించారు. ఈ పాట కోసం భారీ సెట్ వేసి మరీ చిత్రీకరించారు. ఇంకా ఈ చిత్రంలో నట్టి నటరాజ్ ఒక కీలక పాత్రలో నటిస్తుండగా..వై.జి. మహేంద్రన్, నడోడిగల్ బరాణి, సరవణ సుబ్బయ్య, వెల్ రామమూర్తి, సిరాజ్ జానీ, దినేష్ లాంబా, గణేష్ గౌరాంగ్, దివి, దేవయానీ శర్మ, అరుణోదయన్ తదితరులు ఇతర పాత్రల్లో అలరించ నున్నారు. సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ద్రౌపది 2 నుంచి త్వరలోనే ట్రైలర్ రిలీజ్ చేసి, ఆడియో లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించను న్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. సినిమా రిలీజ్ డేట్‌పై కూడా ప్రకటన త్వరలోనే రానుందని మేకర్స్ పేర్కొన్నారు. యాక్షన్ సంతోష్ స్టంట్స్ కంపోజ్ చేస్తోన్న ఈ సినిమాకు పిలిప్ ఆర్.సుందర్ కెమెరామెన్‌గా, దేవరాజ్ ఎస్ ఎడిటర్‌గా, ఎస్ కే ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.

# మలేసియా ఓపెన్‌లో క్వార్టర్స్‌కు సింధు, సాత్విక్-చిరాగ్ జోడీ





**న్యూఢిల్లీ:** మలేషియా ఓపెన్ సూపర్ 1000లో భారత బ్యాడ్మింటన్ ఆటగాళ్ళు మిశ్రమ ప్రదర్శన ఇచ్చారు. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పివి సింధు, పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్-చిరాగ్ ముందుకు సాగగా, లక్ష్య సేన్-ఆయుష్ శెట్టి గురువారం కౌలాలంపూర్‌లో తమ పురుషుల సింగిల్స్ ప్రచారాన్ని ముగించారు. సింధు ప్రపంచ 9వ ర్యాంకర్ జపాన్‌కు చెందిన టోమోకా మియాజాకిని 21-8, 21-13 తేడాతో 30 నిమిషాలకు పైగా జరిగిన మ్యాచ్‌లో ఓడించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి జోడీ మలేషియాకు చెందిన ఆర్‌కె యాప్-జునైది ఆరిఫ్‌పై 21-18, 21-11 వరుస గేమ్‌ల విజయం సాధించి పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. అంతకుముందు లక్ష్య-ఆయుష్ వారి వారి పురుషుల సింగిల్స్ రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లలో ఓడిపోయారు. లక్ష్య 53 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో లీ చెయుక్ యియు చేతిలో 20-22, 15-21 తేడాతో ఓడిపోగా, ఆయుష్ శెట్టి 1 గంట 10 నిమిషాల పాటు జరిగిన హోరాహోరీ పోరులో టాప్ సీడ్ యు క్వి షి చేతిలో 18-21, 21-18, 12-21 తేడాతో ఓడిపోయాడు.

# నేటి నుండి మహిళల ప్రీమియర్ లీగ్

## టైటిల్ లక్ష్యంగా ఐదు టీమ్‌లు.. ముంబయి ఇండియన్, రాయల్ ఛాలెంజర్స్ మధ్య తొలి మ్యాచ్




**న్యూఢిల్లీ:** వుమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2026 సీజన్‌కు రంగం సిద్ధమైంది. ఈ నెల 9 నుంచి ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. టైటిల్ లక్ష్యంగా ఇప్పటికే ఐదు ఫ్రాంచైజీలు తమ సన్నాహకాలను కూడా ప్రారంభించాయి. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మొదటి దశ ఈ నెల 9 నుంచి 17 వరకు నవీ ముంబయిలో జరుగుతుంది. రెండో దశ ఈ నెల 19 నుంచి ఫిబ్రవరి 5 వరకు వడోదర (బరోడా)లో జరుగుతుంది. ఫైనల్ మ్యాచ్ వడోదరలోనే జరుగుతుంది. నవీ ముంబైలో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌కు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు మధ్య మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. మొత్తం 22 మ్యాచ్‌లకు లీగ్ దశలో 20 మ్యాచులు జరుగుతాయి. ఎలిమినేటర్ ఫిబ్రవరి 3న జరుగుతుంది. తదుపరి రెండు రోజుల తర్వాత ఫిబ్రవరి 5న ఫైనల్ జరుగుతుంది. షెడ్యూల్‌లో కేవలం రెండు మాత్రమే డబుల్ హెడర్స్ మ్యాచులు ఉన్నాయి. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. రెండు, మూడో స్థానాల్లో ఉన్న జట్లు ఎలిమినేటర్ ఆడాల్సి ఉంటుంది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం మొత్తం 277 మంది ఆటగాళ్ల వేలానికి అందుబాటులో రాగా, ఇందులో 67 మంది ఆటగాళ్లను మాత్రమే ఆయా ఫ్రాంచైజీలు కొనుగోలు చేశాయి. ఇందులో 23 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఫ్రాంచైజీలు ప్లేయర్ల కోసం మొత్తం రూ.40.8 కోట్లు ఖర్చు చేశాయి. కాగా 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ టైటిల్ నెగ్గా, 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్‌ను ఎగరేసుకొని పోయింది.

### పురుషుల హాకీ ఇండియా లీగ్..

# హెచ్‌ఐఎల్ జిసి విజయం

## 6-3 తేడాతో బెంగాల్ టైగర్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** పురుషుల హాకీ ఇండియా లీగ్ 2025-26 పోరులో హెఐఎల్ జిసి 6-3 తేడాతో శ్రాచి బెంగాల్ టైగర్స్‌ను ఓడించింది. జిసి తరపున కేన్ రస్సెల్ (19, 36, 44), సామ్ వార్డ్ (19), సుదీప్ చిర్మాకో (38), జేమ్స్ అల్బెరీ (59) గోల్స్ సాధించగా, శ్రాచి బెంగాల్ టైగర్స్ తరపున కెప్టెన్ జుగ్రాజ్ సింగ్ (12), టామ్ గ్రాంబుష్ (40), క్రిస్టోఫర్ రుహ్ర (40) గోల్స్ సాధించారు. మొదటి క్వార్టర్ మిడ్‌ఫీల్డ్‌లో రెండు జట్ల మధ్య చాలా గట్టి పోటీతో ప్రారంభమైంది. 11వ నిమిషంలో శ్రాచి బెంగాల్ టైగర్స్‌కు వరుసగా నాలుగు పెనాల్టీ కార్నర్లు లభించాయి. కెప్టెన్ జుగ్‌రాజ్ సింగ్ (12) హెచ్‌ఐఎల్ గోల్ కీపర్ జేమ్స్ గోల్‌గా మార్చాడు. రెండవ క్వార్టర్‌లో హెచ్‌ఐఎల్ 19వ నిమిషంలో రెండు త్వరిత గోల్స్ చేసి ఆధిక్యాన్ని సాధించడంతో ఆట మలుపు తిరిగింది. మొదట, కేన్ రస్సెల్ (19) శక్తివంతమైన




డ్రాగ్‌ఫ్లిక్‌తో ఈ అవకాశాన్ని విజయవంతంగా మలిచాడు. బెంగాల్ (28) రెండు క్వార్టర్లు ముగిసే సమయానికి ఒక గోల్ వెనుకబడి ఉంది. మూడవ క్వార్టర్‌లో కేన్ రస్సెల్ మరోసారి గోల్స్ సంఖ్యను పెంచాడు. సుదీప్ చిర్మాకో (38) మూడు గోల్స్ ఆధిక్యాన్ని సాధించడంతో హెచ్‌ఐఎల్ ఫీల్డ్ గోల్‌తో వారి గోల్ స్కోరింగ్ ఫామ్‌ను పెంచుకుంది. అయితే టైగర్స్ 40వ మిషంలో రెండు త్వరిత గోల్స్ చేసి లోటును తగ్గించింది. టామ్ గ్రాంబుష్ (40) పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చాడు. తరువాత క్రిస్టోఫర్ రుహ్ర (40) మూడవ గోల్‌ను నమోదు చేశాడు. కేన్ రస్సెల్ (44) తన మూడవ గోల్‌ను సాధించి రెండవ హ్యాట్రిక్‌ను పూర్తి చేశాడు. టైగర్స్‌కు (49) పెనాల్టీ కార్నర్ లభించింది. జేమ్స్ ఆల్బరీ (59) గోల్‌తో జిసి జట్టు 6-3 తేడాతో ఈ మ్యాచ్‌ను గెలుచుకుంది.



# న్యూజిలాండ్‌తో వన్డే: రిషబ్ ఔట్

## గిల్, అయ్యర్ ఇన్.. ఓపెనింగ్‌లో శుభ్‌మన్, రోహిత్

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. ఈ నెల 11న వడోదర వేదికగా జరిగే తొలి వన్డేతో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. సౌతాఫ్రికాపై వన్డే సిరీస్ గెలిచిన టీమిండియా అదే జోరును కొనసాగించాలనే పట్టుదలతో ఉంది. ఇటీవల ఈ సిరీస్ బరిలోకి దిగే భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. గాయాలతో జట్టుకు దూరమైన కెప్టెన్ శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లు తిరిగి జట్టులోకి వచ్చారు. రిషభ్ పంత్ తన స్థానాన్ని నిలబెట్టుకోగా, జస్‌ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యాకు ఈ సిరీస్ నుంచి రెస్ట్ ఇచ్చారు. మహమ్మద్ షమీని పట్టించుకోని సెలెక్టర్లు మహమ్మద్ సిరాజ్‌ను ఎంపిక చేశారు. దాంతో టీమిండియా కాంబినేషన్ ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. కాగా ఈ సిరీస్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్ చేయనుండగా, విరాట్ కోహ్లి మూడో స్థానంలో ఆడనున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో హాఫ్ సెంచరీతో ఫిట్‌నెస్ నిరూపించుకున్న శ్రేయస్ అయ్యర్ నాలుగో స్థానంలో బరిలోకి దిగనున్నాడు. ఐదో స్థానంలో వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్ ఆడనుండగా, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ స్పిన్ ఆల్‌రౌండర్లుగా బరిలోకి దిగనున్నారు. పేసర్లుగా అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ చోటుకు డోకా లేదు. పిచ్ పేస్ కండిషన్స్‌కు అనుకూలంగా ఉంటే వాషింగ్టన్ సుందర్ స్థానంలో పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి బరిలోకి దిగుతాడు. న్యూజిలాండ్‌తో తొలి వన్డే ఆడే భారత తుది జట్టు(అంచనా) శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్(వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్(కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్/ నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్..

# ఆస్ట్రేలియాదే 'యాషెస్'

## ఆఖరి టెస్టులో ఇంగ్లండ్‌కు ఘోర పరాభవం

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ 2025-26లో భాగంగా ఆఖరి టెస్ట్‌ను ఆస్ట్రేలియా విజయంతో ముగించింది. ఇప్పటికే సిరీస్ కైవసం చేసుకున్న ఆస్ట్రేలియా సిడ్నీ వేదికగా జరిగిన ఆఖరి టెస్ట్‌లోనూ 5 వికెట్లతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. ఈ సిరీస్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన ఆసీస్ 41తో యాషెస్ సిరీస్‌ను నిలబెట్టుకుంది. నాలుగో టెస్ట్‌లో గెలిచి ఉత్సాహం కనబర్చిన ఇంగ్లండ్‌కు ఆఖరి టెస్ట్‌లో ఘోర పరాభావం ఎదురైంది. 302/8 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 88.2 ఓవర్లలో 342 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ బ్యాటర్, సెంచరీ హీరో జాకోబ్ బెతెల్( 265 బంతుల్లో 15 ఫోర్లతో 154)ను మిచెల్ స్టార్క్ ఔట్ చేశాడు. ఓవర్‌నైట్ స్కోర్‌కు అతను 12 పరుగులు మాత్రమే చేశాడు. జోష్ టంగ్(6) సాయంతో మాథ్యూ పోట్స్(18 నాటౌట్) కాసేపు పోరాడినా.. మిచెల్ స్టార్క్ ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు. జోష్ టంగ్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్(3/72), బ్యూ వెబ్‌స్టార్(3/64)మూడేసి వికెట్లు తీయగా.. మైఖేల్ నేసర్ ఒక వికెట్ పడగొట్టాడు. స్కాట్ బోలాండ్ రెండు వికెట్లు తీసాడు. 183 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని అందుకున్న ఆస్ట్రేలియా ముందు 160 పరుగుల లక్ష్యం నమోదైంది. వన్డే తరహా బ్యాటింగ్‌తో ఆసీస్ 31.2 ఓవర్లలో 5 వికెట్లకు 161 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ట్రావిస్ హెడ్(29), జాక్ వెదరాల్డ్(34), మార్నస్ లబుషేన్(37) రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోష్ టంగ్(3/42) మూడు వికెట్లు తీయగా.. విల్ జాక్స్ ఒక వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 97.3 ఓవర్లలో 384 పరుగులకు ఆలౌటైంది. జోరూట్(160) సెంచరీతో చెలరేగగా.. హ్యారీ బ్రూక్(84) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆసీస్ బౌలర్లలో మైఖేల్ నేజర్(4/60) నాలుగు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్ రెండేసి







వికెట్లు పడగొట్టారు. కామెరూన్ గ్రీన్, మార్నస్ లబుషేన్ తలో వికెట్ తీసారు. అనంతరం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 567 పరుగుల భారీ స్కోర్ చేసింది. ట్రావిస్ హెడ్(163), స్టీవ్ స్మిత్(138) సెంచరీలతో చెలరేగగా.. బ్యూ వెబ్‌స్టర్(71 నాటౌట్) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్, జోష్ టంగ్ మూడేసి వికెట్లు తీయగా.. బెన్ స్టోక్స్ రెండు వికెట్లు పడగొట్టాడు.

# 90%కి పైగా ఉద్యోగార్థులు ఎఐ వినియోగం!

## లింక్డ్ఇన్ సర్వేలో తాజా అంశాలు వెల్లడి




**న్యూఢిల్లీ, జనవరి 8:** దేశంలోని 90 శాతానికి పైగా నిపుణులు ఉద్యోగాల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను ఉపయోగించుకోవాలని యోచిస్తున్నారని ప్రముఖ ప్రొఫెషనల్ నెట్‌వర్క్ ప్లాట్‌ఫామ్ లింక్డ్ఇన్ తన తాజా నివేదికలో వెల్లడించింది. ఏఐ కేవలం ఉత్పాదకతను పెంచే సాధనంగానే కాకుండా, ఉద్యోగార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపే సాధనంగా కూడా మారుతోందని పేర్కొంది. 66 శాతం మంది అభ్యర్థులు ఏఐ వాడకం వల్ల తమ ఇంటర్వ్యూ కాన్ఫిడెన్స్ పెరిగిందని అభిప్రాయపడ్డారు. అదే సమయంలో మరో ఆసక్తికరమైన విషయం కూడా బయటపడింది. దేశంలో 72 శాతం మంది చురుకుగా కొత్త ఉద్యోగం కోసం చూస్తున్నప్పటికీ, వారిలో 84 శాతం మంది తాము సిద్ధంగా లేమని తెలిపారు. నియామక ప్రక్రియలో ఏఐ వినియోగం పెరగడం, ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు వేగంగా మారడం, తీవ్రమైన పోటీ వంటివి ఈ అభద్రతకు కారణాలుగా ఉన్నాయి. ప్రస్తుత నియామక ప్రక్రియ చాలా పెద్దదిగా ఉందని 77 శాతం మంది, ఇది వ్యక్తిగతం కానిదిగా మారిందని 66 శాతం మంది అభిప్రాయపడ్డారు. ఈ పరిణామాలపై లింక్డ్ఇన్ ఇండియా న్యూస్ సీనియర్ మేనేజింగ్ ఎడిటర్ నిరజితా బెనర్జీ స్పందించారు. భారత జాబ్ మార్కెట్‌లో కెరీర్లను నిర్మించడంలో, ప్రతిభను అంచనా వేయడంలో ఏఐ ఇప్పుడు ఒక పునాదిగా మారింది. తమ నైపుణ్యాలు అవకాశాలుగా ఎలా మారతాయో, నియామక నిర్ణయాలు ఎలా తీసుకుంటారో అభ్యర్థులకు స్పష్టత అవసరం. ఏఐ టూల్స్ ఈ అంతరాన్ని తగ్గించగలవని వివరించారు. 2022 ఆరంభంతో పోలిస్తే ప్రస్తుతం ఒక్కో ఉద్యోగానికి దరఖాస్తుదారుల సంఖ్య రెట్టింపు అయిందని, పోటీని తీవ్రతరం చేసిందని లింక్డ్ఇన్ డేటా చెబుతోంది. మరోవైపు అర్హులైన అభ్యర్థులను గుర్తించడం గతేడాదితో పోలిస్తే కష్టంగా మారిందని 74 శాతం మంది రిక్రూటర్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాంప్ట్ ఇంజనీర్, ఏఐ ఇంజనీర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వంటి ఉద్యోగాలకు ఈ ఏడాది డిమాండ్ శరవేగంతో పెరుగుతున్నట్లు లింక్డ్ఇన్ అంచనా వేసింది.

## వాణిజ్యం

# ట్రంప్ 500శాతం సుంకాల ఎఫెక్ట్

## రూ.9 లక్షలకోట్ల కంపెనీల సంపద ఆవిరి!

### భారీ నష్టాలు చవిచూసిన సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, జనవరి 8:** దేశీయ స్టాక్ మార్కెట్‌లు గురువారం భారీ నష్టాలతో ముగిశాయి. సూచీలు వరుసగా నాలుగో సెషన్‌లోనూ నష్టాలను చవిచూశాయి. భారత్, అమెరికా మధ్య నెలకొన్న వాణిజ్య సందిగ్ధత సూచీలపై ఒత్తిడి పెంచింది. రష్యాకు చెక్ పెట్టేందుకు భారత్ తదితర దేశాలపై 500 శాతం సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు ట్రంప్ ప్రభుత్వం సిద్ధం కావడం మార్కెట్ సెంటిమెంట్‌ను తీవ్రస్థాయిలోప్రభావితంచేసింది. దీనితో మార్కెట్లలో భారీ కంపెనీల షేర్లన్నీ నష్టాలు చవిచూసాయి.

అదే సమయంలో విదేశీ పెట్టుబడిదారులు అమ్మకాలకు మొగ్గు చూపడం, భౌగోళిక ఉద్రిక్తతలు వంటి అంశాలు మార్కెట్ నష్టాలకు మరింత ఆజ్యం పోశాయి. సెన్సెక్స్ ఒక దశలో 800 పాయింట్లకు పైగా నష్టపోయింది. చివరకి 780 పాయింట్ల నష్టంతో 84,181 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 రోజుల కనిష్ఠానికి చేరుకుని, 26,000 దిగువన ముగిసింది. మార్కెట్లు భారీగా నష్టపోవడంతో పెట్టుబడిదారుల సంపదగా భావించే బీఎస్ఈలో కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఒక్కరోజే రూ.9 లక్షల కోట్లు ఆవిరైంది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.480 లక్షల కోట్ల నుంచి రూ.472 లక్షల కోట్లకు తగ్గింది. సెన్సెక్స్ ఉదయం 84,778 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైంది. రోజంతా అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోనే కొనసాగుతూ, 84,180 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 264 పాయింట్లు నష్టపోయి 25,876 పాయింట్ల వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, బీఎస్ఎన్ఎల్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ నష్టాల్లో ముగిశాయి.

గడిచిన నాలుగు రోజుల్లో మొత్తంగా 1,500 పాయింట్లు (1.7 శాతం) నష్టపోయిన సెన్సెక్స్ రూ.9.19 లక్షల కోట్ల నష్టాల్ని మిగిల్చింది. దీంతో ప్రస్తుత భారత కంపెనీల విలువ రూ.472 లక్షల కోట్లకు దిగజారింది. 500శాతం సుంకాలు వేస్తామన్న ట్రంప్ హెచ్చరికలతో మార్కెట్లు భారీ నష్టాల్ని చవిచూడాల్సి వచ్చింది. విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకు పాల్పడటం, వెనెజులా సంక్షోభం వంటి అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు కూడా మార్కెట్ నష్టాలకు కారణాలుగా మారాయి. సెన్సెక్స్ నష్టాలతోనే ప్రారంభమైంది. ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. ఒకదశలో సెన్సెక్స్ 800 పాయింట్ల వరకు నష్టపోయింది. ఇక డాలర్ తో రూపాయి మారకం విలువ 89.95గా ఉంది. దేశీయ సంస్థల్లో ఐసీఐసీఐ, బజాజ్ ఫైనాన్స్, ఎటెర్నల్, బీఈఎల్ వంటి సంస్థలు మినహా మిగిలిన సంస్థలు నష్టాల బాటలోనే ముగిశాయి. బిఎస్ఇలో 1039 కంపెనీల షేర్లు పెరిగితే ఏకంగా 3157 కంపెనీలషేర్లు డీలాపడ్డాయి. 170 కంపెనీలు మాత్రం స్థిరంగా కొనసాగాయి.

బిఎస్ఇలో మిడ్‌క్యాప్ సూచీ 1.99శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 1.97శాతం చొప్పున క్షీణించాయి. ఇక ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఫిబ్రవరి 25 నాటి సెటిల్‌మెంట్ 0.79శాతం దిగజారి ఔన్స్ ఒక్కింటికి రూ.1,36,924చొప్పున కొనసాగింది. కమోడిటీ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు మార్చి సెటిల్‌మెంట్ నాటికి 64 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 60.60 డాలర్ల ధరలు కొనసాగాయి.




# వెనిజులా చమురు కొనుగోలుకు రిలయన్స్ ఆసక్తి!

**జామ్‌నగర్, జనవరి 8:** భారత్‌లో ప్రైవేటురంగ చమురు దిగ్గజం రిలయన్స్ గురువారం తాము వెనిజులా చమురును కొనుగోలుచేసేందుకు యోచిస్తున్నట్లు వెల్లడించింది. అయితే అమెరికాయేతర బయ్యర్లను అనుమతిస్తే తాము కొనుగోలుచేస్తామని రిలయన్స్ వెల్లడించింది. వెనిజులాతో కలుపుకుని ప్రపంచ వ్యాప్తంగా ఇంధన వాణిజ్యంపై జరుగుతున్న చర్చల క్రమంలో రిలయన్స్ ఈప్రకటన చేసింది. ఇందుకు ప్రభుత్వ అనుమతులు కూడా సాధించాల్సి ఉంటుంది. అలాగే అంతర్జాతీయ ఆంక్షలు రిలయన్స్‌పై ప్రభావం పడకుండా ఉంటేనే తాము వె నిజులా చమురును కూడా కొనుగోలుచేసి శుద్ధిచేస్తామని ప్రకటించింది. జామ్‌నగర్‌లోప్రపంచంలోనే అతిపెద్ద చమురుశుద్ధి కర్మాగారం ఉన్న రిలయన్స్ రష్యా చమురుపై ఆంక్షలు ఎదుర్కొన్న క్రమంలో ఇపుడు వెనిజులా చమురు కొనుగోలుకు ఆసక్తి చూపిస్తోంది. రష్యా చమురు కొనుగోలుచేస్తున్నందుకుగాను భారత్‌పై అమెరికా అదనంగా 25శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. ఇపుడు రష్యాతో వాణిజ్యసంబంధాలున్న అన్ని దేశాలపైనా 500శాతం సుంకాలు విధించేందుకు ట్రంప్ ప్రతినిధులు, సెనేట్‌లలో బిల్లును ప్రతిపాదిస్తున్నారు. అదే జరిగితే రష్యా చమురుకొనుగోలుచేసే అన్ని దేశాలు ట్రంప్ కత్తికి గురికాక తప్పదు. గ్లోబల్ చమురు వాణిజ్య ధోరణులపై మంచి పట్టు ఉన్న రిలయన్స్ వీటన్నింటినీ అధిగమించేందుకు వెనిజులా చమురు కొనుగోలుచేయగలమని అయితే ట్రంప్ సుంకాలు ప్రభావం లేకుండా ఉంటే వెనిజులా చమురు మేమే కొంటామని ప్రకటించింది.

# టాప్ 20 బ్యాంకుల్లో మార్కెట్‌క్యాప్ భారీ వృద్ధి!




**ముంబయి, జనవరి 8:** స్టాక్ ఎక్ఛేంజిల్లో జాబితా అయిన టాప్ 20 బ్యాంకుల్లో మార్కెట్ విలువలు మూడోత్రైమాసికంలో భారీ లాభాలు చూసాయి. మరింతగా వృద్ధి అంచనాలు కూడా పెరిగాయి. ఈక్విటీ సూచీలు పండుగ డిమాండ్; ఇటీవల జీఎస్టీ పన్నుల హేతుబద్ధీకరణ సంస్కరణలు వంటివి బ్యాంక్ సూచీలకు లాభాలు పండిస్తాయని ఎస్అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ వెల్లడించింది.ప్రైవేటు బ్యాంకులు మరింతగా దూసుకుపోతాయని, ప్రభుత్వరంగ బ్యాంకులు మాత్రం గత త్రైమాసికంలో వెనకబడినట్లు తెలుస్తోంది. ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంకు భారీ పెరుగుదలను నమోదుచేసింది. 43.8శాతం త్రైమాసికంలో వృద్ధిని నమోదుచేసింద.ఇ ముంబయి కేంద్రంగా ఉన్న ఈ బ్యాంకు 17వ స్థానంనుంచి 13వ ర్యాంక్‌కు ఎగబాకింది. ఫెడరల్‌బ్యాంకు, ఎయు స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకులు 38.6శాతం, 36.1శాతం చొప్పున వృద్ధిని నమోదుచేసాయి. టాప్ పది మార్కెట్ క్యాప్ రాంకులపరంగాచూస్తే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నంబర్‌వన్‌గానే నిలిచింది. 4.4శాతం పెరిగింది. ఐసిఐసిఐబ్యాంకు రెండోస్థానంలో నిలిచి 0.3శాతం క్షీణించింది. 12.6శాతం మార్కెట్ క్యాప్ వృద్ధితో భారతీయ స్టేట్‌బ్యాంకు భారీ దూకుడును కనబరిచింది. స్పెక్ట్రమ్ చివరిలో ప్రభుత్వరంగ ఇండియన్ ఓవర్సీస్‌బ్యాంకు, యూకో బ్యాంకులు మరింతగా వెనకబడ్డాయి. వాటి మార్కెట్ విలువలు 8.6శాతం, 3.4శాతం చొప్పున క్షీణించడం గమనార్హం.

# పుత్రశోకంలో వేదాంత అగర్వాల్

## సంపాదనలో 75% సమాజసేవకే వెచ్చిస్తా: వేదాంత చీఫ్ అనిల్ అగర్వాల్



**ముంబయి, జనవరి 8:** కుమారుడు అగ్నివేశ్ అగర్వాల్ (49) అమెరికాలో అకాల పాలవడంతో పుత్రశోకంలోమునిగిపోయిన అనిల్‌అగర్వాల్ తన సంపాదనలో 75 శాతం సమాజ సేవకు కేటాయిస్తానని గతంలో చేసిన వాగ్దానాన్ని ఆయన మరోసారి పునరుద్ఘాటించారు. అమెరికాలో స్కీయింగ్ ప్రమాదంలో గాయపడిన అగ్నివేశ్, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటున్న సమయంలో గుండెపోటుతో కన్నుమూశారు. కుమారుడి మరణంతో తీవ్ర ఆవేదనకు గురైన అనిల్ అగర్వాల్, సోషల్‌మీడియాలో భావోద్వేగపూరిత పోస్ట్ పెట్టారు. నా కొడుకు అగ్ని మమ్మల్ని ఇంత త్వరగా విడిచి వెళ్ళిపోయాడు. నా స్నేహితుడిలా ఉండేవాడు. మా సంపాదనలో 75 శాతం సమాజానికి ఇస్తానని వాగ్దానం చేశాను. ఆ మాటను ఈరోజు మరోసారి పునరుద్ఘాటిస్తున్నాను. నువ్వు లేకుండా ఈ మార్గంలో ఎలా నడవాలో తెలియడం లేదు, కానీ నీ ఆలోచనలను ముందుకు తీసుకెళతాను" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన అగ్నివేశ్, వేదాంత అనుబంధ సంస్థ తల్వండి సోబో పవర్ లిమిటెడ్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించారు. సుమారు రూ. 27వేల కోట్ల సంపద కలిగిన అనిల్ అగర్వాల్‌కు అగ్నివేశ్‌తో పాటు కుమార్తె ప్రియా అగర్వాల్ కూడా ఉన్నారు. అగ్నివేశ్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో భగవంతుడు అగర్వాల్ కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షిస్తూ ట్వీట్ చేశారు. కుమారుడిని కోల్పోయిన తీవ్ర దుఃఖంలోనూ తన దాతృత్వ సంకల్పాన్ని అనిల్ అగర్వాల్ మరోసారి చాటడం గమనార్హం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.